సాహిత్య గత వారంలోజుల పై విహంగ వీక్షణం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, , RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
4-11-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 274, పేజీలు : 10+6 వెల : 6.50

మళ్లీ క్షిపణులను ప్రయోగించిన ఉ.కొరియా

ఆరు రాష్ట్రాల్లో పోలింగ్ ప్రశాంతం

5

### జనవరి లేదా ఫిబ్రవరి లోగా

# అన్ని స్కూళ్లలో ఇంటర్నెట్

## విద్యా వ్యవస్థలో సంస్కరణలు కొనసాగిస్తాం

### పాఠశాలల నిర్వహణలో రాష్ట్రానికి మంచి స్థానం: సిఎం జగన్



**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** పేద విద్యార్థులకు నాణ్యమైన చదువును అందించేందు కోసమే విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలను తీసుకుని వచ్చామన్నారు. గ్రామీణ స్థాయి నుంచి నగరాల వరకు ప్రభుత్వ పాఠశాలల్లో ఇంటర్నెట్, డిజిటలైజేషన్‌ను తీసుకుని వస్తున్నామన్నారు. అతి చిన్న వయస్సు నుంచి ప్రపంచంలో ఏ మూల ఏమీ జరుగుతుందో తెలుసుకునే అవకాశాలను తమ ప్రభుత్వం కల్పించిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 2018-19 విద్యాసంవత్సరంలో 37లక్షల మంది విద్యార్థులుంటే, ఇప్పుడు 42 లక్షలమంది ఉన్నారు. కోవిడ్ సంక్షోభపరిస్థితుల్లోను ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య మారిందన్నారు. విద్యాసంస్థల్లో సంస్కరణలు కచ్చితంగా అమలు చేస్తున్న అధికారులు, ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. కేంద్ర విద్యాశాఖ పరిధిలో పాఠశాలల విద్య, అక్షరాశ్యతపై రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించి కేంద్రప్రభుత్వం 2020-21గాను పనితీరుపై గ్రేడింగ్ సూచీ(పిజిఐ)ని విడుదల చేసింది. రాష్ట్రా వారిగా పాఠశాలవ విద్యా వ్యవస్థను విశ్లేషించేందుకు ఇది సాక్ష్యాధారిత ప్రత్యేక సూచికగా నిలుస్తోంది. ఈ గ్రేడింగ్‌లో ఆయా అంశాలకు సంబంధించి 70 ఇండికేటర్‌లు ప్రాతిపాధించిన 1000 పాయింటుల్లో ఎపి 950 పాయింట్లు సాధించింది. ఇందులో ఏ రాష్ట్రానికి లెవెల్-1 దక్కలేదు, ఎపికి లెవెల్-2 లభించింది. తద్వారా జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందింది.

ఈ సందర్భంగా అధికారులను, ఉపాధ్యాయులను సిఎం జగన్ అభినందించారు. గురువారం తన వ్యక్తిగత కార్యాలయంలో సిఎం జగన్ పాఠశాల విద్యపై సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పాలనలో ఉన్న ప్రభుత్వాలు పాఠశాలల్లో టీచర్లు లేని పరిస్థితులను కల్పించాయన్నారు. తమ ప్రభుత్వం ఇందుకు భిన్నంగా ప్రాథమిక స్థాయి నుంచి పాఠ్యంశాల వారిగా ఉపాధ్యాయులను అందుబాటులోకి తీసుకుని వచ్చిందన్నారు. పాఠ్య ప్రణాళికల్లో మార్పులు చేసామన్నారు. పాఠశాల స్థాయిలో సెమిస్టర్‌లు వారిగా పుస్తకాలను విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంను అమలు చేస్తున్నామన్నారు. ఈ క్రమంలో విద్యార్థికి సులభగ్రాహ్యంగా ఉండేందుకు పాఠ్యపుస్తకాలో ఆయా పాఠాలను తెలుగు, ఇంగ్లీషుల్లో పేజీలో ముద్రించి అందిస్తున్నామన్నారు. దీని వలన పాఠ్యపుస్తకం సైజు పెద్దది అవుతుందన్నారు. అందువలన సెమిష్టర్ల వారిగా పాఠ్యపుస్తకాలు అందిస్తున్నామన్నారు. ఈ విద్యాసంవత్సరం డిసెంబరులో రెండవ సెమిష్టర్ ప్రారంభమవుతుందన్నారు. ఐనప్పటికి విద్యార్థులకు ముందే పాఠ్యపుస్తకాలు రాలేదని విపక్షాలు, కొన్ని ప్రసార, ప్రచురణ మాధ్యమాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. వాళ్ల ఉద్దేశం పేద విద్యార్థులకు ఇంగ్లీషు మీడియం చదువులు అందుబాటులో ఉండకూడదు, మంచి విద్యావిధానంలో అమలు కాకూడదనేనని ≫2




# అయ్యన్నపాత్రుడు, కుమారుని అరెస్టు

### ఇంటి ప్రహారీగోడ వివాదం, ఫోర్జరీ పత్రాల ఆరోపణ

### తలుపులు పగులగొట్టి ఇంటిలోకి వచ్చిన పోలీసులు

### కుటుంబ సభ్యులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితి

**విశాఖపట్నం, నవంబరు 3, ప్రభాతవార్త:** టిడిపి మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు, ఆయన తనయుడు రాజేష్‌ను ఎపి సిఐడి పోలీసులు అరెస్ట్ చేశారు. గురువారం వేకువ జామున మూడు గంటల ప్రాంతంలో దొంగల్లా గోడ దూకి వచ్చి తలుపులు పగలగొట్టి ఇంటి లోపలికి ప్రవేశించారు. అయ్యన్న ఇంటి ప్రహారీ ఇరిగేషన్ శాఖ స్థలంలో నిర్మించిన సంఘటనతో పాటు ఫోర్జరీ పత్రాలు సమర్పించి గోడ కట్టారనే ఆరోపణలపై వీరిద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. గతంలో అయ్యన్న పాత్రుడి నివాసం దగ్గర ప్రహారీ గోడ విషయంలో వివాదం రేగింది. అయ్యన్న పంట కాలువ (ఇరిగేషన్ శాఖకు చెందిన) స్థలాన్ని ఆక్రమించి గోడ కట్టారని కూల్చివేతకు అధికారులు సిద్ధమయ్యారు. కానీ అయ్యన్న కుటుంబ సభ్యులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులుఏర్పడ్డాయి. అనంతరం హైకోర్టులో పిటిషన్ వేయగా అయ్యన్న కుటుంబా ≫2



### సిఎస్ సమీర్‌శర్మకు

## తీవ్ర అస్వస్థత

**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమీర్‌శర్మ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గత నెలల్లో ఆయన హైదారాబాద్‌లోని ఓ కార్పోరేట్ ఆస్పత్రిలో గుండె శస్త్రచికిత్సను చేయించుకున్నారు. దాంతో కొంత కాలం విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. ఆయన స్థానంలో విజయానంద్‌కు సిఎస్ ఇన్‌చార్జి బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయిన తరువాత వైద్యుల అనుమతినిచ్చిన మీదటనే ఆయన తిరిగి వారం రోజుల కితం విధుల్లో తిరిగి చేరారు. అప్పటి నుంచి చురుగ్గానే ప్రభుత్వ కార్యకలాపాల్లో పాల్గొంటున్నారు. గురువారం ఆయన విద్యా శాఖపై సీఎం జగన్ నిర్వహించిన సమీక్షలోను, బ్యాంకరుల సమావేశంలోని పాల్గొన్నారు. మరో సమీక్షా సమావేశంలో ఉండగా ఒక్క సారిగా ఆయన పక్కకు ఒరిగిపోయారు. దాంతో ఆయనను మణిపాల్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఐసీయులో ఉన్న ఆయన పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యవర్గాల సమాచారం.



### ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా

## కొమ్మినేని

**విజయవాడ,నవంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాస్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ప్రెస్ అకాడమీ అధ్యక్షుని హోదా కొమ్మినేని రెండేళ్లపాటు కేబినేట్ హోదాలో పనిచేస్తారు. ఆయనకు ప్రభుత్వం వేతనంతో కారును అందిస్తోంది. వీటితో పాటుగా కార్యాలయాన్ని, కార్యనిర్వహాక సిబ్బందిని కేటాయి ≫2



### చలనచిత్ర, టివి, నాటకరంగ

## అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా పోసాని

**విజయవాడ,నవంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర, టీవీ, నాటకరంగ అభివృద్ధి సంస్థ (ఫిల్మ్, టీవీ అండ్, థియటర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్) చైర్మన్‌గా ప్రముఖ రచయిత, దర్శకుడు, నటుడు పోసాని కృష్ణ మురళీ నియమితులయ్యారు. ఆయనను ఈ పదవిలో నియమిస్తూ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఆదేశాలను ఉటంకిస్తూ రాష్ట్ర సమాచార పౌరసంబంధాలశాఖ కమిషనర్ తుమ్మా విజయకుమార్ ≫2



### డిసెంబర్ 1, 5న గుజరాత్

## ఎన్నికలు

### షెడ్యూల్ విడుదల చేసిన ఇసి

### ఈ సారి త్రిముఖ పోరు?

**గాంధీనగర్, నవంబరు 3:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సం ఘం గురువారం ప్రకటించింది. ఢిల్లీలో కేంద్ర ఎన్నికల చీఫ్ కమిషనర్ రాజీవ్‌కుమార్ ప్రకటించారు. వచ్చే యేడాది ఫిబ్రవరి 18తో గుజరాత్ అసెంబ్లీ గడువు ముగియనుంది. ఈ నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు ≫2



ఎస్ఆర్ఎం వర్సిటీ కార్యక్రమంలో గవర్నర్ హరిచందన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

# ఎన్ఇపితో సరికొత్త భారతం

### పరిశోధనలతోనే పురోగతి: ఎస్ఆర్ఎం సైన్స్ ఎగ్జిబిషన్ సభలో గవర్నర్ హరిచందన్

**మంగళగిరి, నవంబరు 3, ప్రభాతవార్త :** నూతన పరిశోధనలతోనే దేశం పురోగతి సాధిస్తుందని, శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధికి ఇవి ఎంతగానో దోహదపడతాయని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ పేర్కొన్నారు. విశ్వవ్యాప్తంగా అభివృద్ధి పథంలో పయనించే ఏ దేశమైనా శాస్త్ర సాంకేతిక రంగాల్లో ముందడుగు వేసినవేనని ఆయన అన్నారు. సంపద సృష్టి, మానవ వనరుల అభివృద్ధి, దేశ, ఆర్థిక వ్యవస్థ వంటివన్నీ పరిశోధనలతో ముడిపడి ఉంటాయన్నారు. ఇస్రో కేంద్ర అణు ఇంధన శాఖల సహాకారంతో ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఏర్పాటుచేసిన శాస్త్ర సాంకతిక ప్రదర్శనను గురువారం ఉదయం గవర్నర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ పి.సత్యనారాయణన్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభలో గవర్నర్ ప్రసంగించారు. దేశంలోని అన్ని విద్యాసంస్థల్లో పనిచేసే విద్యావేత్తలు, శాస్త్రవేత్తలు సమాజానికి ఉపకరించే నూతన పరిశోధనల దిశగా కృషిచేయాలని సూచించారు. ప్రఖ్యాత శాస్త్రవేత్త లూయిస్ పాశ్చర్ చెప్పినట్లు సైన్స్‌కి దేశాలతో సంబంధం లేదని, ఎందుకంటే జ్ఞానం మానవాళికి చెందినదే కాకుండా ప్రపంచాన్ని ప్రకాశింపచేసే జ్యోతి అన్నారు. కృషి, పట్టుదలతో నూతన ఆవిష్కరణకు కృషిచేసే శాస్త్రవేత్తలకు భారత్ నిలయమన్నారు. కేంద్రం అమలు చేస్తున్న నేషనల్ ఎడ్యుకేషనల్ ≫15

# రూ. 40 కోట్లు స్వాహా!

### నెల్లూరుజిల్లా పౌరసరఫరాల సంస్థల నిధులు దుర్వినియోగం

### 32 మంది ఉద్యోగుల పాత్ర

### బ్యాంకర్ల పాత్రపై కూడా అనుమానాలు

### గతంలో ఆడిట్ చేసిన వారిపై చర్యలు

### విచారణాధికారి జెసి రోణంకి కూర్మనాధ్




**నెల్లూరు కలెక్టరేట్, నవంబరు 3 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా పౌరసరఫరా సంస్థలో గడచిన ఐదేళ్ళకు సంబంధించి రూ. 40 కోట్ల రూపాయల మేర నిధుల దుర్వినియోగం జరిగిందని..ఇందులో మొత్తం 32 మంది పాత్ర వున్నట్లు గుర్తించామని జాయింట్ కలెక్టర్-విచారణాధికారి అయిన రోణంకి కూర్మనాధ్ పేర్కొన్నారు. జిల్లా పౌరసరఫరాలసంస్థ కార్యాలయంలోని అకౌంట్ సెక్షన్ వేదికగా భారీగా నిధులు మళ్లింపు జరిగిన విషయం గత నెలలో జరిగిన ఆడిట్‌లో బయటపడ్డ విషయం విదితమే. దీనిపై మరింత లోతుగా విచారణ జరపాలని నిర్ణయించిన రాష్ట్ర పౌరసరఫరాలశాఖ-పౌరసరఫరాలసంస్థ అధికారులు జాయింట్ కలెక్టర్‌ను విచారణాధికారిగా నియమించడం జరిగింది. ఇందుకు సంబందించి దాదాపుగా నెలరోజులపాటు విచారణ జరిపిన జెసి విచారణా నివేదికను రాష్ట్ర పౌరసరఫరాలసంస్థ అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు అందజేశారు.

గురువారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేసిన జెసి తన విచారణలో వెల్లడైన విషయాలను వివరించారు. జిల్లా పౌరసరఫరాసంస్థ కార్యాలయంలో జరిగిన కుంభకోణంలో రూ. 40 కోట్ల రూపాయల మేర నిధులు పక్కదారి పట్టాయన్న ఇందులో మొత్తం 32 మంది ఉద్యోగుల (రెగ్యులర్-ఔట్‌సోర్సింగ్) ప్రమేయం వుందన్నారు. గతనెలలో కార్యాలయంలో నిర్వహించిన అంతర్గత ఆడిట్‌లో మోసపూరిత చలానాల ద్వారా నిధుల దుర్వినియోగం జరిగినట్లు ఆడిట్ సిబ్బంది గుర్తించారని..మరింతలోతుగా విచారణ జరిపేందుకై రికార్డులు అందజేయమని కోరగా జాప్యం చేశారని..అదే సమయంలో జిల్లాకు వచ్చిన రాష్ట్ర పౌరసరఫరాలసంస్థ అధికారులు పెద్ద ఎత్తున నిధులు దుర్వినియోగం అయినట్లు గుర్తించి విచారణకు ఆదేశించారన్నారు. ప్రాథమికంగా విచారణ పూర్తిచేసి ఇప్పటికే 11 మంది ఉద్యోగులపై చర్యలు తీసుకున్నామన్న రోణంకి కూర్మనాధ్ తర్వాత పూర్తిస్థాయిలో విచారణ జరిపి గత ఐదేళ్ళుగా జరిగిన లావాదేవీ లను క్షుణ్ణంగా పరిశీలించామన్నారు. ఇందులో భాగంగా రూ. 40 కోట్ల రూపాయల మేర నిధులు పక్కదారి పట్టినట్టు గుర్తించామన్న ఆయన నిబంధనలకు విరుద్ధంగావున్న రూ.14.91 కోట్ల రూపా ≫2

# రూ. 35 వేల కోట్లతో ఇళ్లు

### 23 డిసెంబర్‌కు నిర్మాణాలు పూర్తి

### కర్నూలులో మీడియాతో అజయ్ జైన్



**కర్నూలు, నవంబర్ 3, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నవరత్నాలు పేద లందరికీ ఇళ్ల పథకంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా రూ.35 వేలకోట్లతో 21.30 లక్షల ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ వెల్లడించారు . గురువారం కర్నూలు కలెక్టరేట్ సమావేశ మందిరంలో గృహ నిర్మాణ పురోగతిపై నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 21 లక్ష 30 వేల ఇళ్ల నిర్మాణాలు చేపడుతుండగా, ఇందులో హౌసింగ్ శాఖ ద్వారా 18 లక్షల 63 వేల వ్యక్తిగత ఇళ్ల నిర్మాణాలను ప్రభుత్వం పట్టాలు ఇచ్చిన స్థలంలోనే నిర్మించడం జరుగుతోందన్నారు. మిగిలిన 2.6లక్షల ఇళ్లు టిడ్కోకు సంబంధించినవి అని తెలిపారు. ఇందులో ఇప్పటి వరకు 17 లక్షల 30 వేల ఇళ్లు గ్రౌండింగ్ చేయడం జరిగిందన్నారు. మిగిలిన ఇళ్లను కూడా గ్రౌండింగ్ చేస్తున్నామని, నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఇప్పటికి 3లక్షల ఇళ్లు పూర్తి కాగా, వాటిల్లో 1.4 లక్షలు టిడ్కో ఇళ్లు 1.6 లక్షలు వ్యక్తిగత ఇళ్లు పూర్తి అయ్యాయన్నారు. రూఫ్ కాస్ట్ వరకు ఇప్పటి వరకు 1లక్ష 10 వేల ఇళ్లు వచ్చాయని, రూఫ్ లెవెల్‌లో 75 వేల ఇళ్లు ఉన్నాయి, బేస్మెంట్ లెవెల్ లో 2లక్షల 80 వేల ఇళ్లు ఉన్నాయన్నారు. వైఎస్ఆర్ జగనన్న కాలనీలు 17,005 లేఔట్స్ లో ఈ ఇళ్ల నిర్మాణం జరుగుతోందన్నారు. ఇళ్ళ నిర్మాణం కోసం ఈ 7 నెలల్లో రూ. 5 వేల కోట్లు అంటే సుమారు ప్రతి రోజు రూ.23 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క ఇంటి నిర్మాణానికి 2.15 లక్షలు ఇస్తునామన్నారు, వీటిలో 1.80లక్షలు పూర్తిగా సబ్సిడీ, మిగిలిన 35 వేల రూపాయలు బ్యాంకుల ద్వారా 25 పైసలు వడ్డీకి లబ్ధిదారునికి మంజూరు చేయడం జరుగుతోందన్నారు.

కర్నూలు డివిజన్‌లో కోడుమూరు, సి.బెలగల్, కల్లూరు, ఓర్వకల్లు మండలాల్లో మంచి పురోగతి చూపారని ప్రభుత్వ ప్రత్యేక ≫15



ప్రముఖ పాత్రికేయుడు వరదాచారి ఇక లేరు 15లో



సీనియర్ జర్నలిస్ట్ కెఎల్ రెడ్డి కన్నుమూత 15లో

### ప్రకృతి వ్యవసాయంలో

# గిట్టుబాటు అదనం

### తొలి విడతలో 5 రకాల ఉత్పత్తులు: మంత్రి కాకాణి

**సచివాలయం. నవంబరు 3, ప్రభాతవార్త:** ప్రకృతి వ్యవసాయ పద్దతిలో పండించిన నాణ్యమైన, ఆరోగ్య కరమైన సహసిద్ధ వ్యవసాయ ఉత్పత్తులను వినియోగదారులకు తక్కువ ధరలకే అందుబాటులోకి తెచ్చిందుకు మార్కప్ బ్రాండ్‌తో ఏ.పి. మార్క్ఫెడ్ రూపొందించిన ఐదు రకాల ఉత్పత్తులను రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఆహారశుద్ధి శాఖ మంత్రి కాకాని గోవర్ధనరెడ్డి గురువారం అమరావతి సచివాలయం రెండో బ్లాకులో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కాకాని గోవర్ధనరెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్దతులపై పనిచేసే రైతు సాధికారత సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు వినియోగదారులకు నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులను అతి తక్కువ ధరలకే వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో మార్కప్ బ్రాండ్‌తో ప్రకృతి సిద్ధ వ్యవసాయ ఉత్పత్తులను బహిరంగ మార్కెట్‌లోకి ప్రభుత్వం తీసుకురావడం జరిగిందన్నారు. తొలుత బెల్లం, వేరుశనగ పప్పు, జొన్నపిండి, రాగి పిండి, శెనగపప్పు తదితర ఐదు ప్రకృతి సిద్ద వ్యవసాయ ఉత్పత్తులను ఈ బ్రాండ్ పేరుతో నేడు బహిరంగ మార్కెట్‌లోకి ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. దశల వారిగా మిగిలిన అన్ని ప్రకృతి సిద్ధ వ్యవసాయ ఉత్పత్తులను మార్కప్ బ్రాండ్‌తో వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. రైతులు పండించే పప్పుదినుసులు, చిరుధాన్యాల రేట్లు బహిరంగ మార్కెట్‌లో ఏ మాత్రం పడిపోయినా, కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వాటిని కొనుగోలు చేయాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారనా న్నరు. దీంతో సీఎం ఆదేశాల మేరకు ఏపి మార్క్ఫెడ్ సేకరించిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను మార్కప్ బ్రాండ్‌తో బహిరంగ మార్కెట్‌లోకి తీసుకురావడం జరిగిందన్నారు. ప్రకృతి సిద్ధంగా పండించే వ్యవసాయ ఉత్పత్తులకు అదనంగా 10 శాతం గిట్టుబాటు దర లభించే పరిస్థితి ఏర్పడిందన్నారు. మార్క్ఫెడ్ ద్వారా సేకరించిన వ్యవసాయ ఉత్పత్తులను ఇప్పటికే తిరుమల తిరుపతి దేవస్థానం వారు ప్రయోగాత్మకంగా ప్రసాదాల కోసం వినియోగించడం జరుగుతుందన్నారు. రసాయనరహితమైన, ఆరోగ్య కరమైన, పరిశుభ్రమైన భోజనాలు అందించాలనే లక్ష్యంతో ఒక వింగ్ ఏర్పడిందన్నారు. రైతు సాధికార సంస్థ ద్వారా రైతులు, వారి ఉత్పత్తుల వివరాలను సేకరించి రాష్ట్రంలోని మిగిలిన దేవాలయాలకు కూడా ప్రకృతి సిద్ధ వ్యవసాయ ఉత్పత్తులను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పిల్లలు, గర్భవతులు, బాలింతలకు కూడా నాణ్యమైన ఈ ఆహార ఉత్పత్తులను అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించుకుందన్నారు.



గురువారం నాగాలాండ్‌లోని కోహిమాలో వార్ మెమోరియల్ వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# అన్ని స్కూళ్లలో ఇంటర్నెట్

≫సిఎం జగన్ వ్యాఖ్యానించారు.విద్యార్థులకు ఇచ్చే ఏకరీతి దుస్తుల సైజ్‌ను పెంచడానికి అనుమతిని స్తున్నామన్నారు.విద్యార్థులకు దుస్తులు కుట్టించుకునేందుకు ఇచ్చే కుట్టుకూలీని ప్రస్తుతం జతకు రూ.40 ఇస్తున్నామన్నారు.ఇకపై రూ.50 ఇస్తామన్నారు.బ్యాగుల విషయంలో కుడా మార్పులు తెస్తున్నామన్నారు.1వ తరగతి నుంచి 6వ తరగతి విద్యార్థులకు మీడియం సైజు,ఆపై తరగతుల విద్యార్థులకు పెద్ద బ్యాగులు ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.నాణ్యతను పెంచేందుకు కేంద్రప్రభుత్వ సంస్థను థర్డ్ పార్టీగా పెడతామన్న అధికారులకు సిఎం జగన్ అనుమతినిచ్చారు. షూ సైజులను ముందుగానే తీసుకుని తదనుగుణంగా వాటిని తెప్పించాలన్నారు.జగనన్న గోరు ముద్ద కార్యక్రమంలో కచ్చితంగా సార్టెక్స్ బియ్యం కచ్చితంగా పంపిణీ చేయాలని సీఎం జగన్ అధికారులకు ఆదేశించారు.కోడి గుడ్లు పాడైపోకుండా ఉండేందుకు వీలుగా ఫ్రీజ్‌లు ఏర్పాటు చేసుకోవడం,ఇతర మంచి విధానాలను పాటించాలన్నారు.గుడ్లకు మార్కింగ్ చేసి అందించాలన్నారు.వారానికి సరిపోను గుడ్లు మాత్రమే తీసుకుంటున్నారు.మద్యాహ్న భోజనం నాణ్యతలో లోపం ఉండకూడదన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలను అనుసరించి గత సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఈ సమావేశంలో అధికారులు ఆయనకు వివరించారు. స్కూళ్లలో నాడు,నేడు రెండో విడత కింద చేపట్టిన పనులపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు.క్రమం తప్పకుండా ఆడిట్ చేస్తున్నామన్న అధికారులు సంబంధిత నివేదికలకు అనుగుణంగా పనుల పురోగతిపై దృష్టి పెట్టాలన్నారు.తరగతి గదులను డిజిటలైజెషన్ చేస్తున్నందున ప్రతి పాఠశాలల్లో డిజిటలైజేషన్ చేస్తున్నందున ఇంటర్నెట్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. జనవరి- ఫిబ్రవరి నాటికి ప్రతి స్కూల్‌లో ఇంటర్నెట్ అందుబాటులోకి తీసుకుని వస్తామన్న అధికారులు ఆ దిశలో కార్యచరణ చూపించాలన్నారు.విద్యార్థులకు కచ్చితంగా ఏప్రిల్ నాటికే విద్యాకానుక కిట్లను సిద్ధం చేయాలన్నారుపాఠశాల విద్యాశాఖ ఎస్‌సీఎస్ బుడితి రాజశేఖర్, కమీషనర్ ఎస్.సురేష్‌కుమార్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమీషనర్ ఎంవి శేషగిరిబాబు,మిడ్‌మీల్స్ డైరెక్టర్ మీనా,పాఠశాల మౌలిక వసతుల కల్పన కమీషనర్ కాటమనేని భాస్కర్.ఎస్ఎస్ఏ ఎస్‌పీడీ బి.శ్రీనివాసులు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



సంగారెడ్డి జిల్లాలో గురువారం భారత్ జోడో యాత్రలో పాల్గొన్న రాహుల్ గాంధీ తదితరులు

# రూ. 40 కోట్లు స్వాహా!

≫ యల పోస్ట్‌డేటెట్ చెక్కులను గుర్తించామన్నారు. ప్రభుత్వం రైస్‌మిల్లర్లకు పంపే ధాన్యానికి సంబందించి బ్యాంక్ గ్యారెంటీలు తీసుకోవాల్సివుండగా నిబంధనలకు విరుద్దంగా ఈ మేరకు పోస్ట్‌డేటెడ్ చెక్కులను తీసుకున్నట్టు గుర్తించామన్నారు.

**డిఎం నుండి క్రిందిస్థాయి సిబ్బంది వరకు..**

కాగా రూ. 40 కోట్ల రూపాయల మేర జరిగిన నిధుల మళ్లింపులో జిల్లా మేనేజర్ స్థాయి నుండి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి వరకు అందరి పాత్ర వున్నట్టు గుర్తించామన్న జెసి 2016 నుండి ఇప్పటివరకు పనిచేసిన 32 ఉద్యోగుల (రెగ్యులర్-ఔట్‌సోర్సింగ్) పాత్ర ఈ కుంభకోణంలో వుందన్నారు. మొత్తం నలుగురు డిఎంలు ఇందులో భాగస్వామ్యులుగా వున్నారన్నారు.

పౌరసరఫరాలసంస్థకు సంబంధించి 30 రకాల ఖాతాలు (హెడ్ ఆఫ్ అకౌంట్స్) వుండగా జిల్లాలో అవన్నీ జిల్లా మేనేజర్ ద్వారానే నిర్వహించబడుతున్నాయన్న జేసీ ఆ అకౌంట్ నుండే నిధులు పలువురి అకౌంట్లకు వెళ్లడం అక్కడ డ్రా చేయడం జరిగిందన్నారు. ఇక పౌరసరఫరాలసంస్థలో ఆన్‌లైన్ పేమెంట్లు చేయకూడదన్న ఆయన జరిగిన నిధుల మళ్లింపులో ఆన్‌లైన్ పేమెంట్లు కూడా అధికంగా వున్నాయన్నారు. ఆన్‌లైన్ పేమెంట్ జరిగితే డిఎం సెల్‌ఫోన్‌కు ఒటిపి నంబర్ వస్తుందని ఆ నంబరు చెబితేనే డబ్బులు డ్రా చేసుకొనే వీలుంటుందన్న జెసి ఆ విధంగా కూడా నగదు డ్రా చేసుకున్నారన్నారు. ఈ ప్రక్రియలో బ్యాంక్ ఉద్యోగుల పాత్ర వుందన్న అనుమానాన్ని వ్యక్తం చేసిన జాయింట్ కలెక్టర్ ఇక చెక్కుల ద్వారా జరిగిన నగదు చెల్లింపుల్లో ఫోర్జరీ సంతకాలు కూడా వుండొచ్చన్నారు.

**ప్రత్యేక ఏజెన్సీతో విచారణ**

పౌరసరఫరాసంస్థ జిల్లా మేనేజర్ కార్యాలయంలో జరిగిన నిధుల మళ్ళింపుపై తాము చేసిన విచారణకు సంబంధించిన నివేదికను ఉన్నతాధికారులకు అందజేశామన్న జేసీ మరింతలోతుగా విచారణ జరగాల్సివున్నందున ప్రత్యేక ఏజెన్సీ ద్వారా విచారణ జరిపించాలని సిఫార్సు చేశామన్నారు. అదేవిధంగా ఇంత మేర నిధుల దుర్వినియోగం జరిగినా గుర్తించని గతంలో ఆడిట్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. నిదులు మళ్ళించిన వ్యక్తులకు సంబంధించిన ఆస్తులను స్థంభింపజేయాల్సిందిగా జిల్లా రిజిస్ట్రార్‌ను ఆదేశించినట్లు రోణంకి కూర్మనాథ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## గుజరాత్ ఎన్నికలు

≫ వీలుగా ఇసి ఎన్నికల తేదీల్ని ప్రకటించింది. డిసెంబర్ 1న, 5న రెండు విడతల్లో ఎన్నికలు జరుగుతాయనితెలిపారు. 8న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు వెల్లడిస్తామని పేర్కొన్నారు. ఈ సారి గుజ రాత్ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 4.9కోట్ల మంది ఓటర్లు ఈ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోబోతున్నారు. ఈ సారి మరో 3 లక్షల మందికిపైగా కొత్త ఓటర్లు ఓటు హక్కు వినియోగించుబోతున్నట్లు సిఇసి రాజీవ్ కుమార్ ప్రకటించారు. మొత్తం 182 సీట్లున్న గుజరాత్ అసెంబ్లీలో ప్రస్తుతం బిజెపి 111సీట్లతో అధికారంలో ఉంది. విపక్ష కాంగ్రెస్‌కు 62 సీట్లు ఉన్నాయి. మిగతా సీట్లలో ఎన్సీపీ సహా చిన్న పార్టీలు ఉన్నాయి. ఈ సారి అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బిజెపికి కాంగ్రెస్‌తో పాటు ఆప్ నుంచి కూడా గట్టిపోటీ ఎదురవుతోంది.గత ఎన్నికల్లో గట్టి పోటీనిచ్చిన కాంగ్రెస్ ప్రస్తుతం ప్రధానప్రతిపక్షంగా ఉంది. గత కొన్నేళ్లుగా ఈ రెండు పార్టీల మధ్యే ప్రధాన పోరు కొనసాగు తోంది. పంజాబ్‌లో విజయంతో ఊపు మీద ఉన్న ఆమ్ ఆద్మీపార్టీ గుజరాత్‌లో అదృష్టాన్ని పరీక్షించు కునేందుకు సిద్ధమయింది. దీంతో గుజరాత్‌లో త్రిముఖ పోరు నెలకొంది. 182 అసెంబ్లీ స్థానాలు కలిగిన గుజరాత్‌లో డిసెంబర్ 1,5 తేదీల్లో రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహించేందుకు ఇసి షెడ్యూల్ వెలువరించింది. ప్రస్తుతం 111 ఎమ్మెల్యేలతో బిజెపి అధికారంలో ఉండగా 62 మంది ఎమ్మెల్యేలు కలిగిన కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఉంది. బిటిపికి ఇద్దరు, ఎన్సీపికి ఒకరు, ఒక స్వతంత్ర అభ్యర్థి ఉండగా అయిదు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. హిమాచల్ ప్రదేశ్‌తో పాటే డిసెంబరు 8న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నారు.

## చైర్మన్‌గా పోసాని

≫ రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేసారు.ఆయన నియామకానికి సంబంధించిన నియమనిబంధనలు ప్రత్యేకంగా వెల్లడిస్తామని ఉత్తర్వుల్లో స్పష్టం చేసారు.ఈ పదవిలో కృష్ణ మురళీ రెండేళ్ల కొనసాగే అవకాశం ఉంది.పోసానికి చలనచిత్రరంగంలో విశేష గుర్తింపు ఉంది.డైలాగ్ రైటర్‌గా అనంతర కాలంలో నటునిగా,దర్శకునిగా ఆయన గుర్తింపు పొందారు.

## కొమ్మినేని

≫స్తోంది. ఇప్పటి వరకు ఈ పదవిలో సీనియర్ జర్నలిస్టు దేవిరెడ్డి శ్రీనాథ్‌రెడ్డి పనిచేసారు. కృష్ణాజిల్లా గన్నవరంలో 1956 అక్టోబరు27న శ్రీనివాస్ జన్మించారు. కొమ్మినేని శ్రీనివాస్ వివిధ దిన పత్రికల్లో, దూరదర్శన్‌తో సహాఛానల్స్‌లో సంపాదకవర్గ విభాగంలో వివిదహోదాల్లో పని చేసారు.

పలు పత్రికలకు ఆయన కాలమిస్ట్‌గా,ఎడిట్ పేజీ వ్యాసకర్తగా వ్యవహరించారు,ఆయా అంశా లపై మంచి విశ్లేషకునిగా ఆయన గుర్తింపు పొందారు. తెలుగులో ఒక న్యూస్ ఛానల్‌లో ఆయన తాజా రాజకీయంశాలపై విశ్లేషకునిగా ఇప్పటి వరకు వ్యవహరించారు.సిఎం జగన్‌తో అత్యంత సన్నిహితంగా ఉండే కొమ్మినేని ప్రెస్ అకాడమీ చైర్మన్ పదవి లభించింది.

## భూకబ్జాలపై ప్రజల దృష్టి మళ్లించేందుకే అయ్యన్నపై కేసు

### నారా చంద్రబాబు నాయుడు



**మంగళగిరి, నవంబరు 3, ప్రభాతవార్త :** విశాఖలో భూ కబ్జాలు, బాబాయ్ హత్యకేసులో సిబిఐకి షర్మిల వాంగ్మూలంనుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు అయన్న పాత్రుడు పై కేసు బనాయించి అరెస్టు టిడిపి జాతీయ అధినేత పేర్కొన్నారు.జగన్మోహనరెడ్డి అరాచక పాలనకు పరాకాష్ట అయ్యన్నపాత్రుడి అక్రమ అరెస్టు అని, ప్రభుత్వ వైఫల్యం బయటపడినప్పుడల్లా దాని నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు టిడిపి నేతలపై తప్పుడు కేసులు బనాయించి జైలు పాల్జేస్తున్నారని అన్నారు. విశాఖలో వైసీపీ నేతల భూకబ్జాలు,సెటిల్మెంట్లు ఆస్తుల స్వాధీనంపై టిడిపి అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు.జగన్‌రెడ్డికి సిగ్గుందా, జగన్‌రెడ్డిది ఫేక్ ప్రభుత్వం,అయ్యన్నపాత్రుడి ఇంటికి తెల్లవారుజామున 3గంటలకు వెళ్ళాల్సిన అవసరమేమొచ్చింది? ఆయనేమైనా హత్యచేశారా? ప్రశ్నించారు.కనీసం చెప్పులు కూడా వేసుకోనివ్వకుండా అయ్యన్నపాత్రుడ్ని తీసుకెళ్లారని ఆందోళన వ్యక్తంచేశారు.పాదయాత్ర చేసి ముద్దులు పెట్టిన జగన్ నేడు బయటకు రావడానికి భయపడి చస్తున్నాడని ఎద్దేవ చేశారు.ముఖ్యమంత్రిగా కొనసాగే అర్హత జగన్‌రెడ్డికి ఉందా? మానవత్వం లేని ముఖ్యమంత్రి బటన్ నొక్కినంత మాత్రాన ఉపయోగం ఏంటి? నిన్న అనంతపురంలో కరెంటు తీగలు తెగి 6గురు అన్యాయంగా మరణించారని అన్నారు.ఉత్తరాంధ్రపై కపట ప్రేమ చూపిస్తూ ప్రాంతీయ విద్వేషాలు సృష్టిస్తున్నాన్నారు

# కుమారుని అరెస్టు

≫నికి ఊరట దొరికింది. మళ్లీ అదే కేసులో ఫోర్జరీ డాక్యుమెంట్లు కోర్టుకు సమర్పించారనే అభియోగాలపై అయ్యన్న పాత్రుడితో పాటు కుమారుడు రాజేష్‌ను సిఐడి పోలీసులు అరెస్ట్ చేయడం ఆసక్తికరంగా మారింది. గురువారం తెల్లవారు జామునే ఏలూరు, రాజమండ్రి, అమరావతి, విశాఖ ప్రాంతాల సిఐడి పోలీసులు నర్సీపట్నంలోని అయ్యన్న ఇంటి వద్దకు భారీ చేరుకున్నారు. అయ్యన్న పాత్రుడు, రాజేష్‌ను విశాఖ సిఐడి కార్యాలయానికి తరలించారు. సింహాచలం పీహెచ్‌సీలో అయ్యన్న, ఆయన కుమారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఫోర్జరీ పత్రాలకు సంబంధించి రాజమండ్రిలో అయ్యన్న కుటుంబంపై ఫిర్యాదు అందడంతో విచారణాధికారులు అక్కడ నుంచి రెండ్రోజులుగా నర్సీపట్నంలో రెక్కీ నిర్వహించారని తెల్సింది. గురువారం పోలీసులు అయ్యన్న రాజేష్‌లను అదుపులోకి తీసుకున్నారని తెలియగానే టిడిపి నేతలు భారీఎత్తున నర్సీపట్నంలోని అయ్యన్న ఇంటి వద్దకు చేరుకున్నారు. వారి అరెస్ట్ అక్రమం అంటూ నినదించారు. తొలుత నోటీసులు అందజేసి ఆ తర్వాతే అరెస్ట్ చేశామని పోలీసులు చెబుతున్నారు. అయ్యన్నపై పలు నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.

**హైకోర్టులో విచారణ నేటికి వాయిదా**

అయ్యన్న పాత్రుడు,ఆయన కుమారులపై మధ్యంతర ఉత్తర్వు ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరణ, కేసు డైరీ చూసిన తరువాతనే తగిన నిర్ణయం తీసుకుంటామని న్యాయస్థానం స్పష్టం చేసింది. విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది.అయన్న, ఆయన కుమారులు రాజేష్ అరెస్ట్‌కు సంబంధించి దాఖలైన లంచ్‌మోషన్ పిటీషన్‌పై నేటి మధ్యాహ్నం హైకోర్టు విచారణను చేపట్టింది.పిటిషనరుల తరుపు న్యాయవాదులు అచ్చెన్న, రాజేష్‌ల అరెస్ట్‌పై సీఐడీ అత్యుత్సహం చూపించిందని,నిబంధనలకు విరుద్దంగా అరెస్ట్ చేసారని కోర్టుకు తెలిపింద.ఈ అరెస్ట్‌లపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని హైకోర్టును కోరారు.అయితే కేసు డైరీన పరిశీలించిన తరువాతే మధ్యంతర ఉత్తర్వులపై నిర్ణయం తీసుకుంటామని ఎపి హైకోర్టు తెలిపాంది. శుక్రవారం ఉదయం 10.30 కల్లా కేసు డైరీ తమ ముందు ఉంచాలని సిఐడి హైకోర్టు ఆదేశించింది. నిందితులపై పెట్టిన కేసులు చెల్లుబాటు కావన్నారు.ఇదంతా రాజకీయ ఉద్దేశంతోనే చేస్తున్నారని ఫిర్యాదు దారు తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు.అయితే సిఐడి తరపు న్యాయవాది వాదనలు వినిపించారు.0.02 సెంట్ల భూమిని ఆక్రమించారన్నారు.ఇందుకు తమ వద్ద ఆధారాలున్నాయన్నారు.ఎన్‌ఓసీ కుడా పోర్జరీ చేసారని తెలిపారు. భూమివిలువ రూ.10వేలకు పైగా ఉందన్నారు. అందుకే 41ఏ నోటీసులు ఇవ్వలేదన్నారు అరెస్ట్ సమయంలో నిబంధనలు పాటించామని కోర్టుకు తెలియజేసారు.వాదనలు విన్న న్యాయస్థానం కేసు డైరీని పూర్తి స్థాయిలో పరిశీలించిన తరువాతనే ఎన్ఓసీపైనా నిర్ణయం తీసుకుంటామని తెలుపుత తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది.

## నిబంధనలను అనుసరించే అయ్యన్న, కుమారులపై కేసు

### ఎపి సిఐడి డిఐజి సునీల్ నాయక్

**విజయవాడ,నవంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు ఆయన కుమారులపై నిబంధనలను అనుసరించే ఏ కేసు నమోదు చేసామని విజయవాడలో మీడియాకు ఏపీ సీఐడీ డీఐజీ సునీల్‌నాయక్ తెలిపారు.అరెస్ట్‌లు కుడా పద్దతిగానే నిబంధనలను అనుసరించి జరిగాయన్నారు.ఈ కేసులో అయ్యన్న ఏ1గా ఆయన కుమారులు విజయ్2గా, రాజేశ్ఏ3గా ఎఫ్ఐఆర్‌లో చేర్చినట్లు తెలిపారు.ఎగ్జ్కుటివ్ ఇంజినీర సంతకాన్ని పోర్జరీ చేసారన్నారు.ఇది సాధారణ విషయం కాదన్నారు.ఐపిసి 464,467, 471 474, రెడ్‌విత్ 120-బి,34 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు. ఇంటి గోడ కూల్చివేత అంశంలో పోర్జరీ పత్రాలు సమర్పించారనే అభియోగాలపైనే గురువారం అయ్యన్నను ఆయన కుమారులపై కేసులు నమోదు చేసారన్నారు.నర్శీపట్టణంలో అయ్యన్న పాత్రుడు,ఆయన కుమారులను పోలీసులు అరెస్ట్ చేసారు.గోడ దూకి అయ్యన్న ఇంట్లోకి పోలీసులు ప్రవేశించారు. అరెస్ట్ చేసిన అనంతరం అయ్యన్నతో పాటు విజయ్,రాజేష్‌ను విశాఖపట్టణంలోని సీఐడీ కార్యాలయానికి తరలించారు. సాయంత్రం లోపు వారిని పోలీసులు కోర్టులోవారిని హాజరు పరచన్నుట్లు పోలీసులు తెలిపారు. సింహచలం పీహెచ్‌సీలో అయ్యన్న, ఆయన కుమారులకు వైద్య పరీక్షలు నిర్వహించారన్నారు.అయ్యన్న రిమాండ్‌కు విశాఖలోని విశాఖ చీఫ్ మెట్రోపాలిటిన్ కోర్టు తిరస్కరించినట్లు ఆదేశాలు ఇచ్చింది.

**రిషికొండ తవ్వకాలపై పర్యావరణ నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశం**

రిషికొండలో ఏమీ జరుగుతుందనే అంశంపై సర్వే చేసి నివేదికను ఇవ్వాలని కేంద్ర పర్యావరణ అటవీశాఖల అధికారుల బృందాన్ని ఏపీ హైకోర్టు ఆదేశించింది.ఈ కేసుపై విచారణను డిసంబరు 14కు వాయిదా వేసింది.రుషికొండపై సర్వేను జరపాలని అనుమతికి మించి ఎంత మేర తవ్వకాలు జరిపారో వివరాలు సేకరించాలని హైకోర్టు కోరింది.ఎంత మేర భవనాలు జరపాలని ఆదేశించింది.సర్వే చేసిన నివేదికను డిసెంబరు14లోపు హైకోర్టుకు సమర్పించాలని కోరింది.

**రిమాండ్ తిరస్కరించిన మేజిస్ట్రేట్ కోర్టు**

**విశాఖపట్నం:** మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడికి న్యాయస్థానంలో ఊరట లభించింది. ఎన్‌వోసి ఫోర్జరీ చేశారనే అభియోగాలతో గురువారం తెల్లవారు జామున సిఐడి అధికారులు ఆయన ఇంట్లో అరెస్ట్ చేశారు. అయ్యన్నతో పాటు ఆయన కుమారుడు చింతకాయల రాజేష్‌ను కూడా అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేసిన సిఐడి పోలీసులు విశాఖ చీఫ్ మెట్రోపాలిటిన్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపర్చారు. నిబంధనలకు విరుద్ధంగా అయ్యన్నను అరెస్ట్ చేశారని ఆయన తరపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఇరువైపులా వాదనలు విన్న న్యాయమూర్తి అయ్యన్న రిమాండ్‌ను తిరస్కరించారు. ఈ కేసులో 467 సెక్షన్ వర్తించలేదని స్పష్టం చేసిన న్యాయస్థానం, 41ఏ నోటీసు ఇచ్చి తదుపరి చర్యలు తీసుకోవచ్చని ఆదేశించింది. అయ్యన్నకి బెయిలు మంజూరు చేయడంతో టీడీపీ వర్గాలు సంబరాలు జరుపుకుంటున్నాయి.

## వారం - వర్జ్యం

**4-11-2022 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
కార్తిక మాసం, శుక్ల పక్షం, కార్తి స్వాతి
ఏకాదశి సా.06-31; పూర్వాభాద్ర రా.01-18
వర్జ్యం ఉ.08-28 ల 9-59
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** వ్యతిరేకతలు ఎదురైనా ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు. వాహన యోగం.

**వృషభం:** విద్యార్థులకు విదేశీయాన యోగం. బ్యాంకు రుణాలు మంజూరు.

**మిథునం:** సాహస నిర్ణయాలు అమలు. దేశాంతర ప్రయాణం చేస్తారు.

**కర్కాటకం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. విలువైన వస్తువులు కొనుగోలు.

**సింహం:** ఆరోగ్య సలహాలు-సూచనలు పాటించండి. వ్యాపారులకు పోటీ అధికం.

**కన్య:** భూ తగాదాలు మరింత తీవ్రమవుతాయి. సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**తుల:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. కోర్టు వ్యవహారాలు వాయిదా పడే అవకాశం.

**వృశ్చికం:** ఎదురు చూస్తున్న శుభ సమాచారం అందుకుంటారు.రుణాలు మంజూరు.

**ధనుస్సు:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. సామాన్య ధన లాభ సూచనలున్నాయి.

**మకరం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది.

**కుంభం:** స్థిరాస్తి కలిసొస్తుంది. వృధా కాలక్షేపం చేస్తారు. వాహన యోగం.

**మీనం:** అదనపు ఆదాయ మార్గాలు లభిస్తాయి. బాల్య మిత్రులను కలుసుకుంటారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 63.66కోట్లు
మరణాలు-65.99 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 1316
మరణాలు - 4

**తెలంగాణలో**

తాజా కేసులు- 66
మృతులు -0

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:03/11/22

DAY - SINGAM SERIES Dr No:159
1st Prize Rs.100000/- 135368
2nd Prize Rs.7000/- 33099
3rd Prize Rs.3500/-
11703 27173 47780 63970 71570
72566 79976 83661 88946 91485
4th Prize Rs.200/-
0096 0164 1227 3905 6682 7142 7755
7912 9054 9619
5th Prize Rs.100/-
0003 1472 2216 2779 2886 3512 3576
3878 7592 7695
6th Prize Rs.50/-
0219 1454 3169 4092 5275 7479 9387
0295 1666 3216 4191 5277 7674 9424
0301 1745 3284 4193 5343 7850 9498
0347 1994 3387 4278 5389 7913 9589
0489 2133 3453 4295 5574 7929 9617
0539 2223 3481 4384 5726 7967 9634
0567 2360 3506 4527 5957 8158 9751
0595 2591 3539 4726 6299 8159 9754
0652 2612 3587 4759 6387 8510 9835
0667 2692 3777 4770 6544 8520 9935
0765 2767 3805 4907 6670 8783
0927 2830 3836 4959 6973 9022
0932 2909 3849 5062 7148 9138
0984 3068 3937 5148 7182 9198
1027 3117 3948 5257 7231 9266

DAY - KUIL SERIES Dr No:159
1st Prize Rs.100000/- 761923
2nd Prize Rs.7000/- 11259
3rd Prize Rs.3500/-
04048 07853 13812 23443 30770
33356 37973 70116 73063 88661
4th Prize Rs.200/-
0040 0848 1198 2743 5097 5122 6174
6322 7051 8992
5th Prize Rs.100/-
0705 1308 3448 3575 3718 5060 7329
7532 8078 9890
6th Prize Rs.50/-
0121 1261 2702 4353 6397 7913 9648
0186 1418 2714 4364 6450 8074 9656
0231 1546 2847 4504 6546 8182 9704
0280 1645 3002 4948 6558 8336 9759
0315 1942 3042 4980 6680 8385 9830
0327 1944 3132 5059 7109 8409 9873
0329 2145 3153 5075 7125 8412 9915
0495 2165 3324 5096 7135 8494 9927
0688 2256 3461 5118 7208 8821 9946
0735 2301 3491 5153 7435 8945 9981
0912 2352 3794 5186 7504 9094
0922 2474 3954 5233 7522 9109
0951 2548 4038 5879 7671 9238
1062 2652 4055 6244 7818 9263
1095 2663 4095 6306 7870 9279

ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:03/11/22

DAY - ROSA SERIES Dr No:159
1st Prize Rs.100000/- 959986
2nd Prize Rs.7000/- 03498
3rd Prize Rs.3500/-
02706 09674 21338 27256 46290
47155 55106 62456 77002 96664
4th Prize Rs.200/-
0075 0231 1000 1595 2164 2452 2521
5433 6018 6623
5th Prize Rs.100/-
0707 1434 2055 2676 4685 5492 6651
8720 8870 9202
6th Prize Rs.50/-
0093 1399 3540 4859 6431 7793 9243
0191 1423 3572 4986 6479 7886 9288
0192 1634 3636 5218 6544 7890 9303
0523 1657 3752 5219 6596 7907 9314
0603 1814 3756 5262 6598 8089 9324
0610 1875 3865 5290 6776 8181 9343
0656 1928 3867 5322 6926 8311 9444
0671 2259 3901 5372 6993 8612 9559
0795 2352 4231 5459 7064 8617 9737
0868 2607 4280 5674 7321 8635 9830
0931 2723 4417 5744 7373 8652
0962 3232 4474 6122 7467 8663
1158 3274 4563 6156 7491 8744
1326 3508 4633 6183 7500 8754
1387 3531 4667 6217 7722 9017

DAY - DEER SERIES Dr No:159
1st Prize Rs.100000/- 687149
2nd Prize Rs.7000/- 86632
3rd Prize Rs.3500/-
43664 53383 53980 59278 69698
82272 84899 92639 95799 96955
4th Prize Rs.200/-
0718 2370 2656 2768 2846 5792 5823
5862 6436 9833
5th Prize Rs.100/-
1176 2690 3558 4180 4257 4485 5836
6735 8233 9731
6th Prize Rs.50/-
0103 2034 3239 5040 6868 8126 9234
0202 2073 3288 5265 7073 8130 9251
0274 2081 3291 5387 7156 8317 9345
0330 2124 3338 5542 7183 8420 9444
0337 2222 3465 5544 7185 8720 9550
0495 2361 3540 5612 7202 8731 9584
0630 2492 3684 5654 7257 8776 9653
0703 2665 3737 5854 7528 8813 9738
0892 2681 3748 5935 7575 8837 9822
1260 2770 3978 6132 7736 8961 9948
1345 2836 3989 6161 7742 8978
1422 2869 4075 6212 7962 9038
1470 2937 4778 6279 7997 9101
1726 2982 4965 6808 8011 9194
1897 3046 4976 6832 8092 9202

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:03/11/22

DAY - THANGAM SERIES Dr No:159
1st Prize Rs.100000/- 383873
2nd Prize Rs.7000/- 33830
3rd Prize Rs.3500/-
05267 09168 10361 24497 43470
44184 56340 65426 76956 89270
4th Prize Rs.200/-
1426 2012 2355 3202 3465 4118 4527
4882 8366 9628
5th Prize Rs.100/-
0145 0489 2496 3905 5518 8742 8929
9093 9278 9377
6th Prize Rs.50/-
0107 1093 2471 3797 5689 7294 9572
0194 1248 2604 3845 5799 7402 9636
0287 1394 2876 3890 5871 7447 9640
0299 1447 3070 4193 6055 7698 9666
0358 1670 3104 4200 6152 7830 9679
0478 1723 3130 4443 6299 8031 9731
0590 1732 3143 4525 6436 8371 9742
0592 1846 3159 4669 6515 8464 9809
0605 1924 3232 4707 6626 8826 9918
0676 1943 3291 4743 6670 9026 9929
0705 2113 3332 4762 6762 9299
0965 2164 3368 4922 7030 9369
1054 2190 3524 5308 7042 9399
1061 2323 3774 5408 7195 9530
1068 2396 3779 5622 7242 9531

DAY - VAIRAM SERIES Dr No:18
1st Prize Rs.50000/- 449735
2nd Prize Rs.7000/- 71661
3rd Prize Rs.3500/-
01956 14267 21159 22997 44852
59901 87268 92174 97351 99057
4th Prize Rs.200/-
0201 1868 2920 3660 5190 5669 6235
7197 8431 9919
5th Prize Rs.100/-
0216 1380 3718 4339 4458 4523 6199
6200 8724 9982
6th Prize Rs.50/-
0029 1491 3338 4847 6267 7654 9070
0068 1512 3506 4854 6342 7691 9161
0157 1809 3517 4928 6478 7836 9175
0205 1885 3583 5041 6508 7925 9204
0390 2256 3710 5160 6645 8030 9255
0408 2294 3729 5266 6777 8089 9618
0704 2337 3832 5406 6892 8115 9688
0842 2383 3964 5439 6960 8322 9691
0875 2644 4198 5512 7291 8510 9745
0974 2899 4309 5583 7349 8520 9862
1071 2991 4433 5714 7357 8599
1129 3083 4551 5844 7452 8614
1135 3105 4660 5933 7488 8894
1161 3200 4664 6126 7573 8905
1431 3225 4837 6158 7595 9045

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:03/11/22

DAY - NALLANERAM SERIES Dr No:159
1st Prize Rs.50000/- 186172
2nd Prize Rs.7000/- 21682
3rd Prize Rs.3500/-
12915 16696 24697 39086 45023
51116 52671 57873 88128 95703
4th Prize Rs.200/-
0277 0390 0583 1456 3935 6639 7111
8803 8878 9175
5th Prize Rs.100/-
0051 0653 0850 1759 2466 4326 4988
8024 8182 8608
6th Prize Rs.50/-
0017 0963 2895 4486 6203 7279 8982
0095 0976 3008 4681 6300 7424 9034
0099 1093 3239 4709 6425 7548 9106
0103 1109 3302 4736 6641 7694 9332
0105 1137 3365 4846 6740 7831 9397
0117 1268 3636 5009 6827 7837 9471
0150 1423 3920 5019 6936 7893 9618
0412 1693 3951 5132 6938 8005 9802
0446 1716 4024 5238 7014 8169 9949
0635 1825 4025 5282 7042 8277 9999
0643 2003 4050 5522 7090 8363
0673 2126 4155 5658 7121 8365
0689 2305 4264 5944 7137 8373
0825 2644 4307 5987 7169 8690
0863 2689 4404 6161 7256 8888

DAY - MANI SERIES Dr No:18
1st Prize Rs.50000/- 827530
2nd Prize Rs.7000/- 42304
3rd Prize Rs.3500/-
00515 05896 11287 14606 27498
30611 35490 57234 78785 81888
4th Prize Rs.200/-
0618 0629 1652 1904 2055 3009 5546
6933 9677 9813
5th Prize Rs.100/-
0141 0749 0790 1003 4084 5396 7206
8210 8503 9567
6th Prize Rs.50/-
0045 1358 2784 4985 6167 7428 9047
0134 1455 3060 4996 6230 7647 9061
0173 1516 3117 5367 6234 7895 9182
0210 1553 3570 5565 6235 7998 9207
0270 1592 3824 5638 6256 8011 9436
0278 1623 4212 5745 6258 8264 9476
0305 1665 4364 5751 6370 8445 9553
0396 1955 4421 5771 6383 8541 9713
0461 1971 4556 5836 6398 8667 9757
0662 1993 4557 5881 6445 8734 9809
0665 2392 4570 5891 6461 8766
0869 2394 4582 5924 6554 8830
0921 2496 4651 5989 6988 8854
0973 2518 4746 6027 7220 9004
1210 2745 4864 6155 7243 9005

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:03/11/22

DAY - KUMARAN SERIES Dr No:159
1st Prize Rs.50000/- 523207
2nd Prize Rs.7000/- 75809
3rd Prize Rs.3500/-
31489 34881 38912 40518 42637
46996 47883 49383 58166 79430
4th Prize Rs.200/-
0163 2154 3555 4613 4801 5196 8127
8417 9558 9593
5th Prize Rs.100/-
2452 2453 2780 3587 3714 5661 7740
8315 8630 8682
6th Prize Rs.50/-
0165 1505 2866 4746 5698 7336 8989
0223 1821 2874 4795 5977 7341 9150
0528 1832 2940 4973 6015 7533 9161
0691 1900 3264 4975 6033 7646 9247
0697 1979 3284 4978 6143 7802 9500
0871 1996 3459 5050 6466 7816 9642
0936 2272 3578 5061 6503 7825 9690
0956 2391 3698 5158 6550 7873 9853
0971 2406 3707 5290 6563 8194 9896
0980 2454 3755 5438 6636 8445 9980
1040 2499 3806 5605 6803 8643
1168 2538 4072 5627 6944 8713
1257 2623 4360 5670 6952 8744
1294 2740 4472 5672 7007 8918
1445 2855 4488 5693 7043 8971

DAY - VISHNU SERIES Dr No:159
1st Prize Rs.50000/- 632929
2nd Prize Rs.7000/- 43705
3rd Prize Rs.3500/-
11384 12665 26762 40006 47399
53086 67483 74571 87450 91782
4th Prize Rs.200/-
1787 1996 2010 2115 2799 4475 5261
6534 7346 9661
5th Prize Rs.100/-
0209 2632 3170 4296 4616 5719 5893
5948 6175 9096
6th Prize Rs.50/-
0046 1208 2335 3027 5301 7011 9309
0067 1366 2337 3458 5390 7095 9500
0252 1459 2350 3653 5765 7132 9519
0291 1473 2356 4000 5854 7647 9535
0389 1554 2546 4095 5938 7672 9679
0542 1596 2548 4123 5988 8169 9740
0691 1689 2611 4235 6167 8408 9813
0713 1764 2617 4403 6204 8412 9887
0835 1978 2661 4482 6273 8466 9891
0841 2006 2667 4549 6316 8549 9950
1044 2063 2747 4878 6562 8640
1075 2145 2780 5099 6586 8676
1077 2146 2851 5154 6744 8911
1109 2174 2914 5196 6758 9068
1154 2238 3021 5271 6797 9105

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:03/11/22

SWARNALAXMI SERIES Dr No:159
1st Prize Rs.50000/- 237634
2nd Prize Rs.7000/- 61504
3rd Prize Rs.3500/-
15361 26108 26817 37213 48607
59623 72739 83234 83802 94643
4th Prize Rs.200/-
0204 1153 2033 2307 2886 3082 5034
6276 8101 8372
5th Prize Rs.100/-
0376 1344 3242 3470 4225 5985 6143
6476 6758 7043
6th Prize Rs.50/-
0023 1537 3556 4867 6252 7367 9343
0129 1836 3635 4911 6413 7502 9413
0331 1934 3659 5198 6482 7592 9435
0371 1945 3726 5224 6518 7670 9452
0417 1947 3752 5448 6568 7768 9481
0595 2245 3985 5485 6600 8044 9663
0657 2324 3986 5632 6605 8134 9679
0965 2375 4045 5645 6719 8240 9707
1097 2567 4169 5650 6733 8335 9778
1150 2579 4298 5844 6833 8361 9862
1173 2686 4307 6016 6872 8525
1193 2797 4592 6069 7194 8541
1419 2818 4669 6145 7196 8624
1523 3260 4689 6207 7347 9286
1533 3369 4744 6224 7355 9309

DAY - LION SERIES Dr No:18
1st Prize Rs.50000/- 836161
2nd Prize Rs.7000/- 69957
3rd Prize Rs.3500/-
14556 25506 36913 47447 58953
69230 71618 82689 93217 93535
4th Prize Rs.200/-
1719 3128 4124 4209 4285 4358 5718
6394 8272 9433
5th Prize Rs.100/-
1580 3751 3891 4739 4946 5885 7090
7197 8049 9773
6th Prize Rs.50/-
0045 1260 3161 4724 6385 7718 9164
0100 1416 3176 4795 6401 7733 9202
0139 1781 3192 4817 6581 7831 9253
0293 2017 3419 5026 6646 8106 9280
0331 2076 3489 5146 6653 8188 9463
0379 2368 3507 5349 6703 8287 9548
0427 2496 3690 5440 6845 8580 9587
0472 2504 3702 5519 6903 8647 9719
0660 2681 3749 5589 6908 8737 9834
1020 2881 3778 6212 6965 8738 9915
1030 2916 4008 6236 7062 8781
1121 2971 4060 6249 7102 8815
1172 3025 4098 6258 7152 8882
1174 3044 4173 6274 7482 8907
1216 3074 4193 6286 7625 8922

# తెలుగు వారికి ఇంగ్లీషు రావాలన్నదే ప్రభుత్వ లక్ష్యం



అధికార భాష సంఘం అధ్యక్షుడిగా నియామక పత్రాన్ని అందిస్తున్న స్పెషల్ సిఎస్ రజిత్ భార్గవ్

## ఇంగ్లీషు భాషపై పట్టుసాధిస్తినే అభివృద్ధి

### అధికార భాషా సంఘం అధ్యక్షుడు విజయ్ బాబు

**సచివాలయం, నవంబరు 3, ప్రభాతవార్త:** తెలగువారికి ఇంగ్లీషు రావాలన్నదే ఎపి ప్రభుత్వ లక్ష్యమని ఆంగ్లంపై పట్టుసాధింనప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందని అధికార భాషా సంఘం అధ్యక్షుడు విజయ్ బాబు తెలిపారు. గురువారం సచివాలయం పబ్లిసిటీ సెల్‌లో స్పెషల్ సీఎస్ రజిత్ భార్గవ్ అధ్యక్షతన అధికార భాషా సంఘం అధ్యక్షుడిగా విజయ్ బాబుకు ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విలేకరులతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇంగ్లీషు మీడియం విద్యను ప్రవేశ పెట్టడం ద్వారా ప్రపంచ స్థాయిలో తెలుగువారి కీర్తి ప్రతిష్టతలు ఇనుమడింంబడతాయన్నారు. భావితరాలకు ఉభయ భాషా ప్రావీణ్యులుగా తీర్చిదిద్ది జీవనాభివృద్ధికి అవసరమైన ఇంగ్లీషు మాధ్యమంపై పట్టుసాధించడమే విద్యార్థుల లక్ష్యంగా ఏపీలో బీజం పడుతుందన్నారు.

గ్రామీణ విద్యార్థులకు ఇంగ్లీషు మాధ్యమం వస్తేనే భవిష్యత్తులో అన్ని సాంకేతిక నైపుణ్యాలను అందిపుచ్చుకునే అవకాశం ఉందని తెలిపారు. తెలుగు భాష పుస్తకాలకు, పత్రికలకే పరిమితమైందని దీనిని ప్రపంచీకరించడమే ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు. న్యాయ స్థానాల్లో తెలుగులో వాదనాలు వినిపించాలన్న లక్ష్యాలను అమలు చేసేందుకు చర్యలు చేపడతామని, రెవెన్యూ భాషలోనూ సరళీకృతం చేస్తామన్నారు.

**సరైన వ్యక్తికి పదవి లభించడం అనందంగా ఉంది: తెలుగు అకాడమీ ఛైర్మన్ లక్ష్మీ పార్వతి**

మాతృ భాషపై గత మూడు సంవత్సరాలుగా ప్రతి పక్షాలు చేస్తున్న విమర్శలకు అర్థం లేదని తెలుగు అకాడమీ ఛైర్మన్ నందమూరి లక్ష్మీ పార్వతి అన్నారు. అధికార భాషా సంఘం అధ్యక్షుడిగా విజయ్‌బాబు నియామకం సిఎం జగన్ పరిపాలనకు అద్ధం పడుతుందన్నారు. గత ప్రభుత్వంలో 30 వేల గ్రామీణ పాఠశాలలు మూత పడ్డాయని అప్పుడు తెలుగుపై ప్రేమఏమైందని టిడిపి నేతలను తప్పుపట్టారు. తెలుగు భాషను అంతమొందించడమే లక్ష్యంగా వారు పనిచేశారని భాషా మూలాలు తెలియకపోవడం వలనే ప్రభుత్వంపై అభ్యంతరాలు తెలుపుతున్నారని వాడుక భాషలో ఇమిడి ఉన్న ఇంగ్లీషు అవసరాన్ని ముఖ్యమంత్రి గుర్తించారని తెలుగుదనాన్ని అధికార భాషా సంఘం అధ్యక్షుడు విజయ్‌బాబు ఆధ్వర్యంలో మరింత ముందుకు వెళుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



అనుబంధ ఆలయాలను పరిశీలిస్తున్న చైర్మెన్,అర్చకులు

## 12 అనుబంధ ఆలయాల కుంభాభిషేకానికి సన్నాహాలు

**శ్రీకాళహస్తి,నవంబరు 3 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి అనుబంధంగా ఉన్న ఆలయాల అనుబంధ ఆలయాలకు కుంభాభిషేకం నిర్వహించుటకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాథన్ గురుకుల్, ఉప ప్రధానార్చకులు సంబంధం గురుకుల్,ఇంజనీరింగ్ అధికారులతో కలసి క్షేత్ర స్థాయిలో దేవాలయాలను పరిశీలించారు.ఈ నేపథ్యంలో 12 దేవాలయాలకు దశల వారిగా మహా కుంబాభిషేకాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. గురువారం చల్లేశ్వరస్వామి ఆలయం, అర్థనారీశ్వరాలయం, చక్రేశ్వరస్వామి ఆలయాలను పరిశీలించారు. ఇక్కడ చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ఆలయాల పరిస్థితి, చేపట్టాల్సిన మరమ్మత్తులు, ఆలయాల్లో మూలవిరాట్టుల పరిస్థితి, ఇక్కడ పూజా విధానాలను పరిశీలించారు. గురువారం పరిశీలించిన ఆలయాల్లో అర్థనారీశ్వరాలయంలో వెలసిన స్వామి స్వయంభువు కాబట్టి ఇక్కడ బాలాలయ స్థాపన అవసం లేదని సరాసరి కుంబభిషేకం జరుపువచ్చునని అర్చకులు అభిప్రాయపడ్డారు. ఇక్కడి ఆలయానికి అనుబంధంగా ఉన్న ఆలయాలకు పురాణ ప్రసిది ఉందని పూర్వం ఇది అడవులని ఇక్కడ సాధువులు,మునులు తపస్సులు చేసుకొనుటకు ఆలయాలను నిర్మించుకున్నట్లు స్థల పురాణం ద్వారా తెలుస్తుందన్నారు. కైలాసగిరుల్లో వెలసిన ఒక్కొక్క ఆలయానికి ఒక్కొక్క ప్రాశస్త్యం ఉందన్నారు.రాబోవు రోజుల్లో వీటి ప్రాశస్త్యం,మహిమలను భావి తరాలకు తెలియజేయుటకు మహాకుంబాభిషేకాలు నిర్వహించుటకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. 12 సంవత్సరాలకొక మారు ఆలయాలకు మహా కుంబాభిషేకం నిర్వహించాల్సి ఉండగా ఎందుకో ఆలయ పాలకులు, అధికారులు పట్టించు కోలేదన్నారు.

ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తీశ్వరాల యానికి అనుబంధంగా 12 ఆలయాలకు మహా కుంబాభిషేకం నిర్వహించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం నాలుగు ఆలయాలకు మహాకుంబాభిషేకం నిర్వహించే విధంగా ప్రణాళిక రూపకల్పన చేసామన్నారు. ఈ దివ్యక్షేత్రం ప్రాశస్త్యం దేశ నలుదిశల వ్యాపింపజేయుటకు ధర్మకర్తల మండలి, స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి కృషి చేస్తున్నారన్నారు.ఈ పరిశీలనల్లో చైర్మెన్ అంజూరు శ్రీనివాసులు, ఆలయ డిఇఇ శ్రీనివాసులు రెడ్డి, ఎఇఇ శోభారాణి,వర్క్ ఇన్స్‌పెక్టర్ సూర్య ప్రసాద్, స్థపతికుమార్, ఆలయ ఆర్చకులు చంద్రశేఖరశర్మ, భద్రయ్య, గోపి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఆర్ఎం యూనివర్శిటీలో ఇస్రో అభివృద్ధి ప్రదర్శన

### పాల్గొన్న రాష్ట్ర గవర్నర్

**శ్రీహరికోట (తడ), నవంబరు 3 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిజ్ఞానాన్ని అందరికీ అందించడంలో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఎప్పుడూ ముందుంటోంది. సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్ షార్ శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు తమ అభివృద్ధిని ప్రజల ముందు చాటుతున్నారు. ఇందులో భాగంగా ప్రముఖ ఎస్ఆర్ఎం యూనివర్శిటీ వారు గుంటూరులో గురువారం ఏర్పాటు చేసిన ఇస్రో ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఇస్రో శాస్త్రవేత్తలు రూపొందించిన 70 అభివృద్ధి నమూనాలను తిలకించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పెద్దసంఖ్యలో హాజరై బారులుతీరారు. షార్ శాస్త్రవేత్త, ఎంఎస్‌ఏ గ్రూప్ డైరెక్టర్ గోపీకృష్ణతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బంగారుతాపడంపై వీడని సందిగ్ధత!

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన ఆనంద నిలయంతో బాటు మహద్వారం- బంగారువాకిలి ,గోపురం బంగారుతాపడం పనులు మొదలుపెట్టే విషయంపై సందిగ్ధత వీడటం లేదు. బంగారు దేవునికి సంబంధించిన ఆనందనిలయం, ఆలయ మహద్వారం తలుపులు, గోపురం కొంత పేలవంగా కనిపిస్తుండటంతో బంగారు తాపడం పనులు చేపట్టాలని కొన్ని మాసాల క్రిందట పాలకమండలి పెద్దలు నిర్ణయించారు. ఆగమపండితుల సలహాలు, సూచనల మేరకు ఈ పనులు ప్రారంభించాలని చర్చించారు. అయితే అటు

ఆలయ మహద్వారం-బంగారువాకిలి ,గోపురం బంగారుతాపడం చేయాల్సిన పనులు, ఇటు దేవ దేవుడు తిరుమలేశుడు కొలువైన ఆనందనిలయం బంగారుతాపడం పనులపై టిటిడి అధికారులు అయోమయంలో ఉన్నారు. రెండునెలల క్రిందట సుమారు వందకిలోల బంగారుతో ఆనందనిలయం బంగారుతాపడం చేసేందుకు తీర్మానించారు. తాపడం పనులు చేపట్టే ముందు బాలాలయం ఏర్పాటు తప్పనిసరి. దాదాపు ఆరునెలలు ఈ పనులు చేసేందుకు సమయం పడుతుందనేది అంచనా. ఆధునిక సాంకేతికతను వినియోగించినా పట్టే అన్ని నెలల్లో బాలాలయం నిర్వహించి శ్రీవారి దర్శనాలను నిలుపుదలచేయడం ఆషామాషీ కాదు. పైగా ఆగమంప్రకారం బాలాలయం చేపట్టకుండా ఆనందనిలయంపైకి ఎక్కడం విరుద్ధం కూడా . ఈ నేపథ్యంలో ఆనందనిలయం బంగారుతాపడం ఎలా చేయాలనేది టిటిడి ఆలోచనలో పడింది.



ఆనందనిలయానికి ఉన్న బంగారురేకులను తొలగించి మళ్లీ అమర్చాల్సి ఉంటుందని ఒక విషయమైతే, ఉన్న రేకులపై ఆధునిక పరికరాలతో బంగారుపూత పూయడం కోసం సాధ్యాసాధ్యాలను పరిశీలించడం మరో అంశం, ఆగమ సలహామండలి నిర్ణయం మేరకు ఇవన్నీ జరగాల్సి ఉంది.

1958లో 12వేలతులాల బంగారంతో తిరిగి బంగారు రేకులను అమర్చారు. ఆ తరువాత ఇప్పుడు బంగారుతాపడం పనులు చేపట్టేందుకు టిటిడి నిర్ణయించింది. అయితే ఇప్పటికే మరోవైపు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ద్వారాలు బంగారుతాపడం మయం చేయాల్సిన పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయనేది భక్తుల్లో వినిపిస్తున్న ప్రశ్నలు. దాదాపు పది నెలలక్రిందట ఫిబ్రవరి 17న పాలకమండలి తీర్మానం చేసినా ఈ పనులు ప్రారంభానికి శ్రీకారంచుట్టలేదు. అవసరమైన బంగారు కూడా శ్రీవారి ఖజానాలో నిల్వఉన్న

### అంతా అయోమయమే

బంగారుతో చేయించాలా లేక దాతల సహకారం కోరనున్నారా అనేది తుదిదశకు చేరుకోలేదు. శ్రీవారి ఆలయంలో మహద్వారం నుంచి బంగారువాకిలి, గోపురం బంగారుతాపడం చేయాలని టిటిడి పాలకమండలి నిర్ణయం తీసుకుంది. ఈ పనులు వైఖానస ఆగమోక్తంగానే చేపట్టేందుకు కూడా పాలకమండలి నిర్ణయించింది. ప్రధానమైన మహద్వారం ప్రవేశం నుంచి వెండివాకిలి, బంగారువాకిలి, ఆలయ గోపురాలు ముఖ్యమైనవి, ఇందులో మహద్వారం గడపలకు, తలుపులు ఎప్పుడో కొన్ని దశాబ్దాల క్రిందట బంగారుతాపడం చేశారు. దీంతో ఇప్పుడు ఇవి చూడటానికి కొంత పేలవంగా కనిపిస్తున్నాయి. అలాగే మూలవిరాట్టు శ్రీవారు కొలువైఉన్న బంగారువాకిలిని కూడా స్వర్ణమయం చేయాలని టిటిడి నిర్ణయం తీసుకుంది. అలాగే గతజులై 11న జరిగిన టిటిడి పాలకమండలి సమావేశంలో శ్రీవారి ఆలయానికి ఎదురుగాఉన్న బేడి ఆంజనేయస్వామి ఆలయంలో మూలవిరాట్టుకు రాగి కవచాలను బంగారుతాపడం చేయాలని నిర్ణయించింది. ఇందుకు 18.75కోట్ల రూపాయలు నిధులు విడుదల చేసింది. అయితే ఈ పనులన్నీ ఇటీవల ముగిసిన బ్రహ్మోత్సవాలకు సిద్ధం కాకపోయినా రానున్న నూతన ఆంగ్లసంవత్సరంలో అయినా శ్రీకారం పడుతుందనేది భక్తుల్లో సంశయం. ఈ బంగారుతాపడం పనులు మొదలై పూర్తయితే ఏడుకొండల్లో వెంకన్న ఆలయం మరింద తేజోవంతంగా విరాజిల్లనుంది.



## రేపు డయల్ యువర్ 'టిటిడి ఇఓ'

**తిరుమల,నవంబరు 3 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు వెంకన్న దర్శనంలో గానీ, వసతి కల్పనలో ఎదురైన అనుభవాలు, ఇబ్బందులు, తమతమ సూచనలు,సలహాలు తెలిపేందుకు (రేపు) శనివారం తిరుమలలో "డయల్ యువర్ ఇఓ"కార్యక్రమం జరగనుంది. దేశవిదేశాల్లోని భక్తులు తమతమ ఫిర్యాదులు, సూచనలను ఉదయం 9నుంచి 10గంటల వరకు 0877-2263261 నంబర్లకు ఫోన్‌ద్వారా నేరుగా టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డితో మాట్లాడే అవకాశం కలుగుతుంది.

## అయ్యన్న అరెస్టును ఖండిస్తున్నాం

### అశోక్ గజపతిరాజు

**విజయనగరం, నవంబరు 3,ప్రభాతవార్త :** టిడిపి సీనియర్ నేత, మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు అరెస్టుకు నిరసనగా జిల్లా వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, పార్టీ శ్రేణులు రాస్తారోకోలు, ధర్నాలు చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ కేంద్ర మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు అశోక్ గజపతిరాజు రాష్ట్ర ప్రభుత్వ చర్యలను తీవ్రంగా ఖండిస్తూ.. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అయ్యన్నపాత్రుడు అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఉత్తర కోస్తా జిల్లాల్లో బలహీన వర్గాలు బ్రతకడానికి కూడా ఈ ప్రభుత్వం అవకాశం ఇవ్వడం లేదని మండిపడ్డారు. అచ్చెన్నాయుడుని కూడా ఇలాగే అరెస్టు చేశారని, ఆయనకు కరోనా అంటించి పంపించిందన్నారు. కళా వెంకటరావు, పల్లా శ్రీనివాసరావు, సబ్బంహరి లాంటి వ్యక్తులను అరెస్టు చేయడమే కాకుండా వారి ఆస్తుల ధ్వంసానికి పాల్పడ్డారని దుయ్యబట్టారు. అయ్యన్న తన ఇంటికి సంబంధించి హైకోర్టుకు ఫోర్జరీ పత్రాలు పెట్టారనే వంక పెట్టి అరెస్టులు చేయడం దారుణమన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఈ ప్రభుత్వం చేసిందేమీ లేదని విమర్శించారు. ప్రభుత్వం చేస్తున్న అక్రమాలపై ప్రశ్నిస్తున్న నాయకులను అరెస్టులు చేస్తున్నారని, తనను కూడా ఈ ప్రభుత్వం వదిలిపెడుతుందని తాను అనుకోవడం లేదని అశోక్ గజపతిరాజు అన్నారు.

## దేశ సమగ్రత కోసం ప్రతీ ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలి

### కంచికామకోటి పీఠాధిపతి జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి

**అంబాజీపేట, నవంబరు 3, ప్రభాతవార్త:** దేశ సమగ్రత కోసం ప్రతీ ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని,గ్రామీణ ప్రాంతాలనుండి ఎంతో ప్రతిభ కల్గిన వ్యక్తులు జాతీయస్థాయికి ఎదిగారని,దీనికి ప్రత్యక్ష ఉదాహరణగా మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్‌కలాంను తీసుకోవాలని,అట్టడుగు స్థాయి నుండి దేశ రాష్ట్రపతి స్థాయికి ఎదిగి 'మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా పేరుగాంచారని కంచికామకోటి పీఠాధిపతులు జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి అన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం ముక్కామల గ్రామంలో దువ్వూరి లక్ష్మీనారాయణ సోమయాజులు స్వగృహం వద్ద నిర్వహిస్తున్న ద్వితీయ బ్రహ్మసత్రం ఏడవరోజు కార్యక్రమం గురువారం ఉదయం ప్రత్యేకపూజలతో ప్రారంభమయ్యింది.ఈ సందర్భంగా ఆయన భక్తులనుద్దేసించి అభిభాషణ చేస్తూ గ్రామీణప్రాంత యువత వలస పోకుండా ప్రభుత్వాలు గ్రామీణ-పట్టణప్రాంత సంబంధాలను అనుసంధానం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కోనసీమలాంటి డెల్టా ప్రాంతం ఎంతో సారవంతమైనదని,ఇక్కడ పంటలు బాగా పండించి ప్రజలందరికీ ఆహార ఉత్పత్తులు అందించే వ్యక్తులుగా ఉన్నారన్నారు.సరియైన ఉపాధి అవకాశాలు లేకపోవడంతో యువత వలస పోతుందన్నారు. వారి సామర్థంను బయటి దేశాలు ఉపయోగించుకుంటున్నాయని స్వామి అన్నారు. పట్టణప్రాంతాలలో ఉండే అన్నిరకాల సౌకర్యాలను గ్రామీణప్రాంతాలలో పురా (ప్రొవిజన్ ఆఫ్ అర్బన్ ఎనిమిటీస్ ఇన్ రూరల్ ఏరియాస్)ను ఒక ఉద్యమంలా చేపట్టాలన్నారు.ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ రంగంలో వర్క్ ఫ్రమ్ హోం నడుస్తోందని,ఈ సైకర్యాన్ని పట్టణప్రాంతాలలో ఉండే గ్రామీణప్రాంత వాసులకు ఇక్కడి సేవలందేలా చర్యలు తీసుకుంటే గ్రామాలు అన్ని విధాలా ప్రవర్ధమానమవుతాయన్నారు.ఇందుకు ప్రకృతి పరిరక్షణ, సంప్రదాయ పరిరక్షణ, వేద పరిరక్షణ ఎంతో ముఖ్యమన్నారు.ప్రధానంగా ప్రభుత్వం పర్యాటక, పారిశ్రామిక, సాంస్రృతిక,వ్యవసాయ రంగాలను టికా (టూరిజం, ఇండస్ట్రీ, కల్చర్,అగ్రికల్చర్) సమగ్ర అభివృద్ధి చేస్తే దేశం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధిస్తుందని విజయేంద్ర సరస్వతి స్వామివారు ఆకాంక్షించారు. సామాజిక కార్యక్రమాల్లో భాగంగా కంచిపీఠం ఆధ్వర్యంలో శంకర నేత్రాలయం, సిక్కిం, గౌహతి, నేపాల్, కశ్మీర్‌లలో వేద పాఠశాలల నిర్వహణ చేస్తున్నామన్నారు.సంగీతాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కంచి పీఠం ఆధ్వర్యంలో ముమూర్తి ట్రస్ట్‌ను ఏర్పాటుచేసామన్నారు.ముత్తుస్వామి దీక్షితులు, శ్యామాశాస్త్రి, త్యాగరాజస్వామివార్ల నిరుపమాన సేవలకుగాను ఆ సంగీతం ట్రస్ట్‌ను ఏర్పాటు చేసామన్నారు.విజయేంద్ర సరస్వతితో పాటు విశాఖ శ్రీశారదాపీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి,పుష్పగిరి పీఠాధిపతులు విద్యాశంకర భారతీస్వామిలు పాల్గొన్నారు. బ్రహ్మసత్ర నిర్వాహకులు దువ్వూరి లక్ష్మీనారాయణ సోమయాజులు,కమిటీ సభ్యులుదువ్వూరి సురేష్, నముదూరి బాచి, భమిడిపాటి శేఖర్, ఆకెళ్ళ రాజబాబు, నముదూరి కిరణ్, సూరికుచ్చి బాబు,వక్కలంక దినేష్, కొంపెల్ల కామేశ్వరరావు,వక్కలంక ధీరజ్,దువ్వూరి చంటి లు కార్యక్రమాలను సమీక్షించారు.కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు ప్రసాద.ఫలమార వితరణలో అంబాజీపేట మండల సత్యసాయి సేవాసమితి సభ్యులు సేవలందించారు.



ముక్కామలలో జరుగుతున్న బ్రహ్మసత్రం కార్యక్రమంలో మాట్లాడుతున్న విజయేంద్ర సరస్వతి స్వామి

## ప్రధాని బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన విజయసాయి



**విశాఖపట్నం, నవంబరు 3 ప్రభాతవార్త :** ఈనెల 12న విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీఇంగ్ కాలేజ్ గ్రౌండ్‌లో నిర్వహించ తలపెట్టిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభకు సంబంధించి ఏర్పాట్లను రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సభ ఏర్పాట్లపై రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడుతో కలిసి అధికారులతో చర్చించారు.

అధికారులకు పలు సూచనలు చేస్తూ బహిరంగ సభకు సంబంధించిన పనులు యుద్ధ ప్రాతిపదికన జరగాలని అన్నారు. సభా ప్రాంగణం చదును చేసేందుకు, అవసరమైన చోట మట్టిని నింపేందుకు కావలసిన వాహనాలు సమకూర్చుకొని పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఏయూ ఇంజనీరింగ్ కాలేజ్ మెయిన్ గ్రౌండ్‌తో పాటు పార్కింగ్ కోసం సమీపంలో ఖాళీ ప్రదేశాలు త్వరితగతిన సిద్ధ చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ మల్లికార్జున్, జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు, పోలీస్ కమిషనర్ శ్రీకాంత్ ఏయూ వైస్ ఛాన్స్‌లర్ ప్రసాద్ రెడ్డి, ఇతర శాఖల ఉన్నతాధికారులతో సభ ఏర్పాట్లకు సంబంధించి చర్చించి పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఆడారి ఆనంద్, ఇతర నేతలు, పోలీస్, జీవీఎంసీ, ఇతర పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మరోవైపు బహిరంగ సభకు సంబంధించి ఇప్పటికే పనులు మొదలయ్యాయి.



చల్లా భగీరథరెడ్డి భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

## ఎమ్మెల్సీ చల్లా భగీరథరెడ్డికి సిఎం జగన్ ఘననివాళి

### కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన సిఎం

**బనగానపల్లె,నవంబరు3,ప్రభాతవార్త:** ఆంధ్ర ప్రదేశ్ శాసన మండలి సభ్యులు చల్లా భగీరథరెడ్డి తీవ్ర అనారోగ్యంతో బుధవారం కన్నుమూశారు. ఆయన భౌతికకాయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గురువారం ఘనంగా నివాళు లర్పించారు. తాడేపల్లినుంచి కర్నూలు ఎయిర్ పోర్ట్‌కు విమానంలోవచ్చి అక్కడి నుంచి హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం 3.45గంటలకు అవుకుకు చేరు కున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నేరుగా దివంగత చల్లా భగీరథరెడ్డి పార్థివదేహం ఉన్నచల్లా కాంపౌండ్‌కు చేరుకుని భౌతికకాయంపై పుష్ప గుచ్ఛంఉంచి అంజలి ఘటించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.పార్టీ అభివృద్ధి కోసం ఎంతో తపనపడే ఒక క్రమశిక్షణ గల సైనికుడిలాగా తన సోదరుడు లాంటి చల్లా భగీరథరెడ్డి మరణం తనను ఎంతో కలిచివేసిందనిఆయన కుటుంబ సభ్యులతో అన్నారు. తాను ఒక కుటుంబ సభ్యుడిలాగా చల్లా కుటుంబా నికి అన్నివిధాలా అండదండగా ఉంటానని సీఎం జగన్ వారికి హామీ ఇచ్చారు. అలాగే ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి,కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్, పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రనాథ్‌రెడ్డి, నంద్యాల ఎమ్మెల్యే శిల్పారవిచంద్ర కిశోర్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, నంద్యాల మున్సిపల్ చైర్మన్ మాబున్నీసాలు ఎమ్మెల్సీ చల్లా భగీరథరెడ్డి భౌతిక కాయానికి నివాళుల ర్పించారు.

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ
ఈ-వేలం ప్రకటన

No.PSO©-II/E-auction/1/2020-21 తేదీ:01.11.2022

ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే అనే ప్రాతిపదికన పనికిరాని వాహనాలు/బస్ బాడీస్/టైర్లు/మెటీరియల్ మొదలగు వాటి ఈ-వేలం ప్రభుత్వ పోర్టల్ తరపున ఉపాధి టెక్నో సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ వారిచే నిర్వహించబడును. (Phone No.7337318404/7337445545/7337445546). 1) కరీంనగర్ (KRMR) 30.11.2022. 2)ఉప్పల్ (HZ/UPL) 07.12.2022. రిజిస్ట్రేషన్, ఇతర వివరములకు https://auction.telangana.gov.in మరియు TSRTC యొక్క https://tsrtc.telangana.gov.in (Tenders) ను చూడగలరు.

సం/-.చీఫ్ కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్

DIPR.No.8556-PP/CL/Advt/1/2022-23 తేదీ: 03.11.2022

## గోవిందుని దర్శనానికి 30గంటలు

**రుమల, నవంబరు 3 ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసంలో ఏడుకొండల వేంకటేశ్వర స్వామి దర్శనార్థం పెద్ద సంఖ్యలో భక్తులు తిరుమలకు చేరుకోవడంతో రద్దీ విపరీతంగా వుంది. గురువారం ఉదయం 6గంటలకే కొండపై వైకుంఠం క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లకు భక్తులు పరిమిత మయ్యారు. సర్వదర్శనానికి 30గంటలు సమయం పడుతోంది. చిరుజల్లులతో పెరిగిన భక్తుల రద్దీతో తిరుమల జనసంద్రంగా మారింది. ఈ రద్దీ మరో నాలుగురోజులు ఇలాగే కొనసాగే అవకాశం ఉంది.

మీ వృత్తికి శక్తినివ్వండి
భారతదేశపు ప్రధాన విద్యుత్ కంపెనీ ద్వారా



NTPC ఎదురు చూస్తోంది
అనుభవం గల వృత్తి నిపుణుల కోసం
ఫిక్స్‌డ్ టర్మ్ ప్రాతిపదికన
దిగువన ఇవ్వబడిన వివరముల ప్రకారం:

| పదవి పేరు | ఖాళీల సంఖ్య | కావలసిన అర్హత |
|---|---|---|
| ఎగ్జిక్యూటివ్ (ప్రాసెస్ ఇంజనీరింగ్-యూరియా/అమ్మోనియా) | 01 | కెమికల్ డిసిప్లిన్ యందు గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ డిగ్రీ |
| ఎగ్జిక్యూటివ్ (ప్రాసెస్ ఇంజనీరింగ్-కెమికల్/మెథనాల్) | 01 | |
| ఎగ్జిక్యూటివ్ (సస్టెయినబుల్ డెవలప్‌మెంట్/కార్బన్ మేనేజ్‌మెంట్) | 02 | పర్యావరణంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీ లేదా ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేట్ |
| ఎగ్జిక్యూటివ్ (బయో ఎనర్జీ) | 01 | గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ డిగ్రీ/ME/ మెకానికల్/కెమికల్/రెన్యువబుల్ డిసిప్లిన్ యందు ఎం.టెక్ |
| ఎగ్జిక్యూటివ్ (IT) | 01 | గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ డిగ్రీ/ME/ కంప్యూటర్ సైన్స్/IT డిసిప్లిన్ యందు ఎం.టెక్ |
| ఎగ్జిక్యూటివ్ (LA & RR) | 11 | రూరల్ మేనేజ్‌మెంట్/రూరల్ డెవలప్‌మెంట్ లేదా MSW లు లేదా ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్‌లో PG డిగ్రీ/PG డిప్లొమా/PG ప్రోగ్రామ్ |

దరఖాస్తు చేయుటకు మరియు సవివరమైన అర్హతా నియమావళి, అవసరమైన అనుభవం, గరిష్ట వయోపరిమితి, పని యొక్క కాలపరిమితి, నెలవారీ వేతనము, ఇతర నియమ నిబంధనల కోసం మా వెబ్‌సైటు careers.ntpc.co.in లేదా కెరీర్స్ విభాగం www.ntpc.co.in ని చూడగలరు. దరఖాస్తునకు కేవలం ఆన్‌లైన్ మాధ్యమం మాత్రమే అంగీకరింపబడుతుంది. ఆన్‌లైన్ దరఖాస్తు పోర్టల్ 04.11.2022 నుండి 18.11.2022 వరకు తెరచి ఉంటుంది. ఏదేని చేర్పులు/సవరణలు/అప్‌డేట్లు మా వెబ్‌సైట్‌పై మాత్రమే ప్రచురింపబడతాయి.

NTPC లిమిటెడ్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
NTPC భవన్, SCOPE కాంప్లెక్స్, కోర్-7, ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, లోధీ రోడ్, న్యూఢిల్లీ-110003, వెబ్‌సైట్: www.ntpc.co.in
cbc 34126/12/0011/2223

వార్త

అవినీతి అనేది ఊబి వంటిది,
అంటుకుంటే వదలదు.

–ఛార్లెస్ కాలెబ్ కాల్టన్

# ప్రాణాలు తోడేస్తున్న కాలుష్యం!

కాలుష్య నివారణకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణయోగ్యంకాని విధానాలతో ప్రయోగాలు చేస్తూ రోజురోజుకూ సమస్యను మరింత జటిలం చేస్తున్నాయి. ఫలితంగా పర్యావరణం విషతుల్యంగా మారుతున్నది. దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు అనేక వ్యాధులకు లోనవుతున్నారు. మరెందరో దీర్ఘకాలిక వ్యాధులబారినపడి మంచానికే పరిమితమై అసువులు బాస్తున్నారు. కాలుష్య మేఘాలు అంతకంతకు కమ్ముకోవడంతో ఆందోళన కలిగించే అంశం. నగరాల పరిస్థితి రోజురోజుకు దారుణంగా తయారవుతున్నది. నీటి కాలుష్యం నగరజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. మరొకపక్క రోజురోజుకు గ్రామాల నుండి నగరాలకు వచ్చేవారు ఎక్కువ కావడం సమస్యను మరింతగా పెంచుతున్నది. మురికివాడల నిర్మూలనకు పాలకులు ఎంత ప్రయత్నం చేస్తున్నా మరొకపక్క కొత్త కొత్తవి పుట్టుకొస్తున్నాయి. ప్రధానంగా మొన్నటి దీపావళి పండుగ సందర్భంగా వాయుకాలుష్య నియంత్రణకు అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టినా ఆశించిన ఫలితాలు ఇవ్వలేకపోయాయి. ఢిల్లీలో పరిస్థితి గత వారం పదిరోజుల్లో రోజురోజుకు విషమిస్తున్నది. దీపావళికి టపాసులు కాల్చడం నియంత్రించినా వాహనాలు, శివారులో ఉన్న పరిశ్రమలు వదిలే పొగ ఢిల్లీ ప్రజల చుట్టుముట్టింది. అత్యంత ప్రమాదకరస్థాయికి చేరుకున్నట్లు అధికార వర్గాలే వెల్లడిస్తున్నాయి. రాబోయే రోజుల్లో పరిస్థితి మరింతగా దిగజారితే పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు సెలవులు ప్రకటించాల్సిన పరిస్థితులు ఏర్పడే అవకాశాలున్నట్లు సమాచారం. దీపావళి తర్వాత ఆరంభమైన చలితోపాటు కాలుష్యం భారీగా పెరగడంతో హైదరాబాద్‌లో పరిస్థితి కూడా ప్రమాదకర స్థాయికి చేరుకున్నది. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నిబంధనల ప్రకారం ఘనపుమీటరు గాలిలో యాభై మైక్రోగ్రాములకు మించి ఉద్గారాలు ఉండకూడదు. కానీ భాగ్యనగరంలో గతవారం రోజులుగా నూటయాభైకి మించి మైక్రోగ్రాములకు నమోదు అయింది. పెరుగుతున్న వాహనాలు ప్రధానంగా కాలం చెల్లిన వాహనాలు కూడా పరిమితికి మించి కాలుష్యాన్ని వెదజల్లుతున్నాయి. ఇక దేశవ్యాప్తంగా పరిశ్రమలు వదిలేపొగ కాలుష్యాన్ని మరింతగా పెంచుతున్నది. ఇక ఉత్తరాదిలో దేశంలో పంట వ్యర్థాలను దహనం చేయడంతో కాలుష్యం అదుపులేకుండా పెరిగిపోతున్నది. పంజాబ్‌లో దాదాపు డెబ్బైలక్షల ఎకరాలకు పైగా వరిసాగు తర్వాత వ్యర్థాలను దహనం చేయడంతో కాలుష్యం పెరిగిపోతున్నది. కోతల తర్వాత వరిగడ్డి భారీ మొత్తంలో పొలాల్లో పేరుకుపోతుంది. దాన్ని తొలగిస్తే తప్ప మళ్లీ పంటసాగు చేసేందుకు వీలులేదు. దీంతో పొలాల్లోనే ఆ వ్యర్థాలను దహనం చేస్తున్నారు. ఈ మంటలతో భారీగా పొగతోపాటు అత్యంత హానికరమైన మిథేన్ కార్బన్ మోనాక్సైడ్ వంటి వాయువులు విడుదలవుతున్నాయి. ఉత్తరప్రదేశ్, రాజస్థాన్‌లోని పంటల వ్యర్థాలదహనం ఢిల్లీ కాలుష్యం పెరగడానికి కారణమవుతుంది. కాలుష్య భరిత వాయువులు ప్రపంచవ్యాప్తంగా జనాభా పెరుగుతున్న, అభివృద్ధి చెందుతున్నదేశాల్లో సమస్య అదుపు తప్పుతున్నది. కాలుష్యనియంత్రణకు రూపొందించినచట్టాలు, నిబంధనలు ఎంతో పకడ్బందీగాఉన్నా క్షేత్రస్థాయిలో వాటిని అమలు చేయడంలో విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. నిబంధనలకు విరుద్ధంగా పొగ వదులుతున్న కాలం చెల్లిన వాహనాలను నియంత్రించడంలో కూడా విఫలమవుతున్నారు. పొల్యూషన్ సర్టిఫికేట్ నామమాత్రంగామిగిలిపోయింది. ఇంకొకపక్క నిర్మాణరంగం పనుల కారణంగా గాలిలోకి కాలుష్యధూళి భారీఎత్తున చేరిపోతున్నది. దేశంలోని ఆరు మెట్రోనగరాల్లో జరిపిన ఒకసర్వేలో విస్తుపోయే విషయాలు వెలుగుచూశాయి. పర్యావరణం నీటి, గాలినాణ్యత, వాతావరణంలో మార్పులు, అటవీ విస్తీర్ణం, చెత్తనిర్వహణ తదితర అంశాలపై జరిపినసర్వేలో వాయుకాలుష్యం నగర జీవి ఊపిరితిత్తులకు తూట్లుపొడుస్తుందనే విషయం వెలుగుచూసింది. కొన్ని నగరాల్లోవాయు కాలుష్యంతీవ్రంగా ఉన్నట్లు వెల్లడి అయితే మరికొన్ని నగరాల్లో పారిశ్రామిక కాలుష్యం పరిమితికి మించిఉంది. హైదరాబాద్ నగరాల్లో నీటికాలుష్యం, వాయుకాలుష్యంతోపాటు నిర్మాణరంగం వల్ల పీల్చేగాలిలో ధూళికణాలు అధికంగా ఉన్నట్లుబయటపడింది. పొరుగునున్న చైనా వంటి దేశాలు నిబంధనలను కఠినంగా అమలుచేస్తూ ముందుజాగ్రత్తలు తీసుకుంటున్నా మన దేశంలో ఆ పరిస్థితులు కన్పించడం లేదు. దాదాపు రెండు కోట్ల జనాభా ఉన్న దేశ రాజధాని ఢిల్లీనగరమే కాలుష్య కోరలో చిక్కుకొని ఉక్కిరి బిక్కిరి అవుతుందంటే పరిస్థితి అర్థంచేసుకోవచ్చు. దట్టంగా కమ్ముకున్న కాలుష్య మేఘాల కారణంగా ఢిల్లీ విమానసర్వీసులు నిలిపివేయాల్సిన సంఘటనలు కూడా గతంలో ఎన్నోచోటు చేసుకున్నాయి. మరోపక్క రహదారి ప్రమాదాలు కూడా పెరిగిపోతున్నాయి. దేశంలో అనేక నగరాలు ఇదే పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. ఈ పరిస్థితులు రానురాను గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరిస్తుండడం ఆందోళన కలిగించే అంశం. భారత్‌లో వాతావరణంలో ధూళికణాలు ఉండాల్సిన స్థాయికన్నా ఐదురెట్లు అధికంగా ఉండటంతో శ్వాసకోశ సమస్యలనుంచి క్యాన్సర్ దాకా అనేక వ్యాధులకు కారణమవుతున్నట్లు అధ్యయనాలు వెల్లడించాయి. వాయుకాలుష్యం మంచి కొలెస్ట్రాల్‌ను చెడు కొలెస్ట్రాల్‌గా మారుస్తూ గుండె జబ్బులకు దారితీయడమే కాకుండా కొత్త క్యాన్సర్‌కు మూలాలు అవుతున్నాయని డాక్టర్లు వెల్లడిస్తున్నారు. ప్రజారోగ్యంపై తీవ్రప్రభావం చూపుతున్న ఈకాలుష్య భూతాన్ని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సమస్య తీవ్రతను గుర్తించి నివారణకు ఆచరణ యోగ్యమైన విధానాలను ప్రకటించి అమలు చేయాలి. అన్నింటికంటే ముఖ్యంగా పర్యావరణం పట్ల సాధారణ ప్రజల్లో అవగాహన పెంచేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి.

ప్రపంచంలోని ప్రజలలో సగం మందికి ఏదో చెప్పాలన్న తపన ఉన్నప్పటికీ చెప్పరు. మిగిలిన వారు చెప్పగలిగింది ఏమీ లేనప్పటికీ ఏదో ఒకటి చెబుతూనే ఉంటారు.



–రాబర్ట్ ఫ్రాస్ట్

రాజనీతిజ్ఞుడు తాను ప్రభుత్వానికి చెందిన వాడనని అనుకుంటే, రాజకీయవేత్త ప్రభుత్వమే తనది అని అనుకుంటాడు.



–డబ్ల్యు.ఆర్. ఆల్జర్

## ప్రజావాక్కు



### ఉపాధ్యాయులకు బదలీ నిలిపివేయాలి

ఉపాధ్యాయులకు రాజకీయ నాయకుల సిఫార్సులతో బదలీలను చేపట్టాలనే నిర్ణయాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వెనక్కితీసుకోవాలి. గత ప్రభుత్వాల హయాంలో ఉపాధ్యాయ సంఘనాయకుల ఉద్యమఫలితంగా ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ ద్వారానే బదలీలు సాధించుకున్నారు. కానీ నేడు అక్రమ మార్గంలో కౌన్సిలింగ్‌కు సంబంధం లేకుండా అయిదు వందలకిపైగా ఉపాధ్యాయులకురాజకీయ నాయకుల సిఫార్సులతో, లేఖల ద్వారా కోరుకున్న స్థానంలో పోస్టింగ్ ఇప్పించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం ప్రయత్నం చేస్తుందనీ మీడియాలో కథనాలు వస్తున్నాయి. దీనిని తీవ్రంగా ఉపాధ్యాయ సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. ఇలాంటి ప్రయత్నాల వలన ఎప్పటి నుంచో ఉపాధ్యాయులకు ఉన్నకౌన్సిలింగ్ వ్యవస్థ దెబ్బతింటుంది. సీనియర్ ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోవడానికి అవకాశం ఉంది. జిల్లాకేంద్రానికి దగ్గరలో పనిచేస్తున్న వారు సైతం దూరప్రాంతాలకు బదలీ అవుతున్నారు.

–వాసిలి సురేష్, కర్నూల్

### హింసలేని ఎన్నికలు జరిగేది ఎప్పుడు?

ప్రజాస్వామ్యంలో ఎన్నికలు జరుగుతున్నప్పుడు ప్రజల ఆమోదం కొరకు రాజకీయ నాయకులు హామీలు, వాగ్దానాలుచేయడం, ఒకరినొకరు విమర్శించుకోవడం సహజం. రానురాను వారుచేస్తే ఉత్తేజకర ప్రసంగాలకు ఆకర్షించబడి పార్టీ కార్యకర్తలు కొట్టుకోవడం జరుగుతుంది. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంఅయిన మనదేశంలో ఎన్నికల్లో జరిగే హింసచూసి ఓటర్లు తలదించుకొనవలసిన పరిస్థితి నెలకొని ఉంది. కావున నాయకులు, కార్యకర్తలు సమన్వయంపాటించి శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా కృషి చేయాలి.

–ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

### ఎలా సాధ్యం?

రాష్ట్ర ప్రభుత్వం డి.ఏ, పి.ఎఫ్, ఎపిజిఎల్ఐ లోన్లు డిసెంబరు నెలాఖరులోగా చెల్లిస్తామని రాష్ట్ర ఆర్థిక మంత్రి హామీ ఇస్తున్నారు. వాస్తవానికి ఈ బకాయిలు రూ.ఆరువేల కోట్ల పైమాటే! అంత పెద్ద మొత్తం ఒకేసారి ఎలా చెల్లించగలరు? ఈ రెండు నెలల్లో అంత అదనపు ఆదాయం ఎలా వస్తుంది? మంత్రి అసలు ఎంత మొత్తం చెల్లించాలి? ఎలా చెల్లిస్తారో వివరణ ఇవ్వాలి. ఉద్యోగులు ఇప్పటికే పెరిగిన ధరలతో కుటుంబాలను పోషించలేక దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. మరోసారి వారు మోసపోవడానికి సిద్ధంగా లేరు!

–జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ప్రజాస్వామ్యం ఖూనీ

రాష్ట్రంలో గత కొంత కాలంగా అనవసరంగా వస్తున్న ఉప ఎన్నికలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తున్నాయి. అన్ని రాజకీయ పార్టీలు ఆధిపత్యం కోసంయధేచ్ఛగా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నాయి. తాజాగా ఉపఎన్నికలు జరిగిన మునుగోడు నియోజకవర్గంలో మద్యం,మాంసంతోపాటు డబ్బులు ఏరులై పారడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఓటర్లని అన్ని రాజకీయ పార్టీలు ప్రలోభాలకి గురి చేస్తున్నప్పటికీ ఎన్నికల అధికారులు మాత్రం ఎలాంటిచర్యలు తీసుకోకపోవడం శోచనీయం. ఇలాంటి ఎన్నికల్లో ఫలితాలు ఎలావచ్చినా చివరకు మునిగేది ప్రజాస్వామ్యం, ప్రజలు తప్ప మరేమీకాదు. యధారాజా తథాప్రజా అన్నట్లు ప్రజలుకూడా రాజకీయ పార్టీలకు వంత పాడడం, వారిప్రలోభాలకు కొట్టుకుపోవడం మంచి సంప్రదాయంకాదు. ఇప్పటికైనా అన్నిరాజకీయపార్టీలు కేవలం ఎన్నికల్లో గెలుపుపై దృష్టి పెట్టకుండా ప్రజాస్వామ్య విలువల్ని కాపాడాలి.

–పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

### ఆక్రమణల్లో బస్సు షెల్టర్లు

రహదారుల వెంబడి ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన బస్సు షెల్టర్లు ఆక్రమణలకు గురై ప్రయాణికులకు ఏమాత్రం ఉపయోగపడడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో బస్సు షెల్టర్లను పలువురు తమ సొంత కార్యకలాపాలకు ఉపయోగించుకుంటున్నారు. ధాన్యంనిల్వ కేంద్రాలుగా, వివిధవ్యాపార కార్యకలాపాలకు వీటిని ఉపయోగించుకుంటున్నారు. పలుచోట్ల బస్సు షెల్టర్లు బైక్‌పార్కింగ్ కేంద్రాలుగా మారిపోయాయి. మందుబాబులచేష్టలతో బస్సుషెల్టర్ పరిసరాలు అపరిశుభ్రంగా కనిపిస్తున్నాయి. ప్రయాణికులు బస్సుల కోసం వేచి ఉండేందుకు ఎండలో రోడ్లపైనే నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, గర్భిణీలు, ఆస్పత్రులకు వెళ్లే రోజులు నిలువ నీడలేక అవస్థలు పడుతున్నారు.

–చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### కల్తీని అరికట్టాలి

నేడు ఏది చూసినా కల్తీమయమే. శీతలపానీయాలు, పచ్చళ్లు, పాలు, నీళ్లు, నెయ్యి, నూనెలు, సౌందర్య ఉత్పత్తులు, సుగంధ ద్రవ్యాలు, మిఠాయిలు, ఆహారపదార్థాలుఅన్నింటిలోనూ కల్తీయే. టీపొడి, కారంపొడులలో రంపపుపొట్టు కలిపేస్తున్నారు. అధిక లాభాలకు ఆశపడిప్రజల ఆరోగ్యానికిహాని కలిగించే రసాయనాలు, నాసిరకం వస్తువులు కలిపి కొందరు వ్యాపారులు జేబులు నింపుకుంటున్నారు. అధికారులు వీటిపైమరింత దృష్టి సారించి, కఠినంగా వ్యవహరించి ఈ కల్తీని అరికట్టాలి.

–నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఫిరాయింపులను నిరోధించలేని చట్టం!

**ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకునే ముందు ఓటర్లు సరైన నిర్ణయాన్ని తీసుకోవాలి. పార్టీ ఫిరాయింపులపై రాష్ట్రంలోని ప్రతి పౌరుడు ప్రశ్నించాలి. లేకపోతే రాజకీయాల్లో అస్థిరత పెరుగుతుంది. అవినీతి అక్రమార్జనే ధ్యేయంగా ప్రస్తుత రాజకీయాలు నడుపుతున్నారనే భావన ప్రజల్లో బలంగా ఉంది. దీనికి తగినట్టుగానే ప్రస్తుత పరిస్థితులు కూడా ఉన్నాయి. రాజకీయాల్లో అవినీతిని ప్రశ్నించనంతకాలం పరిస్థితులు ఇలాగే ఉంటాయి. కాబట్టి ప్రతి పౌరుడు అవినీతిని ప్రశ్నించడానికి ధైర్యంగా ముందుకు రావాలి. డబ్బు తీసుకుని ఓటు వేసే ప్రతి ఒక్కరూ ఒక్కక్షణం తమ భవిష్యత్ గురించిఆలోచించి నూతన ప్రజాస్వామికీకరణ ఆశయాల కోసం పాటుపడాల్సిన అవసరం ఉన్నది.**

జటావత్ హనుమ

ప్రజాస్వామ్యంలో ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా వివిధ స్థాయిల్లో ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటారు. రాజకీయ పార్టీల ద్వారానే ఎన్నికల ప్రక్రియ, ప్రాతినిధ్యం, ప్రజాస్వామ్య మనుగడ సాధ్యమవుతుంది. అయితే ఒక రాజకీయ పార్టీ తరపున ఎన్నికైన సభ్యులు అధికారంకోసం తరచుగా మరో పార్టీలోకి మారుతున్నారు. విలువలకు తిలోదకాలిచ్చి అవకాశవాదంతో పార్టీలను ఫిరాయించడం వల్ల రాజకీయ అస్థిరత్వం ఏర్పడటంతోపాటు ప్రజాభిప్రాయానికి భంగం వాటిల్లుతోంది. నానాటికీ జటిలమవుతున్న ఈ సమస్యను అరికట్టడానికి నిబంధనలను కఠినతరం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. భారత రాజకీయ వ్యవస్థ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో పార్టీ ఫిరాయింపులు ఒకటి. 1967 తర్వాత భారత రాజకీయాలలో ముఖ్యంగా రాష్ట్రాలలో పార్టీ ఫిరాయింపులు చాలా అధికమయ్యాయి. పార్టీ ఫిరాయింపులను నివారించడానికి కేంద్ర,రాష్ట్ర స్థాయిల్లో అనేక ప్రయత్నాలు జరిగాయి. తొలిసారిగా పశ్చిమ బెంగాల్ రాష్ట్రం 1979లో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని రూపొందించింది. దీనికి పరిష్కారంగా 1985లో 52వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా కేంద్ర ప్రభుత్వం పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని పదవ షెడ్యూల్‌లో చేర్చింది. ఈ చట్టంలోని లోపాలను సవరిస్తూ 2003లో 91వ రాజ్యాంగ సవరణ చట్టం చేసింది. అయినప్పటికీ దేశంలో అనేకరాష్ట్రాలలో పార్టీ ఫిరాయింపులు జరుగుతున్నాయి. దేశంలో ఏ రాష్ట్రం లేదా కేంద్ర పాలిత ప్రాంతం కూడా పార్టీ ఫిరాయింపులకు అతీతంగా లేదు. ఇక తెలంగాణ రాష్ట్రం విషయానికి వచ్చేసరికి ప్రస్తుత పరిస్థితులలో చట్టాలు ఎన్ని ఉన్నా అవి ప్రజలకు చెప్పడానికే కానీ నాయకులు పాటించడానికి కాదు అన్నట్లు ఉన్నది. ఇక ప్రజల పరిస్థితి చెప్పనక్కర్లేదు. కరెన్సీ నోటుకు విలువైన తమ ఓటు అమ్ముకొని తప్పు జరిగినా అడిగే హక్కు లేక మరో ఎన్నికల వ్యాపారం కోసం ఎదురు చూస్తున్నారు. ప్రతిపక్షాలు కూడా నోరు మెదపడం లేదు. అంటే పరిస్థితి ఎలా ఉంది అర్థమవుతుంది. ఫిరాయింపులు ప్రతిపక్ష, అధికార పక్షాలు ఇరువురికి అవసరమే. తెలంగాణ రాష్ట్రంలో 2018 శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంమొత్తం అధికారపార్టీ విజయపథంలో దూసుకుపోయింది. అయితే కొన్ని నియోజకవర్గాల్లో మాత్రం అధికార పార్టీకి ఎదురుగాలి వీచింది. ఇక గెలిచిన లీడర్లు అంతా తమను గెలిపించిన ప్రజలకు, పార్టీకి విధేయులై ఉంటారని అనుకున్నారు. కొన్ని రోజులు విధేయత డ్రామా బాగానే నడిచింది. ఇక ఆ తర్వాత ఎప్పుడెప్పుడు అధికార పార్టీలోకి వెళ్దామా అనే ఎదురుచూపులు ఎక్కువయ్యాయి. అభివృద్ధి జరగాలంటే అధికార పార్టీలోనే ఉండాలి అనే కుటిల రాజకీయ ఎత్తుగడను ప్రజల ముందుకు తెచ్చి మెల్లగా తమ అడుగులు అధికార పార్టీలోకి పరుగులు పెట్టించారు సదరు నాయకులు. ఏ పార్టీలో ఉన్నా కూడా అధికార పార్టీతో సంబంధం లేకుండా అభివృద్ధి వైపు మీతో కలిసి ప్రయాణం చేస్తామని గెలిచిన తర్వాత పార్టీ ఫిరాయింపులకు పాల్పడడం ఏరుదాటాక తెప్ప తగలబెట్టి



నట్టుగా ఉంది. అయితే ఈ విషయం ప్రజలకు గుర్తుంది అన్న విషయం నాయకులు మర్చిపోయినట్టున్నారు. ప్రజల ఓటుకు ఎంత మాత్రం విలువలేదని ఈ దేశంలోని ఏ చట్టామూ తమను శిక్షించలేదని ప్రజలు కూడా కొన్ని రోజులలో మర్చిపోతారని అనధికారికంగా ప్రకటించేశారు. పార్టీలు మారడంవల్ల రాజకీయాల్లో నైతిక విలువల పతనానికి దారితీస్తాయి. ఎన్నికలంటే ప్రజల్లో నిరాసక్తత పెరుగుతుంది. ప్రజాస్వామ్య విలువలు మట్టి గొట్టుకుపోతాయి. నాయకుల్లో జవాబుదారీతనం కొరవడుతుంది. కానీ ఈ చట్టం అమలులోకి వచ్చి 36సంవత్సరాలు అవుతున్నా కూడా ఈ చట్టం తన ప్రభావాన్ని చూపలేకపోయింది. అందుకు కారణం ప్రతి రాష్ట్రం, ప్రతి రాజకీయ పార్టీకూడా పార్టీ ఫిరాయింపులను తెరవెనుకగా ప్రోత్సహించడమే. ఇది బహిరంగ రహస్యం. అంతిమ నిర్ణయం సభాపతులకు వదిలిపెట్టడం అనే చట్టంలోని అతి ముఖ్యమైన లోపంవల్ల చట్టం ఉద్దేశం నెరవేరడం లేదు. ఇలాంటి లొసుగుల వల్ల ఈ చట్టం శిక్షించడానికి కాకుండా అవినీతి రాజకీయ నాయకులను రక్షించడానికి ఉపయోగపడుతుంది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం తీసుకొనే నిర్ణయాల్లో కోర్టుల పాత్రను చట్టప్రకారమే నిరోధించడం జరిగింది. ఈ చట్టం అమలుకు కోర్టుల ప్రమేయం ప్రస్తుతానికి ఏమీలేదు. అయితే ఈ దేశంలో రూపొందించబడిన ఏ చట్టాలనినా సమీక్షించే అధికారం, అవకాశం భారత సర్వోన్నత న్యాయస్థానానికి ఉందన్న విషయం గుర్తుంచుకోవాలి. ఈ విషయంలో 1993వ సంవత్సరం కీహోట హులోహన్ వర్సెస్ జాచిలు కేసులో స్పీకర్ నిర్ణయం అంతిమం కాదని అది న్యాయ సమీక్షకు లోబడి ఉంటుందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. అలాగే 2017 సంవత్సరంలో మణిపూర్ రాష్ట్ర అసెంబ్లీలో జరిగిన పార్టీ ఫిరాయింపులపై వచ్చిన ఫిర్యాదులపై స్పీకర్ మూడు నెలల్లో తమ నిర్ణయాన్ని ప్రకటించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తమ పార్టీని ఆసరాగా చేసుకుని గెలిచి ఆ తర్వాత హాయిగా అధికార పార్టీలోకి మారిపోతుంటే మరి మాతృపార్టీలు ఏం చేస్తున్నాయి అన్న అనుమానం రాకపోదు. అయితే ఏ పార్టీ కూడా నోరు మెదపడం లేదు. పార్టీ మారినకొత్తల్లో కొన్ని రోజులు హంగామా చేసి ఆ తర్వాత మిన్నకుండిపోవడానికి కారణం ఏమిటని ఆలోచిస్తే అధికార పార్టీతో లోపాయికారీ ఒప్పందాలు జరగడం వల్లనో లేదా తదుపరి ఎన్నికల తర్వాత ఫిరాయింపుల వల్ల ఉపయోగం ఉంటుందని కావాలనే మిన్నకుంటున్నారు. అందుకే ఫిరాయింపుల చట్టం కింద ఫిర్యాదు వచ్చినా దాన్ని తొక్కిపెట్టే విచక్షణాధికారం స్పీకర్లకు చట్ట ప్రకారమే కల్పించారు. దాని గురించి ఇక అడిగేవారే లేరు. చట్టంలో ఉన్న ప్రధాన లోపం ఇది. అందుకే ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకునే ముందు ఓటర్లు సరైన నిర్ణయాన్ని తీసుకోవాలి. పార్టీ ఫిరాయింపులపై రాష్ట్రంలోని ప్రతి పౌరుడు ప్రశ్నించాలి. లేకపోతే రాజకీయాల్లో అస్థిరత పెరుగుతుంది. అవినీతి అక్రమార్జనే ధ్యేయంగా ప్రస్తుత రాజకీయాలు నడుపుతున్నారనే భావన ప్రజల్లో బలంగా ఉంది. దీనికి తగినట్టుగానే ప్రస్తుత పరిస్థితులు కూడా ఉన్నాయి. రాజకీయాల్లో అవినీతిని ప్రశ్నించనంతకాలం పరిస్థితులు ఇలాగే ఉంటాయి. కాబట్టి ప్రతి పౌరుడు అవినీతిని ప్రశ్నించడానికి ధైర్యంగా ముందుకు రావాలి. డబ్బు తీసుకుని ఓటు వేసే ప్రతి ఒక్కరూ ఒక్కక్షణం తమ భవిష్యత్ గురించిఆలోచించి నూతన ప్రజాస్వామికీకరణ ఆశయాలకోసం పాటు పడాల్సిన అవసరం ఉన్నది. ●

# తయారీ రంగం అభివృద్ధికి పియల్ఐ పథకాలు!

ఐ.ప్రసాదరావు

గత ముప్పై సంవత్సరాలుగా భారత స్థూల జాతీయ ఉత్పత్తి (జి.డి.పి)లో తయారీ రంగం (మ్యానుఫాక్చరింగ్)భాగస్వామ్యం 25 శాతంఉండాలని కేంద్ర ప్రభుత్వం పరితపిస్తోంది. కానీ నేటికీ 17శాతంగా ఉన్నది. 2014లో 13-15 శాతంగా ఉన్న భాగస్వామ్యం నేడు కొంతమేర పుంజుకుని 17 శాతంగాఉన్నది. అదే చైనాలో 1992లో ఆదేశ జిడిపిలో తయారీ రంగం భాగస్వామ్యం 17శాతంగా ఉండగా, నేడు 2021 నాటికి 28శాతానికి పెంచుకోవడం జరిగింది. దీంతో ప్రపంచఆర్థికవ్యవస్థలో తయారీరంగంలో చైనా అతిపెద్ద వ్యవస్థగా ఆవిర్భవించింది. ఇదే సమయంలో ప్రపంచ తయారీ రంగంలో చైనా 1992లో నాలుగు శాతం ఉండగా నేడు 2021లో ముప్పైశాతానికి ఎగబాకింది. ఒకమాటలో చెప్పాలంటే జర్మనీ ఆర్థికవ్యవస్థనుతలదన్నే విధంగా చైనా ఎదిగింది. ఇదే విధంగా భారత్ కూడా అంతర్గతంగా, అంతర్జాతీయంగా తయారీ రంగంలో ఎదగాలనే లక్ష్యంతో పయనించడానికి కొన్ని నూతన పథకాలతో ముందుకుకదిలింది. ఇదే సమయంలో కొన్ని కారణాలవల్ల కొన్ని పరిశ్రమలు చైనాను విడిచి బయటకు వస్తున్న సమయంలో, వాటిని మనదేశంలో ఏర్పాటు చేసుకోవడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నించాలి. స్థానికంగా వేతనాలు పెంపుదల తదితర కారణాల వలన చైనా తన పరిశ్రమలను ఇతర దేశాల్లో ఏర్పాటుకు సంసిద్ధంగా ఉంది. తక్కువ సాంకేతిక పరిజ్ఞానంతో నడిచే పరిశ్రమలను మాత్రం తన దేశంలోనే నడిపేవిధంగా చైనా ప్రయత్నం చేస్తుంది. ఇదే సమయంలో భారతదేశంలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన వాతావరణం, పారదర్శకమైన పరిపాలనా ఉండేటట్లు చూసుకోవాలి. మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి. హీట్ స్పీచ్‌లతో ఉద్రిక్తత వాతావరణం ఉండకుండా చూడవలసిన బాధ్యత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. 25 శాతం దేశ జిడిపిలో తయారీ రంగం భాగస్వామ్యం ఉండాలంటే అంతర్జాతీయ మార్కెట్‌లో గిరాకీ ఉన్న వస్తువులను ఉత్పత్తి చేసే సంస్థలను దేశంలో ఏర్పాటు చేయడానికి ప్రయత్నించాలి. తద్వారా అధిక ఆదాయం, లాభాలు ఆర్జించాలి. అవసరమైతే ప్రముఖ ఆర్థిక నిపుణులు డానీ రోడ్రిక్, అలైస్ ఆమ్‌డెన్ సలహాలు సూచనలుతీసుకోవాలి. గత కొంతకాలంగా తయారీరంగం భాగస్వా



మ్యం పెంచేవిధంగా భారత ప్రభుత్వం 'ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (పి.యల్.ఐ)' పథకాలు అమలుచేస్తోంది. ఇందులో భాగంగానే 13 సెక్టార్‌లను ఇప్పటికే ఎన్నికచేసుకున్నారు. ఏ సంస్థలు అయితే నియమనిబంధనలు సంతృప్తికరంగా పూర్తి చేసినాయో, వాటికి డైరెక్ట్‌గా రెండు ట్రిలియన్ల రూపాయలు అందించుటకు సుమారు 27 బిలియన్ల అమెరికన్ డాలర్లు ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. 'నీతి ఆయోగ్' అంచనా ప్రకారం ఈ 'పి.యల్.ఐ' పథకాల ద్వారా 500బిలియన్ల ఉత్పత్తులు బయటకు వస్తాయి అని, రెండులక్షల మందికి ఉద్యోగాలు లభిస్తాయి అని తెలిపింది. స్ట్రాటజిక్ ఈక్విప్‌మెంట్, ఎలక్ట్రానిక్స్, ఫార్మాస్యూటికల్స్ రంగాల్లో సమస్యలు తొలగించుకొని 'సెల్‌ఫోన్' ఇతర తయారీ రంగంలో ముందుకు వెళ్లాలని నిర్ణయించుకుంది. పి.యల్.ఐ స్కీమ్ జయప్రదంగా అమలు జరగాలంటే నిరంతరం అజమాయిషీ/ మానిటరింగ్ ఉండాలి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సయోధ్య ఉండాలి. ప్రపంచ ప్రజలకు అవసరమైన నాణ్యమైన, లేటెస్ట్ వస్తువులు, సరుకులు వేగవంతంగా ఉత్పత్తి చేయాలి. ప్రపంచస్థాయిలో పోటీని తట్టుకొని నిలబడే విధంగా ఉండాలి. 'ఎం.ఎస్.ఎం.ఇ' ఉత్పత్తులకు ధీటుగా నాణ్యమైన వస్తువులు తయారు చేయాలి. 'ఎం.ఎస్.ఎం.ఇ' వస్తువులు సాంకేతికంగా తక్కువ నాణ్యమైన వస్తువులు ఉత్పత్తి చేస్తున్నాయి. వీటి ద్వారా 80 శాతం ఉపాధి పొందుతుండగా, 35 వస్తువులు ఎగుమతి చేస్తున్నారు. 25శాతం 'ఎం.ఎస్.ఎం.ఇ ఉత్పత్తి చేస్తుంది. ఫార్మల్/ నాన్ ఫార్మల్ సెక్టార్ వైజ్ సరైన సమతౌల్యం పాటించాలి. 'ద్యుయలిజం'కు స్వస్తి చెప్పాలి. జిఎస్టీ ద్వారా కొంచెం ఊరట కలుగుతుంది. ప్రస్తుతం మనదేశం 'ఫారెన్ డైరెక్ట్ ఇన్వెస్టిమెంట్ (ఎఫ్.డి.ఐ) ద్వారా విదేశీ పెట్టుబడులు ఆకర్షించి, తయారీ రంగం బలోపేతం చేయాలని కృత నిశ్చయంతో ఉంది. అవసరమైతే రక్షణరంగ ఉత్పత్తులు కూడా విదేశీ సంస్థలకు ద్వారాలు తెరవడానికి సిద్ధంగా ఉంది. 2023 ఆర్థిక సంవత్సరంలో సుమారు 100బిలియన్ల అమెరికన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షించాలని నిర్ణయం తీసుకున్నారు. ఫారన్ ఇన్‌ఫ్లోపై దృష్టి పెట్టారు. అదే సమయంలో దేశీయ ఉత్పత్తులకు దెబ్బతగలకుండా కాపాడుకునే చర్యలు చేపట్టారు. ఈ విధంగా విదేశీ పెట్టుబడుల ద్వారా పి.యల్.ఐ. స్కీమ్ బలోపేతం చేయాలని, అంతర్జాతీయ స్థాయిలో తయారీ రంగంలో భారతదేశం 2047 శతాబ్ది సెంచ్యురీ సెలబ్రేషన్ నాటికి ప్రస్తుతం ఉన్న మూడు శాతం భాగస్వామ్యాన్ని 12 శాతానికి పెంచుకోవడం లక్ష్యంతో పనిచేయాలని నిర్ణయించడం ఆహ్వానించదగ్గ పరిణామం. ●

# అంపశయ్యపై 'స్థానిక సంస్థలు'

వి.వి.వెంకటేశ్వరరావు

దేశంలో 'గ్రామ స్వరాజ్యం' రూపుదిద్దుకోవాలన్న మహాత్మాగాంధీజీ కన్న కలలు కలగానే మిగిలిపోనున్నాయా? రాజ్యాంగంలోని 73,74 సవరణలు ప్రకారం స్థానికసంస్థలు స్వయంపాలన దిశగా ముందుకు సాగేందుకు వీలుందా?అనే అనుమానాలు ప్రస్తుతపరిస్థితుల్లో కనిపిస్తున్నాయి. ఇందుకోసం రాష్ట్రప్రభుత్వం స్థానికసంస్థల స్వయం పాలన దిశగా ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఎంతోఉంది. 1959లో తీసుకువచ్చిన 'ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సమితి, జిల్లాపరిషత్ చట్టాలను' తొలగించి ఆంధ్రప్రదేశ్ మండల ప్రజాపరిషత్‌లు, జిల్లా ప్రజాపరిషత్‌లు, జిల్లాప్రణాళికా అభివృద్ధి సమీక్ష మండళ్ల చట్టం 1986లో ప్రవేశపెట్టారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని మూడంచెలపంచాయితీ రాజ్ నిర్మాణక్రమంలోని బ్లాకు పంచాయితీల స్థానంలో మండల ప్రజాపరిషత్‌లు, జిల్లాపరిషత్‌ల స్థానంలో జిల్లా ప్రజా పరిషత్‌లు ఏర్పాటు చేశారు. రుసుములు, జరిమానాలద్వారా లభించేవనరులు, స్టాంప్‌డ్యూటీపై సర్‌ఛార్జీలోవాటా, భూములపై గ్రామ పంచాయితీ విధించే సెస్సులపై లేవీ వసూళ్లు, కొన్ని ప్రత్యేకమైన పథకాల అమలుకు బ్లాకుబడ్జెట్ నుండి నిధులు, రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే కొన్నిసహాయక నిధులు మండల పరిషత్తుకు ఆదాయమార్గాలుగా ఉండేవి. అయితే గతమూడేళ్లుగా నిధులు లేక, వచ్చిననిధులు పక్కదారి పట్టినా అడిగే నాథుడే కరవైయ్యాడనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. అభివృద్ధి ప్రణాళికల తయారీ, గ్రామపంచాయితీల పర్యవేక్షణ ఎక్కడా కనిపించడం లేదు. దేశంలో మూడంచెల ప్రభుత్వ వ్యవస్థల్లో కిందిస్థాయిలో కీలకంగా పాలన సాగించే పంచాయితీరాజ్ స్థానిక సంస్థలను రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయే విమర్శలు కూడా వస్తున్నాయి. స్థానిక పాలన వారి కనుసన్నల్లో, చెప్పుచేతల్లో ఉంచుకునే ప్రయత్నం చేస్తున్నాయి. దీంతో స్థానికసంస్థల ఆర్థికపరిస్థితిపై, లావాదేవాలపై లేని పెత్తనం చెలాయిస్తున్నాయి. ఈ చర్యల కారణంగానే స్థానికసంస్థలు ఆర్థిక, పాలనా స్వేచ్ఛను కోల్పోతున్నాయనే విషయం ఇప్పుడు తెరమీదికి వస్తోంది. వ్యవసాయరంగం అభివృద్ధి, గ్రామీణ అడవుల పెంపకం, ప్రాథమిక విద్య, ఆరోగ్యం, పారిశుద్ధ్యం, సమాచారం మొదలైన విషయాలకు సంబంధించి ప్రత్యేక పాలన బాధ్యతలు పూర్తిగా విస్మరణను గురవుతున్నాయి. 1992లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన రాజ్యాంగ సవరణలు 73, 74 ప్రకారం పంచాయితీరాజ్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు పలు నిర్ణయాలను తీసుకుంది. వాటిలో ప్రతీఐదేళ్లకు ఒకసారి స్థానికసంస్థల ఎన్నికలు తప్పనిసరిగా నిర్వహించాలని, రాష్ట్రస్థాయి ఎన్నికల సంఘాన్ని ఏర్పాటు చేయాలని, విద్య, వైద్యం, సాగునీరు, తాగునీరు, రోడ్లు వంటి మొత్తం 29అంశాల్లో గ్రామ స్థాయిలో పంచాయితీలకు, మండల స్థాయిలో మండల పరిషత్‌లకు, జిల్లాస్థాయిలో జిల్లా పరిషత్‌లకు, మున్సిపాలిటీ, నగర పాలక సంస్థలకు బాధ్యతలను



రాజ్యాంగం ద్వారా సంక్రమించాయి. అయితే దురదృష్టవశాత్తు ఆ సవరణలకు సంబంధించిన ఫలితాలు ఆచరణలో నేటికీ అమలు కావడంలేదు. దశాబ్దాలుగా ప్రభుత్వాలు పంచాయితీరాజ్ వ్యవస్థను, స్థానిక సంస్థలను నిర్లక్ష్యంతో నిర్వీర్యం చేస్తున్నాయ నేందుకు ఇదే ఉదాహరణగా పేర్కొనవచ్చు. ఎంపీటీసీలు, జడ్పీటీసీలు కొంతకాలంగా అధికారాలు, నిధులు లేక ఉత్సవవిగ్రహాలుగా మిగిలిపోయారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయిన తరువాత తెలంగాణా రాష్ట్రంలో నూతన పంచాయితీరాజ్ చట్టం 2018ను ఏర్పాటు చేయడం అత్యంత నాటకీయంగా జరిగిపోయింది. ప్రజాస్వామ్యంలో పరిపాలనా వికేంద్రీకరణకు నమూనాలుగా, ప్రజలకు చేరువగా ఉండే ప్రజాప్రతినిధుల వ్యవస్థకు జీవం పోసే స్థానిక సంస్థలను రాజ్యాంగంలో చెప్పినట్లుగా స్థానిక ప్రభుత్వాలుగా గుర్తించాల్సిన అవసరం ఎంతోఉంది. కేంద్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్ర ప్రభు త్వాలు కూడా తన బడ్జెట్‌లో స్థానికసంస్థలకు వాటా నిధులు కేటాయించాలన్న స్థానిక సంస్థల డిమాండ్ దశాబ్దాలు గడిచినా నెరవేరడం లేదు. ప్రస్తుతం స్థానిక సంస్థలు ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేల పెత్తనంలో నలిగిపోతున్నాయి. దీన్ని రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు నిరంతరం ప్రోత్సహిస్తున్నారనే విమర్శలూ వస్తున్నా యి. రాజ్యాంగ సవరణలు 73,74కు అనుగుణంగా దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో తప్పనిసరిగా అమలు జరగాలన్న విధి విధా నాలు రావాలి. ఇందుకోసం అవసరమైతే మరో రాజ్యాంగ సవరణ జరగాల్సిన అవసరం ఎంతోఉంది. తద్వారా జాతీయ పంచాయితీ రాజ్ చట్టం ఏర్పాటు జరిగి దేశవ్యాప్తంగా ఒకే పంచాయితీరాజ్ చట్టం అమలుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవశ్యకత ఎంతో ఉందన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తం అవుతోంది. ఇటువంటి చర్యల మూలంగా జాతీయ పంచాయితీరాజ్ చట్టం ఏర్పాటు జరిగి, దేశవ్యాప్తంగా ఒకే పంచాయితీరాజ్ చట్టం అమలుకు కేంద్రం చర్యలుతీసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని భావిస్తు న్నారు. స్థానిక సంస్థలకు కనీసం ఐదేండ్లకు ఒకసారి ఎన్నికలు నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు ఇష్టపడటం లేదు. గత్యంతరం లేక న్యాయస్థానాల్లో కేసులువేసి ఎన్నికలు జరుపుకోవాల్సిన దుస్థితికొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వాల దయాదాక్షిణ్యాలతో మాత్రమే మనుగడ సాగిస్తున్నాయి. ప్రభుత్వాలు తమబడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా స్థానిక సంస్థలకు కేటాయించకపోవడం బాధాకరం. కేంద్రప్రభుత్వం విడుదలచేస్తున్న ఆర్థికసంఘం నిధులను నిలువునా దోపిడీ చేస్తున్నారన్న ఆరోపణలకు ఇది సాక్షిగా నిలిచిపోతోంది. తెలంగాణ పంచాయితీరాజ్ చట్టం 2018ప్రకారం ఆయా ప్రజాప్రతినిధులు పూర్తిగా కలెక్టర్ ఆధీనంలోకి వెళ్లిపోయారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను కలెక్టర్‌తన కింది ఉద్యోగులుగా పరిగణించే పరిస్థితి నెలకొని ఉంది. వారిని సస్పెండ్, రిమూవల్ చేసే అధికారాన్ని ఈ నూతన చట్టం కలెక్టర్లకు కట్టబెట్టింది. అంతేకాకుండా నిరంతర రాజకీయాలతో సతమతమయ్యే గ్రామాల్లో నేరుగా ప్రజల ద్వారా ఎన్నికలైన సర్పంచ్ అధికారాలకు కత్తెరవేస్తూ, ఉప సర్పంచ్‌లకు చెక్‌పవర్‌లో జాయింట్ సంతకం ఉండేలా అధికారాలు కల్పించి, రాజకీయ వివాదాలకు తెరతీసినట్లు అయ్యింది. సకాలంలో పనులు నిర్వహించాలని అధికారుల ఒత్తిడి, గ్రామంలో ఒక్క మొక్క చనిపోయినా సర్పంచ్‌దే బాధ్యత అని ప్రభుత్వం... ఇలా ప్రజా ప్రతినిధులపై వేధింపులు కొనసాగిస్తోంది. దీనికి రాజకీయంతోడై అనేక మంది సర్పంచులు నేడు తెలంగాణ రాష్ట్రంలో సస్పెన్షన్‌కు గురై మానసిక వేదన అనుభిస్తున్నవారు ఎంతో మంది ఉన్నారని స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు చెబుతున్నారు. ●






చినవాల్తేర్ ఈస్ట్ పాయింట్‌కాలనీ శ్రీషిరిడీ సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం ప్రత్యేక పూజా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా స్వాములకు కైంకర్యంను అందజేశారు. ఈ కార్యక్రమంలో అబ్బులు తదితరులు పాల్గొన్నారు. (ప్రభాతవార్త, విశాఖపట్నం)

## ఎంపీ విజయసాయిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రొంగలి



అల్లిపురం, నవంబర్ 3, ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డిని గురువారం విశాఖపట్నం సర్క్యూట్ హౌస్‌లో మర్యాదపూర్వకంగా వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం కలిశారు. ఈ సందర్భంగా రొంగలి జగన్నాధం మాట్లాడుతూ విశాఖ రాజకీయాలు, గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్రమాల వివరాలను విజయసాయిరెడ్డికి వివరించారు.

# చీకట్లో గోడదూకి అయ్యన్న ఇంట్లో చొరబడ్డ సిఐడి

### రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ వర్గాల్లో ఆందోళన




ప్రభాతవార్త -విశాఖపట్నం

టీడీపీ మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు, ఆయన తనయుడు రాజేష్‌ను ఏపీ సిఐడి పోలీసులు అరెస్ట్ చేశారు. గురువారం వేకువ జామున మూడు గంటల ప్రాంతంలో దొంగల్లా గోడ దూకి వచ్చి తలుపులు పగలగొట్టి ఇంటి లోపలికి ప్రవేశించారు. అయ్యన్న ఇంటి ప్రహరీ ఇరిగేషన్ శాఖ స్థలంలో నిర్మించిన సంఘటనతో పాటు ఫోర్జరీ పత్రాలు సమర్పించి గోడ కట్టారనే ఆరోపణలపై వీరిద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. గతంలో అయ్యన్న పాత్రుడి నివాసం దగ్గర ప్రహరీ గోడ విషయంలో వివాదం రేగింది. అయ్యన్న పంట కాలువ (ఇరిగేషన్ శాఖకు చెందిన) స్థలాన్ని ఆక్రమించి గోడ కట్టారని కూల్చివేతకు అధికారులు సిద్ధమయ్యారు. కానీ అయ్యన్న కుటుంబ సభ్యులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. అనంతరం హైకోర్టులో పిటిషన్ వేయగా అయ్యన్న కుటుంబానికి ఊరట దొరికింది. మళ్లీ అదే కేసులో ఫోర్జరీ డాక్యుమెంట్లు కోర్టుకు సమర్పించారనే అభియోగాలపై అయ్యన్న పాత్రుడితో పాటు కుమారుడు రాజేష్‌ను సిఐడి పోలీసులు అరెస్ట్ చేయడం ఆసక్తికరంగా మారింది. గురువారం తెల్లవారు జామునే ఏలూరు, రాజమండ్రి, అమరావతి, విశాఖ ప్రాంతాల సిఐడి పోలీసులు నర్సీపట్నంలోని అయ్యన్న ఇంటి వద్దకు భారీ చేరుకున్నారు. అయ్యన్న పాత్రుడు, రాజేష్‌ను విశాఖ సిఐడి కార్యాలయానికి తరలించారు. సింహాచలం పీహెచ్‌సీలో అయ్యన్న, ఆయన కుమారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఫోర్జరీ పత్రాలకు సంబంధించి రాజమండ్రిలో అయ్యన్న కుటుంబంపై ఫిర్యాదు అందడంతో విచారణాధికారులు అక్కడ నుంచి రెండ్రోజులుగా నర్సీపట్నంలో రెక్కీ నిర్వహించారని తెల్సింది. గురువారం పోలీసులు అయ్యన్న రాజేష్‌లను అదుపులోకి తీసుకున్నారని తెలియగానే టీడీపీ నేతలు భారీఎత్తున నర్సీపట్నంలోని అయ్యన్న ఇంటి వద్దకు చేరుకున్నారు. వారి అరెస్ట్ అక్రమం అంటూ నినదించారు. తొలుత నోటీసులు అందజేసి ఆ తర్వాతే అరెస్ట్ చేశామని పోలీసులు చెబుతున్నారు. అయ్యన్నపై పలు నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.

# అయ్యన్న కేసులో సిఐడికి షాక్

### ఆయనతో పాటు తనయుడు రాజేష్‌కి బెయిల్ మంజూరు



విశాఖపట్నం, ప్రభాతవార్త

మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడికి న్యాయ స్థానంలో ఊరట లభించింది. ఎన్వోపి ఫోర్జరీ చేశారనే అభియోగాలతో గురువారం తెల్లవారు జామున సిఐడి అధికారులు ఆయన ఇంట్లో అరెస్ట్ చేశారు. అయ్యన్నతో పాటు ఆయన కుమారుడు చింతకాయల రాజేష్‌ను కూడా అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేసిన సిఐడి పోలీసులు విశాఖ చీఫ్ మెట్రోపాలిటిన్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపర్చారు. నిబంధనలకు మిగతా 7లో

# ప్రధాని బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, నవంబర్ 3 ప్రభాతవార్త

ఈనెల 12న విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీఇంగ్ కాలేజ్ గ్రౌండ్‌లో నిర్వహించ తలపెట్టిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభకు సంబంధించి ఏర్పాట్లను రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సభ ఏర్పాట్లపై రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడుతో కలిసి అధికారులతో చర్చించారు. అధికారులకు పలు సూచనలు చేస్తూ బహిరంగ సభకు సంబంధించిన పనులు యుద్ధ ప్రాతిపదికన జరగాలని అన్నారు. సభా ప్రాంగణం చదును చేసేందుకు, అవసరమైన చోట మట్టిని నింపేందుకు కావలసిన వాహనాలు సమకూర్చుకొని పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఏయూ ఇంజనీరింగ్ కాలేజ్ మెయిన్ గ్రౌండ్‌తో పాటు పార్కింగ్ కోసం సమీపంలో ఖాళీ ప్రదేశాలు త్వరితగతిన సిద్ధ చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ మల్లికార్జున్, జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు, పోలీస్ కమిషనర్ శ్రీకాంత్ ఏయూ వైస్ ఛాన్సలర్ ప్రసాద్ రెడ్డి, ఇతర శాఖల ఉన్నతాధికారులతో సభ ఏర్పాట్లకు సంబంధించి చర్చించి పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఆడారి ఆనంద్, ఇతర నేతలు, పోలీస్, జీవీఎంసీ, ఇతర పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మరోవైపు బహిరంగ సభకు సంబంధించి ఇప్పటికే పనులు మొదలయ్యాయి.




# ఏపీలో పారిశ్రామిక విప్లవం

### 25 భారీ యూనిట్లు ఉత్పత్తికి సిద్ధం -మరో 20 భారీ ప్రాజక్టులకు త్వరలో శంకుస్థాపన -ఎంపీ విజయసాయిరెడ్డి



ఆరిలోవ, నవంబర్ 3, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో 25 భారీ యూనిట్లు ఉత్పత్తి ప్రారంభించేందుకు సిద్ధమయ్యాయని వీటి ద్వారా రూ.16,148 కోట్ల విలువైన పెట్టుబడులు వాస్తవరూపంలోకి రానున్నాయని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా గురువారం పలు అంశాలు వెల్లడించారు. ఈ యూనిట్లు ద్వారా 19,475 మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభించనుందని అలాగే మిగతా7లో

# వైసీపీ ప్రభుత్వానికి మరో షాక్

### రుషికొండపై సర్వే చేపట్టాలని హైకోర్టు ఆదేశం

### సర్వే ఆధారంగా చర్యలుంటాయన్న న్యాయస్థానం

ప్రభాతవార్త-విశాఖపట్నం

ఏపీ రాష్ట్ర ప్రభుత్వానికి వరుస షాక్‌లు తగులుతున్నాయి. అమరావతి రైతుల పాదయాత్రకు సంబంధించి రెండ్రోజుల క్రితం ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పు బాగా తాజాగా విశాఖలోని రుషికొండ వ్యవహారంపైనా హైకోర్టు కీలక ఆదేశాలిచ్చింది. పచ్చని కొండను నిబంధనలకు విరుద్ధంగా తొలిచేస్తున్నారని హైకోర్టులో పిటిషన్ దాఖలు కాగా గురువారం వాదనలకు వచ్చాయి. అయితే రుషికొండ ప్రాంతంలో మూడెకరాలను అదనంగా తవ్వామని సర్కార్ అంగీకరించగా... మూడు కాదు ...20 ఎకరాలంటూ పిటిషనర్ వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనల అనంతరం.... కేంద్ర అటవీ శాఖ, పర్యావరణ బృందాలతో తక్షణమే సర్వే చేపట్టాలని హైకోర్టు ఆదేశించింది. అంతేకాకుండా సర్వే నివేదిక ఆధారంగా తదుపరి చర్యలుంటాయని పేర్కొంది.



ఈనెల 11, 12న ప్రధాని మోడీ, సీఎం జగన్ విశాఖ పర్యటన నేపధ్యంలో వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి, టీడీపీ చైర్మన్, ఉమ్మడి విశాఖ వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డిలు గురువారం మద్దిలపాలెం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గం పార్టీ సమన్వయకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మోడి, జగన్ పాల్గొనే బహిరంగ సభ విజయవంతంపై చర్చించారు. -(ప్రభాతవార్త విశాఖపట్నం)

# నేడు 'గ్రేటర్' కౌన్సిల్

**25 అంశాలతో అజెండా రూపకల్పన**

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

జీవీఎంసీ సర్వసభ్య (కౌన్సిల్) సమావేశంను నవంబర్ 4న శుక్రవారం నిర్వహించేందుకు యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. గత ఆగస్టు 8వ తేదీన కౌన్సిల్ సమావేశం జరిగింది. దాదాపు మూడు నెలలు కావస్తున్న నేపధ్యంలో.. శుక్రవారం 4న కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించనున్నారు. మేయర్ గొలగాని హరి వెంకటకుమారి అధ్యక్షతన జరగనున్న ఈ కౌన్సిల్ సమావేశంలో 25 అంశాలతో కూడిన అజెండాను సిద్ధమైంది. ఈ అజెండాకు అదనంగా సప్లమెంటరీ అజెండాను కూడా పొందిపరిచే అవకాశమున్నట్టు తెలుస్తోంది. ఈ 25 అంశాల్లో పదోన్నతులు, ఉపాధ్యాయుల బదిలీ తదితర అంశాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశాలను కూడా పొందిపరిచారు. తాటిచెట్ల పాలెం నుంచి రైల్వే స్టేషన్ రోడ్డు ఫ్లైఓవర్ బ్రిడ్జి వరకు రూ.5 కోట్లతో స్మార్ట్ రోడ్డుగా అభివృద్ధి చేసే నిమిత్తం ఈ అంశాన్ని కౌన్సిల్ ముందు చర్చకు పెట్టారు. తాటిచెట్ల పాలెం నుంచి రైల్వే స్టేషన్ రోడ్డు ఫ్లైఓవర్ బ్రిడ్జి వరకు రోడుడ్కఉ ఇరువైపుల సైకిల్ ట్రాక్స్, పాదచారుల కాలిబాట అభివృద్ధి, ల్యాండ్ స్కేపింగ్, శిల్పాలు, వర్టికల్ గార్డెన్, త్రాగునీరు కేంద్రాలు, స్మార్ట్ బస్టాప్‌లు, సెంట్రల్ మీడియన్‌లో పచ్చదనం తదితర వాటిని అభివృద్ధి చేయనున్నారు. రూ.1.53 కోట్లతో జోన్-3 పరిధిలోని శివాజీ పార్కు పునరుద్ధరణ పనులు, 32వ వార్డులో కళ్యాణ మండపం నిర్మాణం తదితర అంశాలను అజెండాలో పొందిపరిచారు.



# గంటా శ్రీనివాసరావు రాజకీయమే వేరబ్బా...!

ప్రభాతవార్త - విశాఖపట్నం

గంటా శ్రీనివాసరావు రాజకీయమే వేరబ్బా అనిపిస్తుంటుంది ఆయన రాజకీయ ఎత్తులు, వ్యూహాలు పరిశీలించినప్పుడు 2019 ఎన్నికల్లో విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ తరుపున విజయం సాధించిన గంటా ఈ మూడున్నర సం.ల్లో ఎక్కడా వార్తల్లో నిలవలేదు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణను నిరసిస్తూ ఆయన స్పీకర్‌కు రాజనీమా లేఖను పంపించారు. ప్రస్తుతం అది పెండింగ్‌లో ఉంది.



### అయ్యన్నపాత్రుడికి మద్ధతుగా ట్వీట్...

తెలుగుదేశం పార్టీ నేత, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడిని ఏపీ సిఐడి పోలీసులు తమ అదుపులోకి తీసుకున్నారు. ఇంటిగోడ కూల్చివేత అంశంలో ఫోర్జరీ పత్రాలు సమర్పించారనేది సిఐడి ఆరోపణ. పోలీసులు గోడ దూకి వెళ్లి మరీ అయ్యన్నను అరెస్ట్ చేశారు. పార్టీలో గంటా శ్రీనివాసరావుకు అయ్యన్నపాత్రుడి మధ్య విభేదాలున్నాయి. కానీ అకసా మ్రత్తుగా గంటా వార్తల్లోకి వచ్చారు. అయ్యన్న పాత్రుడి అరెస్ట్‌ను ఖండిస్తూ ట్వీట్ చేశారు. సీనియర్ నేత అయ్యన్న పాత్రుడు అరెస్ట్‌ను ఖండిస్తున్నాను.. కనీస ప్రోటోకాల్స్ లేకుండా అరెస్ట్ చేసిన విధానంపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాను. బేషరతుగా అయ్యన్నను విడుదల చేయాలని అని రాసుకొచ్చారు.

### రాజకీయ తెరపైకి వచ్చిన గంటా...

గంటా శ్రీనివాసరావు భీమిలిలో పోటీ చేసినా.. అనకాపల్లిలో పోటీ చేసినా.. విశాఖ దక్షిణంలో పోటీ చేసినా ఆయన ఎలా విజయం సాధిస్తుంటారనేది రాజకీయ వర్గాల్లో వ్యక్తమయ్యే ప్రశ్నార్థకం... వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆయన ఇలా ట్వీట్ చేయడం ఇదే మొదటిసారి అని భావిస్తున్నారు. మూడున్నర సంవత్సరాల కాలంలో ఆయన అసలు టీడీపీ కార్యక్రమాల్లో పాల్గొనడం కాని, అసెంబ్లీకి హాజరవడం కానీ బహు తక్కువ అలాంటిది ఎన్నికలు ఏడాదిన్నర సమయం ఉందనగా, అయ్యన్న పాత్రుడి అరెస్ట్‌పై స్పందించి తెరపైకి వచ్చారు.

# ఇంత దౌర్జన్యమా....?

### రాత్రుళ్లు గోడలు దూకి రావడమేమిటి? -అయ్యన్న తనయుడు రాజేష్‌కు ఏమైనా జరిగితే... ప్రభుత్వానిదే బాధ్యత

### అయ్యన్న సతీమణి పద్మావతి

ప్రభాతవార్త, విశాఖపట్నం

తలుపులు పగలగొట్టి ఇంటి లోపలికి వచ్చేందుకు ప్రయత్నించారని అయ్యన్న పాత్రుడు భార్య పద్మావతి ఆరోపించారు. తన చిన్న కుమారుడు రాజేష్ తలుపులు తీసి ఏం కావాలని అడిగారని... సమాధానం చెప్పకుండా రాజేష్‌ను స్వామి మాలలో ఉన్నారని కూడా చూడకుండా ఈడ్చుకుని వెళ్లి పోయారన్నారు. పోలీసులు తాగి వచ్చి దుర్భాషలాడారని, అయ్యన్న పాత్రుడు కూడా వచ్చి ఎందుకు అరెస్ట్ చేస్తున్నారంటూ ఎఫ్ఐఆర్ కాపీ అడిగారన్నారు. ఎఫ్ఐఆర్ కాపీ కూడా చూపించకుండా నోటీస్ ఇచ్చి అరెస్ట్ చేశారన్నారు. ఇదేమన్నా బ్రిటిష్ పాలన... ఇలాంటి పరిస్థితి ఏ రాజకీయ నాయకుడికి రాకూడదన్నారు. ఈ ప్రభుత్వం నుంచి తన కుమారుడు రాజేష్, అయ్యన్నపాత్రుడికి ప్రాణహాని ఉందన్నారు కనీసం దుస్తులు మార్చుకోనివ్వకుండా కాళ్లకు చెప్పులు కూడా వేసుకోనివ్వకుండా తన భర్తను తోసుకుంటూ పోలీసులు తీసుకెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు. మూడేళ్లుగా తమ కుటుంబాన్ని పలు విధాలుగా వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.



# నకిలీ పత్రాలతో అయ్యన్న ప్రభుత్వ భూమి కాజేశారు

### రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



అల్లిపురం, నవంబర్ 3, ప్రభాతవార్త

అధికారంలో ఉన్నప్పుడు అయ్యన్నపాత్రుడు అక్రమాలకు పాల్పడి ఇప్పుడు అడ్డంగా దొరికిపోయారని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పేర్కొన్నారు. నకిలీ పత్రాలతో ప్రభుత్వ స్థలాన్ని కాజేసినట్టు తేలిందన్నారు. కులంకార్డు అడ్డుపెట్టుకుని టీడీపీ నేతలు సానుభూతి పొందాలని చూస్తున్నారని మండిపడ్డారు. వారికి ఏమైన ప్రత్యేక చట్టాలున్నాయా అని ప్రశ్నించారు. తప్పు చేయకపోతే కోర్టులో నిరూపించుకోవాలని సవాల్ విసిరారు.

# మా కోసం వెతకొద్దు...!

**- విశాఖలో నలుగురు విద్యార్థినిలు అదృశ్యం - మంచి పొజిషన్‌కు వచ్చాక మేమే వస్తామంటూ లేఖ**

**- సీపీ శ్రీకాంత్ ఆదేశాలతో రంగంలోకి ఐదు ప్రత్యేక బృందాలు - గాజువాకలో విద్యార్థినులను గుర్తించి కేసు ఛేదించిన వైనం - పోలీసులకు వెల్లువెత్తిన ప్రశంసలు**

*వారిది సమాజం పోకడలు తెలిసీ తెలియని వయస్సు... అంతేనా సమాజంపై ఎటువంటి అవగాహన లేని అమాయకత్వపు పసిపిల్లలు.. కానీ జీవితంలో ఎదగటానికి ఇంటి నుంచి అదే సమాజంలోకి వెళ్లారు. వెళ్లే ముందు తాము వెళుతున్నట్టుగా ఓ లేఖను రాశారు. అందులో రాసింది. చదివితే వారి అమాయకత్వం ఏంటో తెలుస్తోంది. మా కోసం వెతక్కండి.. మేమూ మా కాళ్లమీద బతకాలి అనే దూరంగా వెళ్లిపోతున్నాం.. అంతే తప్ప మిమ్మల్ని ఇబ్బంది పెట్టాలని కాదు.. మా బతుకు కోసం వెళ్తున్నాం.. అలా అని మేము అబ్బాయిలతో వెళ్తున్నాము అని మీరు అనేసుకోవద్దు. మేము పైకి ఎదగటానికి మాత్రమే వెళ్తున్నాం. మాకోసం వెతకొద్దు.. మేము ఎక్కడున్నా మీ కోసమే ఆలోచిస్తాం.. మేము మంచి పొజిషన్‌కు వచ్చాక మేమే మీ దగ్గరకొస్తాం.. అంటూ లేఖలో పేర్కొన్నారు.* వార్త 7లో

## ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘ యువజన ఉపాధ్యక్షునిగా సిరట్ల శ్రీనివాస్

గాజువాక, నవంబర్ 3, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం యువజన ఉపాధ్యక్షుడిగా సిరట్ల శ్రీనివాస్‌ని నియమిస్తూ బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ప్రకటించారు. బీసీ సంఘం ఆధ్వర్యంలో ఆర్.కృష్ణయ్య ముఖ్య అతిథిగా విచ్చేసిన కార్యక్రమంలో బీసీ మంత్రులు, రాజ్యసభ్యులు సమక్షంలో ఆయన చేతుల మీదుగా సిరట్ల శ్రీనివాస్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తనకిచ్చిన పదవికి తగిన న్యాయం చేస్తానని చెబుతూ ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అట్టడుగున ఉన్న బీసీ వర్గాలను పైకి తీసుకువచ్చి ఇక తాటిపై నడిపిస్తున్నారని కొనియాడారు. తన వంతు సహాయంగా బీసీల అభ్యున్నతికి పాటుపడతానని శ్రీనివాస్ చెప్పారు. ఈ అవకాశం కల్పించిన ఆర్ కృష్ణయ్యకు, ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం అధ్యక్షులు మారేశ్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్సీ ఓటు నమోదు చేయించిన కార్పొరేటర్ కొణతాల సుధ

గాజువాక, నవంబర్3, ప్రభాతవార



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఓటరు నమోదును మల్కాపురం బస్టాప్ వద్ద 61వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ గురువారం ఏర్పాటు చేశారు. నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసామన్నారు. పట్టభద్రులంతా తమ ఓటును నమోదు చేసుకొని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో దాడి సత్యనారాయణ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## అయ్యన్న అక్రమ అరెస్టు అప్రజాస్వామికం

### ముఖ్యమంత్రి పిరికిపంద చర్య

గాజువాక, నవంబర్3, ప్రభాతవార్త



మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, తనయుడు విజయ్‌ని అక్రమంగా, దౌర్జన్యంగా ఏపీ సీఐడీ చేసిన అరెస్టు చేసిన తీరు పై విశాఖ జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి కసిపల్లి శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గాజువాక కూడలిలో రోడ్డు పై కూర్చొని అయ్యన్నకు సంఘీభావం తెలియజేసి అనంతరం కసిపల్లి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నాయకులను అక్రమంగా అరెస్టు చేసి పైశాచిక ఆనందం పొందుతున్నారని ఏపీ సీఐడీని ప్రతిపక్ష పార్టీ నాయకుల మీద పావులా వాడుకుంటున్నారని అన్నారు. అర్ధరాత్రి సమయంలో యూనిఫాం లేకుండా మఫ్టీలో వచ్చి సీఐడీ పోలీసులు తలుపులు పగలగొట్టి ఒక దొంగల ముఠా మాదిరిగా అయ్యన్నపాత్రుడుని ఆయన కుమారుడు విజయ్‌ని అరెస్టు చేయడం ముఖ్యమంత్రి పిరికిపంద చర్యగా అభివర్ణించారు. కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ టీడీపీ మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి, గాజువాక టీడీపీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, నాయకులు మాదవిలత, ఈశ్వరరావు, సోమినాయుడు, మహ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలకు బీజేపీ అండగా ఉంటుంది: జిల్లా అధ్యక్షులు రవీంద్రరెడ్డి

గాజువాక, నవంబర్3, ప్రభాతవార్త



గాజువాక వాంబేకాలనీలో స్వయంభూ వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని రెవెన్యూ అధికారులు కూల్చడానికి వెళ్లిన విషయం తెలిసిందే. గాజువాక నియోజక వర్గ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్రరెడ్డి, విశ్వ హిందూ పరిషత్ నాయకులు ఆలయాన్ని సందర్శించి ధర్మకర్త మంత్రి మంజులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. రాష్ట్రంలో హిందూ ఆలయాలపై దాడులు చేయడం దుర్మార్గమని బీజెపి తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అధికారులకి చేతనైతే సహాయం చేయండి కాని అవరోధాలు ఆటంకాలు చేపట్టినట్లయితే ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు. నరసింగరావు మాట్లాడుతూ ఎటువంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా ఆలయ ప్రాంగణంలోకి జేసీబీని తీసుకొని వెళ్లి ధౌర్జన్యం చేయడం వెనుక ఎవరున్నారని ప్రశ్నించారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా చూసుకోవలిసిన బాధ్యత పాలకులపై ఉందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కిలాని ముసలయ్య, గూటూరు శంకర్‌రావు, జిలకర్ర భువనేశ్వరి, నాగేశ్వరరావు, హనుమంతు రావు, విశ్వహిందూపరిషత్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను ఖండించండి : బొడ్డు పైడిరాజు

గాజువాక, నవంబర్3, ప్రభాతవార్త



పెదగంట్యాడలో ఉక్కు శ్రామిక సంఘం(టీఎన్‌టీయూసీ) జరిగిన సమావేశంలో అయ్యన్న పాత్రుడుపై జరిగిన అక్రమ అరెస్టులను ఖండించడం జరిగింది. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి, రాష్ట్ర బీసీల అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి చింతకాయల అయ్యన్నపాత్రుడుని అక్రమంగా గోడ దూకి అర్ధరాత్రి వేళ పోలీసులు అరెస్టు చేయడం చాలా హేనమైన చర్య దీన్ని ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండిస్తూ ఉన్నారు. ప్రజా నాయకుడు, ప్రజా సమస్యలపై స్పందించే వ్యక్తి ప్రభుత్వాన్ని ప్రశ్నించే నాయకుడు అయ్యన్నపాత్రుడు అవినీతి, అక్రమాలను ప్రభుత్వం చేస్తుందని కార్యకర్తలు కూడా భూకబ్జాలకు పాల్పడుతున్నారని సరైన పద్ధతి కాదని ప్రశ్నించినందుకు ఈరోజు అయ్యన్నపాత్రుని అరెస్టు చేయడం చాలా అన్యాయమని దారుణమైన చర్యగా ఖండిస్తున్నామని త్వరలోనే ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని నాయకులు బొడ్డు పైడిరాజు అన్నారు. పాండ్రంగి జయరాజ్‌నాయుడు, కరణం సత్యారావు, దేవులపల్లి సీతారాం, మొల్లి ప్రకాశ్, బొడ్డు రమణ, బొడ్డు రాజేష్, జై.జాన్, మామిడి అప్పారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలోనే బీసీలకు న్యాయం జరిగింది : పల్లా చినతల్లి

గాజువాక, నవంబర్3, ప్రభాతవార్త



వైసీపీ ప్రభుత్వంలోనే బీసీలకు తగిన గుర్తింపు వచ్చిందని న్యాయం జరిగిందని డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి అన్నారు. టీడీపీ మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు అక్రమంగా నీటిపారుదల స్థలాన్ని ఆక్రమించి ప్రహారీ నిర్మాణం చేసినందుకు అరెస్టు చేస్తే చంద్రాబునాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు బీసీలను అణగదొక్కుతున్నారని వీరంగం చేస్తున్నారన్నారు. చట్టం ఎవరికీ చుట్టం కాదని అన్నారు. కార్యక్రమంలో రాజాన వెంకటరావు, అచ్చెంనాయుడు, నాయుడు, అప్పారావు, లక్ష్మీ, అన్నపూర్ణ పాల్గొన్నారు.

## భరిణికంలో ఇ.క్రాప్ సామాజిక తనిఖీ

పరవాడ, నవంబర్ 3, ప్రభాతవార్త



ప్రతి రైతు ఇ క్రాప్ నమెదు చేయించుకోవడం ద్వారా ఉచిత పంటల భీమా,ప్రభుత్వం ధాన్యం సేకరణ,మరియు ఇతర పధకాలకు ఉపయోగ పడుతుందని విశాఖపట్నం సబ్‌డివిజన్ వ్యవశాయ సహాయ సంచాలకులు జి. మాణిక్యాంబిక అన్నారు. గురువారం మండలంలో గల భరిణికం గ్రామంలో ఇ క్రాప్ నమెదుపై సామాజిక తనిఖీని వ్యవశాయ శాఖ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల పంటలను పరిశీలించిన అధికా రులు, ఇ క్రాప్ వివరాలు సక్రమంగా జరిగిన విషయమై పంచాయితీ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించి రైతుల వివరాలు నమెదును పరిశీలించారు. వ్యవశాయ అధికారులు మాట్లాడుతు ఇ క్రాప్ అనేది ఉచితంగా చేస్తారని అర్హులైన రైతులు ఉపయోగించుకోవాలని కోరారు.వరి పంటలో సుడి దోమ ను గమనించిన అధికారులు వాటి నివారణకు వరి మడిలో నీరు తొలగించాలని , పంటకు ఎండ,గాలి తగిలే విధంగా చేసి పై మెట్రోజిన్ అనే మందును ఎకరానికి 120 గ్రాములు చొప్పున వరి మెదళ్ల తడిసే విధంగా పిచకారి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవశాయ అధికారిణి చంద్రావతి,ఎఇఓలు సంజీవరావు, మూర్తి, సర్పంచ్ పూజ,గ్రామ వ్యవసాయ సహాయకులు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటు నమోదు

గాజువాక, నవంబర్3, ప్రభాతవార్త



జీవీఎంసీ 67వ వార్డు హైస్కూల్ రోడ్డులో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు. డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి డిగ్రీ చదివిన ప్రతీ ఒక్కరి చేత ఓటరు నమోదు చేయించారు. కార్యక్రమంలో పల్లా పెంటారావు, అన్నపూర్ణ, లక్ష్మీ, వార్డు అధ్యక్షులు సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి అయ్యన్న అరెస్టుపై టిడిపి నాయకుల నిరసన

పరవాడ, నవంబర్3, ప్రభాతవార్త



మాజి మంత్రి తెదేపా సీనియర్ నాయకులు అయ్యన్నపాత్రుడు అరస్టు అక్రమమని మాజి ఎంపిపి టిడిపి నాయకులు మాసవరపు అప్పలనాయుడు అన్నారు. గురువారం స్థానిక సినిమాహాలు కూడలిలో మండల తెలుగుదేశం పార్టీ ఆద్వర్యంలో అయ్యన్న అరస్టు నిరసిస్తు పెద్ద ఎత్తున మండల నాయకులు, కార్యకర్తలు ఆందోళన చేసారు. ఈసందర్బంగా మాజి ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు, మండల పార్టీ అద్యక్షులు వియ్యపు చిన్నాలు మాట్లాడుతు మాజి మంత్రి అయ్యన్నకు సంభందం లేని కేసులు నమెదు చేసి ఆరస్టు చేయడం అన్యాయమని అన్నారు. ప్రభుత్వం వెంటనే అయ్యన్నపాత్రుడిని విడుదల చేయాలని తామాంతా కోరుతున్నామని అన్నారు. ఈ ఆందోళనలో మండల నాయకులు అట్టా సన్యాసిఅప్పారావు,పైల వరలక్ష్మి,శ్రీరామూర్తి, బొండా తాతారావు,లోకిరెడ్డి అభి,జయ, లక్ష్మి, పిల్లి శివ, రామచంద్రరరావు,దేముడు, మదీనా,తదితరులు పాల్గొన్నారు.

## అయ్యన్నపాత్రుడుకి బెయిల్ మంజూరు

### - టిడిపి శ్రేణుల్లో ఆనందం

మాకరపాలెం నవంబరు 3 ప్రభాతవార్త

టిడిపి సీనియర్ నాయకులు పార్టీ పోలెట్ బ్యూర్యో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడుకు జిల్లా కోర్టు బెయిల్ మంజూరు చేసినట్లు మండల టిడిపి అధ్యక్షులు అర్.వై.పాత్రుడు తెలిపారు. ఈమేరకు టిడిపి శ్రేణులు సంబరాలు చేస్తూ భాణాసంచా కాల్చారు. తన ప్రియతమ నేత అయ్యన్న అరస్టుతో రాష్ట్రస్థాయిలోనే టిడిపి శ్రేణులు ఇక్కసారిగా నిరసన గళం వినించిన సంగతి తెలిసిందే. ఎట్టకేలకు అరస్టుచేసిన రోజే తన నాయకుడు అయ్యన్నకు కోర్టు మంజూరు చేయడం పట్ల టిడిపి నాయకులు అనందానికి అవధులు లేవు. దీంతో మండల టిడిపి సీనియర్ నాయకులు అల్లు రామునాయుడు గ్రామం శెట్టిపాలెం నుంచి భారీ ర్యాలీగా టిడిపి శ్రేణులు మండల కేంద్రానికి రావడానికి సిద్ధమౌతున్నారు. విశాఖపట్నంలో ఉన్న అయ్యన్న అక్కడ బయలుదేరి రాత్రి 8గంటలకు నర్సీపట్నం చేరుకుంటారని మండల నాయకులంతా ర్యాలీగా ఆయనతో నర్సీపట్నం వరకూ వెళుతున్నట్లు అల్లురామునాయుడు తెలిపారు.

## అయ్యన్న అరెస్టుకు వ్యతిరేకంగా మాకవరపాలెంలో ఆందోళన

మాకవరపాలెం నవంబరు 3 ప్రభాతవార్త



సమాజీ మంత్రి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు అరస్టుకు వ్యతిరేకంగా మాకవరపాలెం భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈమేరకు గురువారం ఉదయానికే అయ్యన్న అరస్టు విషయం తెలియడంతో మండలంలోని టిడిపి శ్రేణులు ఒక ప్రవాహం ఉలిక్కి పడినట్టు భారీ స్థాయిలో నాయకులు కార్యకర్తలు తరలి వచ్చారు. మండల టిడిపి అధ్యక్షులు అర్.వై.పాత్రుడు టిడిపి సీనియర్ నాయకులు అల్లు రామునాయుడు పిలుపు మేరకు మండల నలుమూల నుంచి టిడిపి శ్రేణులు ఉవ్వెత్తున తరలిరావడంతో మండల కేంద్రం ప్రధాన రహదారిలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. మాకవరపాలెం అర్‌టిసి కాంప్లెక్స్ నుంచి తామరం అమ్మవారిలే డిగ్రీ కళాశాల వరకు ర్యాలీ చేసిన టిడిపి శ్రేణులు తిరిగి మండల పరిషత్ కార్యాలయం సమీపంలో వరకూ ర్యాలీ చేపట్టారు. ర్యాలీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రోడ్‌రోకో నిర్వహించి వైఖరిపై నినాదాలు చేసారు.టిడిపి శ్రేణులు అయ్యన్నతో మాకవరపాలెంలో వాణిజ్యదుకాణాలు మధ్యాహ్నం వరకు బందుపాటించాయి. అర్‌టిసి బస్సుస్టాండ్ సమీపంలో ప్రధానరహదారికి అడ్డంగా రాస్తారోకో చేపట్టారు.ఈక్రమంలో టిడిపి స్థానిక ఎస్సై రామకృష్ణారావు తన సిబ్బందితో వచ్చి రాస్తారాకో అభ్యంతరం తెలిపారు. ఈక్రమంలో టిడిపి నాయకులకు పోలీసులకు మధ్య వాగ్యవాదం జరిగింది. రాస్తారాకో చేస్తామని అంధోళకారులు కుదరదని పోలీసులు మధ్య కాస్త హైడ్రామా నడిచింది. ఎట్టకేలకు రాస్తారోకో పోలీసులు అంగీకరి ంచడంతో టిడిపి శ్రేణులు రాస్తారోకో చేసి ప్రభుత్వానికి వ్యక్తిరేకంగా నినాదాలు చేసారు. ఈసందర్భంగా టిడిపి అధ్యక్షులు అర్‌వైపాత్రుడు అల్లు రామునాయుడు మీడియా సమావేశంలో అయ్యన్న అరస్టు బిసి వర్గాలను అణచివేసేందుకు చేసిన కుట్రగా ప్రభుత్వంపై దుయ్యపట్టారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు వబ్బలిరెడ్డి వెంకటరమణ పాసెపు సురేష్ కె.చిరంజీవి బుచ్చియ్యనాయుడు రుత్తల శేషుకుమార్ ఎస్.చినబాబు మహిళా నాయకురాలు రుత్తల రమణమ్మ అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్ష్యాన్ని ఎంచుకోవాలి.. కృషి. పట్టుదలతో అధిరోహించాలి

### 'గురుకుల కళాశాల ఫ్రెషర్స్‌డే'లో ఎంపిపి బడుగు రమేష్

కొయ్యూరు, నవంబర్ 3, ప్రభాతవార్త




విద్యార్ధిదశనుండే జీవితంలో ఒకలక్ష్యాన్ని ఎన్నుకుని, దాన్ని అధిరోహించేందుకు కృషి,పట్టుదలతో వ్యవహరించాలని విద్యార్ధులకు ఎంపిపి బడుగు రమేష్ సూచించారు. గురువారం మండలంలోని కాకరపాడు గురుకుల కళాశాలలో ఫ్రెషర్స్‌డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఎంపిపి రమేష్ మాట్లాడుతూ-విద్యార్థులు విద్యాభ్యాసంతోపాటు వ్యక్తిగతవికాసంవైపు దృష్టిసారించాలన్నారు. ఎప్పుడూ కొత్తకొత్త విషయాలు తెలుసుకోవాలన్న ఆతృత కలిగియుండాలని, ఉపాధ్యాయులను, సన్మార్గంలో నడిచేవ్యక్తులను, ఉన్నతశిఖరాల్లో ఉన్న వ్యక్తులను అనుసరించడం అలవర్చుకోవాలన్నారు. మంచితో స్నేహంచేస్తూ, చెడుకు ఆమడదూరంలో ఉండాలన్నారు. పేవాభావాన్ని అలవర్చుకోవడంతోపాటు ఆసక్తిగల రంగలో రాణించేందుకు కృషిచేస్తూ కలలుకంటూ వాటిని సాకారం చేసుకునేమార్గంలో ముందుకుసాగాలన్నారు. జీవితంలో ఉన్నతశిఖరాలను అధిరోహించి తద్వారా కన్నతల్లిదండ్రులకు, విద్యనేర్పిన గురువులకు గౌరవంతీసుకురావాలని హితవుపలికారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సత్యరాజులు, వైస్‌ప్రిన్సిపాల్ సూరిబాబు, బల్లాప్రసాద్, ప్యాకాలిటీ విజయ్, సతీష్ పాల్గొన్నారు.

## ఇది అప్రజాస్వామికం- జిసిసి మాజీ చైర్మన్ ఎంవివిప్రసాద్

### అయ్యన్న అరెస్టును నిరసిస్తూ టిడిపి ఆందోళన - దుకాణాల బంద్

కొయ్యూరు, నవంబర్ 3, ప్రభాతవార్త



మాజీమంత్రివర్యులు, టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడు చింతకాయల అయ్యన్నపాత్రుడు అరెస్టును, అరెస్టుతీరును నిరశిస్తూ గురువారం మండలంలో టిడిపి శ్రేణులు ఆందోళనచేపట్టాయి. టిడిపినేత, జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్ పిలుపుమేరకు మండలకేంద్రంలో వ్యాపారులు దుకాణాలను మూసివేసి, తమ సంఘీ భావం ప్రకటించారు. వైసిపిప్రభుత్వం కక్షసాధింపుచర్యలు మానుకోవాలని డిమాండ్‌చేస్తూ టిడిపినేతలు పెద్దఎత్తున నినాదాలు చేసారు. ఈ సంధర్భంగా ఎంవివిప్రసాద్ మాట్లాడుతూ-ప్రజాస్వామ్యంలో ప్రశ్నిం చేహక్కు ప్రతీ పౌరుడికి ఉందనీ, అలాగని ప్రశ్నించిన ప్రతీనేతపైనా ఇలా అక్రమకేసులు బనాయించడం సబబు కాదన్నారు. సిఎంజగన్ చర్యలు అప్రజాస్వామికమన్నారు. అయ్యన్నను, అతని కుమారుడు రాజేష్‌ను భేషర తుగా విడుదల చేయాలని లేదంటే ఆందోళన ఉధృతంచేయకతప్పదని ఆయన హెచ్చరించారు. నేతలు తమ నిరశనను శాంతియుతంగా తెలియజేయాలితప్పా, బలవంతంగా దుకాణాలు మూయించరాదని కొయ్యూరు ఎస్ఐ రాజారావు సూచించారు. అటుపై ఎటువంటి అవాంఛనీయసంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్ఐ రాజారావు నేతృత్వంలో పోలీసులు నిఘాపెట్టారు. కాగా ఈ టిడిపినిరశన కార్యక్రమంలో నేతలు ఎస్‌కెబిఖాన్, కొయ్యూరు,రాజేంద్రపాలెం సర్పంచ్‌లు పీటాసింహాచలం,మాకాడబాలరాజు, బాచి, ఎల్‌ఐసికెకె, మాకాడ బూర్గులయ్య, వాసారాంబాబు, సురబోయినచిన్ని, మేడిబోయినచక్రరావు, ఉబ్బలరాజేష్, మొట్టడంనాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## 5న చింతపల్లిలో వికలాంగులకు సదరమ్ క్యాంపు

### కొయ్యూరు ఎంపిడిఓ మేరీరోజ్ వెల్లడి



కొయ్యూరు, నవంబర్ 3, ప్రభాతవార్త

ఈనెల 5న ఉదయం 9గంటల నుండి చింతపల్లి గిరిజనసంక్షేమ బాలుర ఆశ్రమపాఠశాల ఆవరణలో వికలాంగులకు సదరమ్‌క్యాంపు జరుగుతుందని ఎంపిడిఓ మేరీరోజ్ గురువారం ఒకప్రకటనలో తెలిపారు. సదరమ్ సర్టిఫికెట్ కావాల్సిన మండలంలోని వికలాంగులు ఈ క్యాంపును సద్వినియోగపర్చుకోవాలని ఎంపిడిఓ కోరారు. దీనికై వికలాంగులు ముందుగా ఆధార్ అప్‌టుడేషన్ చేయించుకుని స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు.

## శివాలయం వద్ద గిరిజన పూజారుల 'వనభోజనం'

కొయ్యూరు, నవంబర్3, ప్రభాతవార్త



గురువారం మండలంలోని కొయ్యూరుశివారు మల్లిఖార్జున స్వామి దేవాలయంవద్ద మండలం లోని గిరిజనపూజారులు కార్తీక మాసం సంధర్భంగా వనభోజనం ఏర్పాటు చేసుకున్నారు. అధ్యాత్మి కంగా సాగిన ఈ వనభోజనాల కార్యక్రమంలో పూజారులు, వారు కుటుంబీకులు సుమారు 600 మంది పాల్గొనగా, మల్లిఖార్జున ఆలయప్రాంగణమంతా ఆధ్యాత్మికసందడి చోటుచేసుకుంది. విహెచ్‌పిప్రతి నిధులు మల్లిబాబు, శివయ్య,గురుభవాని, వీర్రాజు, రేవళ్ల కొప్పాకులలింగంమూర్తి, ఎస్ఎస్ఎఫ్ నుండి సుర్లవరలక్ష్మి పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా పురస్కారంనకు ఎంపికైన

### గొలుగొండ ఎస్ఐ ఎం.నారాయణరావు



గొలుగొండ నవంబర్ 3, ప్రభాతవార్త

పోలీస్ సేవల్లో ఉత్తమ సేవలు అందిచిన గొలుగొండ ఎస్ఐ యం నారాయణ రావును ఉత్తమ సేవాపురస్కారంకు ఏ ంపికై జిల్లా ఎస్‌పి గౌతమిషాలినీ చేతులు మీదిగా మెడల్ అందుకోన్నారు. విధినిర్వహణలో అంకిత బావంతో పనిచేసిన ఎస్ఐ యం నారాయణరావుకు రెండవ సారి ఉత్తమ పుస్కారం దక్కింది. జిల్లా ఎస్‌పి సిఫార్సు మేరకు నారాయణరావు ఈ అవార్డుకు డిజిపి ఏంపిక చేసినట్లు తెలిపారు. ఇప్పటికే విధినిర్వహణలో ఏన్నో అవార్డులు రివార్డు అందుకున్న ఎస్ఐ నారాయణరావు ఉన్నతాధికారులు ప్రశంసలు వందల సంఖ్యలో పోందారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్స వం నవంబర్ 1 సందర్భంగా జిల్లా అధికారులు సిపార్సుల మేరకు సేవా సురస్కారం ఏంపిక కాబడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రెసిడెంట్ మెడల్ మఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి డిజిపి రాజేంద్రనాద్‌రెడ్డి చేతులు మీదగా ఈ అవార్డు జిల్లాకు అందజేసి అక్కడ నుండి నారాయణరావుకు అందిచనున్నారు. 2017లో ప్రెసిడెంట్ పోలీస్ మెడల్ ఏంపికై గొలుగొండలో సర్వీసులో ఉండగా మఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి చేతులు మీదిగా అందుకున్నారు. మరలా రెండవ సారి గొలేగొండలో సర్వీస్‌లో ఉ ండగా ఈ పురస్కార ం దక్కింది. అలాగే ఇప్పటికే రివార్డులు 200,గుడ్ సీర్వీసింగ్ ఏంట్రీలు 150పైగా ఉన్నత అధికారులు మన్నలను పోందారు. ప్రస్తుతం ఉత్తమ సేవా పథకంకు ఏంపికై జిల్లాలో ఉన్నతాధికారుల నుండి స్వీకరించనున్నారు.

### అయ్యన్న అక్రమ అరెస్టుకు నిరసనగా..

## మండల టిడిపి నాయకుల ర్యాలీ

గొలుగొండ నవంబర్ 3, ప్రభాతవార్త



మాజీ మంత్రి చింతకాయ అయ్యన్న పాత్రుడు అక్రమం అరెస్టుకు నిరసనగా ఎల్ పురంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నిరసనలు చేపట్టారు. అయ్యన్నతో పాటు తనయుడు రాజేష్ అరెస్ట్ దుర్మార్గమైన చర్యంగా నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ చేపట్టారు. అలాగే శరభన్నపాలెం కూడలి వద్ద మానవహారం చేపట్టి ప్రభుత్వకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తు సిఐడి అధికారులు ప్రభుత్వాని తొత్తులుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అలాగే అర్ధరాత్రి దొంగల్లా దొంగ ప్రభుత్వం అదేశిస్తే తప్పుడు అరెస్టులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అలాగే మండస్ అరెస్టులో భాగంగా మండల పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడుతో పాటు నర్సీపట్నం నాయకులను కృష్ణదేవి పేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ర్యాలీలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాగునీరు బోర్ల నిర్మాణ పనులు

గొలుగొండ నవంబర్ 3, ప్రభాతవార్త



తాగునీరు కష్టాలు తీర్చేందుకు ఎల్ పురం మేజర్ పంచాయతీలో రామకోవెల వద్ద బోరుబావి నిర్మాణ పనులను సర్పంచ్ లోసుల సుజాత ప్రారంభించారు. గ్రామ నాయకులు మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిటికెల బాస్కరనాయుడు సూచన మేరకు ఆలయం వద్ద అన్ని అవసరాలకు అనుగుణంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. స్థానికంగా తలెత్తున్న ప్రజా అవసరాలకు అనుగుణంగా ఇక్క బోరు ప్రతిపాదించి నేడు నిర్మాణ పనులు ప్రారంభించామని సర్పంచు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసిలు చింతల బుల్లిప్రసాద్, మామిడి కృష్ణ,స్థానిక వైసిపి నాయుకులు పాల్గోన్నారు.

## మాజీ మంత్రి అయ్యన్న అక్రమ అరెస్టు కక్ష సాధింపు చర్యే

### అరెస్టును ఖండిస్తూ టీడీపీ నాయకుల నిరసన

అరకులోయ, నవంబర్ 3, ప్రభాతవార్త



రాష్ట్ర మాజీ మంత్రి, టీడీపీ ఉత్తరాంధ్ర నేత చింతకాయల అయ్యన్న పాత్రుడు ను అరెస్టు చేయడం ముమ్మాటికీ కక్ష సాదింపు చర్యేనని తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు సివేరి దొన్ను దొర, పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు అన్నారు. గురువారం అరకులోయ లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి అయ్యన్న అరెస్టును ఖండిస్తూ, నిరసన కార్య క్రమం జరిగింది. దీనిలో బాగంగా ప్రధాన రహదారిలో నిరసన తెలుపుతూ, నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద బైఠాయించారు. ఈ సందర్భంగా సివేరి దొన్ను దొర, పెట్టెలి దాసుబాబు లు మాట్లాడుతూ మాజీ మంత్రి అయ్యన్న ను అరెస్టు చేయడం తగదన్నారు. ప్రభుత్వం పై ఎవరు విమర్శలు చేస్తే వారిని అరెస్టు చేస్తున్నారని, ఇది ఎంత మాత్రం మంచి పద్ధతి కాదని అన్నారు. ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్యం గొంతును నొక్కడమేనన్నారు. వేకువ జామున మూడు గంటల సమయంలో సుమారు రెండు వందల మంది పోలీసులు అక్రమంగా అయ్యన్న ఇంటిలో ప్రవేశించి ఆయనను, ఆయన తనయుడు రాజేష్ ని అరెస్టు చేసారని, దీనిని తామంతా తీ వ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెదలబుడు మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ విజయ నిర్మల, తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు బూర్జ లక్ష్మి, టీడీపీ రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజర్ సె క్రటరీ కిల్లో సాయిరాం, శెట్టి బాబురావు, పొద్దు అమ్మన్న, ద్రౌపతి, ఇచ్ఛావతి, కళావతి, నీరజ, మాదల సర్పంచ్ శ్రీనివాసరావు, మాజీ ఎంపిటిసి, కుమార్, వార్డు సభ్యులు త్రినాధ్, పార్టీ నాయకులు చందూ పాడి, జగన్, వినయ్, బాలు, నగేష్, కూన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌కు జెడ్ ప్లస్ కేటగిరి భద్రత కల్పించాలి

### జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇన్‌చార్జి వంపూరు గంగులయ్య డిమాండ్



పాడేరు,నవంబర్ 3,ప్రభాతవార్త

రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు అలాగే పార్టీ అధినేత నివాస ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు రెక్కీ నిర్వహించారని పవన్‌కళ్యాణ్ వ్యక్తిగత భద్రతా సిబ్బంది అనుమానాలు వ్యక్తం చేస్తున్న నేపధ్యంలో జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌కు జెడ్‌ప్లస్ కేటగిరి భద్రతను కల్పించాలని ప్రభుత్వాన్ని జనసేన అరకు పార్లమెంట్ ఇన్‌చార్జి డాక్టర్ వంపూరు గంగులయ్య డిమాండ్ చేసారు.గురువారం గంగులయ్య విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు అలాగే ఉత్తరాంధ్ర పర్యటనకు వచ్చిన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌పై విశాఖ జరిగిన సంఘటనలు దృష్టిలో పెట్టుకొని పవన్‌కళ్యాణ్‌కు జెడ్‌ప్లస్ కేటగిరి భద్రత ఎంతో అవసరమని పవన్ ఇంటి పరిసరాలపై రెక్కీ నిర్వహించడం చూస్తుంటే ప్రభుత్వం ముందస్తు భద్రత కల్పించాల్సిన బాధ్యత ఉందని గంగులయ్య అన్నారు.అంతేకాకుండా జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌పై డిల్లీ నిఘా విభాగం ఇచ్చిన నివేధికల సారాంశం ఏమోటో ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న పవన్‌కళ్యాణ్‌పై వైసిపి వారు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని వీటన్నింటినీ బేరీజు వేసుకొని తక్షణమే ప్రభుత్వం జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌కు జెడ్‌ప్లస్ కేటగిరి భద్రతను కల్పించాలని పవన్‌కళ్యాణ్ కు ఎటువంటి హానీ జరిగినా దానికి ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని అరకుపార్లమెంట్ ఇన్‌చార్జి డా.వంపూరు గంగులయ్య హెచ్చరించారు.ఎ ంతో ప్రజా దరణ ఉన్న మా నేత పవన్‌కు భద్రత కల్పించి అణుక్షణం రక్షణగా ఉండే భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేయాలని గంగులయ్య డిమాండ్ చేసారు.

## కొట్లాట కేసులో ఐదుగురుపై కేసు నమోదు

ఆరిలోవ, నవంబర్ 3, ప్రభాతవార్త

స్థానిక 12వ వార్డు పెదగదిలి జంక్షన్ వద్ద బుధవారం సాయంత్రం రెండు గ్రూపులుగా చేరి ఒకరిపై ఒకరు కర్రలతో, రాడ్లుతో దాడి పాల్పడ్డారు. ఆరిలోవ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఓ ఫంక్షన్‌లో కడుపుట్ల సందీప్ అనే యువకుడికి మువ్వల వర్ధన్, డినేష్ అనే యువకుల మధ్య తగదా రావడంతో పెదగదిలి జంక్షన్‌లో అదే రోజు సాయంత్రం ఒకరిపై ఒకరు దాడి పాల్పడడంతో సంధీప్ చేతికి గాయం, సాయి అనే మరో యువకుడికి తలపై బలమైన గాయమవ్వడంతో వారికి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. విచారణ చేపట్టిన పోలీసులు మువ్వల వర్ధన్, మువ్వల డినేష్, సందీప్ తండ్రి కడుపుట్ల శ్రీనివాసరావు పిర్యాధి మేరకు శివ, పరవాడ శ్యామ్‌రాజ్, సాయి అనే ఐదుగురిపై కేసు నమోదు చేశారు. అయితే ఈ దాడిలో వేరే ప్రాంతా రౌడీషీటర్లు కూడా ఉన్నారని సమాచారం. విచారణ జరిపిన ఈ తగదాకు కారణమైన వారిని అదుపులో తీసుకుంటామని శాంతిభద్రతల ఎస్.ఐ అనిల్‌కుమార్ తెలపారు. ఈ కేసు ఆరిలోవ సీఐ ఇమ్మాన్యుయేల్‌రాజు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి ఎస్.ఐ అనిల్‌కుమార్ ధర్యాప్తు చేస్తున్నారు.

# మూన్నాళ్లకే ముగిసిపోయె..అక్షరాభ్యాసం ఆగిపోయె..

## వేతనాలులేక నిలిచిపోయిన 'అక్షరభారత్-అక్షర వెలుగు' ప్రాజెక్టు?



కొయ్యూరు, నవంబర్ 3, ప్రభాతవార్త

ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'అక్షర భారత్-అక్షర వెలుగు' కార్యక్రమం ఆరంభ శూరత్వంగానే మిగిపోయింది. గ్రామాల్లోని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే తద్వారా గ్రామాల్లో శతశాతం అక్షరాశ్యత సాధించే మహోన్నత లక్ష్యంతో ప్రారంభించిన అక్షర భారత్-అక్షర ప్రాజెక్టులో గ్రామాల్లో విలేజ్‌కోఆర్డినేటర్లుగా పనిచేయుటకుగాను జనాభాప్రాతిపదికన మండలంలోని 33పంచాయతీల్లో పంచాయితీకి ఇద్దరు,ముగ్గురుచొప్పున విసిటలను నియమించారు. ఈ విసిటల నియామకప్రక్రియ కూడా ఎంతో ఆట్టహాసంగా సాగింది. ఇంటర్వ్యూలు నిర్వహించి అభ్యర్థులను ఎంపికచేసారు. ఈ విసిటలకొక్కే కూడా గ్రామాల్లో పెద్దఎత్తున ధరఖాస్తులు చేసుకోవడం జరిగింది. అయితే ఈ ఇంటర్వ్యూలు నిర్వహించిన నెలల తరబడి అభ్యర్థులను ఎంపికచేయలేదు. దీనికి కారణంగానూతనజిల్లాలు ఏర్పడటమేనని నిర్వాహకులు తెలిపారు. ఎట్టకేలకు మూడునెలలక్రితం మండలంలో కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. గ్రామాల్లోని విసిటలు నిరక్ష్యరాస్యులకు అక్షరాభ్యాసం ప్రారంభించారు. ఇలా నెలలు గడుస్తున్నాసరే ఈ కార్యక్రమాలపై ఎటువంటి పర్యవేక్షణలులేవు, విసిటలకు వేతనాలు లేవు. దీనితో ఈ ప్రాజెక్టు నడుస్తున్నట్టా? నిలిచిపోయినట్టా? తెలియని అయోమయపరిస్థితికి విసిటలు లోనయ్యారు. ఏదోరోజు వేతనాలు రాకపోతాయా?అన్న ఆశతో విసిటలు గ్రామాల్లో అక్షరాభ్యాసాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. అయితే జీతాలప్రక్రియ పూర్తికాక కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు తాజాగా మండల కోఆర్డినేటర్‌నుండి కొంతమంది విసిటలకు మెసేజ్‌లు రావడం విసిటలను ఒకింత విచారానికి గురిచేసింది. ఇన్నాళ్లు ఎంతో ఆశతో పనిచేసినా తమకు శ్రమకుతగిన ఫలితం దక్కలేదని వాపోతున్నారు.

# ఉపాధి కార్మికుల చేత పని చేయించే బాధ్యత మేట్లదే

కశింకోట, నవంబరు 3, ప్రభాతవార్త



ఉపాధికార్మికులచేత పని చేయించే భాధ్యత మేట్లతే అని ఉపాధి హామీ పథకం ఎపిడి ఎం.రోజారాణి అన్నారు. గురువారం మండలంలోని బయ్యవరం గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఉపాధి కార్మికులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రోజారాణి మాట్లాడుతూ ఉపాధి కార్మికులు ఉదయం ఆరు గంటలకు పనిలోకి చేరాలని తెలిపారు.ప్రతి ఒక్కరికి ఈ హాజరు నమోదు చేస్తామని తెలిపారు. మేట్లు కేటాయించిన కొలతలలో పని చేయాలని చెప్పారు. కార్మికులచేత నియమించిన పనిని పూర్తి చేయించే భాధ్యత మేట్లు తీసుకోవాలన్నారు. అలా చేయించలేని ఎడల మేట్లను తొలగిస్తామని హెచ్చరించారు. కార్మికుల చేత సమర్ధవంతగా పని చేయించాలని చెప్పారు.ప్రతి ఒక్కరికి ప్రతిరోజూ 240 రూపాయలు పని చేయాలని తెలిపారు. కార్యక్రమంలో కశింకోట ఏపిఓ శివ,ఎంపిటీసి గొన్నా సత్యనారాయణ, పంచాయితీ కార్యదర్శి పాల్గొన్నారు.

# గ్రామాల్లో నిర్మిస్తున్న ప్రభుత్వ భవనాలను త్వరతిగతిన పూర్తి చేయాలి



కశింకోట, నవంబరు 3, ప్రభాతవార్త

గ్రామాలలో నిర్మిస్తున్న ప్రభుత్వ భవనాలను త్వరతిగతిన పూర్తి చేయించాలని ఆ బాధ్యత అధికారులదేనని మండల ప్రత్యేకాధికారి లీలావతి అధికారులను ఆదేశించారు. కశింకోట మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో అధికారులు, సచివాలయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న లీలావతి మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో 12 అభివృద్ధి పనులు మంజూరు కాగావాటిలో పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని అన్నరు. మరో ఐదు పనులకు టెండర్లు పిలిచి పనులు చేపట్టాల్సి ఉందన్నారు. మాసయ్యపూట శివారు గోకివానిపాలెంలో మంజూరైన కోడ్డు, కాలువ పనులు చేపట్టడానికి చర్యలు తీసుకోవాలన్నరు. ప్రాధాన్యత భవనాలు వేగంగా పూర్తి కావడానికి అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాని యూనిఫాం ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కొంకి అప్పారావు, ఉగ్గిపాఎం సర్పంచ్ కలగా గున్నయ్యనాయుడుఏఈలు పావని లక్ష్మణ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


బ్యాంక్ ఆఫ్ బరోడా (बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda)
పెందుర్తి బ్రాంచ్, సుజాతనగర్ బస్టాప్ దగ్గర, 80 అ॥ల రోడ్డు, పెందుర్తి, విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్-530051, ఫోన్: 0891-2702897. E-Mail:pendur@bankofbaroda.com

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(APPENDIX IV సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **బ్యాంక్ ఆఫ్ బరోడా, పెందుర్తి బ్రాంచి**, యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ గాడి సర్రాజు**, తండ్రి: లేటు గాడి మూర్తి రాజు, మరియు **సహ-ఋణగ్రహీత: శ్రీ గాడి రోహిత్ రాజ్**, తండ్రి: గాడి సర్రాజు **వీరిద్దరి చిరునామా:** ఫ్లాట్ నెం.503, 4వ అంతస్తు, సంపత్ ప్యారడైజ్, చినముషిడివాడ, సుజాతనగర్, విశాఖపట్నం-530051 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.16,81,479.48 పై.** (అక్షరాల పదహారు లక్షల ఎనభై ఒక వేల నాలుగు వందల డెభై తొమ్మిది రూపాయల నలభై ఎనిమిది పైసలు మాత్రమే) + వసూలు కావలసిన వడ్డీ **రూ.78,768.27 + తేది:27-05-2022** నుండి ఇంకా విధించని వడ్డీ నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.20-06-2022**న **డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత / హామీదారు / తనఖాదారు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది.29-10-2022**న దిగువ పేర్కొన్న ఆస్తులను **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత, హామీదారు, తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ఈ ఆస్థి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.16,81,479.48 పై.** (అక్షరాల పదహారు లక్షల ఎనభై ఒక వేల నాలుగు వందల డెభై తొమ్మిది రూపాయల నలభై ఎనిమిది పైసలు మాత్రమే) + వసూలు కావలసిన వడ్డీ **రూ.78,768.27 + తేది:27-05-2022** నుండి వర్తించని వడ్డీ లకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి యొక్క ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత / తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

**SARFAESI** చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు:**
సమాన తనఖాలో ఉన్న విశాఖపట్నం, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు పెందుర్తి జాయింట్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్,గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, చినముషిడివాడ గ్రామం, సర్వే నెం.184/1ఎలోని మొత్తం 2448.45 చ॥గ॥లు లేదా 2047.20 చ॥మీ॥లలో 32.70 చ॥గ॥లు లేదా 27.34 చ॥మీ॥ల అవిభాజ్య మరియు అనిర్ధేశపు వాటాతో "సంపత్ ప్యారడైజ్" 4వ అంతస్తు నందు 900 చ॥అ॥లు (కామన్ ఏరియాలు/బాల్కనీలతో సహా) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 70 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో గల ఫ్లాట్ నెం.503 శ్రీ గాడి సర్రాజు మరియు శ్రీ గాడి రోహిత్ రాజ్ వార్ల పేరున కలదు. **హద్దులు: తూర్పు:** అమ్మకందారుల జిపిఎ హోల్డర్ యొక్క మిగతా భూమి, **దక్షిణం:** సర్వే నెం.184/2లోని యల్లపు కుసుమలక్ష్మి గారి అస్తి, **పడమర:** యల్లపు సూర్యనారాయణ మూర్తి & యల్లపు జగదీశ్వరి గారి భూమి, **ఉత్తరం:** 40 అ॥ల వెడల్పు రోడ్డు. **4వ అంతస్తు నందు ఫ్లాట్ నెం.503కు హద్దులు: తూర్పు:** కామన్ కారిడార్, **దక్షిణం:** ఓపెన్ డక్ట్, **పడమర:** ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్, **ఉత్తరం:** ఫ్లాట్ నెం.504

తేది: 29-10-2022 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా


# ఏపీలో పారిశ్రామిక విప్లవం

5వపేజీ తరువాయి

వచ్చే మూడు నెల్లలో రూ. 64,555 కోట్ల విలువైన భారీ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసే విధంగా పరిశ్రమల శాఖ ప్రణాళికను సిద్ధం చేసిందని అన్నారు. జైలుకు వెళ్ళే వారంతా నేరస్తులు కాదని అలా అయితే గాంధీజీ నుంచి చిదంబరం వరకు అందరూ నేరస్తులే అవుతారని ఎల్లో బ్యాచ్ తెలుసుకోవాలని అన్నారు. కోర్టులో నేర నిరూపణ జరిగి శిక్ష పడితేనే నేరస్తుడిగా పరిగణింపబడతాడని, ఇంత చిన్న లాజిక్ పచ్చకుల మీడియా ఎలా మిస్ అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాల ప్రకారం 2022 సంవత్సరంలో భారతదేశానికి వచ్చిన మొత్తం పెట్టుబడులలో 23 శాతం ఆంధ్రప్రదేశ్‌కు వచ్చినవేనని విజయసాయిరెడ్డి తెలిపారు. రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు తరలిపోతున్నాయని నిరాధార ఆరోపణలు చేస్తున్న తెదేపా నేత యనమల రామకృష్ణుడు వాస్తవాలు తెలుసుకోవాలని అన్నారు. సన్ రైజ్ ఏపీ సమ్మిట్‌లో చంద్రబాబు రాష్ట్రానికి పది లక్షల కోట్ల పెట్టుబడులు తెస్తానన్నది ఎంత నిజమో, యనమల రామకృష్ణుడు ఆరోపణలు కూడా అంతే నిజమని అన్నారు. చంద్రబాబు తెచ్చిన పెట్టుబడులు కేవలం తెదేపా నేతలకు మాత్రమే తెలుసని, అవి వారికి మాత్రమే కనిపిస్తాయని అన్నారు.

# మా కోసం వెతకొద్దు...!

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

విశాఖలోని క్వీన్ మేరీ స్కూల్‌కు చెందిన నలుగురు విద్యార్థినులు అదృశ్యమయ్యారు. ఈ ఘటన స్థానికంగా పెను సంచలనంగా మారింది. దీంతో నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ విద్యార్థినుల మిస్సింగ్ కేసును ఛేదించడానికి ప్రత్యేక పోలీస్ బృందాలను రంగంలోకి దింపి 24 గంటలు గడవక ముందే కేసును ఛేదించారు. విద్యార్థినులను కనిపెట్టి తల్లిదండ్రులకు అప్పగించారు. వివరాల్లోకి వెళ్తే విశాఖలోని క్వీన్ మేరీ హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్న లక్ష్మీ, రేణుక, హన్సిక, యమున అనే నలుగురు పదవ తరగతి విద్యార్థినులు అదృశ్యమయ్యారు. రోజూలాగే బడి నుంచి వచ్చిన తర్వాత ట్యూషన్‌కి వెళ్లి వస్తామని చెప్పి... తిరిగి కనిపించలేదు. ఎంతకీ ఇంటికి రాకపోవడంతో వారి తల్లిదండ్రులు అన్నీ చోట్ల వెతికారు. స్నేహితులు.. తెలిసిన వాళ్లందరికీ ఫోన్ చేసినా ఎలాంటి ఉపయోగమూ లేకుండా పోయింది. దీంతో ముందుగా పాఠశాల యాజమాన్యానికి విషయం తెలియజేశారు. అయితే అదృశ్యం అయ్యింది. మొత్తం నలుగురు విద్యార్థినులు అని తల్లిదండ్రులు తెలుసుకున్నారు. దీంతో గురువారం వన్‌టౌన్ పోలీస్ స్టేషనలో ఫిర్యాదు చేశారు. తమ కూతుళ్ల కనిపించడం లేదని.. వెంటనే వాళ్లని వెతికి పట్టుకోవాలంటూ కన్నీరుమున్నీరుగా విలపించారు. తల్లిదండ్రుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా ముందుగా పోలీసులు పాఠశాలకు వెళ్లారు. వాళ్లకు అక్కడ విద్యార్థినులు రాసిన ఓ లేఖ లభ్యమయ్యింది. అందులో ఆ విద్యార్థులు తమ జీవితాల కోసమే మాత్రమే తాము దూరంగా వెళ్లిపోతున్నట్టు తెలిపారు. మేము ఎవరితో వెళ్లట్లేదు. మా కోసం, మా జీవితాలు బాగయ్యేందు కోసం మాత్రమే వెళ్తున్నామని ఈ లేఖలో పేర్కొన్నారు.

**ఛాలెంజ్‌గా తీసుకొని కేసును ఛేదించిన పోలీసులు...**

విద్యార్థినుల మిస్సింగ్ కేసును ఛాలెంజింగ్‌గా తీసుకున్న నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ఆదేశాల మేరకు పోలీసులు ఏడీసీపీ శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఐదు బృందాలు రంగంలోకి దిగాయి. జిల్లా వ్యాప్తంగా గాలింపు చర్యలు చేపట్టగా.. గాజువాకలోని సుధా సిల్వర్ జ్యూవెలరీ షాప్ వద్ద విద్యార్థినులను గుర్తించారు. వెంటనే వారిని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి, కౌన్సెలింగ్ అనంతరం తల్లిదండ్రులకు అప్పగించారు. అయితే 24 గంటలు కూడా గడవకముందే పోలీసులు కేసును ఛేదించడం పట్ల సదరు బాలికల కుటుంబ సభ్యులతో పాటూ ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేశారు.

**చదువు ఒత్తిడి.. సినిమాల ప్రభావంతోనే...**

నగరంలోని క్వీన్ మేరీ స్కూల్‌కు చెందిన నలుగురు విద్యార్థినులు చదువు ఒత్తిడి, సినిమాల ప్రభావం, యూట్యూబ్ వీడియోల ఆకర్షితులతోనే లేఖ రాసి అదృశ్యమైనట్టు పోలీసులు పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో ఛాలెంజ్‌గా తీసుకొని ప్రత్యేక దృష్టి పెట్టి తీసుకొని గంటల వ్యవధిలోనే కేసును ఛేదించినట్టు పోలీసులు పేర్కొన్నారు.

# టీడీపీలోనే యువతకు పెద్ద పీట



కశింకోట, నవంబరు 3, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీలోనే అన్నివర్గాల యువతకు ప్రధాన్యత, గుర్తింపు ఉంటుందని మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ అన్నారు. తాళ్లపాలెంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో పీలా పాల్గోని మాట్లాడుతూ యువత సోషల్ మీడియా వేదికగా చేసుకొని వైకాపా నిరంకుశపాలనను ఎండగట్టాలని పిలుపునిచ్చారు.పని చేస్తేనే పదవులకు వ్యక్తులకు గుర్తింపుఉంటుందని తెలిపారు.అనంతరం టీడీపి యువత కమిటిని ఎన్నుకున్నారు. మండల తెలెగె యువత అధ్యక్షునిగా తేగాడ మాజీ సర్పంచ్ సిదిరెడ్డి సూర్యనాయణను ఎన్నుకున్నారు, కార్యదర్శిగా పక్కుర్తి సంతోష్,ఉపాధ్యక్షులుగా సారిపల్లి నానిబాబు, ఆనాల తాతీనాయుడు, గోగాడ వరహాలనాయుడులను ప్రకటించారు.పదవులు కేవలం అలంకార ప్రాయంగా కాకుండా ప్రతి ఒక్కరూ నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చేసేవరకు కృషి చేయాలని కార్యకర్తలను కోరారు. ఈ సందర్భంగా నూతన కమిటీని సభ్యులను పూలమాలలతో సత్కరించారు. త్వరలోనే గ్రామ పార్టీ కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. మండల పార ఈ అధ్యక్షుడు కాయల మురళి అధ్యక్షతన జరిగిన కార్యక్రమలో వేగి గోపి. ఉగ్గిన రమణమూర్తి, కలగా సోమేశ్వరరావు,సిదిరెడ్డి శ్రీనివాసరావు,ద్వారపురెడ్డి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ముద్ద చర్మవ్యాధి బారిన పడకుండా టీకాలు వేయించాలి



కశింకోట, నవంబరు 3, ప్రభాతవార్త

ఆవులు, ఎడ్లు, తెల్ల పశువులు ముద్ద చర్మ వ్యాధులు భారిన పడకుండా తప్పనిసరిగా టీకాలు వేయించాని పశువైద్యులు డాక్టరు చైతన్యమణి తెలిపారు. గురవారం మండలంలోని అచ్చుతాపురంలో సర్పంచ్ కలగట్ల నూకరత్నం, వైస్ ఎంపీపీ నమ్మి మీనా ఆద్వర్యంలో పశువులకు టీకాలు చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు కలిగట్ల నాయుడు, నమ్మి గణేష్,పశువైద్య సహాయకులు రాజేష్, అశ్విని, రూపవతి తదితరులు పాల్గొన్నారు.

# పాడేరు ఐటిడిఏ దేవదాయశాఖ కార్యాలయంలో అర్చకుల సమస్యలు పరిష్కారానికై ప్రతీ సోమవారం స్పందన

పాడేరు, నవంబర్ 3,ప్రభాతవార్త



అల్లూరి జిల్లాలో అర్చకులు ఎదుర్కోంటున్న సమస్యలు పరిష్కారానికి ప్రతీ సోమవారం పాడేరు ఐటిడిఎ కార్యాలయం భవన సముదాయంలో ఉన్న దేవాదాయ శాఖ జిల్లా కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించనున్నామని దేవాదాయ శాఖ అల్లూరి జిల్లా అధికారి ఎస్.చంద్రశేఖర్ పేర్కోన్నారు. ఈ స్పందన కార్యక్రమాన్ని అల్లూరి జిల్లా పరిధిలో ఉవంశ పారపర్య అర్చక నమోదు కోసం ఈనెలాఖరులోగా ధరఖాస్తులు దేవాదాయ శాఖకు చేసుకోవాలన్నారు.వచ్చిన ధరఖాస్తులపై విచారణ చేసి డిసెంబర్ నెలాఖరులోగా ఉత్తర్వులు జారీ చేయనున్నామని జిల్లా అధికారి చంద్రశేఖర్ తెలిపారు.అర్చుకులకు ఇళ్ల స్థలాలు మంజూరుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.సర్వీసు,ఈనాం భూములు సాగు చేస్తున్న అర్చకుల పేర్లను రైతు భరోసా,రెవెన్యూ అడంగల్‌లో నమోదు చేయిస్తామని చంద్రశేఖర్ అన్నారు. న్న అర్చుకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అధికారి చంద్రశేఖర్ పిలుపు నిచ్చారు.ఈ స్పందన ప్రతీ సోమవారం నిర్వహిస్తామని దీనిని అర్చకులు సద్వినియోగం చేసుకోవాలని దేవాదాయ శాఖ జిల్లా అధికారి చంద్రశేఖర్ స్పష్టం చేశారు. గురువారం పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దేవాదాయ శాఖ జిల్లా అధికారి చంద్రశేఖర్, రామకృష్ణపరమహంస, దేవాదాయశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అయ్యన్న కేసులో సిఐడికి షాక్

5వపేజీ తరువాయి

విరుద్ధంగా అయ్యన్నను అరెస్ట్ చేశారని ఆయన తరపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఇరువైపులా వాదనలు విన్న న్యాయమూర్తి అయ్యన్న రిమాండ్‌ను తిరస్కరించారు. ఈ కేసులో 467 సెక్షన్ వర్తించలేదని స్పష్టం చేసిన న్యాయస్థానం, 41ఏ నోటీసు ఇచ్చి తదుపరి చర్యలు తీసుకోవచ్చని ఆదేశించింది. అయ్యన్నకి బేయిలు మంజూరు చేయడంతో టీడీపీ వర్గాలు సంబరాలు జరుపుకుంటున్నాయి.


యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (यूनियन बैंक ऑफ इंडिया)
విశాఖపట్నం గాజువాక బ్రాంచ్
పి కె ప్లాజా, ఎలక్ట్రికల్ సబ్-స్టేషన్ ఎదురుగా, ఎన్‌హెచ్-5, చెట్టివానిపాలెం, గాజువాక, విశాఖపట్నం, ఎపి-530026. ఫోన్: 0891-2709964. ఇ-మెయిల్ ఐడి: ubin0912239@unionbankofindia.bank

డిమాండ్ నోటీసు
సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

To :
1. **శ్రీమతి సంపతి రావు కరుణ శ్రీ, భర్త: శ్రీ రమేష్**, డి.నెం. 36-6-20, ఫ్లాట్ నెం. 32 బి, ఎస్.నెం.52/3ఎ, యుఎల్‌సి నెం. 26/1166/87, వార్డు నెం. 39, జోన్ నెం. 4, మురళీనగర్, జివిఎమ్‌సి, విశాఖపట్నం.
2. **శ్రీ సంపతి రావు రమేష్**, డి.నెం. 36-6-20, ఫ్లాట్ నెం. 32 బి, ఎస్.నెం.52/3ఎ, యుఎల్‌సి నెం., 26/1166/87, వార్డు నెం. 39, జోన్ నెం. 4, మురళీనగర్, జివిఎమ్‌సి, విశాఖపట్నం.
3. **శ్రీ సంపతి రావు రోహిత్**, డి.నెం. 36-6-20, ఫ్లాట్ నెం. 32 బి, ఎస్.నెం.52/3ఎ, యుఎల్‌సి నెం., 26/1166/87, వార్డు నెం. 39, జోన్ నెం. 4, మురళీనగర్, జివిఎమ్‌సి, విశాఖపట్నం.

డియర్ సర్ / మేడమ్
**విషయము: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) కార్యాచరణ ప్రకటన - మీరు మా బ్యాంకు నందు వినియోగించుకున్న ఋణ సదుపాయాలకు సంబంధించి మీ ఖాతాను NPA గా వర్గీకరించడమైనది.**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మీరు చెల్లించవలిసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున మా గాజువాక బ్రాంచ్ నందలి **శ్రీమతి సంపతిరావు కరుణ శ్రీ** అనే పేరున గల మీ ఖాతాను తేది **29.07.2022**న NPA ఖాతాగా వర్గీకరించబడినదని మీకు తెలియపరచటమైనది. మీ ఖాతా నందు తేది 31.07.2022 నాటికి ఈ క్రింద చూపిన విధముగా **రూ.25,37,142.97 (ఇరవై ఐదు లక్షల ముప్పై ఏడు వేల నూట నలభై రెండు రూపాయలు మరియు తొంభై ఏడు పైసలు)** బకాయి పడి ఉన్నది.

| లోన్ / ఋణం స్వభావం | లిమిట్ (రూ॥) | మొత్తం బకాయి (రూ॥) |
|---|---|---|
| హౌసింగ్ లోన్ | రూ. 50.00 లక్షలు | రూ. 25,37,142.97 |

మేము పలుమార్లు డిమాండు చేసినప్పటికీ మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తమునకు సంబంధించి ఎలాంటి మొత్తము చెల్లించలేదు / మీ బకాయిలను చెల్లించుటలో బాధ్యతలను మీరు నిర్వర్తించలేదు. సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్టు 2002 యొక్క 13(2) విభాగం పరిధిలో మీరు చెల్లించవలసిన **రూ.25,37,142.97 (అక్షరాల ఇరవై ఐదు లక్షల ముప్పై ఏడు వేల నూట నలభై రెండు రూపాయలు మరియు తొంభై ఏడు పైసలు)** మరియు తేది. 01.08.2022 నుండి మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్వర్తించిన నియమ నిబంధనల ప్రకారం ఒప్పందపు రేటు ప్రకారం నెలసరి వడ్డీను కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని స్వాధీన పరచుకొనుటకు మాకు ఎలాంటి అవరోధము ఉండదు.

**తనఖా పెట్టిన ఆస్తి వివరములు**
విశాఖపట్నం జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, మాధవధార గ్రామం, మురళీనగర్, సర్వే నెం. 52/3ఎ భాగం, ఫ్లాట్ నెం. 32బి, ఎలక్ట్రిసిటీ సర్వీసు నెం. 55128, అసెస్‌మెంట్ నెం॥. 69500/66, డి.నెం॥. 39-6-20 నందు మొత్తం విస్తీర్ణం **200 చ॥గ॥లు లేదా 167.227 చ॥మీ॥ స్థలం మరియు అందులోనున్న ఆర్‌సిసి శ్లాబ్. హద్దులు:** తూర్పు: ఫ్లాట్ నెం. 33లోని ఇల్లు, దక్షిణం: ఫ్లాట్ నెం. 36ఎ లోని ఇల్లు, పడమర: డి. వీరభద్రరావు యొక్క ఇల్లు, ఉత్తరం: 30 అ॥ వెడల్పు రోడ్డు.

1] బకాయి మొత్తములను 60 దినములలోగా చెల్లించుటలో మీరు విఫలమైనచో మరియు చట్టం పరిధిలో అన్ని హక్కులను బ్యాంకు వినియోగించుకుంటుంది. అమ్మకం ప్రక్రియ ద్వారా వచ్చిన మొత్తం బకాయిలకు సంతృప్తికరంగా లేనిచో, మీ నుండి మిగులు బకాయి మొత్తములను రాబట్టుటకు న్యాయస్థానం / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు మీ పైన తగిన చట్టపరమైన చర్యలను మేము చేపడతాము.
2] సదరు చట్టం 13(13) విభాగం ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి సాధారణ వ్యాపార నిర్వహణ మినహా, బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది / నివారించడమైనది. ఇకనూ ఈ అంశములను ఏదైనా ఉల్లంఘిస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొనవలిసి వస్తుందని మీరు గమనించగలరు.
3] సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు **అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు** ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు అన్నింటినీ చెల్లించి మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసినదిగా దయచేసి గమనించగలరు.

తేది: 10.08.2022, స్థలం: విశాఖపట్నం సం/-అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (यूनियन बैंक ऑफ इंडिया)
విశాఖపట్నం గాజువాక బ్రాంచ్
పి కె ప్లాజా, ఎలక్ట్రికల్ సబ్-స్టేషన్ ఎదురుగా, ఎన్‌హెచ్-5, చెట్టివానిపాలెం, గాజువాక, విశాఖపట్నం, ఎపి-530026. ఫోన్: 0891-2709964. ఇ-మెయిల్ ఐడి: ubin0912239@unionbankofindia.bank

డిమాండ్ నోటీసు
సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

To :
1. **శ్రీమతి డా. పేడాడ హేమలత, భర్త: డా॥ పి. మల్లేశ్వరరావు**, డి.నెం 24-81-2/1, సనత్‌నగర్, పాత గాజువాక విశాఖపట్నం-530026, ఆంధ్రప్రదేశ్.

డియర్ సర్ / మేడమ్
**విషయము: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) కార్యాచరణ ప్రకటన - మీరు మా బ్యాంకు నందు వినియోగించుకున్న ఋణ సదుపాయాలకు సంబంధించి మీ ఖాతాను NPA గా వర్గీకరించడమైనది.**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మీరు చెల్లించవలిసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున మా గాజువాక బ్రాంచ్ నందలి **శ్రీమతి డా. పేడాడ హేమలత** అనే పేరున గల మీ ఖాతాను తేది **29.08.2022**న NPA ఖాతాగా వర్గీకరించబడినదని మీకు తెలియపరచటమైనది. మీ ఖాతా నందు తేది 31.08.2022 నాటికి ఈ క్రింద చూపిన విధముగా **రూ.4,24,640.37 (అక్షరాల నాలుగు లక్షల ఇరవై నాలుగు వేల ఆరు వందల నలభై రూపాయలు మరియు ముప్పై ఏడు పైసలు)** బకాయి పడి ఉన్నది.

| లోన్ / ఋణం స్వభావం | లిమిట్ (రూ॥) | మొత్తం బకాయి (రూ॥) |
|---|---|---|
| హౌసింగ్ లోన్ | రూ. 10.00 లక్షలు | రూ. 4,24,640.37 |

మేము పలుమార్లు డిమాండు చేసినప్పటికీ మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తమునకు సంబంధించి ఎలాంటి మొత్తము చెల్లించలేదు / మీ బకాయిలను చెల్లించుటలో బాధ్యతలను మీరు నిర్వర్తించలేదు. సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్టు 2002 యొక్క 13(2) విభాగం పరిధిలో మీరు చెల్లించవలసిన **రూ.4,24,640.37 (అక్షరాల నాలుగు లక్షల ఇరవై నాలుగు వేల ఆరు వందల నలభై రూపాయలు మరియు ముప్పై ఏడు పైసలు)** మరియు తేది. 01.09.2022 నుండి మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్వర్తించిన నియమ నిబంధనల ప్రకారం ఒప్పందపు రేటు ప్రకారం నెలసరి వడ్డీను కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని స్వాధీన పరచుకొనుటకు మాకు ఎలాంటి అవరోధము ఉండదు.

**తనఖా పెట్టిన ఆస్తి వివరములు**
**డాక్యుమెంట్ నెం. 3060/2007, గాజువాక ఎస్ఆర్ఓ, శ్రీమతి డా. పేడాడ హేమలత పేరునగల ఆస్తి:** విశాఖపట్నం జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, గాజువాక సబ్-జిల్లా, గాజువాక మండలం, చిన గంట్యాడ గ్రామం, ఎస్‌నెం. 186 భాగం, మొత్తం 769.38 చ॥గ॥ లేదా 643.301 చ॥మీ॥ స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 38.46 చ॥గ॥ లేదా 32.157 చ॥మీ॥ వాటాతో "హార్షిత విక్టోరియన్", 2వ అంతస్తులో 1165 చ॥అ॥ (ఉమ్మడి ఏరియాలు మరియు బాల్కనీలు కలుపుకొని) ప్లింత్ ఏరియా మరియు కారు పార్కింగ్ గల ఫ్లాట్ నెం. 202. **స్థలానికి హద్దులు:** తూర్పు: వుడా 130 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: మున్నా మరియు చౌదరి బిల్డింగ్, పడమర: శ్రీమతి వై. మీనాక్షి యొక్క బిల్డింగ్, ఉత్తరం: 20 అ॥ వెడల్పు రోడ్డు. **ఫ్లాట్‌కు హద్దులు:** తూర్పు: 130 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: ఉమ్మడి వరండా, పడమర: ఉమ్మడి వరండా మరియు లిఫ్ట్, ఉత్తరం: 20 అ॥ రోడ్డు.

1] బకాయి మొత్తములను 60 దినములలోగా చెల్లించుటలో మీరు విఫలమైనచో మరియు చట్టం పరిధిలో అన్ని హక్కులను బ్యాంకు వినియోగించుకుంటుంది. అమ్మకం ప్రక్రియ ద్వారా వచ్చిన మొత్తం బకాయిలకు సంతృప్తికరంగా లేనిచో, మీ నుండి మిగులు బకాయి మొత్తములను రాబట్టుటకు న్యాయస్థానం / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు మీ పైన తగిన చట్టపరమైన చర్యలను మేము చేపడతాము.
2] సదరు చట్టం 13(13) విభాగం ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి సాధారణ వ్యాపార నిర్వహణ మినహా, బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది / నివారించడమైనది. ఇకనూ ఈ అంశములను ఏదైనా ఉల్లంఘిస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొనవలిసి వస్తుందని మీరు గమనించగలరు.
3] సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు **అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు** ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు అన్నింటినీ చెల్లించి మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసినదిగా దయచేసి గమనించగలరు.

తేది: 14.09.2022, స్థలం: విశాఖపట్నం సం/-అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (यूनियन बैंक ऑफ इंडिया)
విశాఖపట్నం గాజువాక బ్రాంచ్
పి కె ప్లాజా, ఎలక్ట్రికల్ సబ్-స్టేషన్ ఎదురుగా, ఎన్‌హెచ్-5, చెట్టివానిపాలెం, గాజువాక, విశాఖపట్నం, ఎపి-530026. ఫోన్: 0891-2709964. ఇ-మెయిల్ ఐడి: ubin0912239@unionbankofindia.bank

డిమాండ్ నోటీసు
సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

To :
(1). శ్రీ బండారు చిట్టి శ్రీధర్, ఫ్లాట్ నెం. 404, హర్షిత విక్టోరియన్ అపార్ట్‌మెంట్స్, సనత్ నగర్, పెదగంట్యాడ, విశాఖపట్నం-530044. (2). శ్రీమతి బండారు గాయత్రి, ఫ్లాట్ నెం. 404, హర్షిత విక్టోరియన్ అపార్ట్‌మెంట్స్, సనత్ నగర్, పెదగంట్యాడ, విశాఖపట్నం-530044.

డియర్ సర్ / మేడమ్
**విషయము: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) కార్యాచరణ ప్రకటన - మీరు మా బ్యాంకు నందు వినియోగించుకున్న ఋణ సదుపాయాలకు సంబంధించి మీ ఖాతాను NPA గా వర్గీకరించడమైనది.**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మీరు చెల్లించవలిసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున మా గాజువాక బ్రాంచ్ నందలి **శ్రీ బండారు చిట్టి శ్రీధర్, శ్రీమతి బండారు గాయత్రి మరియు మెస్సర్స్ శ్రీధర్ అవెన్యూస్ ప్రైవేట్ లిమిటెడ్** అనే పేరున గల మీ ఖాతాను తేది **29.08.2022**న NPA ఖాతాగా వర్గీకరించబడినదని మీకు తెలియపరచటమైనది. మీ ఖాతా నందు తేది 31.08.2022 నాటికి ఈ క్రింద చూపిన విధముగా **రూ.32,86,598.38 (అక్షరాల ముప్పై రెండు లక్షల ఎనభై ఆరు వేల ఐదు వందల తొంభై ఎనిమిది రూపాయలు మరియు ముప్పై ఎనిమిది పైసలు)** బకాయి పడి ఉన్నది.

| లోన్ / ఋణం స్వభావం | లిమిట్ (రూ॥) | మొత్తం బకాయి (రూ॥) |
|---|---|---|
| TLU15 (హౌసింగ్ లోన్) | రూ. 12.50 లక్షలు | రూ. 4,24,640.37 |
| TLU40 (Mortagage plus) | రూ. 23.00 లక్షలు | రూ. 14,18,294.82 |
| TLU02 (U MILES) | రూ. 11.80 లక్షలు | రూ. 10,20,034,47 |
| TLP07 (Term Loan) | రూ. 5.00 లక్షలు | రూ. 4,23,628.72 |

మేము పలుమార్లు డిమాండు చేసినప్పటికీ మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తమునకు సంబంధించి ఎలాంటి మొత్తము చెల్లించలేదు / మీ బకాయిలను చెల్లించుటలో బాధ్యతలను మీరు నిర్వర్తించలేదు. సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్టు 2002 యొక్క 13(2) విభాగం పరిధిలో మీరు చెల్లించవలసిన **రూ.32,86,598.38 (అక్షరాల ముప్పై రెండు లక్షల ఎనభై ఆరు వేల ఐదు వందల తొంభై ఎనిమిది రూపాయలు మరియు ముప్పై ఎనిమిది పైసలు)** మరియు తేది. 01.09.2022 నుండి మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్వర్తించిన నియమ నిబంధనల ప్రకారం ఒప్పందపు రేటు ప్రకారం నెలసరి వడ్డీను కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని స్వాధీన పరచుకొనుటకు మాకు ఎలాంటి అవరోధము ఉండదు.

**తనఖా పెట్టిన ఆస్తి వివరములు**
**(డాక్యుమెంట్ నెం. 3059/2007, గాజువాక ఎస్ఆర్ఓ, శ్రీ బండారు చిట్టి శ్రీధర్ పేరునగల ఆస్తి:** విశాఖపట్నం జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, రిజిస్ట్రేషన్ గాజువాక సబ్-జిల్లా, గాజువాక మండలం, చిన గంట్యాడ గ్రామం, ఎస్‌నెం. 186 భాగం, మొత్తం 769.38 చ॥గ॥ లేదా 643.301 చ॥మీ॥ స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 38.46 చ॥గ॥ లేదా 32.157 చ॥మీ॥ వాటాతో "హార్షిత విక్టోరియన్", 2వ అంతస్తులో 1165 చ॥అ॥ (ఉమ్మడి ఏరియాలు మరియు బాల్కనీలు కలుపుకొని) ప్లింత్ ఏరియా మరియు కారు పార్కింగ్ గల ఫ్లాట్ నెం. 404. **స్థలానికి హద్దులు:** తూర్పు: వుడా 130 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: మున్నా& చౌదరి బిల్డింగ్, పడమర: శ్రీమతి వై. మీనాక్షి యొక్క బిల్డింగ్, ఉత్తరం: 20 అ॥ వెడల్పు రోడ్డు. **ఫ్లాట్‌కు హద్దులు:** తూర్పు: మెట్లు మరియు ఉమ్మడి వరండా, దక్షిణం: మున్నా & చౌదరి బిల్డింగ్, పడమర: శ్రీమతి వై. మీనాక్షి యొక్క బిల్డింగ్, ఉత్తరం: ఉమ్మడి వరండా.

1] బకాయి మొత్తములను 60 దినములలోగా చెల్లించుటలో మీరు విఫలమైనచో మరియు చట్టం పరిధిలో అన్ని హక్కులను బ్యాంకు వినియోగించుకుంటుంది. అమ్మకం ప్రక్రియ ద్వారా వచ్చిన మొత్తం బకాయిలకు సంతృప్తికరంగా లేనిచో, మీ నుండి మిగులు బకాయి మొత్తములను రాబట్టుటకు న్యాయస్థానం / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు మీ పైన తగిన చట్టపరమైన చర్యలను మేము చేపడతాము.
2] సదరు చట్టం 13(13) విభాగం ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి సాధారణ వ్యాపార నిర్వహణ మినహా, బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది / నివారించడమైనది. ఇకనూ ఈ అంశములను ఏదైనా ఉల్లంఘిస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొనవలిసి వస్తుందని మీరు గమనించగలరు.
3] సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు **అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు** ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు అన్నింటినీ చెల్లించి మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసినదిగా దయచేసి గమనించగలరు.

తేది: 14.09.2022, స్థలం: విశాఖపట్నం సం/-అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన డిఈఓ

**జి.మాడుగుల, నవంబర్ 3 ప్రభాతవార్త**



జి.మాడుగుల కేజీబీవీ పాఠశాలను గురువారం ఎఎస్సార్ జిల్లా విద్యా శాఖ అధికారి కె.రమేష్ తనిఖీ చేశారు. పాఠశాలలో జరుగుతున్న నాడు- నేడు పనులను పరిశీలిం చారు. అనంతరం సిబిఏ ఎగ్జామ్ ఆన్‌లైన్‌ను ఆయన పరిశీలించారు.

## నేడు రామరాజు లేఅవుట్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పీఎం పాలెం, నవంబర్ 3 ప్రభాతవార్త**

పోలాకి శ్రీనివాసురావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం వారి సూచనల మేరకు 4న 11కెవి మిధిలాపురి, రెవెన్యూ ఫీడర్‌ల మరమ్మత్తు పనులు చేపట్టాలని ప్రతిపాదించ బడిందని రామరాజు లేఅవుట్, రెవెన్యూ లేఅవుట్, షిప్‌యార్డ్ కాలనీ, ఓల్డ్ మధురవాడ మెట్ట, కృష్ణ కాలనీ, రిజిస్టర్ ఆఫీస్ ఏరియా, ఎన్‌టీఆర్ బ్లాక్స్, హుద్ హుద్ బ్లాక్స్, వెంకటేశ్వరమెట్ట, మిధిలాపురి ఉడాకాలనీ పైన పేర్కొన్న ప్రాంతాలకు ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం 3గం.ల వరకు సరఫరా అంతరాయం కలుగును.

## 6న ఆదివాసులు చట్టాలపై అవగాహన చైతన్యం సదస్సు

**చింతపల్లి నవంబరు 3 ప్రభాతవార్త**



చింతపల్లి మండలం పెదబరడ పంచాయితీ రాజుపాకలు గ్రామంలో 6న ఆదివాసీ ప్రతి ప్రజా చైతన్య సంఘం ఆధ్వర్యంలో ఆదివాసులు చట్టాలపై అవగాహన చైతన్యం సదస్సు నిర్వహిస్తున్నామని ఏపీసిఎస్ జిల్లా అధ్యక్షుడు ఆడి లోవరాజు తెలిపారు. ఆదివాసి చట్టాలపై అవగాహన కోసం ఈ సమావేశం చేపడుతున్నామని, నేటి పాలకులు తమ చట్టాలను ఉక్కు పాదంలోనికి అణచి వేయాలని, ఐదవ షెడ్యూల్ ప్రాంతాలలో రాజ్యాంగం కల్పించిన ప్రత్యేక చట్టాలను హక్కుల్ని కాలరాస్తూ, చదువుకున్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా జీవో నెంబర్ 3 తొలగించి నిరుద్యోగ సమస్య తారాస్థాయికి చేరుకొందన్నారు. అల్లూరి జిల్లాలో గిరిజనేతరులు ఆదివాసీలు మహిళలను వివాహం చేసుకుని, రిజర్వేషన్ సౌక ర్యం పొందాలని, బినామీ పేర్లతో కుల ధృవీకరణ పత్రాలు సంపాదించి ఉపాధి పొందుతున్నారని ఆయన ఆరోపించారు. బాక్సైట్ ఖనిజ సంపద తవ్వకాలుకు నేటి పాలకులు కుట్ర పన్ను తున్నారని తదితర అంశాలపై సదస్సు నిర్వహిస్తున్నామని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నేటి స్పందన రద్దు.. ఫిర్యాదుదారులు రావద్దు : కలెక్టర్

**పాడేరు, నవంబర్ 3, ప్రభాతవార్త**

ఈ నెల 4న శుక్రవారం జరగనున్న స్పందన కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రకటించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు సంయుక్త కలెక్టర్ జే.శివ శ్రీనివాసు, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాల కృష్ణ శుక్రవారం విజయవాడలో జరుగనున్న రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశంకు హాజరు కానున్నందున పాడేరు ఐటిడిఏ సమావేశ మందిరంలో ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. తదుపరి వారమైన 11వ తేదీ శుక్రవారం నుండి ప్రతివారం స్పందన కార్యక్రమ& యధావిధిగా జరుగు తుందని కలెక్టర్ తెలిపారు. ఈ వారం స్పందన రద్దును గమనించి స్పందనలో ఫిర్యాదులు అందించటానికి ఎవ్వరూ రావద్దని కలెక్టర్ సూచించారు.

## కాల పరిమితి సర్క్యులర్ తక్షణ రద్దు చేయాలని డిమాండ్

### సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు

**పాడేరు, నవంబర్3, ప్రభాతవార్త**



విఓఏల ఉపాధికి నష్టం కలిగి కాల పరిమితి సర్క్యులర్ తక్షణ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అల్లూరి సీతారామరాజు జిల్లా వెలుగు వివోఏ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పిడి ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ కార్యదర్శి ఎల్బి రాజ్ కుమార్ అధ్యక్ష వహించగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ తక్షణం కాలపరిమితి సర్కిల్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఉద్యోగుల్ని ఇబ్బంది పెట్టిందని ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కూడా పని ఒత్తిడి పెంచి ఇబ్బంది పెడుతుందని తెలిపారు. గ్రామ సంఘం తీర్మానం లేకుండా తొలగించిన వారిని పనిలో పెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కొంతమంది వివోఏలను రాజకీయ జోక్యం ఉండకూడదని అన్నారు. ఉన్నతాధికారులు వేధిస్తున్నారని 15 సంఘాల లోపు ఉన్న వివోఏలను ఫ్రీజింగ్ తొలగించి ఆగిపోయిన వివో ఏల వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రోజురోజుకీ ధరలు పెరుగుతున్న జీతభత్యాలు పెరగడం లేదని తక్షణం కనీస వేతనం రూ.26000 చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా వెలుగు పీడీ ధర్నా వద్దకు వచ్చి సమస్యలు పరిష్కారానికి జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి వివోఏలు స్థానికని ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. అంతకుముందు ప్రతి మండలం నుండి నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎల్.సుంద ర్రావు, వెలుగు ఉద్యోగుల సంఘం నాయకులు రంజిత, మహేష్, పోతురాజు, పార్వతి, ఆనంద్, శ్రీదేవి, బాలకృష్ణ, లక్ష్మి తదితరు పాల్గొన్నారు అంతకుముందు నెంబర్ వన్ హాస్టల్ దగ్గర నుండి ఐటిడి వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు.

## కోర్టులో లోపలికి వెళ్లకుండా మాజీ మంత్రి కిడారిని అడ్డుకుంటున్న పోలీసులు

**పాడేరు, నవంబర్3, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఆయన కుమారుడు చింతకాయల రాజేష్ ను నిన్న రాత్రి అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అంతకుముందు నర్సీపట్నంలో అయ్యన్న నివాసంలో చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణికి కిడారి పరామర్శించి ధైర్యంగా ఉండాలని భరోసా ఇవ్వడం కల్పించారు. అనంతరం చింతకాయల అయ్యన్న పాత్రుడు ని విశాఖపట్నం జిల్లా కోర్టు ముందు హాజరు పరచడానికి తీసుకుని వెళ్తుండగా పరామర్శించడానికి వెళ్తున్న టీడీపీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ కోర్టు లోపలికి



అనుమతి ఇవ్వకుండా పోలీసులు అడ్డుకోవడంతో కొంతసేపు వాగ్వాదం జరిగింది. మాజీ మంత్రి వెంట రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రెటరీ సాగర సుబ్బారావు, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకురు వెంకటరమణ రాజు, అరకు పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు తామర్ల సత్య నారాయణ, దొరల సర్పంచ్ పాండురంగ స్వామి, మురళి త్రినాథ్ రాజ పాల్గొన్నారు.

## గ్రామగ్రామాన బీఎస్పీ సభలు విజయవంతం చేయండి

### పాడేరు మాజీ ఎమ్మెల్యే లకే రాజారావు పిలుపు

**పాడేరు, నవంబర్3, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ ముంచంగి పుట్టు నుండి మొదలయ్యే గ్రామ గ్రామాన బిఎస్పీ సభలను విజయవంతం చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోరుకున్న సామాజిక ఆర్థిక స్వతంత్రం సాధించుకోవడం కోసం ఆదివాసి బహుజనులు అందరూ ఈ సభలను సహకరించాలని అల్లూరి జిల్లా బిఎస్పి పార్టీ కోరింది. ఈ సభలను విజయవంతం చేయడం కోసం గురువారం పాడేరులో గల మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర బీఎస్పీ కోఆర్డినేటర్ లకే రాజారావు ఇంటి వద్ద అల్లూరి జిల్లా కార్యవర్గం పాడేరు అరకు ఏజెన్సీ కమిటీలు బీఎస్పీ మండల అధ్యక్షులతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి గ్రామ గ్రామాన బిఎస్పి సభలను విజయవంతం చేయడానికి విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిఎస్పి రాష్ట్ర కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే లకే రాజారావు పాల్గొని జిల్లా కమిటీ అసెంబ్లీ కమిటీలను దిశా నిర్దేశం చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి బిఎస్పీ అల్లూరి జిల్లా అధ్యక్షుడు, పాడేరు అసెంబ్లీ బిఎస్పి అధ్యక్షుడు సుర్ర అప్పారావు మునుపల్లి పంచన్న అల్లూరి జిల్లా బీఎస్పీ ప్రధాన కార్యదర్శి కొర్ర అప్పారావు అల్లూరి జిల్లా బిఎస్పి ఇన్‌చార్జ్ వంతెల మాధవరావు పాడేరు అసెంబ్లీ ఉపాధ్యక్షులు వంతల ధర్మారావు అరకు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కిల్లో మహదేవ్ పాడేరు అసెంబ్లీ కోశాధికారి తలారి పద్మావతి, పాడేరు మండలం బిఎస్పి అధ్యక్షులు పలాసి గణేష్ బాబు హుకుంపేట మండల బిఎస్పి అధ్యక్షులు పూజారి రాంబాబు జి మాడుగుల మండల బిఎస్పి అధ్యక్షులు మత్తే రాంబాబు డుంబ్రిగూడ మండల బిఎస్పి అధ్యక్షులు రఘునాథ్, బీఎస్పీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## జోలాపుట్టులో అయ్యప్ప స్వాముల శరణు ఘోష

### 300 మంది స్వాములతో అంబలం పూజ

**ముంచంగిపుట్టు, నవంబర్ 3 ప్రభాతవార్త**



ఆంధ్ర ఒడిశా రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన జోలాపుట్టు పంచాయితీ కేంద్రంలో అయ్యప్ప స్వాముల శరణు ఘోష మార్మోగుతుంది. హరిహరసుతడి దర్శనమే లక్ష్యంగా అయ్యప్ప స్వాముల దీక్షలు చేస్తున్నారు. జోలాపుట్టు జలాశయం వద్ద కొలువైన అయ్యప్ప స్వామి మండపాల వద్ద బుధవారం రాత్రి 300 మందికి పైగా స్వాములు భక్తిభావంతో అయ్యప్ప స్వామి అంబలం పూజ అంగ రంగ వైభవంగా జరిపించారు. ఈ పూజ కార్యక్రమంలో విశాఖకు చెందిన అయ్యప్ప భక్తి గాయకుడు ప్రయాగచక్రవర్తి గానకచేరి చేశారు. ఆయన పాటలు అందర్నీ భక్తి పరవశంలోకి తీసుకు వెళ్లాయి. మాచ్‌ఖండ్ జలవిద్యుత్ కేంద్రం ఎస్‌ఈకె.వి. నాగేశ్వర రావు దంపతులు సైతం పూజలో పాల్గొని గురు స్వాములైన సూరి బాబు, గుప్తేశ్వరరావు, రాంబాబుల ను శాలువాలు కప్పి సన్మానించారు. ముంచంగిపుట్టు, పెద బయలు, పాడేరు, నర్సీపట్నం, అరకులతో పాటు ఒడిశా రాష్ట్రం నుంచి స్వాములు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. స్వామి ప్రసాదాలు స్వీకరించారు.

## మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

**ముంచంగిపుట్టు, నవంబర్ 3 ప్రభాతవార్త**



మండలంలో పలు పంచాయితీలలో జర్జుల పంచాయితీ చిన్నతమింగుల, కర్రీ ముక్కు పుట్టు పంచాయితీ, మెరక చింత గ్రామాలలో అరకు శాసనసభ్యులు చెట్టి పాల్గుణ, జిల్లా చైర్‌పర్సన్ సుభద్ర ఆదేశాల మేరకు మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు అరిసెల సీతమ్మ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ముగించుకొన్న పంచాయితీలలో నిధులు విడుదల కావడంతో నియోజకవర్గ శాసనసభ్యులు నిధులు మంజూరు చేసే సిసి రోడ్లను స్థానిక సర్పంచ్‌ల చేతుల మీదగా కొబ్బరికాయను కొట్టి ప్రారంభించడం జరిగింది. జార్జుల పంచాయితీ చిన్నతమింగుల గ్రామంలో 100 మీటర్లు సుమారు (నాలుగు లక్షల రూపాయలు వ్యయంతో) కరి ముక్కిపుట్ పంచాయితీలో మెరక చింత గ్రామంలో 100 మీటర్లు (సుమారు నాలుగు లక్షల వ్యాయాతో) సిసి రోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో గత ప్రభుత్వ జరగని అభివృద్ధి వైసీపీ ప్రభుత్వం ద్వారా జరుగుతుంది. అరకు నియోజకవర్గ శాసనసభ్యులు చెట్టి పాల్గుణ నేరుగా గ్రామాలను సందర్శించి గ్రామాలలో సమస్యలను తెలుసుకొని గడప గడప కార్యక్రమం ముగించుకున్న వెంటనే నిధులను విడుదల చేసి అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నారు. స్వాతంత్రం వచ్చి 75 సం.లు గడిచినా జరగని అభివృద్ధి జగనన్న పాలనలో జరుగుతుంది. గ్రామాలలో పూర్తి స్థాయిలో అభివృద్ధి జరగాలన్నది వైసిపి ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు అరిసెల సీతమ్మ, కర్రీ ముక్కి పుట్టు స్థానిక సర్పంచ్ పూలమోతి స్థానిక ఎంపీటీసీ బి.విజయలక్ష్మి, చైర్‌పర్సన్ భర్త, జై వివిఎన్ మూర్తి, పద్మారెడ్డి, బి.రాంప్రసాద్, ప్రసాద్, రఘునాథ్ స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## వంతెన నిర్మాణ పనుల శంకుస్థాపన

**ముంచంగిపుట్టు, నవంబర్ 3 ప్రభాతవార్త**



గురువారం అరకు నియోజకవర్గ శాసనసభ్యులు చెట్టి పాల్గుణ ఆదేశాల మేరకు ముంచంగిపుట్టు మండలం దొడిపుట్టు పంచాయితీ, బిగతర్ ముండా గ్రామంలో ఉదయం 10 గం.కు గ్రామ సమీపంలో గల వంతెన నిర్మాణ(బ్రిడ్జి) పనులు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ తనయుడు వైసీపీ యువజన విభాగ రాష్ట్ర కార్యదర్శి, అరకు పార్లమెంట్ బూత్ కమిటీ ఇన్‌చార్జ్, అల్లూరి సీతారామరాజు జిల్లా, ప్లీనరీ ఇన్‌చార్జ్, చెట్టి వినయ్, మంచంగి పుట్ మండల నాయకుల ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వినయ్, పలువురు మాట్లాడుతూ నియోజకవర్గంలో సుమారు 112 రోడ్లను మంజూరు చేస్తూ అందులో 86 రోడ్ల పూర్తి అయ్యాయని ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ పట్టుదలతో గ్రామాల సమస్యలు తెలుసుకొని జగన్మోహన్ రెడ్డి, పంచాయితీ మంత్రివర్యులు బూడి ముత్యాల నాయుడుతో మాట్లాడి వారి ద్వారా నిధులు మంజూరు చేస్తూ గ్రామాల అభివృద్ధి కావాలని గ్రామంలో రోడ్డు సౌకర్యం ఉంటే అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతుందని నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇప్పటివరకు ఎవరు చేయలేని అభివృద్ధి ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ చేశారు. కరోనా కష్టకాలంలో నియోజకవర్గ నాయకులందరూ కష్టపడి ప్రజలకు నిత్యావసరాలు అందించిన ఘనత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీదే అని గత పాలకుల హాయంలో కల్లబొల్లి మాటలు చెబుతూ నిధులు మంజూరయ్యాయి కానీ వంతెన పూర్తి చేయలేని పరిస్థితుల్లో వారి పాలన జరిగింది. స్వాతంత్రం వచ్చి 75 సం.లు గడిచిన జరగని అభివృద్ధి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మారుమూల గ్రామాల అభివృద్ధి జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమం అనంతరం ఓలేక్ భక్తుల మత గురువుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఎమ్మెల్యే ఆదేశాలతో భక్తులకు భజన బృందానికి భజన సామాగ్రిని చెట్టి వినయ్ చేతుల మీదుగా అందివ్వడం జరిగింది. సమస్యలను పరిష్కార మార్గం చూపించిన అరకు శాసన సభ్యులు చెట్టి పాల్గుణకి అభినందనలు తెలియజేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలం ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైసీపీ మండల అధ్యక్షుడు పి.మల్లికార్జున్, మండల ఉపాధ్యక్షుడు భాగ్య స్థానిక ఎంపీటీసీ కమల స్థానిక సర్పంచ్ రమేష్, పుర్తిమ, వైసీపీ సీనియర్ నాయకుడు మూర్తి, వైసీపీ నాయకులు సులోమన్, మణి, పులిరాజు, దాసు, రాంప్రసాద్, శివ, పిత్ బాస్, రాంప్రసాద్, ఉదయ్, రఘునాథ్, జయదేవ్, నీలకంఠం, పార్టీ కార్యకర్తలు స్థానిక నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## గురుస్వామికి ఘన సన్మానం

**నక్కపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త**



మండలంలోని ఉపమాక గ్రామంలో సుమారు 38 సార్లు అయ్యప్ప దీక్ష చేపట్టిన గురుస్వామి మత్తుర్తి మన్నియాచారిని ఉపమాక అయ్యప్పస్వామి దీక్షా పీఠంలో డీఆర్ బి గురుభవానీ పీఠం తరఫున శని వారం రాత్రి ఘనంగా సన్మానించారు. ఉపమాక దేవస్థానం ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, శివాలయం చైర్మన్ చెరుకూరి వెంకటేశ్వరరావు, పీఆర్టీయు జిల్లా గౌరవ అధ్యక్షులు డీవీఎస్ రావు, కొప్పిశెట్టి హరిబాబు, గోర్స శ్రీను ముఖ్యఅతిథులుగా హాజరై పట్టువస్త్రాలు, దుశ్శాలువలు, పూల కిరీటాలతో గురుస్వామిని సన్మానించి, అమ్మవారి బోనాల చిత్రపటాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా ప్రసాదాచార్యులు, గురుభవానీ దవరసింగి రాంబాబు మాట్లాడుతూ ఎన్ని కష్టాలు వచ్చినా అయ్యప్పపై అపారమైన భక్తి భావంతో మూడున్నర దశాబ్దాల నుంచి దీక్ష చేపట్టిన మన్నియాచారి ఎందరికో ఆదర్శంగా నిలిచారని చెప్పారు. దీక్షలు అనేవి గురు ప్రామాణికంగా జరుగుతాయని, గురువును గౌరవించినప్పుడు భగవంతుడి ఆశీస్సులు కూడా వుంటాయని చెప్పారు. ఈ సత్కారం తాను జీవితంలో మరచిపోలేనిదని గురుస్వామి మన్నియాచారి అభిప్రాయపడ్డారు. అనేక మంది దీక్షా పరులు గురుస్వామికి పాదపూజ చేసి తమ గురుభక్తిని చాటుకున్నారు. ఇందులో గోర్స శ్రీను, పొన్నాడ ప్రసాద్, మణికంఠ, కొవ్వాడ అన్నపూర్ణ, పొన్నాడ నానాజీ, పినపోతుల సునీల్, సతీశ్, నాగు, కోరుకొండ నూకేశ్, సుబ్బు, వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఆర్ఐటిలో డ్రోన్ల ప్రాముఖ్యతపై వర్క్ షాపు

**ఆనందపురం, నవంబర్ 3 ప్రభాతవార్త**



మండలంలోని సొంటియం వద్ద గల ఎన్ఎస్ఆర్ ఐటి ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో రెండు రోజుల వర్కు‌షాప్‌లో భాగంగా గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్.పి.ఎన్.ఈ.నవీన్ పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత ఆధునీకరణ రోజుల్లో డ్రోన్‌లకు ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకొని ప్రజలకు అనేక విధంగా సహాయపడటంలో ప్రముఖ స్థానాన్ని పొందుతున్నారన్నారు. ముఖ్యంగా మిలిటరీ, మెడికల్ విభాగం అగ్రికల్చర్, సరుకుల అంబులెన్సు రవాణా సౌకర్యాలలో ప్రముఖ పాత్రను పోషిస్తున్నాయన్నారు. ఇండస్ట్రీస్‌లో ఆటోమేషన్ దిశగా నవీన టెక్నాలజీతో డ్రోన్‌లు ప్రత్యేక స్థాయిని పొందాయని తెలిపారు. ఈకార్యక్రమంలో భాగంగా 100 మంది విద్యార్థులు పాల్గొని ఆధునీకరమైన నైపుణ్యతను అభ్యసించుటకు కృషి చేస్తున్నారని, శిక్షణను ఇస్తున్న యామిని ఇన్ఫినిటీ డ్రోన్స్ జి.లిఖిత్ రెడ్డికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్ డాక్టర్.మురుగదాస్, ట్రెజరర్ కనకరాజు, సెక్రటరీ డాక్టర్ ఎన్.ప్రసాదరాజు, కళాశాల డీన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## అశ్రునయనాలతో పార్వతీకుమార్ అంతిమ యాత్ర

**మాధవధార, నవంబరు 3 ప్రభాతవార్త**



ప్రముఖ సంఘసేవకులు, అంతర్జాతీయ ఆధ్యాత్మిక ఆచార్యులు, జగద్గురు పీఠం భౌగోళిక అధ్యక్షులైన మాస్టర్ కె.పార్వతీ కుమార్ అంతిమ యాత్ర వందలాది మంది సాధక, భక్తజనులకు దివ్యమైన వాతావర ణంలో జరిగింది. కృష్ణనగర్‌లో ఆయన నివాసం రాధామాధవం నుండి ఎం.వి.పి కాలనీలో గల స్మశానవాటిక వరకు వందల సంఖ్యలో ఆయనకు వీడ్కోలు చెప్పారు. ఆయన కుమారుడు కె.గురుప్రసాద్ అత్యంత శ్రద్ధా భక్తులతో అంతిమ సంస్కారక్రతువును నిర్వహిం చారు. జగద్గురుపీఠం సోదరబృందం వేద సూక్తాలు, స్తోత్రాలను మంత్రాలను పఠించి తమ గురువు పట్ల తమకున్న భక్తి ప్రపత్తులను వ్యక్తపరిచారు. భారత దేశం నలుమూలల నుండి అయిదు వందలమంది అనుయాయులు, అలాగే అమెరికా, జర్మనీ, స్పెయిన్, న్యూజిలాండ్ దేశాలనుండి సంస్థ ప్రతినిధులు పార్వతీకుమార్ అంతిమయాత్రలో పాల్గొన్నారని జగద్గురుపీఠం డైరెక్టర్ చింతలపాటి సత్యదేవ్ తెలిపారు.

**ప్రముఖుల ఘన నివాళులు...**

పార్వతీకుమార్ అంతిమ యాత్రలో ప్రసార భారతి పూర్వ చీఫ్ ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ కె.ఎస్.శర్మ, ఇన్ కమ్‌టాక్స్ పూర్వ చీఫ్ కమీషనర్ ఎం.నరసింహప్ప, కలకత్తా ట్రిబునల్ కమీషనర్ బి.ఎస్.ఎన్. రాజు, ఎం.ఎల్.సి. పిఎస్‌వి మాధవ్, కనకమహాలక్ష్మి బ్యాంక్ చైర్మన్ ఎస్. రఘునాధరావు, కళా భారతి సెక్రటరీ గుమ్మడి రాంబాబు, జగద్గురుపీఠం కార్యనిర్వాకృహక బృందం, వివిధ కేంద్రాల సంస్థ ప్రాంతీయ గణపతులు, పలువురు బ్యాంక్ అధికారులు, సంగీత జనకులం అధ్యాపకులు, ప్రముఖ సేవకులు సి.హెచ్.ఎస్. ఎన్.రాజు, (మచిలీపట్నం) రాంప్రసాద్ జోషి, (బెంగుళూరు), డా.పి.శ్రీరమణ (హైదరాబాద్), వి.వి.ఆర్.కె.శాస్త్రి (అనంతపూర్), కె.ఎస్.ఆర్.గోపాల్, కుటుంబ సభ్యులు పాల్గొని పూలమాలలతో పార్వతీ కుమార్ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు.

**ప్రముఖుల వాక్యాలు....**

ఆధునిక యుగంలో ఒక మహాత్ముడిని కోల్పోయామని ఇన్‌కంటాక్స్ పూర్వ చీఫ్ కమీషనర్ ఈ సందర్భంగా అన్నారు. విశాఖ నగరం ఒక ప్రముఖుడిని కోల్పోయిందని మాస్టర్ హెూమియో వైద్యాలయ నిర్వాహకులు డా.కె.ఎస్.శాస్త్రి అన్నారు. అంతిమ యాత్ర సజావుగ నిర్వహించడానికి జగద్గురుపీఠం నిర్వాహక సభ్యులు బి.ఆర్.కె.రాజు, అజ్జరపు శ్రీనివాస్, పప్పు రవిశంకర్ యు.సి. హెచ్.బి. వర్మ తదిరులు తగిన ఏర్పాట్లను చేయడానికి సహకరించారు.

## అంబేద్కర్ నగర్ తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**మాధవధార, నవంబర్ 3 ప్రభాతవార్త**

11 కెవి మాధవధార-1 విద్యుత్ ఫీడర్లో మరమ్మత్తు పనులు చేపట్టిన సందర్భంగా శుక్రవారం 4న ఉదయం 9 గం. నుంచి మధ్యాహ్నం 2గం. వరకు అంబేద్కర్ నగర్, సాయి నగర్, జాకిర్ హుస్సేన్ నగర్, పార్వతి నగర్, మాధవధార వుడా కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏపీఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.కె.నాయుడు తెలిపారు.

## ఉత్తరాంధ్ర అఖిలపక్ష సైనిక ప్రతినిధులు సమ్మేళనం

**భీమునిపట్నం, నవంబర్ 3, ప్రభాతవార్త**



గుడివాడ (భోగాపురం)లో స్టేట్ మాజీ సైనికులు పోరాట సమితి ఆర్గనైజర్ సెక్రటరీ చిల్ల వెంకటరెడ్డి అధ్యక్షతన సుమారు 50 మంది ఉత్తరాంధ్ర సైనిక ప్రతినిధులతో సమావేశం జరిగినది. ఈ సభలో సైనికులు ఇండ్ల స్థలాలకై తనకు 1996లో మండలంలో లభించిన సుమారు 5 ఎకరాలు భూమి ఇచ్చి వేస్తా అని, ఉత్తరాంధ్ర 75 మంది డెలికేట్స్‌లలో ఒకరైన నామినేటెడ్ వైస్ ప్రెసిడెంట్ ఎం.బి.వి దొర తెలపటంతో పలువురు మాజీ సైనికులు హర్షం వ్యక్త పరిచారు. అలానే డి.పి.డి.ఓ చెంగలరావు మాట్లాడుతూ మాజీ సైనికులు పెన్షన్ స్పర్శపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నామినేటెడ్ అయిన చైర్మన్ ఎం.టి.ఎన్ రెడ్డి (మద్దిలపాలెం) వైస్ చైర్మన్ ఎస్.మూర్తి (శ్రీకాకుళం) అడ్వైజర్ కె రవిశేఖర్ (గుడివాడ) జాయింట్ సెక్రటరీలు ఆర్.వి.నాయుడు (బొబ్బిలి) కె.నరసింహ (భీమిలి) సహాయ కార్యదర్శులు బి రామారావు (పాతపట్నం) కె వెంకట అప్పలరెడ్డి (గుడివాడ) జి అనంతరావు (రాజాం) అనకాపల్లి సీనియర్ మాజీ సైనికులు ఎ.బి.ఎ రావు, పి.వి రావు (గాజువాక) జి శ్రీనివాస రావు (మదురవాడ) వగైరాలు పాల్గొన్నారు.

## యాతపేట తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**భీమునిపట్నం, నవంబర్ 3, ప్రభాతవార్త**

ఇ.ఇ. సూచనల మేరకు పోలాకి శ్రీనివాసరావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం శుక్రవారం 33/11కెవి తాళ్లవలస సబ్ స్టేషన్ నుండి వెలువడే 11కెవి యాతపేట ఫీడర్‌పై చెట్ల కొమ్మలను కత్తిరించడం, ఇతర నిర్వహణ పనులను నిమిత్తం, శుక్రవారం ఉదయం 9గంటల నుండి 15గంటల వరకు యాతపేట, చిన్నిపేట, ఎస్సీ కాలనీ, గొల్లల తాళ్లవలసలలో అంతరాయం ఉంటుందని ఎ.ఇ.ఇ.బొట్టా రవి, చిట్టివలస టౌన్ ఎపి పీడీసీఎల్ తెలిపారు.

## అక్రమ అరెస్టులు అన్యాయం : కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్రావు

**ఆనందపురం, నవంబర్ 3 ప్రభాతవార్త**



విశాఖలో సిఐడి కార్యాలయంలో ఉన్న మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుని పలకరించేందుకు వెళ్లిన తెలుగుదేశం పార్టీ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడం అన్యాయమని తెలుగుదేశం పార్టీ నాయకులు కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ ఖండించారు. అరెస్ట్ చేసిన నాయకులను ఆనందపురం పోలీస్‌స్టేషన్‌కు తరలించిన వారిలో తెదేపా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, విశాఖ పార్లమెంటు అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రణవ గోపాల్ తదితరులు ఉన్నారు. ఈ క్రమంలో ఆనందపురం ఉపసర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ రావు స్టేషన్లో ఉన్న నాయకులందరికి సంఘీభావం తెలియజేశారు. వైఎస్సార్ సిపి రాష్ట్ర ప్రభుత్వం రాక్షస పాలన ధోరణి అవలంబిస్తుందన్నారు. ఇటీవల ఋషికొండ సభను అడ్డగించి తెదేపా నాయకులు అందరిని ముందుగానే గృహంలో నిర్బంధించడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. అయ్యన్నపాత్రుని కస్టడీలో తీసుకున్న వారిని పరామర్శకు వెళ్లిన వారిని అదుపులో తీసుకోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్రం తుగ్లక్ పాలన నుంచి బయటపడి మంచి రాజకీయ అనుభవం ఉన్న నాయకులకు పట్టం కట్టాలన్నారు. పదవిలో ఉన్న నాయకులని పలు ఇబ్బందుల పెడుతుంటే సామాన్య మానవుడికి ప్రభుత్వంలో ఏమైనా న్యాయం అందగలదా అని జ్ఞానేశ్వర్ వాపోయారు.

## విలువలతో కూడిన విద్య అవసరం : వెంపాడ

**భీమునిపట్నం, నవంబర్ 3, ప్రభాతవార్త**




ప్రతీ మనిషి జీవితంలో విలువలతో కూడినవిద్య అవసరమనీ, అలాంటి విద్య అందాలంటే సరైన మౌలిక వసతులు అవసరమనీ చిప్పాడ సర్పంచ్ వెంపాడ రమావతి తెలిపారు. చిప్పాడ దివీస్ లేబరేటరీస్ లిమిటెడ్ వారి కార్పోరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా చిప్పాడ జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాలలో పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆమె విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ విద్యార్థికి దివీస్ సేవలు ఎంతో ప్రేరణ కలిగిస్తున్నాయనీ, దివీస్ అందించే వివిధ రకాల సహాయాన్ని తీసుకుని నాణ్యమైన విద్యను పొందాలని చెప్పారు. కేరళలో విజయవంతమైన వాటర్ బెల్ కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్లాస్టిక్ నిషేధాన్ని అమలు పరిచేలా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతీ విద్యార్థికి స్టీల్ వాటర్ బాటిళ్ళు పంపిణీ చేయడం ద్వారా చిన్న వయస్సు నుంచే ప్రతీ విద్యార్థికి ప్లాస్టిక్ వాడకం వలన అనర్ధాలపై అవగాహన కల్పించడం విశేషమనీ తెలిపారు. మండల ప్రాదేశిక సభ్యురాలు చుక్కా ఈశ్వరమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు పెంపొందించడానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్న దివీస్ సహకారం మరువలేమనీ చెప్పారు. పిల్లల్లో ఉత్తేజాన్ని నింపేందుకు శారీరక పౌష్టిక హార్లిక్స్ పంపిణీ చేయడం అభినందనీయమనీ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేట్ సామాజిక బాధ్యత అధికారి ఇ.ఎస్.నాగరాజు, సిబ్బంది నరసింహారావు, బాలకృష్ణ, గ్రామ ఉప సర్పంచ్ సరగడ లలిత, వైకాపా నాయకులు సూరిబాబు, రాజారెడ్డి, ప్రధానోపాధ్యాయులు రేఖ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నేడుప్లై ఓవర్ పనులను పునఃప్రారంభించనున్న ఎమ్మెల్యే

**యలమంచిలి, నవంబర్ 3 ప్రభాతవార్త**

యలమంచిలి పట్టణ ప్రజల ప్రధాన సమస్యగా ఉన్న రైల్వే ప్లై ఓవర్ బ్రిడ్జ్ పనులు గత కొన్ని సంవత్సరాలుగా ఆగిపోయిన విషయం అందరికి తెలిసిందే. ఎట్టకేలకు స్థానిక ఎమ్మెల్యే యూ.వి. రమణమూర్తి రాజు(కన్నబాబు) కృషితో నేడు బ్రిడ్జ్‌ని పూర్తి చేయడానికి నిర్మాణ పనులు పునఃప్రారంభం అవుతున్నందున గురువారం జాతీయ రహదారి పక్కన గల ప్లై బ్రిడ్జ్ వద్దకు ఎంపీపీ బోదెపు గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్ అరేపు గుప్తాలు అక్కడ చేపట్టబోయే పనులను గురించి ఆర్ అండ్ ని అధికారులను కాంట్రాక్టర్ రాజును అడిగి తెలుసుకున్నారు. వీరితో పాటుగా యలమంచిలి మండల పార్టీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్, గ్రామ సర్పంచ్‌లు మర్రిరాజు ఉన్నారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
శుక్రవారం, 04 నవంబర్ 2022

## రూ.2లక్షలతో బాహుదాఛానెల్ మరమ్మతు పనులు



**ఇచ్ఛాపురం, నవంబర్ 3 ప్రభాతవార్త :** మండలం బూర్జపాడు గ్రామానికి చెందిన బాహుదా ఛానెల్ మరమ్మతు పనులు చేపట్టారు. జలవనరుల శాఖ ఆధ్వర్యంలో వరదగట్టు మరమ్మతుకు ఇటీవల జిల్లా కలెక్టర్ 2లక్షలరూపాయల నిధులు మంజూరు చేసినట్లు ఎఈ మధుసూదన పాణిగ్రాహి చెప్పారు. ఈదుపురం వద్ద పనులు చేపట్టారు. అలాగే బూర్జపాడు, డొంకూరు, లక్ష్మిపురం, శివకృష్ణాపురం రైతులు సుమారు 1.50లక్షల రూపాయలతో చందాలు పోగు చేసి రైతులు శ్రమదానం చేశారు.

## అయ్యన్న అరెస్ట్ అన్యాయం



**మందస, నవంబర్ 3 ప్రభాతవార్త :** మందస మండలం హరిపురం, బాలిగాం జంక్షన్‌లో బిసి నేత చింత కాయల అయ్యన్నపాత్రుడును తీవ్రవాదుల వలే అరెస్ట్ చేయడాన్ని మందస మండల తెలుగు దేశంపార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సిబిఐ వారికి వైఎస్ షర్మిల ఇచ్చిన వాంగ్మూలంను పక్కదారి పట్టించడానికే ఈ అక్రమ అరెస్ట్ డ్రామాలు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని, సరైన సమయంలో తగిన గుణపాఠం ఈ వైసిపి ప్రభుత్వానికి చెబుతారని మందస తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బావన దుర్యోధన, జిల్లా అధికార ప్రతినిధి దాసరి తాతారావు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రట్టి లింగరాజు, ప్రధాన కార్యదర్శి లబ్బ రుద్రయ్య, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు ముదుముంచి నవీన్‌కుమార్, మండల తెలుగు యువత అధ్యక్షుడు శివంగి వాసు, ప్రధాన కార్యదర్శి ముంజేటి చంద్రశేఖర్, ఐటిడిపి కన్వీనర్ తలగాన రాజశేఖర్, సీనియర్ నాయకులు మండల లచ్చయ్య, గున్న శ్రీనివాస్, గొనప వసంతరావు, కొండపల్లి నారాయణరావు, బొడ్డు తిరుపతిరావు, నల్ల జయశంకర్, దున్న పురుషోత్తం, జోటియా హరికృష్ణ పాల్గొన్నారు.

## ఓట్లు నమోదు ప్రక్రియ వేగవంతం చేయండి



**– ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్**

**సంతబొమ్మాళి, నవంబర్ 3 ప్రభాతవార్త :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయం సిబ్బందితో గురువారం ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ ఈ మండలంలో పట్టభద్రుల ఓట్లు నమోదు చాలా వెనుకబడి ఉందన్నారు. ఇందులో ప్రతి ఒక్కరి నిర్లక్ష్యం కనబడుతుందన్నారు. మరో నాలుగు రోజుల్లో ఓట్లు నమోదు కార్యక్రమం ముగుస్తుండడంతో ఇప్పటి వరకు కేవలం 512 మంది పట్టభద్రులే ధరఖాస్తు చేసుకున్నారన్నారు. ఇంకా దాదాపు ఈ మండలంలో 15 వందల వరకు ఓటర్ల నమోదు జరగాల్సి ఉందని ఆయన చెప్పారు. ఈ నాలుగు రోజులు పనులన్నీ పక్కన పెట్టి ప్రజా ప్రతినిధులు, అధికారులు గ్రామాల్లో ఇంటింటా తిరిగి ఓటర్లు నమోదు ప్రక్రియలో భాగ స్వాములు కావాలని దువ్వాడ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పాల వసంత రెడ్డి, ఎంపిపి ప్రతినిధి మేరుగు అప్పారావు, పిఎసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు (గోవింద్), వైస్ ఎంపిపి ప్రతినిధులు పొందల రామకృష్ణ, నక్క భీమారావు, ఎంపిడిఓ ఉమాసుందరి, తహశీల్దార్ చలమయ్య, వైసిపి నాయకులు కోత సతీష్, స్థానిక సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి, ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియ వేగవంతం చేయండి



**–ఎమ్మెల్యే రెడ్డి శాంతి**

**కొత్తూరు, నవంబర్ 3 ప్రభాతవార్త :** పట్టభద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియ ఈ నెల ఏడో తేదీతో ముగుస్తున్న నేపథ్యంలో మండలంలో వేగవంతం చేయాలని పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఓటర్ల నమోదు అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పట్టభద్రుల ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారనిఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ మేరకు కార్యక్రమం వేగవంతానికి అవసరమైన సూచనలను ఆమె అధికారులకు వైకాపా నేతలకు అందించారు. నియోజకవర్గంలో అతి పెద్ద మండలమైన కొత్తూరులో ఓటర్ల నమోదు ఎక్కువగా జరిగేలా కృషి చేయాలన్నారు. నమోదులో ఏవైనా సమస్యలు వస్తే సంబంధిత అధికారులను సంప్రదించాలని కోరారు. అలాగే నమోదు కార్యక్రమంలో ఉత్పన్నమైన సమస్యలను పలువురు ప్రస్తావించగా ఎమ్మెల్యే రెడ్డి శాంతితో పాటు ఎంపిడిఓ బి.చిన్నమ్ముడు వాటిని నివృత్తి చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ బి.చిన్నమ్ముడు, తహశీల్దార్ పి.బాల, డిటి కె.బాలకృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు సిహెచ్.సూర్యనారాయణ, జెడ్పీటిసి కె.భాగ్యవతి, ఎఎంసి ప్రతినిధి జి.వరప్రసాద్‌నాయుడు, పార్టీ జిల్లా కార్యదర్శి బి.శ్రీనివాసరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు తోట నంద కుమార్, ఎంపిటిసి ప్రతినిధి జి.ఆనందరావు, ఎంపిటిసి వి.లక్ష్మినారాయణ, సర్పంచ్‌లు బోర సింహాద్రినాయుడు ఎన్.వైకుంఠరావు, కె.రత్నాలుతో పాటు వైకాపా నేతలు కె.రమేష్, తోట కిరణ్‌కుమార్, కె.త్రినాధరావు జి.నాగేంద్ర, ఎల్.జనార్ధనరావు, ఎల్.తిరుపతిరావు, పి.రామారావు నాయుడు, వై.గోవిందరావు, పంకజ్‌దాస్ టి.కృష్ణమోహన్, వి.శ్రీనివాస రావు, విఆర్వోలు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఎఎస్ఐ శివాజీరెడ్డి, మహిళా కానిస్టేబుల్, సావిత్రిలు పాల్గొన్నారు.

## ఎరువులు, పెసలు విత్తనాలు అందుబాటులో ఉంచాలి



**సంతకవిటి, నవంబర్ 3 ప్రభాతవార్త :** మండలంలో గుళ్ల సీతారాంపురం సచివాలయంను ఎంపిడిఓ రఘునాధ ఆచారి సందర్శించారు. రైతులకు అందుబాటులో ఎరువులు, పెసలు విత్తనాలు ఉంచాలని చెప్పారు. అలాగే అందరి రైతులు ఇకెవైసి అయ్యాయో లేదో సరి చూసుకోవాలన్నారు. గ్రామస్తులకు సీజనల్ వ్యాధులు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. జ్వరం వస్తే ఆరోగ్య పరీక్షలు చేయాలన్నారు. జెడ్‌పి హైస్కూల్‌ను సందర్శించారు. భోజనం అందరికీ సరిపడా వేస్తున్నారో లేదా, భోజనం బాగుందా లేదా చూడడం జరిగింది. మెనూ ప్రకారం పిల్లలకు భోజనాలు పెట్టాలన్నారు. నాణ్యత సరిగా లేకపోయినా ఊరుకునేది లేదని చెప్పారు.

## శిధిల భవనాన్ని తొలగించాలి

**గార, నవంబర్ 3 ప్రభాతవార్త :** ప్రభుత్వం తీరగ్రామాల్లో ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తే వారు తలదాచుకోవడానికి తుఫాన్ షెల్టర్‌లను 25 సంవత్సరాల క్రితం నిర్మించారు. అయితే అవి పూర్తిగా శిధిలావస్థకు చేరుకున్నాయి. దీంతో ఈ షెల్టర్‌లు ఎప్పుడు కూలిపోతాయోనని భయంతో ప్రజలు ఉన్నారు. ముఖ్యంగా తీర ప్రాంతాలలో నిర్మించిన ఈ భవనాలు ఉప్పు గాలికి దెబ్బ తినడం జరిగింది. అయితే ప్రమాదం సంభవించక ముందు వాటిని తొలగించి కొత్తవి నిర్మించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## పాలకొండ నగరపంచాయతీ కమిషనర్‌గా ప్రసాదరావు



**పాలకొండ, నవంబర్ 3 ప్రభాతవార్త :** పాలకొండ నగరపంచాయతీ కమిషనర్‌గా పివివిడి ప్రసాదరావు గురువారం బాధ్యతలు చేపట్టారు. విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్‌లో అసిస్టెంట్ కమిషనర్‌గా వున్న ప్రసాదరావు పదోన్నతిపై వచ్చారు. ఇటీవల ఇక్కడ కమిషనర్‌గా పనిచేసిన నడిపేన రామారావు ఎసిబి అధికారులకు పట్టుబడడంతో దాదాపు రెండు నెలలు పాటు కమిషనర్ పోస్టును భర్తీ కాలేదు. పాలకొండ నగరపంచాయతీ పరిపాలన దృష్ట్యా మున్సిపల్ శాఖ కమిషనర్ ప్రసాదరావును ఇక్కడ నియమించారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకర్లతో కమిషనర్ ప్రసాదరావు మాట్లాడుతూ పాలకొండ పట్టణ పరిస్థితులు తెలుసుకుని మంచిపాలన అందించేందుకు కృషిచేస్తానని, చైర్మన్‌తో పాటు పాలకమండలి సభ్యుల సలహాలు సూచనలు తీసుకుంటామని తెలిపారు.

## పట్టభద్రుల ఓటర్ల నమోదు వేగవంతం చేయండి



**హిరమండలం, నవంబర్ 3 ప్రభాతవార్త :** సమయం లేదు పట్టభద్రుల ఓటర్లు నమోదు వేగవంతం చేయాలని పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు అవగాహన సదస్సులో నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి ముఖ్యఅతిథిగా పాల్గొని ఓటర్ల నమోదు గూర్చి ప్రజాప్రతినిధులకు సూచనలిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాంతి మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీలోపు డిగ్రీ పూర్తి చేసుకున్న అభ్యర్థులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని 31 అక్టోబర్ 2019 తేదీ లోపు డిగ్రీ పూర్తి చేసుకున్నవారు అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు ఎ.వి.సురేష్, ఎంపిడిఓ బి.శైలజ, తహశీల్దార్ బి.మురళి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు మీసాల రామకృష్ణ, వి.చిన్నారావు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అయ్యన్నపాత్రుడు అరెస్ట్ అప్రజాస్వామ్యం



**సారవకోట, నవంబర్ 3 ప్రభాతవార్త :** మాజీ మంత్రి, పొలిట్‌బ్యూరో సభ్యుడు, బిసి నాయకుడు చింతకాయల అయ్యన్నపాత్రుడును, ఆయన కుమారుడు చింతకాయల రాజేష్‌ను బుధవారం అర్ధరాత్రి గోడలు దూకించి అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా మండల టీడీపీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ ఖండించారు. ఈ వైకా ప్రభుత్వ నిరంకుశ నియంతత్వ విధానాలకు పరాకాష్ట. ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ, జనసేన నాయకులను, కార్యకర్తలను వేధించడమే ఈ వైసిపి ప్రభుత్వం పని పెట్టుకుందని అన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార పక్షానికి పోలీసులు చుట్టాలుగా వ్యవహరిస్తున్నారని, అక్రమ కేసులు పెట్టడం, బెదిరించడం ఈ ప్రభుత్వం చేస్తున్న విధాన్నా తీవ్రంగా ఖండించారు.

## ఎపి పేట సచివాలయంలో వైద్యశిబిరం



**బూర్జ, నవంబర్ 3 ప్రభాతవార్త** మండలంలోని బూర్జ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో వున్న ఎపిపేట సచివాలయంలో గురువారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. సర్పంచ్ కొరికాన వెంకట శివ సాయి సీతారామరాజు వైద్యశిబిరానఇన ప్రారంభించారు. ఈ శిబిరంలో మొత్తం 45 మందికి వివిధ రకాల వ్యాధులకు సంబంధించి వైద్యసేవలందించారు. డాక్టర్ ఐ.పావని, డాక్టర్ పి.సుధీర్‌కుమార్, వైద్యచికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌వి లక్ష్మిబాయి, ఎఎంఎం ఆమని, ఎంఎల్‌హెచ్‌పి జి.లక్ష్మి, డిఎఒ కె.వెంకటరమణ, ఫైలట్ వై అసిరినాయుడు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## జిఎస్టీ, రాష్ట్ర పన్నుల సమస్యలపై ప్రత్యేక వాట్సాప్ సేవలు

**శ్రీకాకుళం, నవంబర్ 3 ప్రభాతవార్త :** జిఎస్టీ, రాష్ట్ర పన్నులకు సంబంధించి వ్యాపారస్తులు తమ సమస్యలు, ఫిర్యాదు లను తెలిపేందుకు వాణిజ్య పన్నుల శాఖ ప్రత్యేక వాట్సాప్ నెంబర్ సేవలను ప్రారంభించిందని విశాఖపట్నం ప్రాంతీయ జిఎస్టీ ఆడిట్, ఎన్ఫోర్స్‌మెంట్ విభాగం అదనపు కమిషనర్ శీతాళం శేఖర్ పేర్కొన్నారు. గురువారం ఒక ప్రకటన విడుదల చేస్తూ శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి కాకినాడ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ తూర్పుగోదావరి జిల్లాల పరిధిలో వ్యాపారస్తులు తమ సమస్యలను, ఫిర్యాదులను 9154970483 వాట్సాప్ నెంబరుకు విన్నవించుకోవచ్చ న్నారు. పన్ను ఎగవేతదారుల కార్యకలాపాల గూర్చి వివరాలను ఇదే వాట్సాప్ నెంబరుకు సమాచారమందించాలని, తద్వారా రాష్ట్ర ఆదాయభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు. సదరు ఈ సమాచారాన్ని అందించిన వారి వివరాలు గోప్యంగా వుంచబడతాయని శ్రీకాకుళం అసిస్టెంట్ కమిషనర్ జి.రాణిమోహన్ వెల్లడించారు.

## స్థలాన్ని ఆక్రమించుకున్నారని ఫిర్యాదు



**వీరఘట్టం, నవంబర్ 3 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని డౌన్‌వీధి కొట్టుగుమడ గ్రామానికి వెళ్లే రహదారి, అక్కులపేట గృహాలకు సమీపంలో పిఎసిఎస్ కార్యాలయంను ఓ వ్యక్తి కూల్చి వేయడంతో పాటు స్థలాన్ని ఆక్రమించుకున్నాడని గురువారం స్థానిక ఉప తహశీల్దార్ వై.సూర్యారావుకు, పోలీస్‌స్టేషన్‌లోని ఎస్సై ఎం.హరికృష్ణలకు పిఎసిఎస్ అధ్యక్షులు కర్రి గోవిందరావు, సిబ్బంది వినతిపత్రం అందజేశారు. వచ్చిన ఫిర్యాదు మేరకు మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జి.ప్రసాదరావు స్థలాన్ని పరిశీలించారు. ఇరువురు వద్ద వీటికి సంబంధించిన ఏ విధమైన పత్రాలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకు వస్తే పరిశీలన జరిపి తగు చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు తెలిపారు.

## రాజాం నుండి రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభం



**రాజాం, నవంబర్ 3 ప్రభాతవార్త :** రాజాం నుంచి శిర్లాం జంక్షన్ వరకు ఆర్అండ్‌బి పరిధిలో సుమారు 70 లక్షలతో పనులు పూర్తిగా మరమ్మతు పనుల కోసం రూ.70 లక్షలు మంజూరు చేసింది. ఈ మేరకు రాజాం ఆర్అండ్‌బి పరిధిలోని రాజాం నుంచి రహదారి మరమ్మతు పనులు గురువారం శిర్లాం జంక్షన్ నుంచి పూర్తిగా గోతులు పూడ్చుతున్నారు. స్థానికుల నుంచి అనేక విమర్శలు రావడంతో తాత్కాలిక మరమ్మతులు చేస్తారో లేక పూర్తి స్థాయిలో రోడ్లు వేస్తారో ఎదురు చూడాలి. ఆర్అండ్‌బి పరిధి కావడంతో అక్కడి వరకు పాలవలస విక్రాంత్ ప్రభుత్వం దృష్టికి మాత్రమే రాజాం విభాగం పరిధిలో పనులు తీసుకెళ్లారు. స్పందించిన ప్రభుత్వం తక్షణ పనులు చేపట్టినట్లు స్థానిక ఎఇ నాగభూషణరావు గురువారం రాజాం పట్టణ శివారులోని అయ్యప్పస్వామి దేవాలయం నుంచి పనులు ప్రారంభించారు. ముందుగా రహ దారి గోతుల్లో ఉన్న పూర్తి మట్టి, వ్యర్ధాలను తొలగించారు. క్లీన్ చేస్తారు. ఆ తర్వాత మెటల్‌తో గోతులు పూడ్చుతారు. ఈ పనులు వారం, పది రోజుల్లో పూర్తవ్వచ్చునని ఆయన తెలిపారు.

## వైద్యో నారాయణో హరి



**ఆమదాలవలస, నవంబర్ 3 ప్రభాతవార్త :** వైద్యుడు నారాయణుడితో సమానం అని మీ సేవలు సరిగ్గా వినియోగిస్తే ఆరోగ్య వంతమైన సమాజాన్ని నిర్మించవచ్చునని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని మోనింగివారి వీధిలో సుమారు 88.50లక్షల నిధులతో నిర్మాణం పూర్తి చేసుకున్న అర్బన్ హెల్త్‌సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని మాట్లాడుతూ వైద్యానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి పని చేస్తున్నారని, ప్రజల సమస్యలు పరిష్కరించే విధంగా ఆయన కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఫైలెట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభించారని ప్రతి గ్రామంలో ప్రతి గడపకు వైద్యం అందాలనే ధృడ సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని ఆయన అన్నారు. ఈ అర్బన్ హెల్త్ సెంటర్ ద్వారా సుమారు 63 రకాల సేవలు అందించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎంహెచ్ఓ బొడ్డేపల్లి మీనాక్షి, ఆర్డీఓ బొడ్డేపల్లి శాంతి, విశాఖపట్నం జాయింట్ కమిషనర్ బుడుమూరు నాగార్జున, విజయనగరం జాయింట్ కమిషనర్ రఘునాధరెడ్డి, చౌదరి పురుషోత్తంనాయుడు, ఎసిటిఓ ఎం.రమణమూర్తి, నాయకులు తమ్మినేని చిరంజీవినాగ్, బొడ్డేపల్లి రమేష్‌కుమార్, దుంపల శ్యామలరావు, పొన్నాడ చిన్నారావు, బొడ్డేపల్లి రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయాలి



**మెళియాపుట్టి, నవంబర్ 3 ప్రభాతవార్త :** మెళియాపుట్టి మండలంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పాతపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఓటర్లు నమోదు కార్యక్రమంలో పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించుకోవాలని సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఎంపిడిఓ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంకు పాతపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే రెడ్డి శాంతి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో 31 అక్టోబర్ 2019 నాటికి డిగ్రీ పట్టభద్రులైన వారందరూ నమోదు చేయించుకోవాల్సిందిగా ప్రభుత్వ ఉద్యోగులకు, సర్పంచ్‌లకు, ఎంపిటిసిలకు నమోదు డిగ్రీ ప్రోవిజినల్ సర్టిఫికేట్ జిరాక్స్ కాపీ, ఆధార్ కార్డు అప్లికేషన్ నింపి ఆన్‌లైన్‌లో గాని, ఆఫ్‌లైన్‌లో గాని నింపవల్సిందిగా సూచించారు. బిఎల్ఓలు వెరిఫికేషన్‌కి వెళ్లేటప్పుడు గజిటెడ్ సంతకాలు లేవు అని రిటర్న్ చేయకుండా మీరే అప్లికేషన్‌పై సంతకాలు చేయవల్సిందిగా తహశీల్దార్ సూచించారు.

## మెనూ ప్రకారం ఆహార పదార్థాలు పెట్టడం లేదు



**కోటబొమ్మాళి, నవంబర్ 3 ప్రభాతవార్త :** మండలంలోని లకందిడ్డి పంచాయతీ మూలపేట గ్రామ అంగన్వాడీ కేంద్రంలో మెనూలో ఉన్న ఆహారపదార్థాలను పెట్టకుండా గురువారం పులిహోర పెట్టడం జరిగిందని ఎంపిడిఓ కె.ఫణీంద్రకుమార్ తెలిపారు. ఇటీవల గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయన కేంద్రంలో విచారణ చేపట్టారు. రికార్డులను పరిశీలించగా 2017 తర్వాత ఏ అధికారి కేంద్రాన్ని సందర్శించనట్లు రికార్డుల్లో లేవన్నారు. అలాగే పిల్లలకు ఇవ్వాల్సిన పాలు కూడా పూర్తిస్థాయిలో సరఫరా లేదన్నారు. బాలింతలను విచారించగా వారు కేంద్రానికి రావడం లేదని ఇంటికి భోజనాలు పంపిస్తున్నారని తెలిపారు. భోజనం యొక్క నాణ్యత ముఖ్యంగా గుడ్లు బాగులేవని విచారణలో తెలిపారు. రికార్డుల నిర్వహణ బాగులేదన్నారు. పాఠ్యాంశాలు, పిల్లల కిట్లు సంబంధించినటువంటి అంశాలు ఏ మాత్రం పాటించడం లేదన్నారు. కేంద్రం యొక్క నిర్వహణ కూడా బాగులేదన్నారు. ఈ విచారణలో సీడీపిఓ లావణ్య, సూపర్‌వైజర్ సత్యప్రియా, బాలింతలు, సర్పంచ్ ప్రతినిధి బమ్మిడి గణపతి స్వామి, పిల్లల తల్లిదండ్రులు, మహిళా పోలీస్, తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.


## ఘనంగా కోట పుట్టినరోజు వేడుకలు



**ఆమదాలవలస, నవంబర్ 3 ప్రభాతవార్త :** వైకాపా నాయకులు కోట గోవిందరావు నియోజకవర్గ కార్యకర్తల నడుమ గురువారం ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. నియోజకవర్గ వైకాపా నాయకులతో పాటు యువత ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఇటీవల పార్టీ ప్రముఖులను కలిసి పార్టీ కోసం శ్రమిస్తున్న విధానాలు వివరించారు. స్థానిక ఎస్‌విఎస్ పాఠశాల వద్ద రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. యువత అధికంగా పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానంచేసిన వారందరికీ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో సర్టిఫికేట్లును అందించారు. పొందూరు, బూర్జ, ఆమదాలవలస, సరుబుజ్జిలి మండలాల యువత కోట గోవిందరావు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని కాబోయే ఎమ్మెల్యే కోట అని నినాదాలు చేశారు. కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

### ఉమారుద్రకోటేశ్వరస్వామి

## పాలకమండలి సభ్యులుగా రామరాజు



**శ్రీకాకుళం, నవంబర్ 3 ప్రభాతవార్త :** నగరంలోని ప్రముఖ క్షేత్రమైనా ఉమారుద్రకోటేశ్వరస్వామి ఆలయ నూతన పాలకమండలిని ఎన్నుకున్నారు. ఈ మేరకు గురువారం ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా సుంకరి కృష్ణకుమార్ ఎన్నికకాగా, పాలకమండలి సభ్యులుగా నక్కరామరాజును ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకరానికి రాష్ట్ర రెవెన్యూశాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ధర్మాన మాట్లాడుతూ దేవుని సేవ చేసే మహద్భాగ్యం లభించడం ఎంతో గొప్పవిషయమన్నారు. పదవీకాలంలో దేవాలయ అభివృద్ధికి కృషిచేసి దేవుని కృపకు పాత్రులు కావాలని సూచించారు. ఉత్సవాలను సక్రమంగా నిర్వహించడంతో పాటు భక్తులకు సౌకర్యాలు మెరుగుపరిచేందుకు కృషిచేయాలన్నారు. ఆలయ సాంప్రదాయ ప్రకారం పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవ జరిగింది.

## అర్థరాత్రి అయ్యన్నపాత్రుడి అక్రమ అరెస్టు : సంధ్యారాణి



సాలూరు, నవంబర్ 3 ప్రభాతవార్త :
పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడుని, ఆయన కుమారుడు రాజేష్‌ల అక్రమ అరెస్టులు దారుణమని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యురాలు జి.సంధ్యారాణి విమర్శించారు. గురువారం ఉదయం ఆమె ఆద్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా ఉన్న రహదారిపై టిడిపి నాయకులు కార్యకర్తలతో అక్రమ అరెస్టులపై నిరసన గళం విప్పి దర్నా చేపట్టారు సంధ్యారాణి మాట్లాడుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డి అదికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో బిసిలను వేదింపులకు గురి చేస్తున్నారని, ఉత్తరాంధ్రపై విజయసాయిరెడ్డి పెత్తనాన్ని దోపిడిని ప్రశ్నిస్తున్నందుకే అయ్యన్నను అక్రమంగా అరెస్టు చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆరాచక పాలన సాగు తోందని, అర్థరాత్రి విపక్షనేతల అక్రమ అరెస్టు సంస్కృతి దేశంలో ఎక్కడా లేదన్నారు. అయ్యన్నపాత్రుడుకు ఎటువంటి హాని తలపెట్టినా ఊరుకునేది లేదని, ఆయనకు వారి కుమారుడిని విడిచి పెట్టేవరకు టిడిపి పోరాటాలు ఆగవని హెచ్చరించారు. టిడిపి మాజీ ఎమ్మెల్యే భంజ్‌దేవ్, నిమ్మాది చిట్టి, వేను, కోణిశి చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా జాతీయ రహదారి విస్తరణ పనులు



శృంగవరపుకోట, నవంబర్ 3 ప్రభాతవార్త :
మండలంలోని బొడ్డవర నుంచి అరుకు ఏజెన్సీకి వెళ్లే రహదారికి సంబందించి రోడ్డు వెడల్పు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అరుకు పర్యాటక కేంద్రం కావడంతో ప్రతీ ఏడాది రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలు నుంచి అధిక సంఖ్యలో పర్యాటకులు రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో వాహనాలు రాకపోకలు కూడా అత్యదిక సంఖ్యలో కొనసాగుతున్నాయి. అయితే అరుకు ఏజెన్సీకి వెళ్లే రహదారి చాలా చిన్న స్థాయిలో ఉండటంతో వాహనాలు రాకపోకలలో తీవ్రస్థాయిలో ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొవలసి తప్పడం లేదు. ఇక రహదారికి ఇరువైపులా ఒక పక్క కొండలు మరోపక్క లోయలు దీంతో వాహనాలు రాకపోకలలో ఒక్కొక్క సమయంలో గంటల తరబడి ట్రాఫిక్ స్తంభించుకు పోతుంది. అయితే ప్రస్తుతం జాతీయ రహదారికి సంబందించి రోడ్డు వెడల్పు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ రోడ్డు వెడల్పు పనులు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే వాహనాలు రాకపోకలలో ఇక ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు ఏర్పడవు. అంతేకాకుండా అరుకులో నివసిస్తున్న స్థానికులు, వ్యాపారుల రాకపోకలకు కూడా ఇబ్బందులు తొలిగినట్లే. అలాగే అరుకు పర్యాటక కేంద్రం కూడా మరింత అబివృద్ధి చెందుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇక త్వరలో అరుకు ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధితో పాటు ఏన్నో ఏళ్ళ నుంచి ఉన్న గిరిజనుల కళ నెరవేరుతుందని చెప్పవచ్చు.

## స్కేటింగ్‌లో జాతీయస్థాయికి ఎంపికైన పోర్ట్‌సిటీ విద్యార్థి



విజయనగరం కలెక్టరేట్, నవంబర్ 3 ప్రభాతవార్త :
34వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోలర్ స్కేటింగ్ చాంపియన్‌షిప్ ఆద్వర్యంలో అక్టోబర్ 27 నుంచి 31 తేదీ వరకు విశాఖ పట్నంలో జరిగిన అండర్ -9-11 వయస్సు కేటగిరిలో పోర్ట్‌సిటీ పాఠశాల సిబిఎస్‌ఇలో ఐదోతరగతి చదువుతున్న విద్యార్థి నెక్కంటి శ్రీసాయి కౌశిక్ స్కేటింగ్‌లో తన ప్రతిభను కనబరించి రెండు రజత పతకాలు, ఒకటి కాంస్య పతకం సాదించాడు. డిసెంబర్ 11 నుంచి 22 వరకు జాతీయస్థాయిలో బెంగుళూర్‌లో జరగబోయే స్కేటింగ్ పోటీలకు ఎంపికయ్యాడు. పాఠశాల చైర్మన కె.ఎ.పి రాజు (శివ) మాట్లాడుతూ తమ విద్యార్థి నాలుగు సంవత్సరాలు వరుసగా జాతీయస్థాయికి ఎంపికవ్వడమే కాకుండా పతకాలు సాదించడం తమకు చాలా గర్వంగా ఉందన్నారు విద్యార్థులు చదువుతో పాటు వివిధ రంగాలలో తమ ప్రతిభను కనబరచాలన్నారు. కోచ్ రాజు ఆద్వర్యంలో శిక్షణ పొందుతున్న కౌశిక్‌ను పాఠశాల వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపల్ గిరిజారాణి, అడమిక్ అద్వయిజర్ రరోయినాభ డైరెక్టర్లు మదు, అశోక్, నీలిమ విద్యార్థి కౌశిక్‌ను అభినందించారు.

## కషాయాలతో వరిలోని తెగుళ్ళను నివారించుకోవాలి



వేపాడ, నవంబర్ 3 ప్రభాతవార్త :
రైతులందరూ వరిపంటలో అదికంగా కనిపిస్తున్న సుడిదోమ, తెగుళ్ల నివారణకు తూటికాడ కషాయాన్ని స్ప్రే చేసుకోవాలని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మండల యాంకర్ కె.సన్యాసమ్మ కోరారు. గురువారం మండలంలోని ఎస్.కె.ఆర్. పురం గ్రామంలోని రైతుల పొలాలను ఆమె పరిశీలించారు. రైతుల పొలాలో 1121 వరిలో మానిపండు తెగులు, సుడిదోమ ప్రభావం ఎక్కువగా కనిపిస్తున్నదని కాబట్టి రైతులందరూ సుడిదోమ ప్రభావం ఉన్న చోట వరి చేలలో పాయలుగా తీసి తూటికాడ కషాయమును స్ప్రే చేయాలని సూచించారు. అలాగే మానిపండు తెగులు నివారణకు ఎస్.కె.ఆర్.పురం గ్రామంలో బోజంకి సింహాద్రి కళ్లాల్లో ఉన్న రైతులందరికీ సామూహికంగా సీతాఫల ఆకుల కషాయాన్ని తయారు చేయించడం జరిగింది. ఐదు లీటర్ల సీతాఫల కషాయాన్ని వంద లీటర్ల నీటిలో కలిపి స్ప్రేచేయాలి ఇలా స్ప్రే చేయటం వలన మానిపండు తెగులును నివారించవచ్చునని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిఆర్‌పి రామస్వామి నాయుడు, బి.అమ్మాజీ, ఎం.భవానీ, దేవుడమ్మ, ఈశ్వరమ్మ, పెంటమ్మ, బోజంకి ఈశ్వరరావు పలువురు రైతులు పాల్గొన్నారు.

## గజపతినగరం ఫైర్ ఆఫీసర్‌కు రాష్ట్ర సేవా పతకం



గజపతినగరం, నవంబర్ 3 ప్రభాతవార్త :
గజపతినగరం అగ్నిమాపక కేంద్రం ఫైర్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఎం.ఎస్.పి రవి ప్రసాద్‌ను జిల్లా నుంచి ప్రభుత్వ రాష్ట్ర ఏవా పతకానికి ఎంపిక చేసింది. రాష్ట్ర ఫైర్ సర్వీసు విభాగం నుంచి గురువారం ఉత్తర్వులు ఈ మేరకు వచ్చినట్లు ఫైర్ ఆఫీసర్ రవి ప్రసాద్ విలేకర్లకు తెలిపారు. రాష్ట్రంలో ప్రతి జిల్లా నుంచి ఒక్కొక్క ఫైర్ ఆఫీస్‌ను ఈ సేవా పతకానికి ఎంపిక చేశారు. రవి ప్రసాద్‌కు ఈ అవార్డును త్వరలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా అమరావతిలో అందుకోనున్నారు. గత 30 సంవత్సరాలుగా రవి ప్రసాద్ ఫైర్ సర్వీసెస్‌లో సేవలు అందిస్తున్నారు. ఈ ఎంపికైన ఆయన ఆనందం వ్యక్తం చేశారు. సిబ్బంది ఆయనను అబినందించారు.

## అయ్యన్నపాత్రుడు అరెస్టుపై టిడిపి నిరసన



కురుపాం, నవంబర్ 3 ప్రభాతవార్త :
మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, అయ్యన్నపాత్రుడు అరెస్టు చేయడం అన్యాయమని తెలుగుదేశం నాయకులు గురువారం ధర్నా చేశారు. రాష్ట్ర యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్, మండల కన్వీనర్ కలిశెట్టి కొండయ్య ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కురుపాంలో రావాడ రోడ్డులోగల ఎన్టీఆర్ విగ్రహం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్ ప్రభుత్వంనకు వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీడియా ప్రతినిధి రమేష్ చంద్ర పండా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలన

### - మాజీ మంత్రి నారాయణస్వామినాయుడు విమర్శ



నెల్లిమర్ల, నవంబరు 3 ప్రభాతవార్త :
రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తున్నదని మాజీ మంత్రి, టిడిపి సీనియర్ నాయకుడు పతివాడ నారాయణస్వామినాయుడు విమర్శించారు. మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడ్ని, ఆయన కుమారుడ్ని ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అర్ధరాత్రి దౌర్జన్యంగా పోలీసులు అరెస్టు చేయడం దారుణమని ఆయన అన్నారు. అయ్యన్నపాత్రుడు, ఆయన కుమారుడుల అరెస్టును నిరసిస్తూ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో నెల్లిమర్ల లోని రామతీర్థం జంక్షన్‌లో గురువారం నిరసన, ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. విజయనగరం - పాలకొండ రహదారిలో రాస్తారోకో చేసి వాహనాల రాకపోకలను దిగ్బంధనం చేశారు.ఈ సందర్భంగా నారాయణస్వామి నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో అప్రజాస్వామిక పాలన ,అరాచక పాలన రాజ్యమేలు తున్నదన్నారు. ఎలాంటి అరెస్టు చేయాలన్నా ముందస్తు నోటీసులు ఇవ్వాల్సి ఉంటుం దని, అలాంటి పద్దతులు లేకుండా పోలీసులు దారుణంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ చెప్పు చేతల్లో పోలీసులు పనిచేస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు, పార్టీ నాయకులు పతివాడ తమ్మి నాయుడు, మాజీ ఎంపిపి కందిచంద్రశేఖర్, పతివాడ అప్పలనాయుడు, పార్టీ జిల్లా కార్య దర్శి లెంక అప్పలనాయుడు, నగరపంచాయితీ అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి, భోగాపురం, పూసపాటిరేగ మండల కమిటిల అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ, మహంతి శంకరరావు, పార్టీ నాయకులు బయిరెడ్డి నాగేశ్వరరావు, విక్రమ్ జగన్నాధం, టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పతివాడ తారకరామానాయుడు,బొంతువెంకటరమణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి పతివాడ విద్యాసాగర్ నాయుడు, ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, మహిళా నాయకురాళ్లు చిల్లా పద్మావతి,కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో పౌరునికి ఓటు జన్మహక్కు

### - ఎమ్మెల్యే శంబంగి



రామభద్రపురం, నవంబర్ 3 ప్రభాతవార్త :
మండల పరిధిలో గల కొండకెంగువ, ముచ్చిర్లవలస గ్రామంలో జరిగిన కార్యక్రమానికి హాజరై అనంతరం ప్రజలతో ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పల నాయుడు ప్రతి ఒక్క పట్టభద్రుడు తప్పని సరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఉద్ఘాటించారు. ముందు ఓటు హక్కు ఉంది కదా అని అనుకోవచ్చు. తప్పనిసరిగా డిగ్రీ పూర్తి చేసిన వారు 7వ తేదీలోగా నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రముఖ కాంట్రాక్టర్ నియోజకవర్గ ఇన్‌చార్జి శంబంగి వేణుగోపాలనాయుడు, ఎంపిపి చొక్కాపు లక్ష్మణరావు, మండల అదినేత నిర్మలకుమారి, థాట్రాజ్ రామకృష్ణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల నుంచి ధాన్యం ప్రభుత్వమే నేరుగా కొనాలి



పార్వతీపురం, నవంబర్ 3 ప్రభాతవార్త :
రైతుల నుంచి ధాన్యం ప్రభుత్వమే నేరుగా కొనాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు అన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా కార్యదర్శి బుడితి అప్పల నాయుడు మాట్లాడుతూ ఈ నెల 7న పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆద్వర్యంలో జరుగు దర్నాను జయప్రదం చేయాలని కోరుతూ గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో రైతుల వారీ స్థానికంగా గ్రామాల్లో పందులు పంట సమయంలో సర్వనాశనం చేస్తున్నాయని దీనివలన పెట్టిన పెట్టుబడులు కూడా రావడం లేదని రైతుల బాదలను చెప్పుకోవడం జరిగిందని అన్నారు. అలాగే దర్నా సందర్భంలో పందులు నుంచి రక్షణ కల్పించాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళతామన్నారు. అలాగే రైతు పండిన పంటను అమ్ముకోలేని దీనస్థితి రైతులదని ఇదే సందర్భంలో రైస్‌మిల్లర్స్ దోపిడీ నుంచి రైతును కాపాడాల్సిన బాద్యత ప్రభుత్వంపై ఉందని కనుక ప్రభుత్వమే నేరుగా రైతుల నుంచి ధాన్యం సేకరించాలని దీనిపై జరుగు దర్నాలో రైతులు పెద్దఎత్తున హాజరై బాగస్వామి కావాలని ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యన్నపాత్రుడు అరెస్ట్‌పై భగ్గుమన్న టిడిపి శ్రేణులు



మెంటాడ, నవంబర్ 3 ప్రభాతవార్త :
మాజీ మంత్రి టిడిపి సీనియర్ నేత చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆయన కుమారుడు రాజేష్‌ను అక్రమంగా అరెస్టు చేశారంటూ గురువారం మండలంలో మండల టిడిపి అద్యక్షులు చలుమూరి వెంకటరావు ఆధ్వర్యంలో నిరసన కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగన్‌కు వ్యతిరేకంగా నిరసనలు హోరెత్తాయి. తక్షణమే అయ్యన్న పాత్రుడి విడుదల చేయాలని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చలుమూరి వెంకట్రావు మాట్లాడుతూ తెలుగుదేశం ఆవిర్భావం నుంచి టిడిపి సీనియర్ నేత పొలిట్‌బ్యూరో సభ్యులు మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడ్ని అర్థరాత్రి అక్రమంగా అరెస్టు చేయడం చాదా అన్యాయమని కేవలం రెండు సెంట్లు భూమి ఆక్రమించారంటూ ఆ షాక్‌తోనే ఆయనను అరెస్టు చేయడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. ఎవరైనా ఇది తప్పు అని మాట్లాడితే అరెస్టుల పారంపర్యం కొనసాగిస్తున్నారని ఎంతకాలం ఈ రాక్షస పాలన కొనసాగిస్తాడని ఇలాంటి నియంత పాలకులు మట్టి కలిసిపోయారని ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే అయ్యన్న పాత్రుడ్ని తన కుమారుడు రాజేష్‌ను విడుదల చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు గెద్ద అన్నవరం, మండల ప్రదాన కార్యదర్శి సిరిపురపు గురునాయుడు, పార్టీ నాయకులు చొక్కాకు సన్యాసినాయుడు, రాజగోపాల్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి



పాచిపెంట, నవంబర్ 3 ప్రభాతవార్త :
మండల కేంద్రంలో పత్తి కొనుగోలు కేంద్రం తక్షణమే ఏర్పాటు చేసి పత్తి రైతును ఆదుకోవాలని పలువురు రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అరుగాలం శ్రమించి పండించిన పత్తికు వ్యాపారులు రాక కనీసం పత్తి కొనుగోలు కేంద్రాలు లేక రైతులు ఆందోళన చెందుతున్నారు. పండించిన పత్తి పంటను తమ తమ ఇంటిలో నిల్వ చేసుకుని పత్తి వ్యాపారులు కోసం నెలలు తరబడి ఎదురు చూస్తున్నప్పటికీ వ్యాపారుల రాకపోవడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. ఎకరానికి వేలాది రూపాయలు అప్పులు చేసి మదుమలు పెట్టినప్పటికీ పండించిన పత్తి పంటకు ఏడాది గిరాకీ లేకపోవడంతో పత్తి దిగుబడి తగ్గడంతో రైతులు పెట్టిన వదులు రాక ఏడాది రైతులు నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో అధిక సంఖ్యలో రైతులు వాణిజ్య పంటలో ఒకటైన పత్తి పంటను వివరిగా సాగు చేశారు. పత్తి మొక్కలు భూమిల నాటినప్పటి నుంచి అదికంగా వర్షాలు కొరియడంతో వేసిన పత్తి పంటలో నీరు నిలువ ఉండి సకాలంలో పంట దిగుబడి తగ్గిందని పలువురు రైతులు తెలిపారు. కొద్దిపాటి వచ్చిన పంట కూడా వ్యాపారులు రాక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అవుతున్నారు. మొక్కలు సంబందిత అధికారులు స్పందించి మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి పత్తి రైతులను ఆదుకోవాలని వివిధ గ్రామాలకు చెందిన పత్తి రైతులు కోరుతున్నారు. పత్తినిల్వ దృశ్యం (పిసిపి జెపిజి)

శ్రీకాకుళం విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
శుక్రవారం, 04 నవంబర్ 2022

## మున్సిపల్ ఆస్తులు పరా"ధీనం"

### - ఆస్తులు ఉన్నా ఆదాయం సున్నా
### - కమిషనర్ గారూ!! మీరైనా పట్టించుకోండి



విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 3 ప్రభాతవార్త :
విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కోట్లాది రూపాయల విలువ చేసే ఆస్తులు పరాధీనంలో ఉన్నాయి. నగరంలో అత్యంత విలువైన షాపింగ్ కాంప్లెక్స్‌లు, ఇతర భవనాలు కొన్ని చోట్ల నిరుప యోగంగా ఉండగా, మరికొన్నిచోట్ల అక్రమణలు ఉన్నాయి. ఈ భవనాలను పరిరక్షించడంలో మున్సిపల్ రెవెన్యూ విభాగం అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. నిరుపయోగంగా ఉన్న షాపులను వినియోగంలోకి తీసుకురావడంలోను, అక్రమణలో ఉన్న భవనాలను స్వాధీనం చేసుకోవడంలోను తమకేమీ పట్లనట్లు వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా నగరంలో కొన్నిచోట్ల షాపింగ్ కాంప్లెక్స్‌లు ఉన్న విషయం ఆ విభాగం ఉద్యోగులకు తెలియకపోవడం విశేషం. పాత టూటౌన్ పోలీస్‌స్టేషన్, కంటోన్మెంట్ జూట్ మిల్లు తదితర ప్రాంతాల్లో నిర్వహించిన షాపింగ్ కాంప్లెక్స్‌లు నిరుపయోగంగా ఉన్నాయి. అద్దెకు ఇచ్చేందుకు నిర్మించిన ఈ భవనాలను పట్టించుకోకపోవడంతో శిథిలావస్థకు చేరుకున్నాయి. ఈ రెండు షాపింగ్ కాంప్లెక్స్‌లలో నిరుపయోగంగా ఉన్న గదులను కొంతమంది అక్రమించుకుని నివాసాలుగా మార్చుకున్నారు. కోట్లాది రూపాయలు విలువ చేసే షాపింగ్ కాంప్లెక్స్‌లు ఉన్నా, మున్సిపల్ కార్పొరేషన్ ఏ మాత్రం ప్రయోజనం కనిపించడం లేదు. కంటోన్మెంట్ జూట్‌మిల్లు ఏరియా లో మున్సిపల్ కాంప్లెక్స్ ఉన్న విషయం చాలా మందికి తెలియదు. ఈ షాపింగ్ కాంప్లెక్స్‌ను పర్యవేక్షించే రెవెన్యూ విభాగం వీటిపైపు కన్నెత్తి చూడటం లేదు. కంటోన్మెంట్ జూట్‌మిల్లు ఎదురుగా షాపింగ్ కాంప్లెక్స్‌లు ఉన్నట్లు వినడమే తప్ప ఉందని విషయం తెలియదని షాపింగ్ కాంప్లెక్స్‌ల రికార్డులను పరిశీలించే ఎ1 గుమస్తా చెప్పడం విశేషం. దీనినిబట్టి మున్సిపల్ కార్పొరేషన్ రెవెన్యూ విభాగం పనితీరు ఏలా ఉందో అర్థం చేసుకోవచ్చునని పలువురు అంటున్నారు. అదేవిధంగా పాత ఐడిఎంఎస్, కొత్త ఐడిఎంఎస్ కాంప్లెక్స్‌లలో చాలాషాపులు ఖాళీగా ఉన్నాయి. వీటిని వినియోగంలోకి తీసుకురావడం ఆ విభాగం అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇప్పటికైనా కమిషనర్ శ్రీరాములునాయుడు వీటిపై దృష్టిసారించి వినియోగం లోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

## అయ్యన్నపాత్రుడు అరెస్టు ప్రక్రియను తీవ్రంగా ఖండిస్తున్నాం

### లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బీశెట్టి బాబ్జీ



విజయనగరం (ప్రభాత వార్త) :
తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి చింతకాలయ అయ్యన్నపాత్రుడు, వారి కుమారుడు రాజేష్‌ను సిఐడి పోలీసులు అరెస్టు చేసిన తీరుని లోక్ సత్తా పార్టీ నుండి తీవ్రంగా ఖండిస్తున్నామని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ అన్నారు. గురువారం తెల్లవారు జామున దాడులు చేసి అయ్యన్నపాత్రుడు, రాజేష్‌లను తీవ్రవాదులను పట్టుకున్నట్టు పోలీసులు హడావిడి చేసారని, రాజకీయాల్లో అయ్యన్నపాత్రుడికి ఉన్న సీనియారిటీని ప్రభుత్వం గుర్తించకపోతే ఎలా అని ప్రశ్నించారు. చట్ట ఉల్లంఘన జరిగి ఉంటే తగిన చర్యలు తీసుకునే పద్దతి మాత్రం ఇది కాదని, పోలీసులు ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి వల్ల ప్రజాస్వామ్య వ్యవస్థలో మంచి కంటే చెడు ఎక్కువగా జరుగుతుందని వ్యవస్థ ప్రజలకు విశ్వాసం లేని పరిస్థితి వస్తోందని భీశెట్టి అన్నారు. రాజకీయాలు హుందాగా ఉండాలి గానీ కక్షసాధింపులతో ప్రయోజనం ఉండరాదన్నారు.

## అయ్యన్న అరెస్టుపై దేశం నిరసన



గరివిడి, నవంబర్ 3 ప్రభాతవార్త :
మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఆయన కుమారుడు రాజేష్ అక్రమ అరెస్టులను ఖండిస్తూ తెలుగుదేశం పార్టీ నిరసన తెలిపింది. చీపురుపల్లి పట్టణ రాస్తారోకో చేసి, ప్రదాన రహదారిపై బైఠాయించి ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అద్యక్షులు కిమిడి నాగార్జున నేతృత్వంలో చీపురుపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆద్వర్యంలో జరిగిన నిరసన జగన్ సర్కార్ తీరుపై విరుచుకుపడ్డారు. బిసినేత అయ్యన్నపాత్రుడుపై జగన్ ప్రభుత్వం కక్ష కట్టడం దారుణమన్నారు. ప్రభుత్వ వైఖరిని, పోలీసుల చర్యల్నీ గతంలో న్యాయస్థానం తప్పు పట్టిన జగన్ తన కుటిల మనస్థత్వాన్ని నిరంతరం ప్రదర్శిస్తూనే ఉండటం గర్హనీయమని నాగార్జున ధ్వజమెత్తారు. ప్రశ్నించే గొంతులను నొక్కే జగన్మోహన్ రెడ్డిపై ప్రజలు తిరగబడే రోజులు దగ్గర ఉన్నాయని కిమిడి ఆరోపించారు. అయ్యన్నపాత్రుడు ఆయన పుత్రుడిని తక్షణమే విడిచి పెట్టకపోతే ఉద్యమం ఉదృతం చేస్తామన్నారు. వ్యతిరేక నినాదాలతో చీపురుపల్లి పట్టణం మార్మోగింది. ఈ నిరసన నియోజకవర్గ దేశం నాయకులు పైలబలరాం, తాడ్డె సన్యాసినాయుడు, రౌతు కామునాయుడు, సారిపాక సురేష్, దన్నాన రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యంతోనే వ్యక్తి జీవితం సుఖాంతం




బొబ్బిలి: నవంబర్3ప్రభాతవార్త :
నైపుణ్యంతోనే వ్యక్తి జీవితం సుకవంతం అవుతుందని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఐటిటిఐలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధి సంస్థలద్వారా విద్యార్దులకు నైపుణ్యాభివృద్ధితో వారియొక్క సృజనాత్మకత వెలికితీసి ఉన్నత ఉద్యోగాలకు వెల్లేవిధంగా ఈ నైపుణ్యాభివృద్ధి హబ్‌లు దోహదం చేస్తుందని అన్నారు. ఎక్కడలేనివిధంగా మన ముఖ్యమంత్రి విధ్యావిధానంపెనుమార్పులుతీసు కు వస్తున్నారని అన్నారు. 5లక్షలతో స్కిల్ హబలు తయారు చేసి మంచి నిష్ణితులను నియమించారని అన్నారు. ఇక్కడ ఐటిఐ చాలా పురాతనమైయిందన్నారు. దీనిని అభివృద్ధి చేయడానికి మీకృషి ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావువెంకటమురళీకృష్ణరావు,మండలపార్టీ అద్యక్షులు శంబంగి వేణుగోపాలనాయుడు, జెడ్పిటీః జిల్లా డిఎస్‌డిఒ ఎన్.గొవిందరావు ప్రిన్సిపాల్ భాస్కరరావు, పిదేవుముడు, ఆర్ఆండ్‌బిజేఇ రాజు, ఎంపిడిఓ అల్లుబాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ లంగరు రేవులో మౌలిక సదుపాయాలు

**-సాగరమాల పథకం నందు 73.42 కోట్ల అభివృద్ధి పనులకై శంకుస్థాపన**

**-ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి**





అల్లిపురం, నవంబర్ 3, ప్రభాతవార్త

కాకినాడ లంగరు రేవులో మౌలిక సదుపాయాను సాగర మాల పథకము నందు 73.42 కోట్ల అభివృద్ధి చేయుట నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విడుదల చేయడం గురువారం శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి, కాకినాడ సిటి శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖర్, పార్లమెంట్ సభ్యురాలు వంగా గీతా విశ్వనాథ్, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, కాకినాడ జిల్లా ఇంచార్జ్ మంత్రి సిదిరి అప్పలరాజు, ప్రతిపక్షనాయకులు యనమల రామకృష్ణుడు, రాష్ట్ర రహదారుల భవనాలు శాఖమంత్రి దాడిశెట్టి రాజా, చెల్లిబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ విప్పర్తి వేణుగోపాల్‌రావు, చిక్కాల రామచంద్రరావు, రాగిరెడ్డి చంద్రకళ దీప్తి కుమార్, పలువురు నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యన్న అరెస్ట్‌కు నిరసన తెలిపిన టీడీపీ నాయకులు

విశాఖపట్నం (అల్లిపురం), నవంబర్ 3, ప్రభాతవార్త



విశాఖపట్నంలోని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడుని అరెస్టు చేసి ఉంచి ఆరిలోవలో గల సిఐడి కార్యాలయం వద్దకు చేరుకొని టీడీపీ నాయకులు, మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు, చోడవరం ఇంచార్జి బత్తుల తాతయ్యబాబు, మాడుగుల ఇంచార్జి పివిజి కుమార్, రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు బండారు అప్పలనాయుడు, కొట్ని బాలాజీ, గున్నూరు మల్లు నాయుడు తదితరులు నిరసన తెలియజేశారు.

## కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అమెజాన్ జాబ్ డ్రైవ్‌కి 810 మంది హాజరు



అల్లిపురం, నవంబర్ 3, ప్రభాతవార్త

డాక్టర్ వివిఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన జవహర్‌నాలెడ్జ్ సెంటర్ నందు గురువారం జరిగిన అమెజాన్ జాబ్ డ్రైవ్‌లో 810 మంది హాజరు కాగా అందులో 355 మంది ఉద్యోగాలు పొందారు అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.విజయబాబు జాబ్ డ్రైవ్‌లో 250 మంది డెలివరీ బాయ్స్ గాను 10హెచ్‌ఆర్ మేనేజర్స్ గాను 25 మంది క్లస్టర్ మేనేజర్స్ గాను 70 స్టేషన్ టీం మేనేజర్స్‌గా ఎంపికయ్యారు అని నోడల్ జైకెసి కోఆర్డినేటర్ డాక్టర్ జి.రాజశేఖర్ తెలియపరిచారు. ఈ జాబ్ డ్రైవ్‌ను జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ ఎచీవర్స్ కల్ట్ ఐఎఎస్ ఏజెన్సీతో కలిసి సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐక్యసి కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ లలిత జెసిఐ ప్రెసిడెంట్ ప్రేరణ మందన్, జీవనజ్యోతి వల్ల డాక్టర్ విష్ణుమూర్తి డాక్టర్ ఉమామహేశ్వరరావు, డాక్టర్ సుధార్ర, జెకెసి మెంటార్స్ డి ప్రజ్ఞ అండ్ బివి రాకేష్ పాల్గొన్నారు.

## విశాఖ ప్రభుత్వ మహిళా కళాశాలలో ప్రారంభమైన రెసిడెన్షియల్ శిక్షణా కార్యక్రమం

అల్లిపురం, నవంబర్ 3, ప్రభాతవార్త



విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అధ్యాపకుల కోసం 5రోజుల పాటు రెసిడెన్షియల్ శిక్షణాకార్యక్రమం నిర్వహించారు. కమీషనరేట్ ఆఫ్ కాలేజియేట్ వారు ఆదేశాల మేరకు, వారి ఆర్థిక సహాయంతో ఆర్థిక మార్కెట్లు అనే అంశంపై నవంబర్ 2 నుంచి నవంబర్ 6 వరకు కొనసాగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శోభారాణి తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జోన్-1లో వివిధ కళాశాలల నుంచి ఎకనామిక్స్ కామర్స్ అధ్యాపకులు పాల్గొంటున్నారు. మొదటి ఈ కార్యక్రమాన్ని కళాశాల విద్యా కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్ ఆన్‌లైన్ ద్వారా ప్రారంభోత్సవం చేస్తారు. తర్వాత ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శోభారాణి మాట్లాడుతూ నైపుణ్యాభివృద్ధి కోర్సులలో నాణ్యమైన బోధన అందించాలని సూచించారు. శిక్షణలో భాగంగా ఉదయం 6.30 నుంచి 8.30 గంటల వరకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ద్వారా వ్యాయామం ప్రాణాయామం యోగా తదితర అంశాలపై అధ్యాపకులకు శిక్షణ ఇస్తారు. తదనంతరం కళాశాల విద్యా కమిషనరేట్ వారు ఎంపికచేసిన మాస్టర్ ట్రైనర్లు ద్వారా శిక్షణ ఇస్తారు. ఈ కార్యక్రమానికి డా. బి కళ్యాణరావు, రసాయనిక అధ్యపకులు, నాయుడు బయోటెక్నాలజీ అధ్యాపకులు సమన్వయకర్తలుగా వ్యవహరిస్తున్నారు.

## అనిల్‌నీరుకొండ ఆసుపత్రిలో మక్కుమార్పిడి శస్త్ర చికిత్స విజయవంతం

అల్లిపురం, నవంబర్ 3, ప్రభాతవార్త



అనిల్‌నీరుకొండ ఆసుపత్రిలో విజయనగరం జిల్లా గజపతినగరంకు చెందిన ఏ గోవింద అనే 47 సంవత్సరాలు మహిళలకు మక్కుమార్పిడి శస్త్ర చికిత్స డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ నందు విజయవంతంగా పూర్తి చేశారు. అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణమూర్తి, జీఎం ఆపరేషన్స్ వి.గణేష్‌లు గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ శస్త్రచికిత్సను అనిల్‌నీరుకొండ ఆసుపత్రికి చెందిన కన్సల్టెంట్ డాక్టర్ [illegible], డాక్టర్ అజీజ్, డాక్టర్ సాగర్‌తో కూడిన వైద్య బృందం విజయవంతంగా పూర్తి చేశారు. సాధారణంగా ఇటువంటి శస్త్రచికిత్స అవసరము అయిన పేషెంట్స్ ఆపరేషన్‌కి ఎక్కువ మొత్తంలో డబ్బులు ఖర్చు అవుతాయి అని ఆలోచన చేసేవారి చాలాకాలంగా నొప్పితో బాధపడుతూ వారు కాని ఇటువంటి మక్కు మార్పిడి ఆపరేషన్ ఆరోగ్యశ్రీ ద్వారా పూర్తిగా ఉచితంగా అనిల్‌నీరుకొండ ఆసుపత్రి నందు జరుగుతున్నాయని తెలిపారు. ఈ మంచి అవకాశాన్ని పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అయ్యన్న అరెస్టు ఖండిస్తూ ...

## ఆరిలోవలో తెదేపా నేతల ఆందోళన

ఆరిలోవ, నవంబర్ 3, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు, ఆయన తనయుడు రాజేష్‌ను ఏపీ సీఐడీ పోలీసులు అరెస్టును ఖండిస్తూ టీడీపీ నేతలు గురువారం ఆరిలోవ, పెదగదిలి జంక్షన్ వద్ద ఆందోళన చేపట్టారు. వేకువజామున ముందు గంటలకు దొంగల్లా గోడ దూకి తలుపులు పగలుగొట్టి ఇంటి లోపలికి ప్రవేశించి స్వామి మాలలో ఉన్న అయ్యన్న తనయుడు రాజేష్‌ను ఈడ్చుకుని వెళ్లి వైసీపీ ప్రభుత్వ అత్యంత దుర్మార్గమైన చర్య అన్నారు. రాజ్యాంగా విరుద్ధంగా జగన్ పాలన కొనసాగిస్తున్నారన్నారు. సీఎం డౌన్ .. డౌన్ .. అయ్యన్నను వెంటనే విడుదల చేయాలని అంటూ నినాదాలు చేశారు. రానున్న రోజుల్లో జగన్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని ఆవేశం వ్యక్తం చేశారు.



ఈ కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు ఒమ్మి అప్పలరాజు, బుడుమూరి గోవింద్, గాడి సత్యం, ఒమ్మి పోలారావు, ఏడువాక సన్యాసిరావు, మద్దిల రాజశేఖర్, పాత్రికొండ దర్గారావు, మదగ రాజారావు, మహిళ నాయకురాలు జ్యోతి, కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారిని దర్శించుకున్న వైవి సుబ్బారెడ్డి సతీమణి



అల్లిపురం నవంబర్ 3, ప్రభాతవార్త

వన్‌టౌన్‌లో బురుజుపేటలో వేంచేసిన శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారిని గురువారం సాయంత్రం టీటీడీ చైర్మన్, ఉమ్మడి విశాఖ వైఎస్సార్సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి సతీమణి స్వర్ణలతారెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం దేవస్థానం చైర్మన్ కొల్లిత సింహాచలం, ఈఓ శిరీష, ట్రస్ట్ బోర్డు సభ్యులు స్వర్ణలతారెడ్డికి అమ్మవారి చిత్రపటం సంప్రదాయ కానుకలతో పాటు ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు దామా సుబ్బారావు, ట్రస్ట్ బోర్డు సభ్యులు వెంకటరత్నం, అనురాధ, సతీష్, సుబ్రహ్మణ్యం, దేవస్థానం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 6న వెంపలిపత్రితో భువనేశ్వరి అమ్మవారికి ఆదివాసం

అల్లిపురం, నవంబర్ 3, ప్రభాతవార్త



శ్రీ భువనేశ్వరి సంస్థాన్ ట్రస్టు ఆధ్వర్యంలో వెంపలిపత్రితో మణిపురం, యాతపాలెం గ్రామం సబ్బవరం మండలం విశాఖ జిల్లాలో గల ఓం భువనేశ్వరీ దేవి పీఠంలో శ్రీ అమ్మవారికి వెంపలి పత్రితో ఆదివాసమహోత్సవాన్ని ఈనెల 6వ తేదీ ఆదివారం నిర్వహించనున్నట్టు ట్రస్టు నిర్వాహకులు మురళీకృష్ణ తెలిపారు. భువనేశ్వరీదేవి ఆరాదన పీఠంలో ఈ వెంపలి పత్రితో ఆధివాసం చేస్తామన్నారు. ఈ వెంపలిపత్రి దేహబాధల్ని తొలగిస్తాదన్నారు. ఇది సర్వ ఔషధిపత్రి, దీని పత్రి ఫలం దైవాంశ సంభూతమైనది. ఆ రోజు యాథావిధిగా అమ్మవారికి మంగళస్నానము దివ్య పంచామృతములతో పాలు తదితర కర్పూరాది సుగంధి, గంధాదాదులతో చేయించి శుద్దిచేసి అనంతరం అలంకరణ చేసి అర్చనాది కార్యక్రమాలు శాస్త్రోక్తముగా చేయించి అమ్మవారి ఆశీస్సులు పొందుటకు భక్తుల అందరకి ఆహ్వానిస్తున్నామని తెలిపారు. పూజకు విచ్చేసే భక్తులు పసుపు, కుంకుమ, చీర, జాకెట్టు ఇతరపూజా సామగ్రితో వచ్చి పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదాలు పొందాలని నిర్వాహకులు తెలిపారు. భక్తులు కోవిడ్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు.

## సమన్వయంతో పనులు నిర్వహించాలి

**అధికారులతో భేటీ అయిన జీవీఎంసీ కమిషనర్**

**వివిధ శాఖల సిబ్బందికి దిశానిర్దేశం**

ఏయూ, నవంబర్ 3, ప్రభాతవార్త



భారత ప్రధానమంత్రి విశాఖ నగర పర్యటనకు అనుగుణంగా అవసరమైన పనులను సకాలంలో పూర్తిచేసే దిశగా పనిచేయాలని జీవీఎంసీ కమిషనర్ పి.రాజాబాబు అన్నారు. కార్యక్రమం ఏర్పాట్లు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో చేస్తే ఇది సాధ్యపడుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. గురువారం ఉదయం ఆయన ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ముందుగా ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డితో ఆయన భేటీ అయ్యారు. ఏయూ పూర్వ విద్యార్థి అయిన రాజాబాబును ఏయూ వీసీ పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. అనంతరం ఏయూ పాలకమండలి సమావేశ మందిరంలో పోలీసు జీవీఎంసీ ఆర్ అండ్ బి విద్యుత్ ఏయూ విభాగాధిపతులతో సమావేశమయ్యారు. ప్రధానమంత్రి పర్యటన నేపథ్యంలో ఏయూలో జరిగే బహిరంగ సమావేశానికి అవసరమైన ఏర్పాటు చేయడం రహదారులు మైదానాలు సిద్ధం చేయడం విద్యుత్ రహదారులు పారిశుద్ధ్యం నిర్వహణ, పార్కింగ్ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. వివిధ శాఖల సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి కృష్ణమోహన్ ఏయూ చీఫ్ ఇంజనీర్ ఆర్ శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## భూముల రీ సర్వే వేగవంతం చేయాలి

**-సీసీఎల్ఏ సెక్రటరీ మొహమ్మద్ ఇంతియాజ్**



అల్లిపురం, నవంబర్ 3, ప్రభాతవార్త

జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష (రీ సర్వే) పథకాన్ని వేగవంతం చేయాలని భూపరిపాలన సెక్రటరీ మొహమ్మద్ ఇంతియాజ్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష (రీసర్వే) జగనన్న ఇండ్ల స్థలాల పంపిణీ భూముల మ్యుటేషన్స్ మొదలగు అంశాల ప్రగతి వివరాలపై వివిధ జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో విజయవాడ నుంచి గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా భూ పరిపాలన సెక్రటరీ మాట్లాడుతూ మారుమూల కుగ్రామాలలో కూడా సర్వే చేసి హక్కు పత్రాలు ప్రజలకు అందించాలని, ఇందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని అన్నారు. పెండింగ్‌లో ఉన్న జగనన్న ఇండ్ల స్థలాల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా ఇండ్ల స్థలాల రిజిస్ట్రేషన్ సచివాలయాల ద్వారా చాలా సులభతరం చేయడమైనదని పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రజలకు ఎటువంటి వివాదాలు లేకుండా అధికారులు సంతకం చేసి పూర్తిస్థాయిలో అప్లోడ్ చేయాలని తెలియజేశారు. విశాఖలో ఇండ్ల స్థలాలు టిడ్కో ఇళ్ళు పంపిణీ పెండెన్సీ అధికంగా ఉందని అందుకు గల కారణాలను కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ డా.ఎ మల్లికార్జున మాట్లాడుతూ గత నెలలో టిడ్కో ఇండ్ల పంపిణీ ప్రారంభించామని, పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా ఇండ్ల స్థలాల పంపిణీ కూడా త్వరలోనే పూర్తి చేస్తామని వెల్లడించారు.

## సీతంరాజుకు ఎంఎల్‌సి దరఖాస్తులు అందజేస్తున్న వైసిపి సీనియర్ నాయకులు

జ్ఞానాపురం, నవంబరు 3, ప్రభాతవార్త



జ్ఞానాపురంలో వైఎస్సార్‌సిపి ఎంఎల్‌సి ఓటరు నమోదు కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది. అత్యదిక శాతం ఓటర్ల నమోదుకు వైసిపి నాయకులు ముందంజలో ఉంటున్నారు. వైసిపి సీనియర్ నాయకులు గవర రమణ గత వారం రోజుల్లో సుమారు 300లకు పైగా ఎంఎల్‌సి ఓటరు నమోదు పత్రాలను ఎంఎల్‌సి అభ్యర్ధి సీతంరాజు సుధాకర్‌కు అందజేసినట్టు రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మరిన్ని ఓటరు నమోదు ధరఖాస్తులు అందించేందుకు కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు. బాబుకాలనీ, సెబాస్టియన్ కాలనీ, జెఎన్ఎన్‌యుఆర్ఎం కాలనీలతో పాటు జ్ఞానాపురంలో కూడా ఓటర్లను నమోదు చేసినట్టు ఆయన తెలిపారు. ఈ సంధర్భంగా సీతంరాజు ఎంతో ఉత్సుకతతో నిర్వహిస్తున్న ఈ బృందాన్ని అభినందించారు. యువకులు, నాయకులు ముందుండి తన విజయానికి కృషి చేయాలని ఆయన కోరారు. తన విజయం వైసిపి విజయంగా ఉంటుందన్నారు. తన విజయం జగనన్న విజయంగా పార్టీ కేడర్ పని చేయాలని సీతంరాజు తెలిపారు. కార్యక్రమంలో చిన్ని, రాజు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ఉన్న వ్యక్తికి ఫించన్ - అందజేసిన వాలంటీర్



నక్కపల్లి, నవంబర్ 3, ప్రభాతవార్త

హైదరాబాద్‌లో ఉంటున్న ఒక వ్యక్తికి ఫించన్ అందజేసేందుకు మండలంలోని వేంపాడు గ్రామానికి చెందిన వాలంటీర్ రుద్రరాజు వర్మరాజు అందజేశారు. మండలంలోని వేంపాడుకు చెందిన కల్లేపల్లి సత్యనారాయణరాజు తన కుమార్తె అనారోగ్య రీత్యా హైదరాబాద్‌లో ఉంటున్నారు. ఆయన ఫించన్ రద్దవకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో రుద్రరాజు వర్మరాజు హైదరాబాద్ వెళ్లి ఫించన్ అందజేశారు. వర్మరాజు సాహసాన్ని సర్పంచ్ ఏడిద నూకరత్నం, కార్యదర్శి శ్రీనులతో పాటు పిఏసిఎస్ అధ్యక్షుడు అయినంపూడి మణిరాజులు అభినందించారు.

## పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమంలో పాల్గొన్న కె కె రాజు

అల్లిపురం, నవంబర్ 3, ప్రభాతవార్త



త్వరలో జరగబోయే ఉత్తరాంధ్ర జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల సంబంధించి ఓటర్ నమోదు కార్యక్రమం విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త నెడ్ క్యాప్‌చైర్మన్ కె కె రాజు ఆధ్వర్యంలో చురుకుగా నిర్వహిస్తున్నారు. ఉత్తర నియోజకవర్గంలో ప్రతి వార్డులో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి పట్టభద్రులకు అవగాహన కల్పించి ఓటర్ నమోదు చేయిస్తున్నారు. గురువారం 46, 49, 51, 53, 54, 45, 55 వార్డులో జరుగుతున్న శిబిరాల వద్దకు కె కె రాజు వెళ్లి పరిశీలించారు.



ఈ కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర్‌రావు, వార్డు కార్పొరేటర్లు కె అనిల్‌కుమార్‌రాజు రెయ్యి వెంకట రమణ, బర్కత్ ఆలీ, చల్లా రజని, శశికళ, వార్డు ఇంచార్జి నీలి రవి, పైడిరమణ, వరహాలక్ష్మి, నరసింహాస్వామి దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యులు సంపంగి శ్రీనివాస్, సీనియర్ నాయకులు, మహిళలు కార్యకర్తలు వైఎస్ఆర్సీపీ కుటుంబ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## గీతంలో అమెరికన్ వర్సిటీ బృందం

**సంయుక్త అద్యయనాలపై చర్చలు**



రుషికొండ, నవంబర్ 3, ప్రభాతవార్త

అమెరికాలోని సుప్రసిద్ద విశ్వవిద్యాలయం యూని వర్సిటీ ఆఫ్ నార్త్ కరోలినా విల్మింగ్‌టన్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అశ్వని ఓలేటి, ఇతర నిపుణులతో కూడిన బృందం గురువారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించింది. గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం, అకడమిక్ ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జయశంకర్ వారియర్ కేంపస్ లైఫ్ ప్రోవైస్ ఛాన్సలర్ వై.గౌతమ్‌రావులతో అమెరికన్ విశ్వవిద్యాలయంతో సమావేశం అయింది. విశ్వవిద్యాలయం మద్య విద్యా పరిశోధనా సంబంధాలు, ప్రత్యేక కోర్సుల రూపకల్పన సంయుక్త శాస్త్ర అధ్యానమాలపై చర్చలు జరిపింది. ఈ సందర్భంగా గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ మాట్లాడుతూ దేశంలో అత్యుత్తమ నిపుణుల బృందం గీతంలో ఉందని దీర్ఘకాలిక లక్ష్యాలు సాధించేందుకు ప్రణాళికాయుతంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. యూనివర్సిటీ ఆఫ్ నార్త్ కరోలినా విల్మింగ్‌టన్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అశ్వని ఓలేటి మాట్లాడుతూ తమ విశ్వవిద్యాలయం యువతలో నైపుణ్యాల పెంపునకు కృషి చేస్తోందని నిపుణులు అయిన అధ్యాపక బృందంతో పాటు ఎగ్జిక్యూటివ్ హూదాలతో పదవీ విరమణ చెందిన 200 మందికి పూగా నిపుణులు విద్యార్థులకు మార్గదర్శకం వహిస్తున్నారని తెలిపారు. గీతంలో అవగాహన ఒప్పందానికి తాము ఆసక్తితో ఉన్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో గీతం రీసెర్చి కన్సల్టెన్సీ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు, గీతం కార్యదర్శి ఎమ్ భరద్వాజు, గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్ యూనివర్సిటీ ఆఫ్ నార్త్ కరోలినా ప్రొఫెసర్ హెన్రీమిల్లర్, మైఖేల్ విల్‌హెమ్, ప్రొఫెసర్ రాబర్ట్ బుర్రస్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుబజార్ నిర్మాణానికి శ్రీకారం

**హర్షం వ్యక్తం చేస్తున్న ఆరిలోవ ప్రజలు**



ఆరిలోవ, నవంబర్ 3, ప్రభాతవార్త

ఆరిలోవ పరిసర ప్రాంత ప్రజలకు కలనెరవేరిందనే చెప్పవచ్చు. స్థానిక 10వ వార్డు తోటగరువు జిల్లాపరిషత్ హై స్కూల్ ప్రక్కన ఉన్న 40 సెంట్లు ఖాళీ స్థలంలో ఎన్నాళ్ళ నుంచో ఎదురుచుస్తున్న రైతుబజార్ నిర్మాణ పనులు గురువారం నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, విఎంఆర్డీఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల, మార్కెటింగ్ చైర్మన్ ఆల్ఫా కృష్ణ కలిసి పూజ కార్యక్రమాలతో ప్రారంభించారు.



ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రైతుబజార్ నిర్మాణం కొరకు మార్కెట్ శాఖ వారి నిధులతో సుమారు 80లక్షల వ్యయంతో నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ఆరిలోవ ప్రాంతా ప్రజలకు రైతుల నుండి నేరుగా నాణ్యమైన తాజా కాయగూరలు అందించేందుకు 60 దుకాణాలు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఈ రైతుబజార్ నిర్మాణ పనులు తక్షణమే ప్రారంభించి త్వరగా పనులు పూర్తి చేసి ఆరిలోవ ప్రజలకు రైతుబజార్‌ను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు, కాంట్రాక్టర్‌కు మేయర్ అదేశాలు జారీ చేశారు. అక్కరమాని విజయనిర్మల మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఆరిలోవ ప్రాంతా ప్రజలకు రైతుబజార్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ నేరవేరుస్తున్నామని, అదే విధంగా జూనియర్ కాలేజ్ కూడా నిర్మాణం చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. జగనన్న ప్రభుత్వంలో అభివృద్ధే ధ్యేయంగా అన్ని వార్డులు అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు జగ్గుపల్లి అప్పలరాజు, పతివాడ వెంకటలక్ష్మి కనకరాజు, బోని శ్రీను, మార్కెటింగ్ కమిటీ మెంబర్లు ప్రసూనరెడ్డి, చుక్క వరలక్ష్మి, రవికుమార్, నాగమణి, సుమిత్ర, అలీమా ఖాన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభాలు వేశారు - వైరింగ్ మరిచారు

**- ఇదీ ట్రాన్స్‌కో తీరు - ఆవేదన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు**

నక్కపల్లి, నవంబర్ 3, ప్రభాతవార్త



ఆ గ్రామానికి జాతీయ రహదారి నుంచి వెళ్లేందుకు విద్యుత్ సౌకర్యం కలుగుతుందని కల్లు కాయలు కాసేలా ఎదురుచూసిన ఆ గ్రామస్థుల కోరిక తీరలేదు. విద్యుత్ స్తంభాలు అయితే వేశారు గాని దానికి విద్యుత్ సరఫరా చేసే వైర్లు వేయకపోవడం వల్ల స్తంభాలు స్థంభాలు లాగే మిగిలిపోయాయి తప్ప విద్యుత్ సౌకర్యానికి నోచుకోలేని పరిస్థితి మండలంలోని వేంపాడు శివారు వేంపాడుకొత్తూరుకి వెళ్లేందుకు జాతీయ రహదారి నుంచి రోడ్డుకు ఇరువైపులా విద్యుత్ సౌకర్యం కోసం గ్రామస్థులు ఎన్నో సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్నారు. ఈ విద్యుత్ సమస్యను తీర్చేందుకు వేంపాడు పంచాయితీ ముందుకు రావడం అందుకు అవసరమైన డబ్బులు చలానా రూపంలో చెలి ంచడం జరిగింది. డబ్బు చెల్లించిన కొద్దిరోజులుకి విద్యుత్ స్తంభాలు నెలకొల్పారే గాని ' పేరు గొప్ప - ఊరు దిబ్బ' అన్న చందంగా వేసిన స్తంభాలకు విద్యుత్ వైర్లు వేయకపోవడంతో విద్యుత్ కాంతులుకు నోచుకోలేని పరిస్థితి ఎదురైంది. ఆ గ్రామానికి ఎన్నో సంవత్సరాలుగా తీరాల్సిన కోరిక తీరకపోవడం ఒక వంతైతే వేసిన స్తంభాలకు వైరింగ్ చేయకపోవడం, ఆరునెలలుగా స్తంభాలు ఖాళీస్తంభాలు దర్శనమివ్వడంతో గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది ట్రాన్స్‌కో అధికారుల నిర్లక్ష్యమో, లేక మెటీరియల్ లేకపోవడంమో అర్థం కావాడం లేదని గ్రామస్థులు అంటున్నారు. తక్షణమే జిల్లా అధికారులు స్పందించి, వేసిన స్తంభాలకు వైరింగ్‌చేసి విద్యుత్ సౌకర్యంకల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఘనంగా ప్రారంభమైన యూజీసీ దీక్షారంభం

అరకులోయ, నవంబర్ 3 ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాలల్లో యూజీసీ దీక్షారంభం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కళాశాలల ప్రిన్సిపాల్స్ డా.కె.భరత్‌కుమార్ నాయక్, డా.సిహెచ్.రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిగ్రీ ప్రథమ సం.లో చేరిన విద్యార్థులకు నుంచి ఇండక్షన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, 21 రోజులపాటు ఈ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి, క్విజ్, సమూహచర్చ, బ్రిడ్జికోర్స్, కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టు, ఇంటర్న్‌షిప్, ఎఫ్ఆర్‌సి, స్కిల్ డెవలప్‌మెంట్, లిఫో స్కిల్ కోర్సుల గురించి అవగాహన కల్గిస్తామన్నారు. ఇండక్షన్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డా.పి.కొండబాబు మాట్లాడుతూ ప్రథమ సం. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి.సుజాత, పి.సుందరిరాణి, ఎవిఆర్ ప్రసాదరావు, వై.విజయలక్ష్మి, ఎం.అనితకుమారి, బి.గుర్రయ్య, జి.సంధ్య, వి.కామేశ్వరరావు, పి.శోభన్, ఎస్.అన్నపూర్ణ, ఎస్.అప్పారావు, కె.గోపాలకృష్ణ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## గృహ లబ్ధిదారులతో ఎంపీడీఓ సమీక్షా సమావేశం

జి.మాడుగుల, నవంబర్ 3 ప్రభాతవార్త



జి.మాడుగుల మండలం, గడుతూరు పంచాయితీ సచివాలయంలో వైఎస్సా ర్ గృహాలు మంజూరైన 56 మంది లబ్ధిదారులతో ఎంపీడీఓ సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం నుంచి మంజూరైన ఒక లబ్ధిదారునికి 1,80,000 ఇవ్వడం జరుగుతుంది. ఇల్లు కట్టుకునే స్థలం లైన్ చేసుకుంటే రూ.5000 అకౌంట్లో జమ అవుతుంది. బేస్‌మెంట్ కట్టుకున్న తరువాత రూ.35000 ఇస్తారని చెప్పటం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీడీఓ వైఎస్సార్సీపీ మండల నాయకుడు కె.చంద్రపతి, సెక్రటరీ నాయుడు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సచివాలయం స్టాఫ్ వాలంటీర్స్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి అయ్యన్న పాత్రుడు అరెస్టు అక్రమం

**టిడిపి జిల్లా మాజీ కార్యదర్శి ముక్కలి మహేష్**

గూడెంకొత్తవీధి నవంబర్ 2 ప్రభాతవార్త



గూడెం కొత్త వీధి మండలంలో టిడిపి సీనియర్ నాయకులు మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు అరెస్టును ఖండిస్తూ గూడెంకొత్త వీధి తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా కార్యదర్శి ముక్కలి మహేష్ డిమాండ్ చేశారు. మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ పోలీట్ బ్యూరో సభ్యుడు చింతకాయల అయ్యన్నపాత్రుడు అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని మాజీ జిల్లా టిడిపి కార్యదర్శి ముక్కలి మహేష్ అన్నారు. ప్రజా సమస్యలపై మాట్లాడే హక్కులను రాజ్యాంగం కల్పించిందని రాజ్యాంగాన్ని ధిక్కరించి హక్కులపై కాలరాయడం అరెస్టులు చెయ్యటం ప్రశ్నించే వారిని ఇబ్బందులకు గురి చేయడం తగదని వాపోయారు. ప్రశ్నించే వారిపై అరెస్టు చేయడం ప్రభుత్వం ద్వంద్వ వైఖరిగా కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవాలను పరిగణలోకి తీసుకొని అరెస్టు వారెంట్లు జారీ చేయాలని పేర్కొన్నారు. ఉద్దేశపూర్వకంగా తెలుగుదేశం పార్టీ నాయకులను అక్రమాల పేరుతో అరెస్టులు చేయడం చాలా బాధాకరమని గతంలో ఎప్పుడూ ఇటువంటి ప్రభుత్వాలని మేం చూడలేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం తీరుని మార్చుకొని ప్రజల సంక్షేమం వైపు దృష్టి పెట్టాలని కోరారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్నటువంటి సీనియర్ నాయకులను చిత్రవధకు గురి చేస్తూ అరెస్టు చేయడంపై రాష్ట్రవ్యాప్తంగా టిడిపి శ్రేణులు ఉద్యమాలు చేయడానికి అవకాశం ఉంటుందని దాని కారణంగా ప్రభుత్వంపై వ్యతిరేకత కచ్చితంగా ఉంటుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రజల యోక్షమాలను దృష్టిలో పెట్టుకుని, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని పనిచేసే విధంగా ముందుకు వెళ్లాలని అన్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను టార్గెట్ చేస్తూ అరెస్టులు చేయడం శోచనీయమైన అంశమని అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో గూడెంకొత్తవీధి టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గుంట బుజ్జిబాబు అధ్యక్షులు పలువురు పాల్గొన్నారు.

## సూపర్ వైజర్స్‌కు శిక్షణా కార్యక్రమం

పి.ఎం.పాలెం, నవంబర్ 3 ప్రభాతవార్త



పట్టణ ఆరోగ్య కేంద్రాలలో పని చేయుచున్న స్టాఫ్ నర్సులకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పని చేయుచున్న సూపర్ వైజర్స్‌కు 6 రోజుల శిక్షణా కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో జరిగింది. డా.కె.విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఈ శిక్షణా కార్యక్రమంలో ఓరల్ హెల్త్, కంటి సమస్యలు, చెవికి సంబంధించిన సమస్యలు, గొంతు సమస్యలు, వృద్ధుల సంరక్షణ మొదలగు ఆరోగ్య సేవా కార్యక్రమాలు అందుబాటులో అందరికీ అందించేలా 60సం.లు పైబడిన వారికి అత్యవసర వైద్యం పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని, పిహెచ్‌సి, యుపిహెచ్‌సిలలో పని చేయుచున్న ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలకు శిక్షణ నిర్వహించవలెనని ఆదేశించారు. ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు ప్రాథమిక దశలోనే కంటి, చెవి, గొంతు వ్యాధి గల వారిని గుర్తించి వారికి మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని తెలియచేశారు. అవసరమైనచో పెద్ద ఆసుపత్రికి పంపించవలెనని తెలియచేశారు. సత్యవతి, డిసిహెచ్ఎస్ కె.ధర్మేంద్ర, హెచ్‌ఈ ఈఓ. ఆర్.స్వర్ణలత, పిహెచ్‌సి వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా అరెస్టులపై మండిపడుతున్న గొల్లంగి ఆనంద్

భీమునిపట్నం, నవంబర్ 3 ప్రభాతవార్త



మాజీ మంత్రి, ఉత్తరాంధ్ర బీసీ నేత చింతకాయల అయ్యన్న పాత్రుడు, ఆయన కుమారుడు రాజేష్‌లను సిఐడి అక్రమంగా అరెస్ట్ చేయడం ముమ్మాటికి కక్ష సాధింపే అని రాష్ట్ర టీడీపీ బిసి సెల్ ఉపాధ్యక్షుడు గొల్లంగి ఆనందబాబు మండిపడ్డారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా ద్వారా మాట్లాడుతూ బిసి నేతలపై బిసిల వ్యతిరేకి కక్ష కట్టి వరుసగా బీసీ నేతలని అరెస్ట్ చేసి, భయపెట్టి, వారిని అణగదొక్కాలని ప్రయత్నిస్తున్నాడు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, జైలు నాయక నిన్ను ముఖ్యమంత్రి చేసిన ప్రజలు మీ నాన్న రాజశేఖరరెడ్డి కన్నా ఇంకా నీ పరిపాలనలో సుఖం అనుభవించవచ్చని భావించి బిసి ప్రజలు నీకు 151 ఎంఎల్ఏలను ఇస్తే నీవు 151వ అడ్డుపెట్టుకొని, రక్షకుడిలా బిసి నాయకుల పై విరుచుకు పడుతున్నావు. పోలీస్ వారిచే, సిఐడి అధికారులచే, టీడీపీ బిసి నాయకులను అరెస్ట్ చేసి, హింస పెడుతున్నావని ఈ పాపం నిన్ను వదలదని వచ్చే ఎన్నికలలో నీకు పతనం తప్పదని ఇదే 60%పైగా వున్న ఆంధ్రప్రదేశ్ బీసీ ప్రజలు, నాయకులు, నీపై పెట్టే హింసను అను భవిస్తూ అవకాశం కోసం చూస్తున్నారు. అధికారం కోల్పోయిన తరువాత ఇదే పోలీసులు, సిఐడి అధికారులు నిన్ను ఇంతకన్నా అవమానకరంగా అరెస్ట్ చేసి, హింసించి జైలులో పడేస్తారని ఇంగితం కూడా లేకుండా ప్రవర్తిస్తున్నావని బిసిలకు టీడీపీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఓసి కులస్తులు కూడా నిన్ను సాగనంపే రోజులు కోసం ఎదురుచూస్తున్నారన్నారు. జాగ్రత్త. అని ఆనంద్‌బాబు వ్యాఖ్యానించారు.

## 108 వాహనంలో జన్మనిచ్చిన తల్లి.. తల్లి బిడ్డ క్షేమం

**108 సేవలను అభినందించిన కుటుంబ సభ్యులు**

పాయకరావుపేట నవంబర్ 2 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ 108 వాహనాల ద్వారా సేవలు భారీ ఎత్తున పునరుద్ధరించిన విషయం తెలిసిందే. గత ప్రభుత్వంలో ఈ వాహనాలు అంతంత మాత్రంగానే పనిచేసేవి. కాగా ఈ 108 వాహనాల సేవలు ద్వారా పలువురు ప్రాణాలకు రక్షణ కలుగుతున్న విషయం తెలిసిందే. ఇందుకు ఉదాహరణ పాయకరావుపేట మండలం పాల్మన్ పేటలో జరిగిన సంఘటనగా చెప్పుకోవచ్చు. సంఘటన సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని పాల్మన్ పేట గ్రామానికి చెందిన జయ అనే యువతికి నెలలు నిండడంతో గురువారం తెల్లవారుజామున నొప్పులు వచ్చాయి. ఈ విషయం 108సిబ్బందికి చెప్పడంతో హుటా హుటిన వారు పాల్మన్ పేట గ్రామం వచ్చి జయ అనే నిండు గర్భిణిని డెలివరీ నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో నొప్పులు ఎక్కువ వచ్చాయి. దీంతో 108 సిబ్బంది వాహనాన్ని మార్గ మధ్యలో ఆపి గర్భిణి స్త్రీ జయకు సహా కరించడంతో ఆమె ఆ108 వాహనంలో బిడ్డకు జన్మనిచ్చింది. దీంతో జయ కుటుంబ సభ్యులు ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. సకాలంలో వచ్చి గర్భిణి స్త్రీ జయకు బిడ్డ కు జన్మనిచ్చేందుకు సహకరించిన 108 సిబ్బంది గౌరీ, పైలెట్ రాములను కుటుంబ సభ్యులు అభినందించారు. తల్లి బిడ్డలను చికిత్స నిమిత్తం తుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఏపీ ఆర్జేజేసీ కళాశాల విద్యార్థులకు ఘన సన్మానం

చింతపల్లి నవంబర్ 3 ప్రభాతవార్త



ఈనెల ఒకటి రెండవ తేదీలలో చోడవరంలో జరిగిన అండర్ 19 జూనియర్ కళాశాల జిల్లా స్థాయి ఆటలు పోటీలలో ప్రతిభ కనబరిచిన చింతపల్లి ఏపీ ఆర్జే జెసీ కళాశాల విద్యార్థులను ప్రిన్సిపాల్ కె.వి రామేశ్వరం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కళాశాలకు చెందిన విద్యార్థులు ఖో ఖో పోటీలలో జిల్లాలో ద్వితీయ స్థానం కైవసం చేసుకొన్నారన్నారు. కళాశాలకు చెందిన ద్వితీయ ఎంపిసి విద్యార్థి మఠము సాయి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల సిబ్బంది అభినందించారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్స్‌పాల్ మూర్తి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## చింతకాయల రాజేష్‌ని అరెస్ట్‌ని ఖండించిన చల్లంగి

చింతపల్లి నవంబర్ 3 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడును ఆయన కుమారుడి చింతకాయల రాజేష్‌ని అరెస్ట్ చేయడం పట్ల చింతపల్లి మండల తెలుగుదేశం సీనియర్ నాయకుడు కార్య నిర్వాహక కార్యదర్శి చల్లంగి లక్ష్మణరావు తీవ్రంగా ఖండించారు. గురువారం ఆయన తెలుగు దేశం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, వంగలపూడి అనిత, అరకు పార్లమెంటు తెలుగుదేశం కోశాధికారి వంతల నాగేశ్వరరావుతో కలిసి అయ్యన్నపాత్రుడు సతీమణి పద్మావతిని పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యన్నపాత్రుడుకి ఏ విధమైన హాని జరిగినా దీనికి బాధ్యులు రాష్ట్ర వైసీపీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలిపారు. వైఎస్ఆర్ పార్టీ అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన తెలిపారు.

## సీసీ రహదారుల నిర్మాణమే ధ్యేయం: సర్పంచ్ దురియా పుష్పలత

చింతపల్లి నవంబర్ 3 ప్రభాతవార్త



మన్యం గ్రామాల్లో సిసి రహదారుల నిర్మణమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. గురువారం చింతపల్లి మేజర్ పంచాయితీలోని సాయి నగర్ వీధిలో సిసి రహదారి నిర్మాణానికి రూ.4 లక్షలు పంచాయితీ నిధుల నుంచి మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయితీ పరిధిలో సిసి రహదారులు, త్రాగునీరు, మురుగు కాలువలు, పారిశుద్ధ్యంపై దృష్టి సారించామన్నారు. పంచాయితీ పరిధిలోని గ్రామాలలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఎఇ బాలకిశోర్, ఎంపిటిసి చిందాడ జయ లక్ష్మి, వార్డు మెంబర్ బండారు నాయుడు, మండల మైనార్టీ అధ్యక్షుడు పెదనాగూరు పాల్గొన్నారు.

## గృహనిర్మాణాలకు శంఖుస్థాపన

పాడేరు, నవంబర్3, ప్రభాతవార్త



గురువారం పాడేరు మండలం పాడేరు ఎంపీటీసీ చల్ల చిట్టమ్మ ఆధ్వర్యంలో ముఖ్య అతిధులుగా పాడేరు మండల ఎంపీపీ రత్నకుమారి, వైస్ ఎంపీపీ కనకమ్మ, పాడేరు పంచాయితీ కొత్త పాడేరు గ్రామంలో వైఎస్సార్ గృహ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. డోకులూరు పరిధి స్కూల్‌లో వైస్ ఎంపీపీ సందర్శించారు. మాజీ ఎంపీపీ రమణ మూర్తి, మాజీ మండల అధ్యక్షులు కూడా సింహాచలం, సచివాలయం సిబ్బంది, మాజీ సర్పంచ్ సీదరి సింహాచలం, గ్రామ వాలంటీర్, వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అయ్యన్న అరెస్టుకు నిరసనగా పాడేరులో టిడిపి నిరసన

పాడేరు, నవంబర్3, ప్రభాతవార్త



మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు అరెస్టును ఖండిస్తూ టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పాడేరు నియోజకవర్గం ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో పాడేరు అంబేద్కర్ కూడలి వద్ద నిరసన కార్యక్రమం టిడిపి శ్రేణులు చేపట్టారు. వినూత్నంగా మోకాళ్లపై నిల్చొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు మాట్లాడుతూ మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు కుమారుడు రాజేష్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అయ్యన్నపాత్రుడు రాజేష్‌ల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సిఐడి అధికారుల తీరు దారుణంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలే మీకు తగిన గుణపాఠం చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యనిర్వాహక రాష్ట్ర కార్యదర్శి కోడా సురేష్ కుమార్, టిడిపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి బొర్రా విజయరాణి, బాకురు బాలరాజు, కొట్టగుల్లి రమేష్ నాయుడు, డప్పొడి బుజ్జి, విశ్వనాధం, శ్రీను, మహిళా నాయకులు సుబ్బలక్ష్మి, కుమారి, మరల మణి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ హయాంలో గిరిజన గ్రామాలు అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయి

ముంచంగిపుట్టు, నవంబర్ 3 ప్రభాతవార్త



వైసీపీ ప్రభుత్వం హయాంలోనే గిరిజన గ్రామాలు అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయని వైసీపీ యువజన విభాగ రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్ అన్నారు. మండలంలో గల దోడిపుట్టు పంచాయితీ గోత్తూరు ముండా గ్రామ సమీపంలో పీఆర్ నిధులు రూ.40 లక్షలతో నూతన కల్వర్టు నిర్మాణానికి వైసీపీ యువజన విభాగ రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్, ఎంపీపీ సీతమ్మ, సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, వైసీపీ నేతలు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఏ ప్రభుత్వ హయాంలోను తమకు కల్వర్టు కష్టాలు తీరలేదని వైసీపీ ప్రభుత్వ పుణ్యమా అని కల్వర్టు మంజూరు చేయడం చాలా సంతోషంగా ఉందని ఆయా గ్రామాల గిరిజనులు ప్రభుత్వానికి, అరకు ఎమ్మెల్యే ఫాల్గుణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వైసీపీ యువజన విభాగ రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మన్యంలో రహదారులు, కల్వర్టులు, వంతెనలు నిర్మాణాలు వేగంగా జరుతున్నాయని, రవాణా వ్యవస్థ మెరుగు పరచడం జరుగుతుందని అన్నారు. గతంలో ప్రభుత్వాలు హామీలతో కాలయాపన చేశారని, దీంతో గిరిజనులు రవాణా కష్టాలు ఎదుర్కొన్నారని అన్నారు. ప్రజల అవసరాలు గుర్తించడం, పరిష్కరించడం ఒక వైసీపీ తోనే సాధ్యమవుతుందన్నారు. ఎప్పుడు లేని విధంగా గిరిజన గ్రామాలు, సంక్షేమం, అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎస్.భాగ్యవతి, సర్పంచ్‌లు వసంత, రమేష్, నరసింగరావు, నీలకంఠం, మిల్కి, ఎంపిటీసీ కమల, వైసీపీ మండల అధ్యక్షులు మల్లికార్జున్, మండల వైసీపీ నేతలు జెవివిఎన్ మూర్తి, జయదేవ్, శివ, సోలెమాన్, మణి, రాంప్రసాద్, పులిరాజు, దాసు, ఉదయ్, ప్రసాద్, రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉపాధ్యాయుడు రామకృష్ణకు సన్మానం

నక్కపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త



ఉమ్మడి విశాఖ జిల్లాలో అనేక గురుకులాల్లో ఉపాధ్యాయుడిగా ఎన్నో సేవలందించిన ఉపమాక గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు మీసాల రామకృష్ణను శనివారం ఉపమాక దుర్గా భవానీ పీఠం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. రామకృష్ణ మాస్టారు ఉపమాక దుర్గా భవానీ పీఠాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఉపమాక దేవస్థానం ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు, శివాలయం చైర్మన్ చెరుకూరి వెంకటేశ్వరరావు, పీఆర్‌టీయు జిల్లా గౌరవ అధ్యక్షుడు డీవీఎస్ రావు, గోర్స శ్రీను, గురు భవానీ దవరసింగి రాంబాబు తదితరులు ఆయన్ని అమ్మవారి శేషవస్త్రంతో సత్కరించారు. ఉపమాకలో జరుగుతున్న అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలకు రామకృష్ణ మాస్టారు ఎంతో సహకారమందిస్తున్నారని, ఉపాధ్యాయుడిగా ఎనలేని సేవలందించారని ప్రశంసించారు.

## సీతంలో కల్పతరువు కార్యక్రమం

మాధవధార, నవంబర్ 3 ప్రభాతవార్త



ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ బోర్డ్ ఫర్ కమ్యూనిటీ డెవలప్మెంట్ హయ్యర్ ఎడ్యుకేషన్, బ్రహ్మకుమారీల సం యుక్త ఆధ్వర్యంలో తలపెట్టిన కల్ప తరువు కార్యక్రమంలో భాగంగా సీతం కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. దీనిని అనుస రించి ఈ కార్యక్రమంలో పాల్గొనదల చిన విద్యార్థులు ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్య తను స్వీకరించి, ఆ మొక్కల యొక్క అభివృద్ధిని ఎప్పటికప్పుడు కల్పతరువు యాప్‌లో పొందుపరచాలని ఈ కార్యక్రమంను దేశవ్యాప్తంగా నిర్వహించ తలపెట్టినట్లు బ్రహ్మకుమారీలు వివరించారు. కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ రావు, ప్రిన్సిపల్ డా.డి.వి.రామ్మూరి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్.సతీష్ కుమార్, లెఫ్టినెంట్ ఎం.వరలక్ష్మి, బ్రహ్మకుమారీలు పాల్గొన్నారు.

## పార్టీలకి అతీతంగా సమస్యలపై దృష్టి పెట్టాలి : ముత్తంశెట్టి

ఆనందపురం నవంబర్ 3, ప్రభాతవార్త



పార్టీలకు అతీతంగా సమస్యలపై దృష్టి పెట్టాలని భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ మజ్జీ శరదా ప్రియాంక ఆధ్వర్యంలో మండల సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులకు అందరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రజా సమస్య పరిష్కరించడంలో అందరూ ఐక్యంగా పనిచేయాలి అన్నారు. జగనన్న కాలనీలను త్వర త్వరగా పూర్తిచేసి మౌళిక వసతులు అందించాలని అధికారులు ఆదేశించారు. గ్రామాల్లో సమస్యలు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

### సమస్యలపై సర్పంచులు నిలదీత

సర్పంచుల హక్కులు రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవడం వలన అభివృద్ధి కుంటుపడుతుందని మామిడిలోవ సర్పంచ్ బలిరెడ్డి మల్లికార్జునరావు శాసనసభ్యులు దృష్టికి సమస్యలు తీసుకొచ్చారు. పంచాయితీకి రావలసిన ఆర్థిక నిధులను రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో పక్కదోవ పడుతున్నాయిని నిలదీశారు. 14 ఫైనాన్స్ నిధులను నేరుగా పాత బకాయిల పేర్లతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని ఈ విధంగా చేస్తే పంచాయితీలు ఏ విధంగా అభివృద్ధి చెందాయని నిలదీశారు. ఈ విషయంపై సభలో మాట్లాడుతున్న సర్పంచ్ మల్లికార్జునరావును గండిగుండం సర్పంచ్ గన్రెడ్డి శ్రీను నిలవరించడానికి ప్రయత్నించగా ఇది ప్రతిపక్షాల వాదన కాదని సర్పంచ్‌ల ఆవేదనని ఘాటుగా సమాధానం చెప్పారు. పాలవలస సర్పంచ్ నాగోతి అచ్చియ్యామ్మ నరిసమ్మ మాట్లాడుతూ పాలవలసలో జగనన్న ఇల్లు మంజూరైన ఇంతవరకు బిల్లులు మంజూరు కాలేదని శాసనసభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శారద ప్రియాంక, వైస్ ఎంపీపీలు పాండ్రంకి శ్రీను, బోట్ట ధనలక్ష్మి జడ్పిటిసి కోరాడ వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాపురం గ్రామపంచాయతీలో ఫ్యామిలీ ఫిజీషియన్ సేవలు

పద్మనాభం, నవంబర్ 3 ప్రభాతవార్త



పద్మనాభం మండలం కృష్ణాపురం గ్రామపంచాతీలో గురువారం రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డా.బాలాజీ ఆధ్వర్యంలో 65 మంది రోగులకు ఫ్యామిలీ ఫిజీషియన్ సేవలు అందిం చారు. ఈ సందర్భంగా రోగులను పరీక్షించిన ఆరోగ్య కేంద్రం డాక్టర్ రోగులకు మందులను ఇతర పరీక్షలను నిర్వహించి సూచనలు చేసిరి ఈ వైద్య సేవలకు ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది స్థానిక ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## అయ్యన్న అక్రమ అరెస్టుపై టీడీపీ ఆందోళన ... నిరసన

నక్కపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర బీసీ నాయకులు, మాజీ మంత్రి, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్న పాత్రుడు, తనయుడు రాజేష్‌లను అక్రమ అరెస్టులను టీడీపీ తీవ్రంగా ఖండించింది. ఈ అరెస్టులను నిరసిస్తూ టీడీపీ నియోజకవర్గపు స్థాయిలో గురువారం ఆందోళన చేపట్టారు. నక్కపల్లి ఎన్టీఆర్ విగ్రహం వద్ద పోలీసులు చర్యలను ఖండిస్తూ రాష్ట్ర ప్రభుత్వం వైఖరిని నిరసిస్తూ ఆందోళన చేపట్టారు. ముందుగా ఎస్ఐ శిరీషా సిబ్బందితో టీడీపీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, తన పార్టీ కార్యకర్తల కదలికలను గమనిస్తూ ఆందోళన చేపడితే అరెస్టులు చేస్తామని హెచ్చరించడంతో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నే నిరసనలు చేపట్టారు. రాష్ట్ర టీడీపీ మహిళా అధ్యక్షురాలు, నియోజకవర్గపు ఇన్‌చార్జి పోలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని ఇది దారుణమని, తెల్లవారు జామున పోలీసులు ఇంట్లోకి చొరబడి తీసుకెళ్లడం సరైనది కాదని, దీన్ని ఖండిస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ తీరుపైన టీడీపీ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అరెస్టు చేసిన అయ్యన్నను తక్షణమే విడుదల చేశారు. అరెస్టు చేసిన అయ్యన్నను తక్షణమే విడుదల చేయాలని, సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో చేపట్టిన ఆందోళనలో టీడీపీ మండల శాఖ ఎస్.రాయవరం అధ్యక్షులు అమలకంటి అబద్దం గుర్రం రామకృష్ణ, గింజాల లక్ష్మణరావు, గోసల చినతాతారావు, మీగడ సత్యనారాయణమూర్తి, వైయిబోయిన వెంకటరమణ, అల్లాడ సన్యాసిరావు, అల్లాడ తాతారావు, డా.గణేష్, కొప్పిశెట్టి వీరబాబు, అడ్డూరి లోవరాజు, పెద్దిరెడ్డి రమేష్, నగిరెడ్డి రమణ, మాజీ జెడ్పీటీసీ, కొప్పిశెట్టి కొండబాబు, అకేటి శాంతి, సత్యనారాయణ, పిక్కి కోదండరావు, రాంబాబు, గంగరాజు, కోసూరి శ్రీను, మడతా రాంబాబు, ప్రగడ వీర్రాజు, జగదీష్, సీనియర్ పార్టీ నాయకులు అల్లాడరాము, టీడీపీ అధికార ప్రతినిధి, కర్రి వెంకట సత్యనారాయణ, ఉద్దండపురం రమణ, శివాజీ అప్పలరాజు, వంగలపూడి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీరును అభినందించిన వృద్ధురాలు

నక్కపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త



పింఛన్ ఇస్తారా లేరా అనే ఆందోళనతో ఉన్న నాకు పింఛన్ ఇచ్చేందుకు వచ్చి నందుకు శభాష్ అంటూ ఆ వృద్ధురాలు ఆ వాలం టీరును అభినందించిన సంఘటన. మండలంలోని డిఎల్‌పురం కి చెందిన కిల్లాడ నూకాలమ్మ అనారోగ్యం తో విశాఖలో చికిత్స పొందుతుండగా వారికి పింఛన్ అందజేసేందుకు విశాఖకు వాలంటీరు ప్రసాదుల శివలక్ష్మి వెళ్లి పింఛన్ అందజేసింది. శివలక్ష్మి చేసిన సాహసాన్ని సర్పంచ్ కిల్లాడ కృష్ణ, ఎంపిటీసీ కె.కాసులు, మాజీ ఎంపిటీసీ గింజాల వెంకటరమణ, కార్యదర్శి నర్సింగరావులు అభినందించారు.

## చిన్నతరహా పరిశ్రమలు నెలకొల్పండి... కేంద్ర మంత్రికి వినతి

నక్కపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త



చిన్న తరహా పరిశ్రమలను గ్రామీణ ప్రాంతాల్లో నెలకొల్పే విధంగా నిరుద్యోగులను ప్రోత్సహించేటట్టు కృషి చేయాలని విశాఖ పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి మురళీధరన్‌కు వినతిపత్రం అందజేశారు. అనకాపల్లి వచ్చిన మంత్రిని నక్కపల్లి ఎఫ్‌పిఓ సిఇఓ గింజాల అప్పారావు కలిసి పిఎంఎఫ్ఎంఇ, జిపి జెఇఎంల గురించి కేంద్ర మంత్రికి వివరించారు. ప్రధాన మంత్రి ప్రవేశ పెట్టే ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని మంత్రి సూచించారు. రైతు పండించే పంటలపైగిట్టు బాటు ధర అందించే విధంగా చైతన్య పరుస్తున్నామని మంత్రికి చెప్పారు. ఎఫ్‌పిఓకి స్వంత భవనం ఏర్పాటు చేసేటట్టు కృషి చేయాలని అప్పారావుతో పాటు సిహెచ్ నాగేశ్వరరావు, బిజేపి జిల్లా అద్యక్షులు డా.విక్రమ్‌లు ఉన్నారు.

## సుడి దోమ నివారణ చేపట్టాలి : శాస్త్రవేత్త భవాని

నక్కపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త

వరిలో సుడిదోమ ఉద్రిక్తత ఎక్కువగా ఉందని, శాస్త్రీయ పద్ధతిలో నివారణ చేపట్టేందుకు రైతులు చర్యలు చేపట్టాలని విశాఖ ఏరువాక ప్రధాన శాస్త్రవేత్త బి.భవానీ సూచించారు. గురువారం మండలంలోని చినదొడ్డిగల్లు, గొడిచెర్ల, ఉద్దండపురం, పెదదొడ్డిగల్లు గ్రామాల్లో పర్యటించి దోమ ఉధృతిపై రైతులకు సూచనలు ఇచ్చారు. ఈ సుడిదోమ నివారణకు మెట్రోజిన్ 50 డబ్ల్యుఎస్‌ను 6 గ్రాములు లీటర్ నీటిలో కలిపి 200 గ్రాముల లేదా డైనో టీఫ్యూరాన్ 20 ఎస్‌జి 4 గ్రాములు, ఎకరాకు 80 గ్రామలను 200 లీటర్ల నీటిలో కలిపి దుబ్బు మొదళ్ల వద్ద బాగా తడిచేలా పిచికారి చయాలని సూచించారు. అవసరంను బట్టి పొలంలో నీరును తీసి సాయంత్రం సమయంలో పిచికారి చేయాలన్నారు. వ్యవసాయాధికారి ఉమాప్రసాదు, ఎఇవో సత్యనారాయణ, ఆర్‌బికె సిబ్బంది ఉన్నారు.

## తెలుకుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తా : దాడి సత్యనారాయణ

**భీమునిపట్నం, నవంబర్ 3, ప్రభాతవార్త**



విశాఖ జిల్లా పరిధిలో ఉన్న అన్ని తెలుకుల కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కృషి చేస్తున్నామని అఖిల గాండ్ల తెలుకుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు, విశాఖ నగర మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ స్పష్టం చేశారు. బుధవారం తగరపువలస, వైజాగ్ ఎంపీపీ కాలనీ ఏరియాలలో బ్యాంకు లోన్లు మంజూరైన వ్యాపారస్తులకు లోన్ శాంక్షన్, చెక్కులను తన చేతులమీదుగా అందజేశారు. జిల్లా సంఘం సిటీ తెలుకుల సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో దాడి సత్యనారాయణ మాట్లాడారు. తెలుకుల కుటుంబాలు వ్యాపారాలు పెట్టుకోవడానికి ముందుకు వస్తే రూ.3,50,000వేలు సబ్సిడీతో కూడుకున్న రూ.10లక్షలు లోను కింద మంజూరు చేయిస్తామన్నారు. సిటీ సంఘం అధ్యక్షుడు నేరెళ్ల అప్పలనారాయణరాజు మాట్లాడుతూ ఇప్పటికే సిటీ పరిధిలో పదిమంది తెలుకుల కులస్తులకు రూ.10 లక్షలు చొప్పున మంజూరు చేయించడానికి బ్యాంకు అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. ట్రస్ట్ బోర్డు చైర్మన్ కల్లేపల్లి కూర్మనాథ్ మాట్లాడుతూ రానున్న కార్పొరేషన్ నిధులతో కూడా తెలుకుల వ్యాపారస్తులకు ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు. వ్యాపారస్తులకు రుణాలు మంజూరు చేయించడానికి శ్రీకారం చుట్టి అటు ప్రభుత్వ అధికారులతోనూ ఇటు బ్యాంక్ అధికారులను ఒప్పించి రుణాలు మంజూరుకి కష్టపడి పనిచేస్తున్న సిటీ సంఘం ప్రధాన కార్యదర్శి జామీ అప్పలరాజును నాయకులందరూ అభినందించారు. జిల్లా ఆర్గనైజింగ్ అధ్యక్షులు గొట్టిపల్లి వెంకట్రావు, కన్వీనర్ ఎన్నేటి తాతారావు, ప్రధాన కార్యదర్శి బోయిదాపు రామారావు, కోశాధికారి ఎన్నేటి సన్యాసిరావు, జేఏసీ కన్వీనర్ వీరవెల్లి పెదబాబు సిటీ సంఘం నాయకులు పోలిపల్లి అప్పలరాజు సారిక బుచ్చిబాబులు పాల్గొన్నారు.

## యథేచ్ఛగా ప్రభుత్వ భవనాలు ఆక్రమణ, అమ్మకం : టీడీపీ నేత పిట్ట సురేష్

**పద్మనాభం, నవంబర్ 3, ప్రభాతవార్త**



ప్రభుత్వ భూమి, ప్రైవేటు భూమి, ప్రభుత్వ భవనం, ప్రైవేటు భవనం, కాదేదీ కబ్జాకు అనర్హం అన్న చందంగా వైసిపి నేతల వ్యవహారం ఉందని, భీమిలి టిడిపి పార్లమెంటరీ సెక్రటరీ పిట్టసురేష్ అన్నారు. వైసిపి నేతలు తమ అధికారం దోచుకుని దాచుకోవడానికి మాత్రమే వినియోగిస్తున్నారని ఆయన అన్నారు. ఇటీవల విశాఖ జిల్లా పద్మనాభం మండలం రేవిడి పంచాయితీలో ఏకంగా ప్రభుత్వ భవనాన్నే కబ్జాచేసిన వైనం ఇందుకు నిదర్శనం. పంచాయితీ పరిధిలో బర్లపేటలో ప్రభుత్వ నిధులతో నిర్మించిన కమ్యూనిటీ భవనాన్ని కబ్జాచేసి నివాసయోగ్యంగా మలిచి అమ్ముకొని సొమ్ము చేసుకున్నారని దీనిపై ప్రశ్నించాల్సిన అధికారులు సైతం వైసిపి నాయకులకు భయపడి మీనమేషాలు లెక్క పెడుతున్నారని ఈ విషయం స్థానిక నాయకుల నుండి నియోజకవర్గ స్థాయి నాయకుల వరకు తెలిసినా దొరికినోడికి దొరికినంత దండుకోమన్న చందంగా గుట్టుచప్పుడుగా వ్యవహారన్ని జరిపేశారని పిట్ట సురేష్ ఆరోపించారు. కంటికి కనిపిస్తున్న ప్రభుత్వ భవనాన్నే మాయం చేసిన వైసిపి నాయకులకు ప్రభుత్వ నిధులను దోచుకోవడం వెన్నతోపెట్టిన విద్యగా పేర్కొనడంలో అతిశయోక్తి లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు తగు చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో అధికారులు మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

## టిడిపి నాయకులను టార్గెట్ చేసిన వైసీపీ : బుద్దా

### అయ్యన్నపాత్రుడు, విజయ్‌ల అక్రమ అరెస్ట్‌లపై నిరసన

**యలమంచిలి, నవంబర్ 3 ప్రభాతవార్త**



మాజీ మంత్రి టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్న పాత్రుడు, అతని కుమారుడను అక్రమంగా అరెస్ట్ చేయడం అమానుషమైన చర్యని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా పార్టీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ బుద్దా నాగజగదీష్ అన్నారు. గురువారం యలమంచిలి పట్టణంలో జరిగిన నిరసన కార్యక్రమంలో భాగంగా రోడ్డుపై బైఠాయించి బుద్దా నాగజగదీశ్ నిరసన వ్యక్తం చేశారు. అదే విధంగా సీనియర్ టిడిపి నాయకులు, మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావును ముందుగానే హౌస్ అరెస్టు చేశారు. యలమంచిలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు ఆసుపత్రిలో నేలమీద కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా బుద్దా నాగజగదీశ్ మాట్లాడుతూ మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుని సిఐడి పోలీసులు అరెస్ట్ చట్ట విరుద్ధమన్నారు. మున్సిపల్ శాఖకు సంబంధించిన ప్రహరీ గోడకు సిఐడికి సంబంధం ఏమిటి అని ప్రశ్నించారు. ఇది ముమ్మాటికి జగన్ రెడ్డి కక్ష సాధింపు చర్య అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సిఐడిని అడ్డం పెట్టుకొని టిడిపి బిసి నేతలను టార్గెట్ చేసి అక్రమ కేసులు బనాయిస్తూ రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందన్నారు. తక్షణమే అయ్యన్నపాత్రుడు, ఆయన కుమారులను విడుదల చేయాలన్నారు. దొంగల రాజ్యం దోపిడి రాజ్యం, అక్రమ అరెస్టులను ఆపాలంటూ నినాదాలు చేశారు. అనంతరం పట్టణంలో టిడిపి కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించ ముందగా ర్యాలీకి అనుమతి లేదంటూ యలమంచిలి టౌన్ ఎస్సై సాపి నాయుడు రూరల్ ఎస్సై సన్నీ బాబు, పోలీస్ సిబ్బందితో ర్యాలీ నిర్వహిస్తున్న వారిని అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ తరలించారు. రాష్ట్ర కార్యదర్శి రమేష్ కుమార్, జిల్లా పార్టీ సభ్యులు విజయబాబు, నాగేశ్వరరావు పట్టణ పార్టీ అధ్యక్షుడు నాజీ, రూరల్ పార్టీ అధ్యక్షులు రాజు, జనపరెడ్డి నర్సింగరావు, పట్టణ పార్టీ కార్యదర్శి రమణ బాబు, రైతు అధ్యక్షులు సాంబశివరావు, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ దల్లమ్మ దేవి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై గిరిజన రైతులకు శిక్షణ

**యలమంచిలి, నవంబర్ 3 ప్రభాతవార్త**



ప్రకృతి వ్యవసాయాన్ని చేయడం ద్వారా వ్యవసాయంలో ఖర్చులు తగ్గించుకుంటూ ఆరోగ్యకర ఉత్పత్తులు సాధించాలని బీసీటీ, కృషి విజ్ఞాన కేంద్రం సస్యరక్షణ శాస్త్రవేత్త బండి నాగేంద్ర ప్రసాద్ కోరారు. గురువారం బిసిటి-కెవికెలో 52 మంది గిరిజన రైతులకు ప్రకృతి వ్యవసాయంపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. శిక్షణలో భాగంగా ప్రకృతి వ్యవసాయంలో తప్పనిసరిగా పాటించాల్సిన 9 సూత్రాలని వివరించారు. పెట్టుబడి లేకుండా ఉన్న వనరులతోనే, నేలను సారవంతం చేయడం ద్వారా ఆరోగ్యకరమైన పంట దిగుబడిని సాధించడానికి చేయవలసిన కార్యక్రమాలు వివరించారు. కెవికె క్షేత్రంలో సేంద్రియ బొప్పాయి సాగు, బంతిపూల సాగు, వర్మి కంపోస్టు తయారీ, దేశ వాళీ ఆవుల సంరక్షణ యూనిట్లను రైతులు సందర్శించారు. క్షేత్ర నిర్వాహకులు ఎస్.బాలమురలి, గిరిజన వికాస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పురుషోత్తం, రమ్య, పోతురాజు, రామకృష్ణ, 52 మంది రైతులు పాల్గొన్నారు.

## నేడు సర్వసభ్య సమావేశం

**పద్మనాభ నవంబర్ 4 ప్రభాతవార్త**

పద్మనాభ మండలం సర్వసభ్య సమావేశం మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఉదయం 11 గంటలకు స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు పద్మనాభ మండల ఎంపీడీఓ పి రాధ తెలిపారు. పద్మనాభ మండలం ఎంపీపీ కే రాంబాబు అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మండలంలో ఉన్న సర్పంచులు ఎంపీటీసీలు హాజరుకావాలని ఆహ్వానాలు పంపిరి సమావేశానికి మండలంలో ఉన్న ప్రభుత్వశాఖల అధికారులు విధిగా హాజరు కావాలని సూచించారు.


## అయ్యన్నపాత్రుడు అరెస్టు చట్ట విరుద్ధం

**పద్మనాభం, నవంబర్ 3 ప్రభాతవార్త**

పద్మనాభం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రివర్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడుకు అర్ధరాత్రి వేళ చట్ట విరుద్ధంగా నోటీసులు అందించకుండా పోలీసు బలగాలతో ఇంటిని చుట్టుముట్టి భయభ్రాంతులకు గురిచేసిన సిబిసిఐడి తీరు చట్ట విరుద్ధమని పద్మనాభం మండల పార్టీ అధ్యక్షులు కే.రమణ మాజీ జడ్పిటిసి కేదాసు మాజీ ఎంపిపి కే లీలావతి సీనియర్ నాయకులు ఎం నందిస్ పి నాయుడు తెలిపారు. ఇటువంటి చర్యలను ప్రజల గమనిస్తున్నారని పాలకులు అధికారులు తెలుసుకోవాలని తెలిపారు.

## సంప్రదాయ ప్రదర్శన

**విశాఖపట్నం, నవంబర్ 3 ప్రభాతవార్త**



ఎప్పటికప్పుడు మారుతున్న మనసుకు నచ్చే సాంప్రదాయత నుండి ఆధునికత వరకు ఫ్యాషన్ ప్రపంచానికి అద్దం పట్టే ప్రఖ్యాతి గాంచిన విస్తృత శ్రేణి డిజైనర్ ఫ్యాషన్ల సూత్ర తెచ్చింది అని కేవలం ఫ్యాషన్ వస్త్రాలనే కాక అందమైన జీవన సరళికి అనువైన ఎన్నో రకాల గృహ అలంకరణ వస్తువులు, వివాహాది శుభకార్యాలకు అవసరమైనవి, ఫర్నీచర్, హోమ్ ఫర్నీషింగ్స్, రియల్ జ్యువెల్స్ అన్నింటిని ఒకేచోట అందించుటకు విశాఖపట్నం లోని నోవాటెల్ హోటెల్ నందు వస్త్ర ప్రదర్శన ఈ నెల 4 వరకు (శుక్రవారం)తేదీ వరకు అమ్మకాలను ఏర్పాటు చేసిందని సూత్ర నిర్వాహకులు తెలిపారు.

## ఖాతాదారులు యూనియన్ బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

### యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ కె. నటరాజ్

**యలమంచిలి, నవంబర్ 3 ప్రభాతవార్త**



యూనియన్ బ్యాంక్ ఖాతాదారులు యూనియన్ బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని రీజనల్ హెడ్ కె.నటరాజ్ కోరారు. క్రెడిట్ క్యాంప్ నిర్వహణలో భాగంగా బ్యాంక్ ఖాతాదారులకు 5కోట్ల 50 లక్షలు రుణాలు మంజూరు పత్రాలు రుణగ్రహీతలకు అందజేశారు. యలమంచిలి క్లస్టర్‌లో భాగంగా గురువారం నరసింగపల్లి, యలమంచిలి, అడ్డరోడ్డు, ఎస్.రాయవరం, చిన దొడ్డిగల్లు, అచ్యుతాపురం మండలాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు వెసులుబాటు కల్పిస్తూ యూనియన్ బ్యాంక్ రుణాలు మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజనల్ హెడ్ నటరాజ్, అర్ ఎల్ పి అనకాపల్లి హెడ్ వై. శంకర, యలమంచిలి బ్రాంచ్ మేనేజర్ వి. ఎస్ బ్రహ్మనాయుడు, అడ్డరోడ్డు, ఎస్ రాయవరం బ్రాంచ్ మేనేజర్ ధర్మారావు, అచ్యుతాపురం బ్రాంచ్ మేనేజర్ డి.రాజేష్ బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ నేత అయ్యన్న అరెస్టు అప్రజాస్వామికం : పైలా ప్రసాదరావు

**మాడుగుల నవంబర్ 3 ప్రభాతవార్త**



మాజీ మంత్రి, సీనియర్ తెలుగుదేశం నేత చింతకాయల అయ్యన్నపాత్రుడు అరెస్టు అప్రజాస్వామికం, అన్యాయమని మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు విమర్శించారు. అర్ధరాత్రి సమయంలో పోలీసులు గోడదూకి ఇంటిలోకి వచ్చి అరెస్టు చేయడం దారుణమన్నారు. బీసీ నేతలపై ఈ ప్రభుత్వం కక్షగట్టి అణచివేత చర్యలకు పాల్పడుతోందన్నారు. ఉత్తరాంధ్రకు పెద్ద దిక్కుగా, అనేక ఉన్నత పదవులు అలంకరించి గౌరవం సంపాదించుకున్న అయ్యన్న పాత్రుడు, వారి కుటుంబ సభ్యుల పట్ల పోలీసులు అనుచితంగా ప్రవర్తించడం బాధాకరమని అన్నారు. అయ్యన్న పాత్రుడు కుటుంబానికి మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం శ్రేణులు అండగా ఉంటాయని అన్నారు. ఈ ప్రభుత్వ అరాచకాలకు త్వరలోనే ప్రజా కోర్టులో మూల్యం చెల్లించుకోక తప్పదని పేర్కొంటూ అయ్యన్న పాత్రుడు అరెస్టును పైలా ప్రసాదరావు ఖండించారు.

## పారిశుధ్యం మరింత మెరుగుపరచండి

**మాడుగుల నవంబర్ 3ప్రభాతవార్త**



పంచాయతీలో పారిశుధ్యాన్ని మరింత మెరుగు పరచాలని ఎండిఓ మీనా కుమారి ఆదేశించారు. గురువారం ఆమె మాడుగుల మండలం జంపిన సత్యవరం గ్రామాల్లో పర్యటించి స్థానికంగా నెలకొన్న పారిశుధ్యాన్ని పరిశీలించి సచివాలయ సిబ్బందితో సమావేశమై చర్చించారు. ఈ నెల 5 6 తేదీల్లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆయా గ్రామాల్లో పర్యటించనున్న నేపథ్యంలో ముందుగా ఆమె గ్రామాల్లో పరిస్థితిని పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. ఉపముఖ్యమంత్రి గడపగడపకు వెళ్తున్నందున ప్రతి వీధి కూడా పరిశుభ్రంగా ఉండాలని ఎక్కడ కూడా ఎటువంటి ఇబ్బందులు తారస పడకూడదని ఆదేశించారు. ఈ సందర్భంగా గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో అనుసరించాల్సిన విధానాలను ఆమె చర్చించారు. అలాగే ఆయా గ్రామాల్లో ఉన్న స్వచ్ఛ భారత షెడ్‌లు కూడా ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో వాలంటీర్లు, ప్రజాప్రతినిధులతో సమావేశమై ఉప ముఖ్యమంత్రి కార్యక్రమం గురించి చర్చించారు.

## అయ్యన్న అరెస్టు నిరసనగా చోడవరంలో దేశం ధర్నా

### మాజీ ఎమ్మెల్యేలతో పాటు పలువురు అరెస్ట్


**చోడవరం నవంబర్ 3 ప్రభాతవార్త**



మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ పొలిట బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్న పాత్రుడును గురువారం తెల్లవారుజాము న నాలుగు గంటలకు సిఐడి పోలీసులు నర్సీపట్నంలో ఆయన స్వగృహం నందు అరెస్టు చేయడం పట్ల చోడవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నిరసన వ్యక్తం చేసింది. అయ్యన్నపాత్రుడు అరెస్టుపై రాష్ట్రమంతటా దావానుల వ్యాపించన నిభజంలో చోడవరం మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు ఆధ్వర్యంలో చోడవరం నియోజకవర్గంలో కార్యకర్తలు అందరూ చోడ వరం పార్టీ ఆఫీసుకు చేరుకొని చోడవరం పురవీధులలో భారీగా ర్యాలీ నిర్వహించి ప్రభుత్వంపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై వ్యతిరేక నినాదాలు చేస్తూ చోడవరం మెయిన్ రోడ్డు పంచాయతీ కార్యాలయం వద్ద నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ అయ్యన్నపాత్రుడు పై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడం చాలా దుర్మార్గమైన చర్య అని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన విధానంపై అయ్యన్నపాత్రుడు పదేపదే ప్రశ్నిస్తున్నారని వారిపై కేసులు పెట్టి శునకానందం పొందుతున్నారని మండిపడ్డారు. అయ్యన్నపాత్రుడనే అరెస్టు చేస్తే, కేఎస్ ఎన్ రాజు భయపడి పోతాడు క్రింది స్థాయి క్యాడర్ అంతా భయపడిపోద్దని సిఎం జగన్మోహన్ రెడ్డి భ్రమలో ఉన్నారని, తప్పు చేసిన వారు భయపడతారు తప్ప తప్పు చేయని వారు భయపడాల్సిన పనిలేదని ఆయన అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి 12 కేసులలో ఉన్నారని అక్రమస్తుల కేసులలో ఇరుక్కున్నారని ఇవన్నీ ఈడీ అటాచ్మెంట్ చేశారని తెలిపారు. మీరు 16 నెలలు జైలులో ఉన్నారని మీకు లాగే అందరూ జైలుకు వెళ్లాలని ఈ విధంగా మీరు ప్రవర్తిస్తున్నారని ఎద్దేవ చేశారు. ప్రజల మనసులు గెలుచుకునే ప్రయత్నం చేయండి తప్ప ప్రజలను భయపెట్టి నిర్వీర్యం చేసి ప్రశ్నించే గొంతు నొక్కి పరిపాలన చేయాలంటే పొరపాటే అది మీకు గ్రహపాటేనని త్వరలో తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. న్యాయస్థానంలో అయ్యన్నకు న్యాయం జరుగుతుందని అత్యుత్సాహం ప్రదర్శించిన పోలీసులపై కూడా చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ఆందోళన చేస్తున్న సీఐ మాజీ ఎమ్మెల్యే రాజు, కోడూరు నియోజకవర్గం ఇన్చార్జి బత్తుల తాతయ్య బాబు, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు, గూనూరు పేద తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు బొడ్డేడ నాగ గంగాధర్ సీఐ శ్రీనివాస్ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించి వ్యక్తిగత పూచిపై విడుదల చేశారు.

## అయ్యన్న అరెస్టు నిరసనగా మాడుగుల దేశం ర్యాలీ, పలువురి అరెస్టు

**మాడుగుల నవంబర్ 3 ప్రభాతవార్త**



మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ నేత చింతకాయల అయ్యన్నపాత్రుడు గురువారం తెల్లవారుజామున సిఐడి పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడం అన్యాయమని మాడుగుల మండల తెలుగుదేశం పార్టీ మండిపడింది. గురువారం మాడుగుల బస్టాండ్ ఆవరణలో వారు నిరసన తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశ నాయకులు మాట్లాడుతూ అయ్యన్న వెంటనే తండ్రి కొడుకులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నేపథ్యంలో మాడుగుల పోలీసులు ఆందోళన చేస్తున్న దేశం నేతలను అరెస్ట్ చేసి సొంత పూచి కత్తుపై విడుదల చేశారు. అరెస్ట్ అయిన వారిలో ఆ పార్టీ నాయకులు పుప్పాల అప్పలరాజు, గుంటూరు దేముడు లెక్కలు కాశి బాబు వీ రంజిత్ వర్మ పిఎస్ఎన్ రాజు, వడ్డే రాజకుమార్ ఎంపీటీసీ బీసీల శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## చోడవరంలో న్యాయ విజ్ఞాన సదస్సు

**చోడవరం నవంబర్ 3 ప్రభాతవార్త**



జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం చోడవరం కోర్టు సముదాయంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి డ్రగ్స్ సంబంధించిన చట్టం గురించి అవగాహన కల్పించారు అలాగే ఉచిత న్యాయ సహాయ పథకాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చోడవరం సీనియర్ సివిల్ జడ్జ్ సత్తి అరుణశ్రీ జూనియర్ సివిల్ జడ్జి డి ఉమాదేవి బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి ప్రకాశరావు తోపాటు అధ్యాపకురాలు వెంకటలక్ష్మి ఉషోదయ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

## రైతులకు శిక్షణ

**నక్కపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త**



మండలంలోని ఉద్దంపురం వద్ద ఫుడ్ ప్రాసెసింగ్ పైన రైతులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. సంస్థ సిఇవో గింజాల అప్పారావు మాట్లాడుతూ 12 రోజుల పాటు ఈ శిక్షణ నాబార్డు, సహకారంతో ఎన్‌విడిఎస్ పర్యవేక్షణలో పూతరేకుల తయారీపై ప్రధానంగా శిక్షణను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాబార్డు డిడిఎం శ్రీనివాసరావు జోగినాయుడు, గ్రామ సర్పంచ్, పొడగట్ల వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ బచ్చల రాజు, ఉద్యాన వన అధికారి ఉమామహేశ్వరి, ఎన్‌పిఓ రాఘవకుమారిలు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతపు మహిళలు కుటీర పరిశ్రమల ద్వారా అభివృద్ధి చెందాలని వివరించారు.

## పట్టభద్రుల ఓటర్ల నమోదుకు సహకరించండి : తహశీల్దార్

**నక్కపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త**



పట్టభద్రుల ఎంఎల్‌సీ ఎన్నికల నేపథ్యంలో అర్హత కలిగిన ఓటర్లను చేర్పించే విషయంలో రాజకీయ పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, ఉద్యోగుల సహకరించాలని తహశీల్దార్ సుబ్రహ్మణ్యం శాస్త్రి కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సాయంత్రం ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఓటర్ల నమోదుపైన సమావేశం ఏర్పాటు చేసి చర్చించారు. ఈ నెల 7వ తేదీతో నమోదు ప్రక్రియ పూర్తవుతుందని దీన్ని దృష్టిలో పెట్టుకుని పట్టభద్రులందరూ నమోదు చేసుకునేటట్టు ప్రయత్నించాలని అన్నారు. ఈ సమావేశంలో ఎండివో దెందుకూరి సీతారామరాజు,ఎంఇవో డివిడి ప్రసాదు, డిటి నీరజ, అర్ఇలు ప్రసాదు, నర్సింగరావులు ఉన్నారు.

## ప్రధాని సభకు తరలివెళ్దాం : ఎమ్మెల్యే గొల్లబాబూరావు

**నక్కపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విశాఖలో నిర్వహించే ప్రధాని మోదీ బహిరంగ సభను జయప్రదం చేసేందుకు ప్రతీ ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్యే గొల్లబాబూరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అడ్డురోడ్డు క్యాంపు కార్యాలయంలో గురువారం సాయంత్రం పార్టీ నియోజకవర్గపు నాయకులతో మాట్లాడారు. నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు కదలి వెళ్లేటట్టు గ్రామాల వారీగా ఎమ్మెల్యే చర్చించారు. ఒక గ్రామం నుంచి వంద మందికి తగ్గకుండా అన్ని గ్రామాల నుంచి సభకు తరలించేటట్టు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ చిక్కాల రామారావు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి దత్తుడు బాబు, పార్టీ నాయకులు పైల రమేష్, సింహాచలం దేవస్థానం ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషా రత్నం, శ్రీపతిరాజు, ధనిశెట్టి బాబూరావు శీరం నర్సింహమూర్తి, లొడగల చంద్రరావు, ఇసరపు తాతారావు, సూరకాసుల గోవిందు, మల్లె లోవరాజు, గొర్ల నర్సింహమూర్తి, బచ్చల రాజు, నల్లల రామకృష్ణ దేవవరపు రాజకన్న, గొర్ల బాబూరావు, మామిడి చంటి, యలమంచిలి తాతాబాబులు ఉన్నారు.

## అయ్యన్న అరెస్టుకు నిరసన

**విశాఖపట్నం, నవంబర్ 3 ప్రభాతవార్త**



అయ్యన్నపాత్రుడు, ఆయన కుమారుడు రాజేష్ అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద విశాఖ దక్షిణానికి ఇన్‌చార్జ్ గండి బాబ్జి, నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో విశాఖ దక్షిణ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండి బాబ్జి, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, టిడిపి ఫోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శులు బండారు అప్పలనాయుడు, పుచ్చా విజయ్ కుమార్, పార్లమెంటరీ ఉపాధ్యక్షురాలు తోటరత్నం, కార్పొరేటర్ గొలగని వీరారావు, తెలుగు యువత అధ్యక్షుడు తాతాజీ, నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బీసీ వ్యతిరేక ప్రభుత్వం, టీడీపీ నాయకులపై పోలీసుల జులుం, అయ్యన్న అంటే జగన్‌కు భయం, ఉత్తరాంధ్రలో భూకబ్జాలు, ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టడం, అక్రమ మైనింగ్, గంజాయి మాఫియా, వంటి ముమ్మాటికి అయ్యన్న ఖండిస్తున్నందుకు అరెస్టు చేశారు.

## గొంతు కోసుకొని వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**ఆరిలోవ, నవంబర్ 3, ప్రభాతవార్త**



ఆరిలోవ అంబేద్కర్‌నగర్‌లో ఓ వ్యక్తి చాకుతో తనకు తానే గొంతు కోసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. ఆరిలోవ శాంతిభద్రతల ఎస్.ఐ. జి.అప్పారావు తెలిపిన వివరాలు మేరకు బొసి రాంబాబు(39) ఆరిలోవ సుందరయ్యనగర్ తన అత్తావారింట్లో కుటుంబసభ్యులతో కలిసి నివాసముంటూ పెయింటింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి భార్యతో పాటు కొడుకు, కూతురు ఉన్నారు. ఎప్పటికప్పుడు కుటుంబికులతో తగదాలు ఉండడంతో గురువారం ఉదయం అంబేద్కర్ నగర్ కూడలిలో గల ప్రాథమిక పాఠశాలకు ఆనుకొని ఉన్న ఖాళీ స్థలంలో రాంబాబు చాకుతో తనకు తానే గొంతు కోసుకున్నాడు. దీంతో స్థానికులు ఆరిలోవ పోలీసులకు సమాచారం అందించడంతో సంఘట స్థలానికి చేరుకొని పోలీసులు రాంబాబును 108 అంబులెన్స్‌లో కెజిహెచ్ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ కలహాలు కారణంగా గత ఏడాది ఇదే మాదిరిగా గొంతు కోసుకున్నాడని పోలీసులు తెలిపారు. గొంతుకు శస్త్ర చికిత్స చేయడంతో ప్రస్తుతం రాంబాబు పరిస్థితి బాగానే ఉందని, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని పోలీసులు తెలిపారు. ఈ కేసు సీఐ ఇమ్మాన్యుయేల్ రాజు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## మహా కాలభైరవ స్వామి దర్శనం.. పవిత్రం

**విశాఖపట్నం, ప్రభాతవార్త**

సింహాచలంలో భైరవకోనలో కాలభైరవస్వామి దర్శనం సర్వ పాప నాశినిగా భక్తులు భావిస్తారు. కాలభైరవా నమోస్తుతే... కాశీ విశ్వేశ్వరా నమో స్తుతే... ఈ కాలభైరవ స్వామి పుట్టుకకు సంబంధించిన ఆసక్తికరమైన కథ శివపురాణం ద్వారా తెలియవచ్చినది.

**కాలభైరవ ఆవిర్భావం...**

ఒకసారి శివుడు బ్రహ్మలు మాట్లాడుకుంటున్నారు. ఆ మాటలు కాస్తా వాదోపవాదాలుగా మారాయి. బ్రహ్మ దేవుడు నేను సృష్టికర్తను... పరబ్రహ్మ స్వరూపుడను.. నేను చెప్పినట్లుగానే మీరంతా నడుచుకోవాలి... అన్నాడు. దానికి శివుడు సమ్మతించలేదు. దాంతో వారి మధ్య వాదం పెరిగింది. బ్రహ్మదేవుడు శివుని తూలనాడడం ప్రారంభించాడు. శివుడి కోపం పట్టలేక హూంకరించాడు. ఆ హూంకారం నుంచి ఒక భయంకరమైన రూపం ఆవిర్భవించింది. మహోన్నత కాయముతో మూడు నేత్రాలతో, త్రిశూలము, గద, ఢమరుకం వంటి ఆయుధాలను చేతులతో ధరించి కనిపించిన ఆ మహోన్నత రూపమే శ్రీ కాలభైరవుడు. హూంకారంతో జన్మించిన కాలభైరవుడు తన జననానికి కారణం చెప్పుమని శివుడ్ని కోరాడు. శివుని ఆజ్ఞ మేరకు కాలభైరవుడు బ్రహ్మదేవుని ఐదు శిరస్సులలో మధ్యన ఉన్న ఐదవ శిరస్సును ఖండించాడు. దీనితో బ్రహ్మదేవుని గర్వం అణిగిపోయింది. తిరిగి కాలభైరవుడు శివుని చెంత నిలిచాడు. నీవు బ్రహ్మదేవుని శిరస్సును ఖండించడం వల్ల నీకు బ్రహ్మహత్యాపాతకం సోకింది. కనుక నీవు బ్రహ్మ కపాలాన్ని చేతిలో ధరించి తీర్థయాత్రలు చేయు... అని శివుడు సలహా ఇచ్చాడు. నీవు బ్రహ్మదేవుని శిరస్సును ఖండించడం వల్ల నీకు బ్రహ్మ హత్యాపాతకం సోకింది. కనుక నీవు బ్రహ్మ కపాలాన్ని చేతిలో ధరించి తీర్థయాత్రలు చేయి అని శివుడి సలహా ఇచ్చాడు.

**కాలభైరవుడు కాశీ క్షేత్రపాలకుడు..**

కాలభైరవుడు బ్రహ్మ హత్యాపతకాన్ని తొలగించుకోవడం కోసం బ్రహ్మ కపాలాన్ని చేతిలో ధరించి క్షేత్ర పర్యటన ప్రారంభించాడు. ఎన్ని క్షేత్రాలు పర్యటించినా తనకు సోకిన పాతకం విడవనందున మహావిష్ణువు వద్దకు వెళ్లి ఆయన్ను ప్రార్థించుతాడు. అందుకు కాలభైరవా నీవు శివుని పుత్రుడివి. కనుక శివునితో సమానం. బ్రహ్మదేవుని గర్వం అణచడానికి జన్మించిన వాడవు. నీవు ఎన్ని యాత్రలు చేసినా ఉపయోగం ఉండదు. నీవు కాశీ క్షేత్రానికి వెళ్లు, కాశీక్షేత్రంలో అడుగు పెట్టినంతనే నీ బ్రహ్మహత్యాపాతకం భస్మమైపోతుంది. అని సలహా మహావిష్ణువు ఇచ్చాడు. దీంతో కాలభైరవుడు కాశీ చేరుకున్నాడు. ఆయన బ్రహ్మహత్యాదోషం పోయింది. బ్రహ్మ కపాలాన్ని కాశీలో పూడ్చి పెట్టాడు. బ్రహ్మ కపాలం పూడ్చి పెట్టిన చోట ఏర్పడిన తీర్థమే నేటి కాశీలోని కపాల మోక్ష తీర్థం. తర్వాత కాలభైరవుని చూసి శివుడు కాలభైరవా... నీవు ఇక్కడే కొలువుదీరి క్షేత్రపాలకుడిగా బాధ్యతలు చేపట్టు. ముందుగా నీకే పూజలు జరుగుతాయి. నీ తరువాతనే నాకు పూజలు జరుగుతాయి అని శివుడు పలికాడుప. దీనితో కాలభైరవుడు కాశీ క్షేరంలో కొలువు దీరి క్షేత్రపాలకునిగా పూజలందుకొంటున్నాడు.

# బొమ్మ బ్లాక్‌బస్టర్ హిట్ అవ్వాలి

## హీరో నాగశౌర్య

విజయీభవ ఆర్ట్స్ పతాకంపై నందు విజయ్‌కృష్ణ హీరోగా, యాంకర్‌గా రెండు తెలుగు రాష్ట్రాల్లో స్పెషల్ ఇమేజ్‌ను సొంతం చేసుకున్న రష్మిగౌతమ్ హీరోయిన్‌గా రాజ్‌విరాట్‌ను దర్శకుడిగా పరిచయంచేస్తూ ప్రవీణ్ పగడాల, బోసుబాబు నిడుమోలు, ఆనంద్‌రెడ్డిమద్ది, మనోహర్‌ఎడ్డి యెడ




సంయుక్తంగా నిర్మించిన చిత్రం బొమ్మ బ్లాక్‌బస్టర్... ఈసినిమాలోని పాటలకు, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైంది. ఈసందర్భంగా ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించారు.. ముఖ్యఅతిథిగా ప్రముఖ హీరో నాగశౌర్య మాట్లాడారు.. మంచి కథతో వస్తున్న ఈసినిమా ట్రైలర్, పాటలుచూస్తుంటే ఈసినిమా చూడాలనిపిస్తోందన్నారు. థియేటర్ల నుంచి వచ్చిన ఆర్టిస్టులు అందరినీ, ఈసినిమాకు తీసుకువచ్చి వారికి అవకాశం కల్పించటం చాలాగ్రేట్ అన్నారు. హీరోహీరోయిన్లు అందరూ చాలా బాగా నటించారన్నారు..మంచి కంటెంట్‌ను నమ్ముకుని తీసిన దర్శక, నిర్మాతలకు యూనిట్‌కు అందరినీ ఈసినిమా టైటిల్ మాదిరే ఈసినిమా బిగ్ బ్లాక్‌బస్టర్ అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుతున్నానని అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు విమల్‌కృష్ణ, సుడిగాలి సుధీర్, చిత్ర హీరోనందు, చిత్ర నిర్మాతలు బోసుబాబు నిడుమోలు, ప్రవీణ్ రెడ్డి, ఆనంద్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, హీరోయిన్ రష్మీగౌతమ్, చిత్ర దర్శకుడు రాజ్ విరాట్, సంగీత దర్శకుడు ప్రశాంత్ ఆర్ విహారి తదితరులు మాట్లాడారు.



న్యూ ఫోటోలుక్ కాజల్ అగర్వాల్

# జెట్టి లో విజువల్స్ ఆశ్చర్యపరిచాయి: దర్శకుడు మలినేని గోపీచంద్

వర్ధిన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వేణు మాధవ్ కోనిర్మాతగా, సుబ్రహ్మణ్యం పిచ్చుక దర్శకత్వంలో రూపొందిన చిత్రం జెట్టి.. మాన్యం కృష్ణ, నందితా శ్వేత జంటగా, శివాజీరాజా, కన్నడ కిషోర్ తదితరులు కీలకపాత్రల్లోనటించిన ఈసినిమా నవంబర్ 4న రిలీజ్ కానుంది.. జెట్టి మూవీ ట్రైలర్‌ను సక్సెస్‌ఫుల్ దర్శకుడు మలినేని గోపీచంద్ వీరసింహారెడ్డి సెట్స్‌లో లాంచ్ చేశారు.. ఈసందర్భంగా దర్శకుడు గోపీచంద్ మలినేని మాట్లాడారు. జెట్టిట్రైలర్‌లో కొన్ని విజువల్స్ నన్ను ఆశ్చర్యపరిచాయని



అన్నారు. చాలా రియలిస్టిక్ అప్రోచ్‌తో మత్స్యకారుల జీవితాలను తెరమీదకు తెచ్చిన విధానం బాగుం దన్నారు. ఈ కథలో మట్టివాసనలు తెలుస్తున్నాయి. వీరి ప్రయత్నం విజయవంతం కావాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈసినిమాతో హీరోగా పరిచయం అవుతున్న కృష్ణకు దర్శకుడు సుబ్రహ్మణ్యం పిచ్చుకకు అభినందనలు అన్నారు. కార్యక్రమంలో హీరో మాన్యం కృష్ణ, దర్శకుడు సుబ్రహ్మణ్యం తదితరులు మాట్లాడారు.

# 'దోస్తాన్' టీజర్ రిలీజ్



శ్రీ సూర్యమూవీస్ క్రియేషన్స్ పతాకంపై సిద్ స్వరూప్, ఆర్ కార్తికేయ, ఇందు ప్రియ , ప్రియ పల్లవి నటీనటులుగా సూర్యనారాయణ అక్కమ్మగారి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం దోస్తాన్.. ఈచిత్రం టీజర్‌ను విడుదల చేశారు. ముఖ్యఅతిథిగా ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు బసిరెడ్డి టీజర్‌ను విడుదల చేశారు. వీరితోపాటు నిర్మాత పద్మిని నాగులప్లి, తుమ్మలపల్లి రామసత్య నారాయణ, మూసా ఆలీఖాన్‌తోపాటు చిత్రయూనిట్ సభ్యులు పాల్గొన్నారు.. బసిరెడ్డి మాట్లాడుతూ, దోస్తాన్ పేరుతో వస్తున్న ఈచిత్రం టీజర్ బాగుందన్నారు. మంచి కథను ఎంచుకుని తెరకెక్కించిన దర్శక, నిర్మాత సూర్యనారాయణకు ఈసినిమా బిగ్ హిట్ అవ్వాలన్నారు. అలాగే ఈసినిమాకు పనిచేసిన టీం అందరికీ మంచి పేరు రావాలని కోరుతూ ఆల్‌దిబెస్ట్ అని తెలిపారు. దర్శక, నిర్మాత సూర్యనారాయణ అక్కమ్మ మాట్లాడుతూ, సిద్ స్వరూప్ అందించిన కథ నచ్చటంతోఈచిత్రం చేయటం జరిగిందన్నారు.. అన్నివర్గాలను ఆకట్టుకునే ఈసినిమా పూర్తిచేయ టానికి 96 రోజులు పట్టిందన్నారు. త్వరలో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో చిత్ర హీరోసిద్ స్వరూప్, ఆర్‌కార్తికేయ, హీరోయిన్ ప్రియ వల్లబి మాట్లాడారు.

# డిసెంబర్ 2న రానున్న 'హిట్ 2'




క్షణం , గూఢచారి, ఎవరు వంటి వైవిధ్యమైన చిత్రాల్లో హీరోగా మెప్పించి మేజర్ చిత్రంతోపాన్‌ఇండియా రేంజ్‌లోతనదైన గుర్తింపు సంపాదించుకున్న వెర్సటైల్ హీరో అడివి శేష్, ఆయన కథనాయకుడిగా శైలేష్‌కలను దర్శకత్వంలో రూపొందుతున్న క్రైమ్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ హిట్ 2.. ఈచిత్రానికి మొదటి భాగంగా వచ్చిన హిట్ సినిమా ప్రేక్షకులను మెస్మరైజ్ చేసిన సంగతి తెలిసిందే.. ఇపుడు హిట్ 2 డిసెంబర్ 2న రాబోతోంది... గురువారం ఈసినిమా టీజర్‌ను విడుదల చేశారు.. హీరో అడివి శేష్ మాట్లాడుతూ, చాలా ఎగ్జయి టింగ్‌గా అన్పిస్తోందన్నారు. .నా జర్నీ గురించి ఆలోచిస్తున్నాను.. హీరోలందరికీ నచ్చే హీరో నేను.. క్షణం సినిమాకు ఎవరు సపోర్ట్ చేయ నపుడు బన్నీ ఇంత పెద్ద లెటర్ రాసి బ్యూటిఫుల్ సపోర్ట్ ఇచ్చారు. మహేష్‌సార్ నా క్షణం టీజర్ రిలీజ్ చేయటమే కాదు.. నాతో మేజర్ సినిమా చేసి పాన్ ఇండియా రేంజ్‌కు తీసుకెళ్లారని అన్నారు.చాలా హ్యాపీగా ఉంద న్నారు. నా ఫేవరేట్ హీరో నాని గూఢచారి, ఎవరు సినిమాల ట్రైలర్‌ను తనే లాంచ్ చేశార న్నారు. హిట్ వర్స్‌లోడిఫరెంట్ విజన్స్ ఉన్నాయని, అందుకనే హిట్2ను నేనుయాక్ట్ చేశానని అన్నారు. హిట్2 డిసెంబర్ 2న రానుందని చాలా ఎగ్జయిటింగ్‌గా ఉందన్నారు. కార్యక్రమంలో ఎడిటర్ గ్యారీ బిహెచ్, శ్రీనాథ్ మాగంటి, సినిమాటో గ్రాఫర్ మణికందన్, కోమలి ప్రసాద్, నిర్మాత ప్రశాంతి త్రిపురనేని, డైరెక్టర్ శేలేష్‌కొలను, మీనాక్షి చౌదరి, తదితరులు మాట్లాడారు.


# మట్టి కుస్తీ సెకండ్ లుక్ విడుదల

హీరో విష్ణువిశాల్ హీరోగా చెల్లా అయ్యావు దర్శకత్వంలోతెరకెక్కిన స్పోర్ట్స్ డ్రామా మట్టి కుస్తీ.. విడుదలకు సిద్ధమవుతోంది.. ఆర్‌టీ టీమ్ వర్క్స్, విష్ణువిశాల్ స్టూడియోస్ బ్యానర్లపై మాస్ మహారాజా రవితేజతో కలిసి విష్ణువిశాల్ ఈచిత్రాన్నినిర్మిస్తున్నారు.. విష్ణువిశాల్‌కు జోడీగా



ఐశ్వర్యలక్ష్మి హీరోయిన్‌గా నటిస్తోంది. రవితేజ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేయగా, కాజల్ అగర్వాల్ సెకండ్ లుక్ పోస్టర్‌ను విడుదలచేశారు.. ఫస్ట్‌లుక్‌లో విష్ణు విశాల్ రెజ్లర్‌గా కన్పించగా,, సెకండ్ పోస్టర్‌లో సినిమాలోని రొమాంటిక్ సైడ్‌ను చూపించారు.. నూతన వధూవరుల దుస్తులోల విష్ణువిశాల్, ఐశ్వర్యలక్ష్మిలను రొమాంటిక్ కుస్తీలో ప్రజంట్ చేయటం ఆకట్టుకుంది. ఈచిత్రానికి జస్టిస్ ప్రభాకరన్ సంగీతం అందించారు.. షూటింగ్‌పార్ట్‌ను పూర్తిచేసుకుంది.. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి.. డిసెంబర్‌లో సినిమాను విడుదలచేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

# నేను గర్వపడే సినిమా: సంతోష్ శోభన్



ప్రామిసింగ్ హీరో సంతోష్ శివన్, దర్శకుడు మేర్లపాక గాంధీ తాజా చిత్రం లైక్‌షేర్ సబ్‌స్క్రైబ్. వెంకట్‌బోయనపల్లి నిహారిక ఎంటర్‌టైన మెంట్‌తో కలిసి అముక్త క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈచిత్రంలో సంతోష్ శోభన్ సరసన ఫరియా అబ్దుల్లా నటిస్తోంది.. నవంబర్ 4న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..ఈసందర్భంగా హీరో సంతోష్ శోభన్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. ఈచిత్రం కథ చాలా బాగా నచ్చింది.. అలాగే దర్శకుడు మేర్లపాక అంటే ఇష్టం. ఆయన కథతో ఏక్ మినీ కథ చేశాను.. ఆయనతో ఒక బాండింగ్ ఉంది.. ఆయన టైమింగ్ నాకు తెలుసు.. ఏక్ మినీ కథ తర్వాతే మళ్లీమళ్లీ వర్క్ చేయాలని అనుకున్నాం.. లక్కీగా తొందరగా అయిపోయింది.. కథ చెప్పిన నెల రోజుల తర్వాత షూటింగ్‌కు వెళ్లిపోయాం.. ఆయన కూడ నన్ను నమ్మారు.. ఈ విషయంలో చాలా ఆనందంగా ఉంది.. మనస్ఫూర్తిగా నవ్వుకుని నవ్విస్తూ చేసిన సినిమా ఇది.. ఈచిత్రానికి నేనే ఫస్ట్‌చాయిస్ అని దర్శకుడు చెప్పారు.. ఆయన మాటను నమ్ముతున్నాను..ఇందులో యూటూ ్యబర్ విప్లవ్ పాత్ర నాకు చాలా హైప్ ఇచ్చింది.. కెరీర్‌లో మొదటిసారి నా ఏజ్ పాత్రలో చేస్తున్నా. నా మనసు కు చాలా నచ్చింది.. ఎక్స్‌ప్రెస్ రాజా లా హైపర్ ఎనర్జిటిక్ క్యారెక్టర్ . చాలా ఇంటరెస్టింగ్‌గా ఉంది.. క్యారెక్టర్ మెయిన్ చాలా ఎంజాయ్ చేస్తూ చేశా.. యాక్టర్ జాబ్‌ను దర్శకుడు గాంధీ చాలా ఈజీగా చేసేస్తారు.. డైలాన్‌ను పర్ఫెక్ట్‌గా రాస్తారు.. ఆయన రాసింది ఆయనలా చెబితేనే కుదురు తుంది.. ఫరియాతోపనిచేయటంచాలా మంచి అనుభవం. చాలా ఎనర్జిటిక్. తను ఒక సూపర్ డూపర్ తర్వాత చేసిన సినిమా ఇది.. ఎలాంటి లెక్కలు వేసుకోలేదు. .కథను నమ్మి చేసింది ఇది చాలా గొప్ప విషయం... ఫరియా నుంచి చాలా నేర్చుకున్నాను.. డిసెంబర్ 21న నందినిరెడ్డి గారి సినిమా అన్నిమంచి శకునములే వస్తోంది.. అలాగే యూవీ క్రియేషన్స్‌లోకళ్యాణం కమనీయం ఉంది. సమయం కుదిరితే ఓటిటిలను కూడ చేయాలని ఉంది.. నాకు యాక్షన్ కామెడీలు ఎక్కువ ఇష్టం..

# 'తలకొన' షూటింగ్ ప్రారంభం

మంత్ర ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై పల్లా కుమార్ యాదవ్ సమర్పణలో నగేష్ నారదాసి దర్శకత్వంలో అప్సుర రాణి ప్రధాన పాత్రలోతలకొన చిత్రం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది.. ఈ నూతన చిత్ర ప్రారం భోత్సవం గురువారం ప్రసాద్ ల్యాబ్స్‌లో



జరిగింది.. ప్రముఖ నిర్మాత రామారావు కెమెరా స్విచ్చాన్ చేయగా, ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్ తొలి సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు.. దర్శకుడు నగేష్ నాదాసి మాట్లాడుతూ, క్రైమ్‌థ్రిల్లర్‌గా ఈచిత్రం ప్రేక్షకులముందుకు రాబోతోందన్నారు. మొత్తం ఫారెస్ట్ బ్యాక్ డ్రాప్‌లో ఉండనుందని అన్నారు. కేవలం ప్రకృతి అందాలే కాదున అందులోఇంకో కోణం ఉంటుందన్నారు. అదేవిధంగా పాలి టిక్స్, మీడియాను సైతం మిక్స్‌చేసి చూపిం చటం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ప్రకృతిలోఏం జరుగుతుందో తెలిపే ప్రయత్నం కూడ చేశామన్నారు.. కార్యక్రమం లో నిర్మాతల్లో ఒకరైన డి. శ్రీధర్‌రెడ్డి, సుభాష్ , హీరోయిన్ అప్సుర రాణి, ప్రముఖ నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా, ప్రముఖ దర్శకుడు వేగేశ్న సతీష్ పాల్గొన్నారు.






# మునుగోడు ఎన్నికలు సిసిటివిల ద్వారా పరిశీలన

- డిజిపి కార్యాలయం, కమాండ్ కంట్రోల్, రాచకొండ కంట్రోల్, నల్లగొండ కంట్రోల్‌ల నుంచి నేరుగా పోలీసు ఉన్నతాధికారుల పర్యవేక్షణ

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీల మధ్య హోరాహోరీ పోరుకు దారితీసిన మునుగోడు అసెంబ్లీ స్థానానికి గురువారం జరిగిన ఉపఎన్నికల బందోబస్తును పోలీసు ఉన్నతాధికారులు హైదరాబాద్ డిజిపి కార్యాలయం, కొత్తగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రాచకొండ, నల్లగొండ కమాండ్ కంట్రోల్ కేంద్రాల నుంచి నేరుగా పర్య వేక్షించారు. ఒక్క అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నిక సవ్యంగా సాగేందుకు పోలీసు శాఖ భారీ ఏర్పాట్లు చేయగా ఇదే సమయ ంలో క్షేత్రస్థాయిలో పరిస్థితులను సుదూరంగా వున్న కమాండ్ కంట్రోల్‌ల నుంచి నిరంతరం పరిశీలించడం కీలక పరిణామంగా చెప్పాలి. మునుగోడు ఎన్నికలు సాఫీగా సాగేందుకు రాచకొండ పోలీసులతో పాటు నల్లగొండ జిల్లా పోలీసులు భారీ ఏర్పాట్లు చేయడంతో పాటు ఐదు వేల మందికి పైగా పోలీసు బలగాలను రంగంలో దించడ ం తెలిసిందే. ఈ బలగాలతో పాటు కీలక ప్రాంతాలలో కేంద్ర బలగాలు సైతం పహారా కాయడంతో ఎక్కడా అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ఓటింగ్ ప్రశాంతం గా ముగిసిందని డిజిపి కార్యాలయానికి గురువారం రాత్రి సమాచారం అందింది. కాగా పోలింగ్ కోసం ఏర్పాటు చేసిన భద్రత కౌంటింగ్ పూర్తయ్యే వరకు కొనసాగను ంది. ఆదివారం నాడు కౌంటింగ్ జరగనుండడంతో అప్పటి వరకు కౌంటింగ్ కేంద్రం వద్ద సాయుధ బలగాలను మొహరించారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లా మునుగోడు అసెంబ్లీ స్థానానికి గురువారం జరిగిన ఉప ఎన్నిక కోసం భద్రతా ఏర్పాట్ల విషయంలో పోలీసు శాఖ హైటెక్ పద్ధతిని ఎంచుకుని దానిని పక్కాగా అమలు చేయడంలో విజయం సాధించింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలు, కమిషనరేట్ల పరిధుల్లో ఏర్పాటైన లక్షలాది కెమెరాలు పోలీసులకు ఈ సం దర్భంగా ఎంతగానో ఉపకరించాయి. ఇంతకు ముందు ఎన్నికలంటే పోలీసుల మొహరింపు, వైర్‌లెస్ సెట్లలో ఆదేశాలు, ఉన్నతాధికారులు నేరుగా రంగంలో దిగి పరిస్థి తులను చూడాల్సి రావడం వుండేవి. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక సిసి కెమెరాల ఏర్పాటు ఒక విప్లవంగా సాగుతుండడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ ఏం జ రిగినా క్షణాల్లో హైదరాబాద్‌లో వుండే ఉన్నతాధికారులు తెలుసుకునేందుకు ఆస్కారం ఏర్పడింది. ముఖ్యంగా ప్రజానికం ఎక్కువగా వుండే పట్టణ ప్రాంతాలలో భారీగా ఏర్పాటైన సిసి కెమెరాలు పోలీసుల విధి నిర్వహణకు మరింద దోహదం చేస్తున్నాయనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు. శాంతిభద్రతల సమస్యలు తలెత్తినప్పుడు, ఎన్నికలు వచ్చినపుడు క్షేత్రస్థాయిలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించేందుకు ఈ కెమెరాలు పోలీసులకు ఎంతగానో సహకారం అందిస్తున్నాయి. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలతో పాటు ఆ తరువాత వచ్చిన మూడు ఉప ఎన్నికల సమయంలో సిసి కెమెరాల సహాయంతో పోలీసులు ఏర్పాట్లను సవ్యంగా చేయగలిగారు. తాజాగా గురు వారం మునుగోడు స్థానానికి జరిగిన ఉప ఎన్నికను సైతం ప్రశాంతంగా నిర్వహించడంలో పోలీసులు విజయం సాధించడానికి ఇవే సిసి కెమెరాలు సహకరించాయి. ఈ ఎన్నికలను అధికార టిఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్, కేంద్రంలో అధికారంలో వున్న బిజెపిలు ప్రతిష్టాత్మంగా తీసుకోవడంతో ఎన్నికల ప్రచార సరళి సాధారణ ఎన్నికలను మించిపోయాయి. మూడు పార్టీల తరపున ప్రధాన నేతలు పాల్గొని అనేక సభల్లో ప్రసంగించారు. ఈ సమావేశాలకు పోలీసులు భారీగానే బందోబస్తు ఏర్పాటు చేసి ఎ క్కడా చిన్నపాటి ఘటనలకు తావులేకుండా చూడగలిగారు. ఇదంతా ఒక ఎత్తయితే గురువారం నాటి పోలింగ్ ప్రక్రియ సాఫీగా సాగేలా చూడడంలో పోలీసులు పూర్తిగా సఫలమయ్యారు. పోలింగ్ ప్రక్రియను ఎన్నికల సంఘం నేరుగా తమకు అందుబాటులో వున్న సిసి కెమెరాల ద్వారా పరిశీలించగా పోలీసు శాఖ హైదరాబాద్ డిజిపి కా ర్యాలయంలో వున్న కమాండ్ కంట్రోల్, బంజారాహిల్స్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్, శివార్లలోని నేరేడ్‌మెట్‌లో గల రాచకొండ పోలీసు కమిషనరేట్ కంట్రోల్, నల్లగొండ పట్టణంలో వున్న నల్లగొండ జిల్లా పోలీసు కమాండ్ కంట్రోల్ కేంద్రాల నుంచి అధికారులు, ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షించారు. ఉప ఎ న్నికలకు షెడ్యూల్ మొదలవగానే పోలీసులు భద్రతా ఏర్పాట్లను చేయడంతో పాటు సిసి కెమెరాల ద్వారా అన్నింటిని పరిశీలించసాగారు. ఇదే సమయంలో ఆయా ప్రాం తాలలోని పోలీసు స్టేషన్లు, ఎసిపి, డిఎస్‌పి కార్యాలయాలు, డిసిపి కార్యాలయాలలో గల కమాండ్ కంట్రోల్ కేంద్రాల నుంచి కూడా పర్యవేక్షణ కొనసాగింది. లక్షల సం ఖ్యలో గల సిసి కెమెరాలలోని దృశ్యాలను కమాండ్ కంట్రోల్‌లలోని సిబ్బంది నిరంతరం పరిశీలిస్తూ క్షేత్రస్థాయిలోని సిబ్బందికి సూచనలు చేశారు. ఈ క్రమంలోనే చ ండూరు, చౌటుప్పల్ సహా కొన్నిచోట్ల చెదురుముదురుగా జరిగిన ఘటనలపై ఆయా ప్రాంతాల అధికారులు నిమిషాల వ్యవధిలోనే సమాచారం తెలుసుకుని, అదనపు బలగాలను రంగంలో దింపి పరిస్థితులను అదుపు చేయగలిగారు.

# 25 భారీ యూనిట్లు ఉత్పత్తికి సిద్ధం

## - మరో 20 భారీ ప్రాజక్టులకు త్వరలో శంకుస్థాపన

### ఎంపి విజయసాయిరెడ్డి

**ఆరిలోవ (విశాఖపట్నం), నవంబర్ 3, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో 25 భారీ యూనిట్లు ఉత్పత్తి ప్రారంభించేందుకు సిద్ధమయ్యాయని వీటి ద్వారా రూ.16,148 కోట్ల విలువైన పెట్టుబడులు వాస్తవరూపంలోకి రానున్నాయని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయ సాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా గురువారం పలు అంశాలు వెల్లడించారు. ఈ యూనిట్లు ద్వారా 19,475 మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభించనుందని అలాగే వచ్చే మూడు నెలల్లో రూ. 64,555 కోట్ల విలువైన భారీ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసే విధంగా పరిశ్రమల శాఖ ప్రణాళికను సిద్ధం చేసిందని అన్నారు. జైలుకు వెళ్ళే వారంతా నేరస్తులు కాదని అలా అయితే గాంధీజీ నుంచి చిదంబరం వరకు అందరూ నేరస్తులే అవుతారని ఎల్లో బ్యాచ్ తెలుసుకోవాలని అన్నారు. కోర్టులో నేర నిరూపణ జరిగి శిక్ష పడితేనే నేరస్తుడిగా పరిగణింపబడతాడని, ఇంత చిన్న లాజిక్ పచ్చకుల మీడియా ఎలా మిస్ అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాల ప్రకారం 2022 సంవత్సరంలో భారతదేశానికి వచ్చిన మొత్తం పెట్టుబడులలో 23 శాతం ఆంధ్రప్రదేశ్‌కు వచ్చినవేనని విజయసాయిరెడ్డి తెలిపారు. రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు తరలిపోతున్నాయని నిరాధార ఆరోపణలు చేస్తున్న తెదేపా నేత యనమల రామకృష్ణుడు వాస్త వాలు తెలుసుకోవాలని అన్నారు. సన్ రైజ్ ఏపీ సమ్మిట్‌లో చంద్రబాబు రాష్ట్రానికి పది లక్షల కోట్లు పెట్టుబడులు తెచ్చా రన్నది ఎంత నిజమో, యన మల రామకృష్ణుడు ఆరోపణలు కూడా అంతే నిజమన్నారు. చంద్రబాబు తెచ్చిన పెట్టుబడులు కేవలం తెదేపా మాత్రమే తెలుసని, అవి వారికే కనిపిస్తాయని అన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ జిఎస్ వరదాచారి కన్నుమూత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్3:** సీనియర్ జర్నలిస్ట్ జిఎస్ వరదాచారి గురువారం ఆసుపత్రికి తరలిస్తుండగా కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా వయోభారంతో బాధపడుతున్న ఆయన ప్రశాంతంగా కన్నుమూశారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు పంజాగుట్ట స్మశాన వాటికలో ఆయన అంత్యక్రియలు జరుగనున్నాయి. జిఎస్ వరదాచారి 1932 అక్టోబర్ 15న నిజామాబాద్‌లోని ఆర్మూర్‌లో జన్మించారు. 1954లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ చదివారు. అదే యూనివర్సిటీ నుంచి 1956లో జర్నలిజంలో పీజీ డిప్లమా చేశారు. 1959లో అదే యూనివర్సిటీ నుంచి ఎల్ఎల్‌బి చేశారు. 1948లో ఆంధ్ర జనతాలో తన జర్నలిజం జీవితాన్ని ప్రారంభించారు. తెలుగు భాషా సినీ విమర్శకుడిగా, పాత్రికేయుడుగా ఆయన 1988లో పదవీ విరమణ చేశారు. ఆయన ఈనాడులో, ఆంధ్రభూమిలో పనిచేశారు.తెలుగు విశ్వవిద్యాలయంలో విజిటింగ్ ప్రెఫెసర్‌గా పనిచేశారు. తెలుగు భాషోద్యమ సమాఖ్యకు అధ్యక్షుడిగా పనిచేశారు. తెలుగు విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. వెటరన్ జర్నలిస్టు అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా పనిచేశారు. వరదాచారి మృతి పట్ల సిఎం కెసిఆర్ సంతాపం తెలిపారు. నాలుగు దశాబ్దాల పాటు జర్నలిజం రంగానికి సేవలందించారని సిఎం అన్నారు. వారి కుటుంబ సభ్యులకు సిఎం కెసిఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# సోషల్ మీడియాలో బరితెగించిన బిజెపి

### పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గతంలో దుబ్బాక తరహ లోనే మునుగోడులో ఫేక్ పార్టీ బిజెపి సోషల్ మీడియాలో బరితెగించిందని పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి మునుగోడు ఆడబిడ్డ స్రవంతిపై మార్ఫింగ్ ఫొటోలతో తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు. తమ ఓటమి ఖాయం అన్న భయం ఉన్న వాళ్లే ఇలాంటి నీచానికి దిగజారుతున్నారన్నారు.

# రాష్ట్రంలో తాజా కేసులు 66

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 3:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. గురువారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 66 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,40,411 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 6844 మందికి కరోనా పరీక్షలు నిర్వ హించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 3,79,50,478 మందికి కరోనా పరీక్షలు నిర్వ హించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,35,806 మంది కోలుకోగా (99.45 శాతం) గురువారం 81 మంది కోలుకున్నారు,మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 494 కు చేరింది.

# రాష్ట్రంలోనే తొలిసారి ముఖర పంచాయతీలో సౌర విద్యుత్

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త :** తెలంగాణలో సౌరవిద్యుత్‌ను ఏర్పాటు చేసుకు న్న పంచాయతీగా ముఖర (కె) రికార్డుకెక్కింది. వీధిదీపాలు, రక్షిత మంచినీటి ట్యాంకులు వంటి వాటికి వినియోగించే విద్యుత్ ఖర్చులు భారంగా మారడంతో సౌరవిద్యుత్ వైపు దృష్టిసారిం చింది. ఆదిలాబాద్ జిల్లాలోని ముఖర పంచాయ తీ సొంత నిధులతో సౌర విద్యుత్‌ను ఏర్పాటు చేసుకుని మిగిలిన వాటికి ఆదర్శంగా నిలిచింది.

# సోషల్ వెల్ఫేర్ గురుకులంలోని 94 మంది విద్యార్థులకు ఎంబిబిఎస్‌లో సీట్లు

- గత యేడాది 236 మందికి సీట్లు
- విద్యార్థులను అభినందించిన మంత్రి కొప్పుల ఈశ్వర్

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ సోషల్ వెల్ఫేర్ గురుకుల సొసైటీ అధ్వర్యంలో కొనసాగుతున్న గురుకుల కాలేజీల్లో చదివే 94 మంది విద్యార్థులు ఎంబిబిఎస్ సీట్లు పొందినట్లు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. మొదటి ఫేజ్‌లో ఎంబిబిఎస్ సీట్లు పొందిన విద్యార్థులను మంత్రి కొప్పుల ఈశ్వర్ అభినందించి.. శుభాకాంక్షలు తెలిపారు. కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ బుధవారం ప్రకటించిన మొదటి విడత ఎంబిబిఎస్ సీట్ల కేటాయింపులో 94 మంది సోషల్ వెల్ఫేర్ గురుకుల విద్యార్థులు సీట్లు పొందారు. రెండో ఫేజ్‌లో మరికొంతమంది ఎంబిబిఎస్ సీట్లు సాధించే అవకాశం ఉంటుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

గత యేడాది 236 మంది ఎంబిబిఎస్ సీట్లు పొందినట్టు చెప్పారు. సోషల్ వెల్ఫేర్ గురుకుల కాలేజీల్లో చదివే విద్యార్థుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచే వారికి ప్రత్యేకంగా నీట్ పరీక్ష కోసం ఆపరేషన్ బ్లూ క్రిస్టల్ ప్రోగ్రామ్ (ఒ.పీబీసీ)ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఎంబిబిఎస్ సీట్లు పొందిన వారిలో పి సాయి కుమార్ ఉస్మానియా మెడికల్ కాలేజీలో, జి అభిషేక్ గాంధీ మెడికల్ కాలేజీలో, ఏ వంశీకృష్ణ ఆదిలాబాద్ రిమ్స్‌లో, సీహెచ్ మోహన్, కె మనోజ్ కుమార్ గాంధీ మెడికల్ కాలేజీలో, దెంకల ఉమా మహేశ్వరీ భద్రాద్రి కొత్తగూడెం మెడికల్ కాలేజీలో సీట్లు పొందినట్టు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకుల సొసైటీ కార్యదర్శి రోనాల్డ్‌రాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

**మైనారిటీ గురుకుల విద్యార్థులు నలుగురికి ఎంబిబిఎస్ సీట్లు**

తెలంగాణ మైనారిటీ గురుకుల సొసైటీ అధ్వర్యంలో కొనసాగుతున్న కాలేజీల్లో చదివిన వారిలో నలుగురికి ఎంబిబిఎస్ సీట్లు వచ్చిన సొసైటీ కార్యదర్శి షఫీయుల్లా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# రూ. 35 వేల కోట్లతో ఇళ్లు

≫ ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ విలేఖరుల సమావేశంలో వివరించారు. దీంతో పాటు మన రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా పనుల నిర్వహణకు ఒక్కొక్క సచివాలయానికి 20 లక్షలు మంజూరు చేస్తూ, 15 వేల సచివాలయాలు ఉంటే 3వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రాష్ట్రంలో 15 వేల సచివాలయాలు ఉంటే వాటిల్లో 3647 సచివాలయాలను ప్రజా ప్రతినిధుల ద్వారా విజిట్ చేశారని, 3344 పనులకు కలెక్టర్ల ద్వారా పనులు మంజూరు కాగా, వీటిల్లో 2317 సచివాలయాల్లో పనులు కూడా మొదలు కావడం జరిగిందన్నారు. ఈ పనులను కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు త్వరిగతిన పూర్తి చేయాలనే ఉద్దేశంతో సిమెంట్ కూడా మార్కెట్ ధరకంటే తక్కువ ధరకే ఇవ్వడం వల్ల ఎక్కువ పనులు త్వరగా పూర్తి చేస్తారన్నారు. అలాగే విద్యుత్ పనులకు సంబంధించి ఎటువంటి డిపాజిట్ లేకుండా పనులు చేస్తున్నామని, పని పూర్తి అయిన తరువాత సంబంధిత బిల్లులు అప్లోడ్ చేసిన తర్వాత వాటిని క్లియర్ చేయడం జరుగుతుందన్నారు. జగనన్న ఇళ్ళ కాలనీల్లో మౌలిక సదుపాయాల కొసం 34 వేల కోట్ల రూపాయలతో డిపిఆర్ ఆమోదించడం జరిగిందన్నారు. వీటిల్లో విద్యుత్ కు సంబంధించి 7వేల కోట్ల రూపాయలకు అనమతులు మంజూరుతో పాటు పనులు కూడా జరుగుతున్నాయన్నారు. కర్నూలు జిల్లాలో 2500 ఇళ్లకు నీటి సౌకర్యం కల్పించారన్నారు. అలాగే 3500 ఇళ్ల రూఫ్ కాస్ట్ స్థాయిలో ఉన్నాయని, 6800 ఇళ్ల బేస్మెంట్ లెవెల్ స్థాయికి వచ్చాయన్నారు. హౌసింగ్ సిబ్బంది ఇళ్ళ నిర్మాణానికి సంబంధించిన బిల్లుల మంజూరుకు లబ్దిదారులను కమిషన్లు తీసుకుంటున్నారని పాత్రికేయులు స్పెషల్ సి ఎస్ దృష్టికి తీసుకు రాగా పేదల కోసం ముఖ్యమంత్రి ఇళ్లు నిర్మిస్తుంటే, లబ్ది దారులను డబ్బు అడగడం చాలా తప్పు అని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పెషల్ సి ఎస్ హెచ్చరించారు. అనంతరం విలేఖరులు అడిగిన ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ వివరణ ఇస్తూ ఆప్షన్ 3 ద్వారా ఇళ్లు కట్టించడానికి ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు ఇస్తోందని, ప్రజలు ముందుకు వచ్చేలా వారికి అవగాహన కల్పించాలని మీడియా వారికి సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, హౌసింగ్ పిడి వెంకట నారాయణ, హౌసింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించిన యువ ఐఎఎస్ అధికారులు

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణ కేడర్‌కు కేటాయించబడిన ఎని మిది మంది యువ ఐఎఎస్ అధికారులు గురువారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని సందర్శించారు.

2020 బ్యాచ్ అధికారులయిన వీరు శిక్షణలో భాగంగా కమాండ్ కంట్రోల్‌ను సందర్శించగా వీరికి ఈ సందర్భంగా కొత్వాల్ ఆనంద్ సహా ఇంఛార్జి ఉప కొత్వాల్ (శాంతి భద్రతలు) విక్రం సింగ్ మాన్, సంయుక్త కొత్వాల్ రమేష్ (పరిపాలన) సహా ఇతర అధికారులు స్వాగతం పలికారు. ఈ సం దర్భంగా కొత్వాల్ ఆనంద్ కమాండ్ కంట్రోల్ నిర్మాణంతో పాటు ఇక్కడ ఏర్పాటైన కమి షనర్ కార్యాలయం

ప్రత్యేకత గురించి వివరించారు.కమాండ్ కంట్రోల్‌లో వు న్న మౌలిక వసతులతో పా టు ఇక్కడ వున్న అధునాతన టెక్నాలజి గురించి, దీనివల్ల సర్కారీ విభాగాలకు, ముఖ్యంగా పోలీసు శాఖ కు శాంతి భద్రతల నిర్వహణలో కలుగుతున్న ప్రయోజనాల గురించి ఆయన యువ ఐఎఎస్‌లకు వివరించారు.

# సీనియర్ జర్నలిస్టు కెఎల్‌రెడ్డి కన్నుమూత

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త :** సీనియర్ జర్నలిస్ట్ కెఎల్ రెడ్డి గురువారం తెల్లవారుజామున వరంగల్‌లో కన్నుమూశారు. ఆయన వయస్సు 92 సంవత్సరాలు. నల్లగొండ జిల్లా పరసాయపల్లెకు చెందిన కంచర్ల లక్ష్మారెడ్డి (కెఎల్ రెడ్డి) కొంతకాలంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. వరంగల్‌లో ఉంటూ చికిత్స పొందుతున్నారు. 1950లో ఉస్మానియా యూనివర్సిటీలో డిగ్రీ పూర్తిచేసిన రెడ్డి సూర్యదేవర రాజ్యలక్ష్మి నిర్వహించిన తెలుగుదేశం రాజకీయ వారపత్రికలో తన సుదీర్ఘ జర్నలిజం ప్రస్థానానికి శ్రీకారం చుట్టారు. ఆ తర్వాత ఈనాడు, ఆంధ్రప్రభ, ఆంధ్రపత్రిక, తదితర పత్రికల్లో పనిచేశారు. 1969నాటి తెలంగాణ ఉద్యమంలో 'నేడు' పేరుతో మూడు నెలలపాటు ఒక కరపత్రాన్ని వెలువరించారు. తెలంగాణ ఉద్యమ వార్తలను ఇందులో ప్రముఖంగా ప్రచురించారు. అనుమతి లేకుండా 'నేడు'ను వెలువరించడంతో నెల రోజులపాటు కఠిన కారాగార శిక్ష ముషీరాబాద్‌లో అనుభవించవల్సి వచ్చింది. తెలంగాణ కోసం అక్షరాలనే ఆయుధాలుగా చేసుకున్న రెడ్డి జైలుశిక్ష విధించినా భయపడలేదు. అక్షరయోధుడు పేరిట కెఎల్ రెడ్డి గురించి గోవిందరాజు చక్రధర్ ఆంధ్రభూమిలో రాసిన ప్రత్యేక కథనం ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టిని ఆకర్షించింది. రెడ్డి ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని సిఎం సహాయ నిధి నుంచి రూ. 15 లక్షలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ముక్కుసూటిగా ఆయన మాట్లాడేవారు. కెఎల్ రెడ్డి మృతి పట్ల ప్రముఖ సంపాదకుడు ఎంవిఆర్ శాస్త్రి, సీనియర్ జర్నలిస్టు డాక్టర్ మాడభూషి శ్రీధర్, ప్రగాఢ సంతాపాన్ని తెలియ జేశారు. కెఎల్‌రెడ్డితో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వయోధిక పాత్రికేయ సంఘం అధ్యక్షుడు దాసు కేశవరావు, ఉపాధ్యక్షుడు ఉదయవర్లు, కార్యదర్శి కొండా లక్ష్మణ్‌రావు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# పోలింగ్ వేళ ఇసికి ప్రధాన పార్టీల పరస్పర ఫిర్యాదులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 3:** మునుగోడులో ఓవైపు పోలింగ్ కొనసా గుతుండగా.... ప్రధాన పార్టీల నేతలు పోటాపోటీగా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ప్రత్యర్థి పార్టీ నేతలు నిబంధనలు ఉల్లంఘిస్తున్నా రంటూ టిఆర్ఎస్, బిజెపి నాయకులు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారికి ఫిర్యాదు చేసుకున్నారు. సీఈవో వికాస్‌రాజ్‌తో మాట్లాడిన మంత్రి జగదీశ్‌రెడ్డి... బిజెపి మద్యం, నగదు పంపిణీ చేస్తోందని వివరించారు. చౌటుప్పల్, జనగామ, చండూరు, తుమ్మలపల్లిలో పంపిణీ జరుగుతున్నట్లు ఆయన... నిబంధనలకు విరు ద్ధంగా పోలింగ్‌కు ముందు రోజు నుంచి ధర్నాలు చేస్తున్నట్లు తెలిపారు. మరోవైపు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్... సీఈవో వికాస్‌రాజ్‌కు ఫోన్ చేశారు. మునుగోడులో టిఆర్ఎస్ నాయకులు డబ్బులు పంచుతున్నారంటూ ఆయన ఫిర్యాదు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు ఎన్నికల కమిషన్ దృష్టికి 28 ఫిర్యాదులు రాగా, మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థి ప్వాయి స్రవంతి సైతం ఈసీని ఆశ్రయించారు. తన ఫోటో మార్ఫింగ్ చేసే సోషల్ మీడియాలో తనపై దుష్ప్రచారం చేస్తున్నారని ఈసీకి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ వారిపై చట్టపరంగా తగు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. మునుగోడు నియోజకవర్గంలోని మర్రిగూడలో రెండు వర్గాల మధ్య చిన్న ఘర్షణ జరిగింది. టిఆర్ఎస్ శ్రేణులు ఓటర్లను మభ్యపెడుతున్నారని ఆరోపిస్తూ బిజెపి నాయకులు ఆందోళన చేపట్టారు. గజ్వేల్ టిఆర్ఎస్ నాయకులు ఇక్కడ ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే సిద్దిపేటకు చెందిన వ్యక్తులను పోలీసులకు బిజెపి కార్యకర్తలు అప్పగించారు. దీంతో ఇరు వర్గాల మధ్య గొడవ జరిగింది. పోలింగ్ నిలిపేయాలంటూ పోలీసులతో బిజెపి నాయకులు వాగ్వాదానికి దిగారు. వీడియోలు తీస్తున్నామనే నెపంతో బిజెపి శ్రేణులు పోలీసులు అదుపులోకి తీసుకున్నారని అన్నారు. బిజెపి శ్రేణులు అరెస్టును నిరసిస్తూ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. నాంపల్లి మండలం మల్లప్పరాజుపల్లిలో రూ.10 లక్షల నగదు పట్టుబడింది. నగదు తరలిస్తున్న కారును బిజెపి శ్రేణులు పట్టుకున్నాయి.

# 11 నుంచి డిపార్ట్‌మెంటల్ పరీక్షలు

## నేటి నుంచి హాల్‌టిక్కెట్ల డౌన్‌లోడ్

## 20 వరకు కొనసాగనున్న పరీక్షలు

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) నిర్వహించే డిపార్ట్‌మెంటల్ పరీక్షలను ఈ నెల 11 నుంచి ప్రారంభించనున్నట్టు కమిషన్ కార్యదర్శి అనితా రామచంద్రన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించిన హాల్ టికెట్లను నేటి(శుక్రవారం) నుంచి డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు తెలిపారు. పరీక్షలు ఈ నెల 20 వరకు కొనసాగనున్నాయి. పరీక్షలను 9 జిల్లా కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. హైదరాబాద్ కూడా రంగారెడ్డి జిల్లాలు హెచ్ఎండీఏ పరిధిగా పరిగణించి పరీక్షలను నిర్వహిస్తున్నారు. పరీక్షలను కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సీబీటీ) విధానంలో అబ్జెక్టివ్ టైప్‌లో నిర్వహించనున్నారు. సర్వే మరియు లాంగ్వేజ్ పరీక్షలను మాత్ర వ్యాసరూపంలో నిర్వహిస్తున్నారు. డిపార్ట్‌మెంటల్ పరీక్షల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు నేటి నుంచి కమిషన్ వెబ్‌సైట్ నుంచి సాయంత్రం 5 గంటల నుంచి హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు ప్రకటనలో స్పష్టం చేశారు. ఇతర వివరాల కోసం కమిషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 040- 22445566 హెల్ఫ్ డెస్క్‌కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

# మహిళా భద్రత విభాగం ఆధ్వర్యంలో ఘనంగా సైబర్ సెక్యూరిటీ అవగాహన కార్యక్రమం

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** సైబర్ సెక్యూరిటీపై ప్రజల్లో మరింత అవగాహన కలిగించేందుకు మహిళా భద్రతా విభాగం (డబ్ల్యుఎస్‌డబ్ల్యు) అక్టోబర్ నెలలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించింది. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏడాది అక్టోబర్ నెలలో సైబర్ సెక్యూరిటీపై ప్రజల్లో అవగాహన కలిగించే కార్యక్రమాలు అన్ని దేశాలు నిర్వహిస్తుంటాయి. ఇందులో భాగంగా గత నెల డబ్ల్యుఎస్‌డబ్ల్యు ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, కమిషనరేట్లలో ఈ కార్యక్రమా లు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా లక్‌డికాపూల్‌లోని డబ్ల్యు ఎస్‌డబ్ల్యు కార్యాలయంలో గురువారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆ విభాగం అదనపు డిజి స్వాతి లక్రా, డిఐజి సుమతితో పాటు ఇతర అధికారులు పాల్గొన్ని సైబర్ సెక్యూరిటీపై అవగాహన కలిగించేందుకు సంబంధించిన గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సం దర్భంగా స్వాతి లక్రా మాట్లాడుతూ డబ్ల్యుఎస్‌డబ్ల్యు ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీపై ప్రజల్లో అవగాహన కలిగించేం దుకు తమ వంతుగా కృషి చేశామని తెలిపారు. ఇందుకోసం డిజిటల్ వ్యూహంతో సమగ్ర షెడ్యూల్‌ను రూపొందించి వాటిని పక్కాగా అమలు చేశామని ఆమె తెలిపారు.

సైబర్ నేరాల నిరోధానికి ప్రజల్లో క్షేత్రస్థాయిలో అవగాహన కోసం షీ బృందాలు ఎంతగానో కృషి చేశాయని ఆమె కొనియాడారు. ఇదే సమయంలో మనుషుల అక్రమ రవాణా నివారణకు యాంటీ హ్యూమన్ ట్రాఫి కింగ్ యూనిట్లను కూడా నియమించామని ఆమె వెల్లడించారు. ఇదే సమయంలో ఆయా ప్రాంతాల విద్యార్థుల కోసం అనేక అంశాలపై పోటీలు నిర్వహించామని, దీం తో పాటు రెండు లక్షలకు పైగా కరపత్రాలను తెలుగు, ఆంగ్ల భాషల్లో సైబర్ నేరాల అవగాహనకు సంబంధించి ముద్రించి ప్రజలకు పంపిణీ చేశామని స్వాతి లక్రా తె లిపారు. ఇదే సమయంలో డబ్ల్యుఎస్‌డబ్ల్యు విభాగం బృందాలు 200పైగా గ్రామాలలో పాటు 150కి పైగా పాఠశాలలు, కాలేజీలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, నివాస ప్రాంతాలు, కోచింగ్ కేంద్రాలు, మార్కెట్లు, షాపింగ్ మాల్స్‌లలో సైబర్ నేరాల నివారణపై ప్రజల్లో అవగాహన కోసం ప్రచారం చేయడం జరిగిందని ఆమె తెలిపారు. డ బ్ల్యుఎస్‌డబ్ల్యు విభాగం నిర్వహించిన కార్యక్రమాల్లో లక్షా పది వేల మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారని ఆమె తెలిపారు. సైబర్ బెదిరింపులు, సైబర్ మోసాలు, లో న్ యాప్‌లు, ఓఎల్ ఎక్స్ మోసాలు, ఓటిపి మోసాలు, సోషల్ మీడియా భద్రతత, గోప్యత సెట్టింగ్‌లు, చిన్న పిల్లలు ఇంటర్నెట్ బ్రౌజ్ చేసే సమయంలో తీసుకోవాల్సి న జాగ్రత్తలు, గేమింగ్ యాప్‌లను ఉపయోగించే సమయంలో తీసుకోవాల్సి న జాగ్రత్తలు వంటి అంశాలపై బ్యానర్లు, పోస్టర్ల ద్వారా చైతన్యం కలిగించామని ఆమె వెల్ల డించారు. దీంతో పాటు డబ్ల్యుఎస్‌డబ్ల్యు వెబ్‌సైట్ ద్వారా ప్రత్యేకంగా నేరుగా డిజిటల్ క్విచ్ నిర్వహించ డం, షీ బృందాలు, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ బృందాలు నేరుగా పాఠశాలలు, కాలేజిలకు వెళ్లి సైబర్ నేరాలపై క్విజ్ పోటీలను నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమాలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని ఇచ్చాయని స్వాతి లక్రా తెలిపారు. ఈ క్విజ్ పోటీలలో 30 వేల మందికి పైగా విద్యార్థులు, ఆయా ప్రాంతాల పౌరులు పాల్గొన్నారని ఆమె తెలిపారు. సైబర్ నేరాల నివారణతో పాటు మను షుల అక్రమ రవాణా నిరోధానికి డబ్ల్యుఎస్‌డబ్ల్యు నిరంతరం కృషి చేస్తూనే వుంటుందని ఆమె తెలిపారు.



సైబర్ నేరాలపై అవగాహనకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న డబ్ల్యుఎస్‌డబ్ల్యు చీఫ్ స్వాతి లక్రా. చిత్రంలో డిఐజి సుమతి తదితరులున్నారు

# కేంద్రంలో ఎస్టీ రిజర్వేషన్ల చట్టబద్ధతకు కృషి చేయాలి

### రాహుల్‌గాంధీకి ఎరుకుల సంఘం నేత రఘు విజ్ఞప్తి

**హైదరాబాద్ (సైఫాబాద్), నవంబరు 3, ప్రభాతవార్త :** ఎస్టీలకు రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం రిజర్వేషన్లు కల్పించిన నేపథ్యంలో జాతీయస్థాయిలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో 9వ షెడ్యూల్‌లో బిల్లు పెట్టి చట్టం చేయాలని తెలంగాణ ప్రదేశ్ ఎరు కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బదనాపురం రఘు, రాంపల్లి నర్సింహ, తెలంగాణ ఏకలవ్య ఎరుకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం రమేష్, వనం అశోక్ ఎఐటియుసి నేత రాహుల్‌గాంధీకి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రాహుల్‌గాంధీ తెలంగాణ రాష్ట్రంలో జోడోయాత్ర తలపెట్టిన సందర్భంలో వారు రాహుల్‌గాంధీకి వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 8 సంవత్సరాలు గడిచినప్పటికి ఆదివాసి గిరిజనులు వారి తెగల భాషా సంస్కృతి స్వయం పరిపాలన ఉండే విధంగా అన్ని రాష్ట్రాలలో ఎస్టీ కమిషన్‌లు ఏర్పడ్డాయని, అదేవిధంగా తెలంగాణలో ఏర్పాటు చేయడం జరిగిందని వారు వివరించారు. ఆదివాసి గిరిజనులు దశాబ్దాల తరబడి పోడు భూములను సాగుచేసుకుని జీవనం గడుపుతున్నారని, వారికి అటవీ ప్రాంతంలో పట్టాలు పంపిణీ చేయాలని కోరారు.

ఆట



# సఫారీలను వణికించిన పాక్

## 33పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాపై గెలుపు

**అడిలైడ్:** గెలిచి తీరాల్సిన మ్యాచ్‌లో పాకిస్థాన్ అద్భుతంచేసింది. బ్యాట్‌తోనూ బంతితోనూ రాణించి సఫారీలను ఓడించింది. తాను ఎంతప్రమాదకర జట్టో ప్రపంచానికి మరోసారి చాటిచూపించింది. సెమీస్ బెర్త్‌లో తానుకూడా ఉన్నానంటూ గట్టిసంకేతం పంపింది. ఈ మ్యాచ్‌లో పాక్ విజయంతో టి20 వరల్డ్ కప్ గ్రూప్2లో సెమీస్‌కు వెళ్లే జట్లు ఖరారయ్యేందుకు అవి ఆడబోయే చివరిమ్యాచ్‌లు కూడా కీలకంగా మారాయి. ఒత్తిడిలో రాణించిన పాకిస్థాన్ ఆటగాళ్లు దక్షిణాఫ్రికాను 33 పరుగుల తేడాతో ఓడించారు. సఫారీలను ఎప్పటిలాగే అదృష్టంకూడా వెక్కిరించింది. కీలకదశలో వర్షం అడ్డంకిగా మారింది. బ్యాట్‌తో, బంతితో రాణించిన షాదాబ్ ఖాన్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌కు దిగిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లకు 185 పరుగులుచేసింది. ఆదిలోనే వికెట్లు కోల్పోయినా చివరిలో ఆటగాళ్లు రెచ్చిపోయి ఆడటంతో గౌరవప్రదమైన స్కోరుచేసింది. 186 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికాను ఆదిలోనే పాక్‌పేసర్ అఫ్రిది గట్టిదెబ్బతీసాడు. తొమ్మిది ఓవర్లకు నాలుగు వికెట్ల నష్టానికి 69 పరుగులుచేసినదశలోవర్షం ఎంట్రీ ఇచ్చి మ్యాచ్‌ను అడ్డుకుంది. వర్షం కురవడంతో లక్ష్యాన్ని 14 ఓవర్లలో 144 పరుగులకు కుదించారు. ఐదు ఓవర్లలో 73 పరుగులుచేయాల్సిన దశలో ఆట కొనసాగించిన సఫారీలు మొదట్లో దూకుడుగా ఆడారు. ఈ దశలో షహీన్ అఫ్రిది మరోసారి సఫారీలను దెబ్బతీసాడు. రెండు కీలక వికెట్లు తీసాడు. క్లాసెన్ 15 పరుగులవద్ద ఔట్ అయ్యాడు. సమీకరణం 18 బంతులకు 47 పరుగులుగా మారింది. 12వ ఓవర్‌లో పార్నెల్‌ను వమ్మద్ వీసం వికెట్లముందు దొరకబుచ్చుకున్నాడు. 12 బంతుల్లో 43 పరుగులు అవసరం అయినపుడు ధీటుగా ఆడుతున్న స్టబ్స్‌ను 18 పరుగులు 18 బంతుల్లో నసీమ్‌షా ఔట్‌చేసాడు. ఆ ఓవర్ అద్భుతంగా బౌల్‌చేసిన నసీమ్ కేవలం రెండుపరుగులే ఇచ్చాడు. చివరి ఓవర్‌కు దక్షిణాఫ్రికా 14 పరుగులుచేయాల్సి ఉండగా పాక్‌సారథి బంతిని రవూఫ్‌చేతికి ఇచ్చాడు. ఆ ఓవర్‌లో దక్షిణాఫ్రికా మరో వికెట్‌నునష్టపోయి కేవలం ఏడుపరుగులేచేసింది. 14 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 108 పరుగులుచేసిన దక్షిణాఫ్రికా 33 పరుగులుతేడాతో ఓటమి పాలైంది. అంతకుముందు 186 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిదిన సఫారీలను పాక్‌బౌలర్లు కట్టుదిట్టమైన బంతులతో ఇబ్బందిపెట్టారు. ఆదిలోనే కీలక వికెట్లుతీసారు. షహీన్‌అఫ్రిదీ బౌలింగ్‌లోక్వింటన్ డీకాక్ డకౌట్‌గా వెనుదిరిగాడు. అనంతరం రోసోకూడా తక్కువ పరుగులకే ఔట్ అయ్యాడు. షాహీన్‌అఫ్రిది వరుస ఓవర్లలో ఈరెండు వికెట్లను తీసి సఫారీలను దెబ్బతీసాడు. అనంతరం ఎనిమిదో ఓవర్‌లో బౌలింగ్‌కు వచ్చిన స్పిన్నర్ షాదాబ్‌ఖాన్ దక్షిణాఫ్రికాను కోలుకోలేని దెబ్బతీసాడు. బ్యాట్‌ఝుళిపించి పాక్‌కు భారీ స్కోరు అందించిన షాదాబ్ బంతితోనూ అద్భుతంచేసాడు. 8వ ఓవర్‌బౌలింగ్‌కు వచ్చిన సాదాబ్ కేవలం రెండుపరుగులతోనే రెండు వికెట్లుతీసాడు. టెంబా బవుమా 36 పరుగులుచేసి ఈ ఓవర్ తొలిబంతికే రిజ్వాన్‌కు క్యాచ్‌ఇచ్చి క్రీజును వీడాడు. మార్‌క్రమ్ 20 బంతుల్లో షాదాబ్‌ఖాన్ బంతికే ఔట్ అయ్యాడు. సెమీస్‌కు వెళ్లాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో ఆదిలోనే నాలుగు వికెట్లు కోల్పోయినా తిరిగి అద్భుతంగా పుంజుకుంది పాక్‌జట్టు. 10 ఓవర్లు ముగిసేసరికి పాకిసాకథన్ నాలుగు వికెట్లనష్టానికి 68 పరుగులుమాత్రమేచేసింది. 15 ఓవర్లకు ఐదు వికెట్లనష్టానికి 120 పరుగులుచేసింది. తర్వాతనుంచి నపాక్ ఆటగాళ్లు గేర్‌మార్చారు. షాదాబ్‌ఖాన్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. 22 బంతుల్లోనే 52 పరుగులుచేసాడు. ఇఫ్తికార్ అహ్మద్ కూడా 51పరుగులుచేసి దూకుడు చూపించాడు. మహ్మద్ హ్యారిస్ 28 నవాజ్ 28పరుగులతో బాట్లను ఝుళిపించారు. పాకిస్తాన్ నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 185 పరుగులుచేసింది. దక్షిణాఫ్రికా బౌలర్లలో అన్రిచ్ నోకియా నాలుగు వికెట్లు తీయగా రబాడ, పార్నెల్,ఎంగిడి, షంసి తలోవికెట్‌చొప్పున తీసారు.



## రోడ్‌సైడ్ చాయ్‌ని ఎంజాయ్‌చేసిన సచిన్

**ముంబయి:** టీమిండియా క్రికెట్ దిగ్గజం మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ ఆటలో ఎంత సింప్లిసిటీచూపించాడో బయటకూడా అదే హుందా తనం ప్రదర్శించాడు. మాస్టర్ ఏప్లేస్‌కు వెళ్లినా సరే అక్కడున్న వారితో సరదాగా గడుపుతూ వారిని సంతోషపెట్టడానికి ప్రయత్నిస్తాడు. తాజాగా రోడ్‌సైడ్ టీని ఎంజాయ్‌చేసాడు. తనకుమారుడు అర్జున్‌తోకలిసి బెళగాం గోవా జాతీయ రహదారిలోప్రయాణిస్తూ మార్గమధ్యలో ఒకచోట ఆగారు. అక్కడ రోడ్డుపక్కన ఓచాయ్‌వాలాతో ముచ్చటించారు. అక్కడున్నవారితో సెల్ఫీలు తీసుకుంటూ సందడిచేసాడు. అనంతరం అక్కడ చాయ్‌తాగి ఆరుచిని ఎంజాయ్‌చేసాడు. ఇందుకు సంబంధించిన విడియోను సచిన్ తన ఇన్‌స్టాగ్రామ్‌లోపోస్టుచేసారు. రోడ్‌ట్రిప్‌లో చాయ్‌బ్రేక్ అంటూ క్యాప్షన్ ఇచ్చాడు. ప్రస్తుతం ఈ విడియో సోషల్‌మీడియాలో హైలైట్ అవుతోంది. సచిన్ తనయుడు అర్జున్ టెండూల్కర్ ఈ రంజీసీజన్‌లో ముంబయి జట్టును వీడి గోవాజట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. గతసీజన్‌లో రంజీట్రోఫీగ్రూప్‌దశలో అర్జున్‌కు ముంబయి జట్టులో స్థానం దక్కింది. అయితే ఒక్కమ్యాచ్‌లోనూ ఆడే ఛాన్స్‌రాలేదు. నాకౌట్‌దశకు వచ్చేసరికి అర్జున్‌ను జట్టునుంచి తప్పించారు. ఈ క్రమంలో మాస్టర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ గోవాకు తరలివెళ్లాడు. ఆ టీ అమ్మే వ్యక్తి ఖచ్చితంగా ప్రత్యేకమైన వ్యక్తి ఆతని దగ్గరికి దేవుడే టీకోసం వచ్చాడు అంటూ నెటిజన్లు పోస్టులుపెట్టారు. ఇన్‌స్టాలో సచిన్‌కు 36 మిలియన్ మంది ఫాలోవర్లు ఉన్నారు. కొన్నిరోజులక్రితం సచిన్ తన వంట నైపుణ్యంతో నెటిజన్లను ఆకట్టుకున్నాడు. భిన్నమైన వంటలుచేసి విడియోలు ఇన్‌స్టాలో పోస్టుచేయడంతో వైరల్ అయ్యాయి.

## భారత్‌ను ఓడిస్తే జింబాబ్వే వ్యక్తిని పెళ్లాడతా

### పాక్ నటి సెహర్ షిన్వారీ



**కరాచి:** పొట్టిప్రపంచకప్‌లో భారత్‌ను ఓడిస్తే జింబాబ్వేకు చెందిన వ్యక్తిని పెళ్లిచేసుకుంటానని ట్వీట్‌చేసింది. పాకిస్థాన్ నటి సెహర్ షిన్వారీకూడా భారీ స్థాయిలో ట్వీట్లుచేస్తూ భారత్ ఓడి పోవాలని కోరుతోంది. జింబాబ్వేజట్టు తమ తర్వాతి మ్యాచ్‌లో భారత్‌ను ఓడిస్తే తాను ఆదేశపు వ్యక్తినే పెళ్లిచేసుకుంటానని ట్వీట్లుచేస్తోంది. అయితే నెటిజన్లు మాత్రం ఆమె అంతకుముం దుచేసిన ట్వీట్లు చూపించి ట్రోల్‌చేస్తున్నారు. భారత్ బంగ్లాదేశ్‌మ్యాచ్ ముందు కూడా ఇలాంటి ట్వీట్‌చేసిన ఆమె ఈ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ ఓడిపోతే నా ట్విట్టర్‌ఖాతా డిలీట్‌చేసేస్తానని చెప్పింది. ఇ మళ్లీ ట్విట్టర్ ముఖం చూడనని చెప్పింది. ఈ ట్వీట్‌ను ఆమెకు గుర్తుచేస్తూ ముందు ఈమాట నిలబెట్టుకో మిగిలింది తర్వాతచూద్దాం అని కామెంట్లుచేస్తున్నారు. అంతేకాకుండా ఈమ్యాచ్‌లో భారత్‌గెలిస్తే తనపేరుమార్చుకుని నరేంద్రమోడీ అని పెట్టుకుంటానని చెప్పింది. ఈ ట్వీట్లుచూపిస్తున్న నెటిజన్లు ఇంకా పేరుమార్చుకోలేదా అని తెగ ట్రోల్‌చేస్తున్నారు.

## ఐసిసి ప్లేయర్‌ఆఫ్‌ది మంత్



**దుబాయి:** పొట్టిప్రపంచకప్‌లో ప్రత్యర్థులతో ఒంటరిగానే పోరాడుతూ తమ జట్ల విజయంకోసం కష్టపడుతున్న ముగ్గురు ఆటగాళ్లు ఐసిసి ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డురేసులో నిలిచారు. అక్టోబరునెలకోసం పురుషుల మహిళల విభాగాల్లో ఐసిసి ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డు నామినీల వివరాలను ఐసిసి ప్రకటించింది. అక్టోబరునెలలో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడిన విరాట్‌కోహ్లీ, డేవిడ్ మిల్లర్, సికందర్‌రజా ఈసారిపోటీలో ఉన్నారు. సెప్టెంబరునెలలో ఈ అవార్డు పాకిస్థాన్ ఓపెనర్ మహ్మద్‌రిజ్వాన్‌కు దక్కినసంగతి తెలిసిందే. ఈ సారి ఈ అవార్డు ఎవరికి దక్కుతుందో చూడాలి. ప్రస్తుతం బెస్ట్‌ఫామ్‌లో ఉన్న టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్‌కోహ్లీ పొట్టిప్రపంచకప్‌లో తన పునరాగమనాన్ని ఘనంగా చాటిచెప్పాడు. పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 82 పరుగులతో అజేయంగా నిలిచి జట్టును ఒంటిచేత్తో గెలిపించాడు. తర్వాత నెదర్లాండ్స్ పైనా రాణించాడు. ఇప్పటివరకూ ప్రపంచకప్‌లో నాలుగుమ్యాచ్‌లు ఆడిన కోహ్లీ మూడు అర్థశతకాలుసాధించాడు. కేవలం టి20ల్లోనే గతనెలలో కోహ్లీ 205 పరుగులుచేసాడు. సగటు 205కాగా స్ట్రైక్‌రేట్‌కూడా 150.73గా ఉంది. దక్షిణాఫ్రికాకు చెందిన డేవిడ్ మిల్లర్‌కూడా రేసులో ఉన్నాడు. భారత్‌తో జరిగిన టి20 మ్యాచ్‌లో కేవలం 47 బంతుల్లోనే 106 పరుగులతో అజేయంగా నిలిచాడు. ప్రపంచకప్‌లో అద్భుతంగా రాణిస్తున్న ఆతడు మళ్లీభారత్‌పైనే ప్రతాపంచూపించాడు. ఈ నెలరోజుల్లో 303 సగటు, 146.37 స్ట్రైక్‌రేట్‌తో 303 పరుగులుసాధించాడు. ఇక జింబాబ్వే ఆల్‌రౌండర్ సికందర్‌రజా కూడా నిలిచాడు. ప్రపంచకప్‌లో తన జట్టును ఒంటిచేత్తో ముందుకు తీసుకెళుతున్నాడు. ఐర్లాండ్‌తోజరిగిన మ్యాచ్‌లోకేవలం 47 బంతుల్లోనే 82 పరుగులు చేసాడు. అదేమ్యాచ్‌లో ఒక వికెట్‌కూడా తీసాడు.

## జింబాబ్వేతో గెలుపు.. టీమిండియా సెమీస్‌బెర్త్ ఖరారు!



**న్యూఢిల్లీ:** టి20 ప్రపంచకప్‌లో సూపర్12 దశకు చివరి ఘట్టానికి చేరుకుంది. గ్రూప్ వన్‌లోని ఆరుజట్లకు ఒక్కోమ్యాచ్ మిగిలి ఉండగా గ్రూప్2లో కూడా దాదాపు అదేపరిస్థితి. ఈనెల ఆరునజరిగే భారత్ జింబాబ్వే మ్యాచ్‌తో సూపర్12 దశకు తెరపడనుంది. సూపర్12దశ చివరిదశకు చేరుకున్నా ఇప్పటివరకూ ఒక్క జట్టుకూడా సెమీఫైనల్‌కు అర్హత సాధించలేదు. గెలిచి నిలవాల్సిన మ్యాచ్‌లో పాకిస్థాన్ తడాఖా చూపించింది. వరుణుడు అంతరాయం కలిగించిన మ్యాచ్‌లో డక్‌వర్త్‌లూయిస్ పద్దతిలో 33పరుగుల తేడాతో విక్టరీసాధించింది. సెమీస్‌రేసు అవకాశాలు సజీవంగా నిలుపుకోగలిగింది. ఈ గెలుపుతో పాకిస్థాన్ జట్టు నాలుగు పాయింట్లతో మూడోస్థానానికి ఎగబాకింది. పాక్‌నెట్‌రన్‌రేట్ ప్లస్ 1.117 ఇపుడు ఇదే దాయాది జట్టుకు ప్లస్‌పాయింట్. పాకిస్థాన్ జట్టు వచ్చే మ్యాచ్ బంగ్లాతో తలపడనుంది. ఈమ్యాచ్‌లోకూడా భారీ తేడాతోగెలిచి మిగతా జట్లఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. పాక్ సెమీస్‌కు వెళ్లాలంటే జింబాబ్వేచేతిలో భారత్ ఓటమి కావాలి. దక్షిణాఫ్రికా నెదర్లాండ్స్‌చేతిలో ఓడిపోవాలి. లేదంటే దక్షిణాఫ్రికా వర్సెస్ నెదర్లాండ్‌మ్యాచ్ వర్షంతో రద్దవ్వాలి. అపుడు మంచి రన్‌రేట్‌తోసెమీస్‌కువెళ్లే అవకాశాలుంటాయి. మరోవైపు బంగ్లాదేశ్‌జట్టుకు కూడా సెమీస్ వెళ్లే ఛాన్స్‌లున్నాయి. పాకిస్థాన్ కచ్చితంగా ఓడించాల్సి ఉంటుంది. అదికూడా భారీ తేడాతో.

అలాగే టీమిండియా దక్షిణాఫ్రికా పలితాలపై ఆధారపడాలి. బంగ్లాదేశ్ నాలుగుపాయింట్లతో నాలుగో స్థానంలో ఉంది. ఇక జింబాబ్వే, నెదర్లాండ్స్ జట్లు సెమీస్ రేసునుంచి నిష్క్రమించాయి. ఈజట్లు బిగ్‌టీమ్స్‌కు షాక్ ఇచ్చేందుకు రెడీ అయ్యాయి. జింబాబ్వే టీమిండియాతో తలపడనుండగా నెదర్లాండ్స్ తమ వచ్చే మ్యాచ్ దక్షిణాఫ్రికాతో ఆడుతుంది. ఇపుడు టీమిండియా సెమీస్ చేరాలంటే ఒకే ఒక్క అంచనా ఉంది. జింబాబ్వేపై కచ్చితంగా గెలవాలి. జింబాబ్వేపై గెలిస్తే ఎలాంటి సమీకరణాలు అవసరం లేకుండాటీమిండియా గ్రూప్ టాపర్ హోదాలో సెమీస్‌కువెళుతుంది.

## మార్కెట్లకు ఫెడ్ వడ్డీరేట్ల షాక్

**ముంబై, నవంబరు 3:** అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాల నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లు రెండోరోజూ నష్టాల్లో ముగిసాయి. ఉదయం ప్రతికూలంగా ట్రేడింగ్‌ను ప్రారంభించిన సూచీలు మధ్యలో కొంత కోలుకున్నప్పటికీ, చివరికి నష్టాల్లో ముగిసాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను మరో 75 బేసిస్ పాయింట్లు పెంచింది. అలాగే ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చే వరకు రేట్ల పెంపు కొనసాగుతుందని సంకేతాలు ఇచ్చింది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల వాతావరణం నెలకొంది. ఉదయం సెన్సెక్స్ 60,511.57 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమై చివరికి 69.68 పాయింట్లు క్షీణించి 60,836.41 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 30.15 పాయింట్లు క్షీణించి 18,052.70 పాయింట్ల వద్ద నిలిచింది. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, టైటాన్ కంపెనీ, భారతీ ఎయిర్‌టెల్, హిందుస్థాన్ యూనిలీవర్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా స్టీల్, డాక్టర్ రెడ్డీస్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసిఐసిఐ బ్యాంఉ, రిలయన్స్ వంటి షేర్లు పుంజుకున్నాయి. టెక్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌డిఎఫ్‌సి, టిసిఎస్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ 82.90 రూపాయల వద్ద నిలిచింది.



## వడ్డీరేట్లను పెంచిన ఫెడ్ రిజర్వ్



**వాషింగ్టన్, నవంబరు 3:** అమెరికాలో పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని అదుపులోకి తెచ్చేందుకు ఆ దేశ సెంట్రల్ బ్యాంకు, యుఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లను మరో సారి పెంచింది. విశ్లేషకుల అంచనాలకు అనుగుణంగా, యుఎస్ సెంట్రల్ బ్యాంకు, ఫెరడల్ రిజర్వ్ దాని ఎఫ్‌ఒఎంసి సమావేశం తర్వాత వడ్డీ రేటును 75 బిపిఎస్ పెంచింది. విశ్లేషకుల అంచనాలకు అనుగుణంగా, యుఎస్ సెంట్రల్ బ్యాంకు, ఫెడరల్ రిజర్వ్ దాని ఎఫ్‌ఒఎంసి సమావేశం తర్వాత వడ్డీరేటును 75 బిపిఎస్ పెంచింది. అధిక ద్రవ్యోల్బణ రేటును నియంత్రించడానికి, యుఎస్ ఫెడ్ తన కఠినమైన ద్రవ్య విధానాన్ని కొనసాగిస్తోంది. ద్రవ్యోల్బణాన్ని రెండు శాతం తగ్గించడానికి ఎఫ్‌ఒఎంసి కట్టుబడి ఉందని ఫెడ్ స్పష్టం చేసింది. యుఎస్ ఫెడ్ వడ్డీరేట్లను పెంచడం ఇది నాలుగో సారి. వడ్డీరేట్ల పెంపుతో పాలు, ఫెడ్ చైర్ జెరోమ్ పావెల్ వ్యాఖ్యలతో యుఎస్ స్టాక్ మార్కెట్లు భారీగా పతనమయ్యాయి. ఎస్‌అండ్‌పి 500 2.50శాతం పడిపోయి 3,759.69 పాయింట్లకు తగ్గింది. నాస్‌డాక్ కాంపోజిట్ 3.36శాతం పడిపోయి 10,524.80 వద్ద ఉంది. డౌజోన్స్ ఇండస్ట్రియల్ యావరేజ్ 1.55శాతం క్షీణించి, 32,147.76 పాయింట్ల వద్ద ట్రేడ్‌లో నిలిచింది. మరోవైపు యుఎస్ 2సంవత్సరాల ట్రెజరీ బాండ్ ఈల్డ్ దాదాపు 4.628శాతానికి పెరిగింది. యుఎస్ 10 సంవత్సరాల ట్రెజరీ ఈల్డ్ దాదాపు 4.115 శాతం పెరిగింది.

# వాణిజ్యం

## వృద్ధిబాటలో సేవల రంగం

**న్యూఢిల్లీ, నవంబరు 3:** అధిక ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు ఉన్నప్పటికీ ఈ యేడాది అక్టోబర్‌లో భారత సేవల రంగ కార్యకలాపాలు పుంజుకున్నాయి. బలమైన దేశీయ డిమాండ్ కారణంగా ఇది మూడేళ్లలోనే రెండవ వేగవంతమైన నియామకాలకు దారితీసింది. ఎస్‌అండ్‌పి గ్లోబల్ ఇండియా సర్వీసెస్ పిఎంఐ బిజినెస్ యాక్టివిటీ సూచి సెప్టెంబర్‌లో 54.3 పాయింట్ల నుంచి అక్టోబర్‌లో 55.1 పాయింట్లకు పెరిగింది. 2016, అక్టోబర్ తర్వాత ఇది సుదీర్ఘమైన వృద్ధిని సూచిస్తోందని, కొత్త వ్యాపార వృద్ధి పుంజుకోవడం సేవల రంగానికి అండగా




నిలిచిందని ఎస్‌అండ్‌పి గ్లోబల్ మార్కెట్ ఇంటిలిజెన్స్ ఎకనమిక్స్ అసోసియేట్ డైరెక్టర్ పొలియానా డి లిమా అన్నారు. పిఎంఐ సూచి 50కిపైన ఉంటే వృద్ధిగానూ, 50కి దిగువన ఉంటే క్షీణతగానూ పరిగణిస్తారనే సంగతి విదితమే. అంతకుముందు అధిక నిర్వహణ ఖర్చులు ఉన్నప్పటికీ, మెరుగైన మార్కెట్ పరిస్థితులు అమ్మకాలను పెంచడంతో కొత్త వ్యాపారం, డిమాండ్ వల్ల సెప్టెంబర్‌లో సేవల రంగం ఆరు నెలల కనిష్ఠం నుంచి పెరిగింది. అక్టోబర్‌లో అధిక ఆహార, ఇంధన, రిటైల్ ధరలు ఖర్చులను పెంచాయని కంపెనీలు పేర్కొన్నాయి. ఈ అదనపు వ్యయ భారంలో కొంత తమ కస్టమర్లపై బదలీ చేయడంతో సేవలను అందించే ధరలు కూడా పెరిగాయని డి లిమా వివరించారు. ఇక సేవా రంగంలో ఉద్యోగాల కల్పన పెరిగిందని, వ్యాపార అంచనాలు దాదాపు ఎనిమిదేళ్ల గరిష్టానికి చేరుకున్నాయని ఎస్‌అండ్‌పి గ్లోబల్ ఇండియా తెలిపింది.

## జెఫ్ బెజోస్‌పై కోర్టుకెక్కిన మహిళా ఉద్యోగి

**న్యూఢిల్లీ, నవంబరు 3:** అమెజాన్ సిఇఒ, ప్రపంచంలోనాలుగో అతిపెద్ద బిలియనీర్ జెఫ్ బెజోస్‌కు ఊహించని పరిణామం ఎదురైంది. జాతి వివక్ష, ఎక్కువ పని గంటలు ఆరోపణలతో ఆయన మాజీ విమెన్ హౌస్ కీపర్ కోర్టు కెక్కడం టెక్ వర్గాల్లో కలకలం రేపింది. సరైన తిండి, నిద్ర, కనీసం వాష్‌రూం కూడా లేకుండా అపరిశుభ్రమైన పరిస్థితులలో ఎక్కువ గంటలు పనిచేయాల్సి వచ్చిందని ఆరోపిస్తూ సీటెల్ స్టేట్ కోర్టులో ఆమె ఫిర్యాదు దాఖలు చేశారు. సెప్టెంబర్‌లో అమెజాన్ బాస్ బెజోస్ వ్యవస్థాపక సిబ్బందిలో చేరిన మెర్సిడీస్ వేదా ఈ దావా వేశారు. ఐదు నుంచి ఆరుగురు హౌస్‌కీపర్‌ల బృందానికి తాను సూపర్ వైజర్‌గా ఉన్నట్లు తెలిపారు. ఈ సమయంలో తమపై జాతి వివక్ష చూపించారనీ, కనీస విశ్రాంతి, భోజన విరామాలు లేకుండా కొన్నిసార్లు రోజుకు 10 నుంచి 14 గంటలు పనిచేయించుకున్నట్లు ఆరోపించారు. నిర్ణీత విరామ గది లేదా విశ్రాంతి స్థలం లేకుండా, సరైన రెస్ట్‌రూమ్ లేకుండా దయనీయ పరిస్థితుల్లో పనిచేశామన్నారు. కనీసం సెక్యూరిటీ రూంకు దగ్గరలోని టాయిలెట్‌ని వాడుకోనీయకుండా ఆంక్షలు విధించే వారనీ, బాత్రూంలోకి ప్రవేశించడానికి కిటికీ నుంచి వెళ్లమని చెప్పేవారని, ఒకదశలో హౌస్‌కీపింగ్ సిబ్బంది లాండ్రీ గదిలో తినేవారనీ వేదా ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ చర్యలకు వ్యతిరేకంగా ఫిర్యాదు చేయడంతో తనను అన్యాయంగా తొలగించారని ఆమె వాపోయారు. చట్ట ప్రకారం తమకు పరిహారం చెల్లించాలంటూ కోర్టును ఆశ్రయించారు.

## వర్క్ ఫ్రం హోంకు మస్క్ చెల్లుచీటి

**వాషింగ్టన్, నవంబరు 3:** సోషల్ మీడియా దిగ్గజం ట్విట్టర్‌ను హస్తగతం చేసుకున్న టెస్లా అధినేత ఎలాన్ మస్క్ పలు సంచలన నిర్ణయాలతో దూసుకుపోతున్నారు. ట్విట్టర్ కొనుగోలు ప్రక్రియ పూర్తిఅయి, ఆ సంస్థ తన చేతిలోకి రాగానే సంస్థ సిఇఒగా ఉన్న పరాగ్ అగర్వాల్‌తో పాటు ఆ సంస్థలో ముఖ్యస్థానంలో ఉన్న విజయ్ గద్దె, మరికొంత మంది కీలక అధికారులను తొలగించిన మస్క్, తాజాగా ఏకంగా సంస్థలోని దాదాపుగా సగం మంది కీలక అధికారులను తొలగించిన మస్క్, తాజాగా ఏకంగా సంస్థలోని దాదాపుగా సగం మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికే దిశగా అడుగులు వేస్తున్నట్లు కథనాలు వినిపిస్తున్నాయి. ట్విట్టర్ నిర్వహణ ఖర్చును తగ్గించుకునే దిశగానే ఎలాన్ మస్క్ ఉద్యోగుల కోతపై దృష్టిసారించినట్లుగా తెలుస్తోంది. ఈ లెక్కన సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల్లో దాదాపుగా 3,700 మంది ఉద్యోగులను ఇంటికి పంపే దిశగా మస్క్ ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంపై ఇప్పటికే న్యాయ నిపుణులతో చర్చలు జరుపుతున్నట్లుగా తెలుస్తోంది. ఉద్వాసనకు గురయ్యే ఉద్యోగులకు ఎంతమేర పరిహారం ఇవ్వాలనే దానిపైనే మస్క్ తర్జనభర్జన పడుతున్నారు.




## మాక్రోటెక్‌కు రూ.933 కోట్ల నష్టం

**న్యూఢిల్లీ, నవంబరు 3:** ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ మాక్రోటెక్ డెవలపర్స్ సెప్టెంబర్ త్రైమాసికానికిరూ.933 కోట్ల కన్సాలిడేటెడ్ నష్టాన్ని ప్రకటించింది. తన బ్రిటిష్ అనుబంధ కంపెనీకి ఇచ్చిన రుణానికి సంబంధించి రూ.1,177 కోట్లు కేటాయింపులు చేయాల్సి రావడమే ఈ నష్టాలకు దారితీసినట్లు సంస్థ వెల్లడించింది. అంతకుముందు యేడాది ఇదే కాలంలో లాభం రూ.223 కోట్లుగా ఉండడం గమనించాలి. రుణానికి కేటాయింపులు, ఫారెక్స్ ప్రభావాలను పక్కన పెట్టి చూస్తే నికర లాభం 28 శాతం పెరిగి రూ.3,67 కోట్లుగా ఉంటుందని మాక్రోటెక్ డెవలపర్స్ వివరించింది. కంపెనీ మొత్తం ఆదాయం కూడా చెప్పుకోదగ్గ స్థాయి లో క్షీణించిం ది. అంతకు ముందు యేడాది ఇదే కాలంలో ఉన్న రూ.2,137 కోట్ల నుంచి 1,761 కోట్ల రూపాయలకు పరిమితమైంది. బ్రిటన్‌లో ప్రాజెక్టుల అభివృద్ధి కోసం గాను లోధా డెవలపర్స్ యుకేకు గ్రూప్ రుణాలు ఇవ్వాల్సి వచ్చినట్లు సంస్థ పేర్కొంది.



## ఐపిఒకు ఆర్కియన్ కెమికల్స్

**న్యూఢిల్లీ, నవంబరు 3:** సముద్రయాన రంగంలో ఉపయోగించే ప్రత్యేక రసాయనాలు తయారు చేసే ఆర్కియన్‌కెమికల్ ఇండస్ట్రీస్ ఐపిఒ నవంబరు 9న ప్రారంభమవనుంది. రూ.1,462 కోట్ల సమీకరణ లక్ష్యంతో వస్తున్న ఈ పబ్లిక్ ఇష్యూ నవంబరు 11న ముగుస్తుంది. ధరల శ్రేణిని రూ.386-407గా నిర్ణయించారు. రూ.805 కోట్లు విలువ చేసే తాజా షేర్లతో పాటు 1.61 కోట్ల ఈక్విటీ షేర్లు ఆఫర్ ఫర్ సేల్ కింద అందుబాటులో ఉండనున్నాయి. ప్రమోటర్లు కెమికాస్ స్పెషాలిటీ 20 లక్షల షేర్లు, పిరమల్ నేచురల్ రీసోర్సెస్ అండ్ ఇండియా రిసర్జెన్స్ అండ్ 38.85 లక్షలు, ఇండియా రిసర్జెన్స్ ఫండ్-11 64.78 లక్షల షేర్లను విక్రయిస్తున్నాయి. ఐఐఎఫ్‌ఎల్ సెక్యూరిటీస్, ఐసిఐసిఐ సెక్యూరిటీస్, జెఎం ఫైనాన్షియల్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి. 75శాతం షేర్లను అర్హతగల సంస్థాగత ఇన్వెస్టర్లకు, 15శాతం సంస్థాగతేతర ఇన్వెస్టర్లకు, 10శాతం రిటైల్ ఇన్వెస్టర్లకు షేర్లను రిజర్వ్ చేశారు. కనీసం 36 షేర్లకు బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. ఐపిఒలో సమీకరించిన నిధుల్ని గతంలో జారీచేసిన నాన్-కన్వర్టబుల్ డిబెంచర్స్ రిడెమ్షన్‌కు ఉపయోగించనున్నారు. ఈ కంపెనీ బ్రొమైన్, ఇండస్ట్రియల్ సాల్ట్, సల్ఫేట్ ఆఫ్ పొటాష్ వంటి రసాయనాలను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కస్టమర్లకు సరఫరా చేస్తోంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14 Air Surcharge: Delhi : 40 Ps.